GOVERNMENT OF TAMILNADU

# ఎనిమిదవ తరగతి

## STANDARD VIII

# తెలుగు వాచకం

## TELUGU READER

Department Of School Education

**Untouchability is Inhuman and a Crime**

**Government of Tamil Nadu**

First Edition - 2019

Reprint - 2020, 2021, 2022, 2023, 2024

(Published under New Syllabus)



**Content Creation**

State Council of Educational Research and Training


© SCERT 2019


**Printing & Publishing**

Tamil NaduTextbook and Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in




8th_Telugu_Reader__FM.indd 2 31-05-2019 12:06:28

## జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా
పంజాబ సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవ జయ గాథా
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా
జయహే జయహే జయహే
జయ జయ జయ జయహే !

**– రవీంద్రనాథ్ ఠాగూర్.**

---


## జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాతు, మహారాష్ట్ర, ద్రావిడం, ఉత్కళం, బెంగాలు మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది.

వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!





8th_Telugu_Reader__FM.indd 3 31-05-2019 12:06:30

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగల గోదారి కదలిపోతుంటేను
బిరబిర కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి



8th_Telugu_Reader__FM.indd 4 31-05-2019 12:06:30




# జాతీయ సమైఖ్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, దృఢతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంభించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థిక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేదాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

# ప్రతిజ్ఞ



భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతిని కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.



8th_Telugu_Reader__FM.indd 5 31-05-2019 12:06:30

## ముందుమాట

విద్య జ్ఞాన సముపార్జన మార్గం మాత్రమే కాదు, భవిష్యత్ జీవితానికి పునాదిని ఏర్పరచే కలల సౌధం కూడా. అలాగే పాఠ్యపుస్తకం అనేది విద్యార్థుల చేతులలో ఉండే దారి చూపే కరదీపిక మాత్రమే కాదు, తరువాతి తరాల విద్యార్థుల ఆలోచనా విధానాన్ని రూపొందించే సామర్థ్యం కలిగినది. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల రంగుల కలలను రంగరించి ఒక చిత్రలేఖనంగా చిత్రించి ఉన్నాం. దాంతో పాటు కింద ఇవ్వబడిన ఉద్దేశ్యాలను సాధించడానికి ఎంతో ప్రయత్నం చేశాం.

అభ్యసనాన్ని కంఠస్థ దిశ నుండి మరల్చి ఉత్పాదన బాటలో పయనింపజేయడం.

తెలుగువారి సంస్కృతీసంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చారిత్రక పునాదులు, సాహిత్యం, కళలు మొదలైన అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించి, అభివృద్ధిని పెంపొందించటం.

ఆత్మవిశ్వాసంతో సాంకేతిక నైపుణ్యాల సాయంతో విద్యార్థులు నవీన ప్రపంచంలో విజయవంతంగా అభ్యసించడాన్ని నిర్ధారణచేయడం.

జ్ఞాన సముపార్జన కేవలం పుస్తక జ్ఞానంగా మాత్రమే కాక, నిజమైన జ్ఞానాన్ని పొందే సాధనంగా పుస్తకాలు ఉపయోగపడాలి.

ఓటమి భయాన్ని, మానసిక ఒత్తిడిని కలిగించే పరీక్షలను రూపుమాపి, అభ్యసన తియ్యదనాన్ని విద్యార్థులకు అందించడం.

పాఠ్యపుస్తకపు నూతన రూపురేఖలు, అందమైన భావాలు మరియు పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా సరికొత్త పలు నూతన పద్ధతులను అవలంభించిన ఈ నూతన పాఠ్యపుస్తకం మీ చేతులలో కదులాడుతున్నప్పుడు, గర్వం ఉప్పొంగి ఒక నవీన ప్రపంచంలో మీరు ప్రవేశిస్తారని నమ్ముతున్నాం.



8th_Telugu_Reader__FM.indd 6 31-05-2019 12:06:30

# విషయ సూచిక


| విభాగం | పాఠ్యాంశం | ఇతివృత్తం | కవి/రచయిత | పుట |
|---|---|---|---|---|
| 1 | **భాషా వైశిష్ట్యం** | | | |
| 1.1 | తెలుగువాడు | పద్యభాగం | డా॥ సి. నారాయణ రెడ్డి | 1 |
| 1.2 | ద్రావిడ భాషలు | గద్యభాగం | రచయితల బృందం | 6 |
| 1.3 | కల్నల్ కాలిన్ మెకంజీ | ఉపవాచకం | | 12 |
| 1.4 | తెలుగు వర్ణమాల – అచ్చుల వర్గీకరణ | వ్యాకరణం | | 15 |
| 2 | **ప్రకృతి – పర్యావరణం** | | | |
| 2.1 | కుసుమోపదేశం | పద్యభాగం | డా॥ వానమామలై వరదాచార్యులు | 17 |
| 2.2 | చింతచెట్టు | గద్యభాగం | | 23 |
| 2.3 | చిన్నారి కల | ఉపవాచకం | | 28 |
| 2.4 | తెలుగు వర్ణమాల – హల్లుల వర్గీకరణ | వ్యాకరణం | | 31 |
| 3 | **శాస్త్రం – సాంకేతికం** | | | |
| 3.1 | ఋక్కులు | పద్యభాగం | శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) | 33 |
| 3.2 | జీవ గడియారాలు | గద్యభాగం | వింజనంపాటి రాఘవరావు | 38 |
| 3.3 | ప్రపంచ ప్రసిద్ధ క్యాన్సర్ వైద్య నిపుణుడు డా॥ నోరి దత్తాత్రేయుడు | ఉపవాచకం | | 44 |
| 3.4 | పదవిభాగం | వ్యాకరణం | | 47 |
| 4 | **విద్య** | | | |
| 4.1 | తెలుగు పూలు | పద్యభాగం | నార్ల చిరంజీవి | 49 |
| 4.2 | శ్రీనాథ కవిసార్వభౌముడు | గద్యభాగం | రచయితల బృందం | 53 |
| 4.3 | వినాయక చవితి | ఉపవాచకం | | 61 |
| 4.4 | సంధులు – పరిచయం | వ్యాకరణం | | 64 |
| 5 | **కళలు** | | | |
| 5.1 | బాల్య క్రీడలు | పద్యభాగం | బమ్మెర పోతన | 65 |
| 5.2 | తోలుబొమ్మలాటలు | గద్యభాగం | ఎల్లోరా | 72 |


(*) గుర్తించిన పద్యాలను కంఠస్థం చేయాలి.



8th_Telugu_Reader__FM.indd 7 31-05-2019 12:06:30

| | | | | |
|---|---|---|---|---|
| **5.3** | ఎలుకమ్మ పెళ్లి | ఉపవాచకం | | **78** |
| **5.4** | తెలుగు సంధులు - 1 | వ్యాకరణం | | **82** |
| **6** | **నాగరికత - వృత్తులు - వ్యాపారం** | | | |
| **6.1** | కర్షకా! | పద్యభాగం | డా॥ కాళోజీ నారాయణరావు | **84** |
| **6.2** | సేంద్రియ వ్యవసాయం | గద్యభాగం | రచయితల బృందం | **89** |
| **6.3** | కష్టనష్టాలు | ఉపవాచకం | | **94** |
| **6.4** | తెలుగు సంధులు - 2 | వ్యాకరణం | | **96** |
| **7** | **దేశం - సమూహం - ప్రభుత్వం - నిర్వహణ** | | | |
| **7.1** | మన కర్తవ్యం | పద్యభాగం | సురగాలి తిమోతి జ్ఞానానంద కవి | **97** |
| **7.2** | జాతీయ పతాక ఆవిష్కర్త (జెండా కథ) | గద్యభాగం | | **103** |
| **7.3** | నిజం నిజం | ఉపవాచకం | మునిమాణిక్యం నరసింహారావు | **108** |
| **7.4** | సంస్కృత సంధులు - 1 | వ్యాకరణం | | **114** |
| **8** | **ధార్మికత - తాత్త్వికత - చింతన** | | | |
| **8.1** | జటాయువు కథ | పద్యభాగం | ఆతుకూరి మొల్ల | **116** |
| **8.2** | యోగా - ప్రయోజనాలు | గద్యభాగం | రచయితల బృందం | **121** |
| **8.3** | కన్యాశుల్కం | ఉపవాచకం | | **127** |
| **8.4** | సంస్కృత సంధులు - 2 | వ్యాకరణం | | **130** |
| **9** | **మానవత్వం - వ్యక్తిత్వం** | | | |
| **9.1** | బుద్ధ దేవుని పునరాహ్వానం | పద్యభాగం | కరుణశ్రీ | **132** |
| **9.2** | శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మ | గద్యభాగం | | **138** |
| **9.3** | దయ | ఉపవాచకం | | **143** |
| **9.4** | పారిభాషికపదాలు | వ్యాకరణం | | **148** |
| **9.5** | సుమతీశతకం | | బద్దెన | **149** |
| | వ్యాసాలు | | | **151** |
| | లేఖలు | | | **156** |




8th_Telugu_Reader__FM.indd 8 31-05-2019 12:06:30

పద్యభాగం

# విభాగం 1

# 1.1. తెలుగువాడు

డా॥ సి. నారాయణ రెడ్డి

## అభ్యసన లక్ష్యాలు

తెలుగువారి సంస్కృతీసంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకోవడం.

తెలుగు భాష గొప్పతనాన్ని గురించి తెలుసుకోవడం.

## కవి పరిచయం



| | | |
|---|---|---|
| కవి | : | డా॥ సి. నారాయణ రెడ్డి |
| కాలం | : | 20వ శతాబ్దం |
| బిరుదు | : | పద్మభూషణ్, జ్ఞానపీఠ పురస్కారం |
| ఇతర రచనలు | : | కర్పూర వసంతరాయలు, నాగార్జున సాగరం, భూమిక, మట్టిమనిషి మొదలగునవి. |
| శైలి | : | అసాధారణ ప్రతిభతో, అద్భుతమైన శైలితో మనస్సుకు హత్తుకునేలా వీరి కవిత్వం ఉంటుంది. |

## పాఠ్యభాగ నేపథ్యం

'మరో హరివిల్లు' అనే కవితా సంపుటి నుండి ఈ గేయం తీసుకోబడింది. ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవంనాడు ఈ కవితను నారాయణరెడ్డిగారు రాశారు. తెలుగువాడి సంస్కృతి మహాగొప్పదని ఈ కవితలో కవి విపులంగా చెప్పారు. ఆధునిక కవిత్వం గురించి పిల్లలకు పరిచయం చేయడం ఈ పాఠం ప్రధాన ఉద్దేశం.




1. శాతవాహనుల వంశాన పుట్టినవాడు
కాకతీయుల పోతుగడ్డ మెట్టినవాడు
* పల్లెలోనేకాదు ఢిల్లీలో సైతమ్ము
పెద్ద గద్దెలనేలి పేరుకెక్కినవాడు
ఎవడయ్య ఎవడువాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.



2. పంచె కట్టుటలో ప్రపంచాన మొనగాడు
కండువా లేనిదే గడపదాటనివాడు
* పంచభక్ష్యాలు తన కంచాన వడ్డించ
గోంగూర కోసమై గుటకలేసేవాడు
ఎవడయ్య ఎవడువాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.



8th Std _Telugu_Reader-Full Book.indd 1 03-06-2019 13:50:07





3. తల్లి బాసకు వేరు ఇల్లు కావలెనంచు
రైళ్ళ పడగొట్టి మారాము చేసెనువాడు
ఏక భాషకు రెండు ఇళ్ళు కావలెనంచు
అఖిల భారతమునే అదరగొట్టెను నాడు
ఎవడయ్య ఎవడు వాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.



4. తెలుగు బాసను జుంటి తేనెయని తెగపొగిడి
పొరుగింటి పులుపుపై మరులు పెంచినవాడు
దేశ భాషలలోన తెలుగు లెస్సని చాటె
మల్లెలకు బదులు లిల్లీలు వలచినవాడు
ఎవడయ్య ఎవడు వాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.









5. నేల నల్దెసల దేరాలు నాటినవాడు
అన్ని మానలలోన అట్టె ఒదిగినవాడు
ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఆవకాయ వియోగమసలె సైపనివాడు
ఎవడయ్య ఎవడు వాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.

6 మంచి మనసెదురైన మాలలిచ్చేవాడు
బాయి బాయీ అన్న చేయి కలిపేవాడు
తిక్క రేగిందంటే డొక్క చీల్చేవాడు
చిక్కులెరుగానివాడు చిత్తాన పసివాడు
ఎవడయ్య ఎవడు వాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.

**ఆలోచించండి-చెప్పండి?**

1. సినారె ఏ కావ్యానికి జ్ఞానపీఠ అవార్డు లభించింది.
2. ఆంధ్రరాష్ట్ర అవతరణ ఎప్పుడు జరిగింది.



8th Std _Telugu_Reader-Full Book.indd 2 03-06-2019 13:50:08

## భావాలు

1. ఆంధ్రదేశాన్ని పాలించిన తొలిరాజులైన శాతవాహనుల వంశంలో పుట్టినవాడు, పేరుపొందిన కాకతీయ సామ్రాజ్యాన్ని పాలించినవాడు, పల్లెలనే కాదు, దేశరాజధానియైన ఢిల్లీ గద్దెనెక్కి అత్యున్నతమైన పదవులను నిర్వహించి కీర్తినార్జించినవాడు మన తెలుగువాడు.
2. ప్రపంచంలో తెలుగువాడిలా పంచకట్టడం ఎవరికీ చేతకాదు, భుజంపై కండువా లేకపోతే గడపదాటని గాంభీర్యం కలవాడు, పంచభక్ష్యపరమాన్నాలు కంచంలో వడ్డించినా "గోంగూర" కోసం గుటకలు వేసేవాడు మన తెలుగువాడు.
3. మాతృభాషకు ప్రత్యేకరాష్ట్రం కావాలని నిరాహార దీక్షలు, పోరాటాలు చేసి సాధించి, ఆ తర్వాత ఆ రాష్ట్రాన్నే రెండుగా విభజించాలని మళ్ళీ ధర్నాలతో, ఉద్యమాలతో దేశాన్ని కుదిపేసినవాడు మన తెలుగువాడు.
4. తెలుగు భాష తేనెలాంటి తియ్యనైనదని పొగుడుతూనే "పొరిగింటి పుల్లకూర రుచి" అన్నట్లు పరభాషను అభిమానించేవాడు, "దేశ భాషలలో తెలుగు లెస్స" అని చాటుతూ ఆంగ్ల భాషను అభిమానిస్తున్నవాడు మన తెలుగువాడు.
5. ప్రపంచవ్యాప్తంగా నాలుగు దిశలలో తన సత్తా చాటినవాడు, ఏ పరిస్థితులకైనా ఒదిగిపోయేవాడు ఏ దేశానికి వెళ్ళినా ఏ ప్రాంతానికి వెళ్ళిన "ఆవకాయని" మరచిపోకుండా ఆశగా ఎదురుచూసేవాడు మన తెలుగువాడు.
6. మంచివారు ఎదురైతే గౌరవించేవాడు అందరితో స్నేహంగా మసలుకొనేవాడు, కోపం వచ్చిందంటే (తిక్కరేగిందంటే) ఎదుటివారి అంతు చూసేవాడు, సమస్యలను సులభంగా పరిష్కరించేవాడు, పసిపిల్లల వంటి నిర్మలమైన మనస్సు కలవాడు మన తెలుగువాడు.



## అభ్యాస వేదిక

### I. అర్థాలు:

| | | |
|---|---|---|
| 1. పోతుగడ్డ | = | బాగా పేరుగాంచిన ప్రదేశం |
| 2. పంచభక్ష్యాలు | = | అయిదు రకాలైన ఆహారం |
| 3. మారాం | = | గారాబంతోడి పట్టుదల |
| 4. మరులు | = | ప్రేమ |
| 5. వియోగం | = | దుఃఖం |
| 6. చిత్తాన | = | మనసులో |
| 7. గద్దె | = | సింహాసనం |
| 8. కండువా | = | పైపంచె, తువ్వాలు |
| 9. బాస | = | ఒట్టు |
| 10. జుంటితేనె | = | తీయటితేనె |
| 11. ఒదిగిన | = | అమరిన |
| 12. సైపని | = | మరువని |



8th Std _Telugu_Reader-Full Book.indd 3 03-06-2019 13:50:08

### II. ప్రకృతి – వికృతి

1. వంశం – వంగడం
2. దేశం – దేసం
3. భాష – బాస

### III. పర్యాయపదాలు:

1. ప్రపంచం – విశ్వం, భూలోకం, జగం
2. గద్దె – సింహాసనం, వేదిక
3. తల్లి – మాత, అమ్మ, జనని

### IV. కింది పదాలను విడదీసి రాయండి

1. ఏ దేశమేగినా =
2. కాలిడిన =
3. మాలలిచ్చే =

### V. సొంత వాక్యాలు రాయండి

1. గద్దె –
2. ప్రపంచం –
3. మొనగాడు –

### VI. ప్రశ్నలు:

1. తెలుగువాడు ఏ వంశాన పుట్టి ఎలా పేరు ప్రఖ్యాతులు గడించాడు?
2. తల్లి భాషకు వేరే ఇల్లు కావాలని ఎలా పాటుపడ్డాడు?
3. తల్లి భాషను కవి ఏమని పొగిడాడు?
4. తెలుగువాడి వేషం, భోజనం ఎటువంటివి?

### VII. విద్యార్థులకు సూచన:

1. ఆంధ్రరాష్ట్రావతరణకు కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములను గూర్చి తెలుసుకొండి.

### VIII. ఉపాధ్యాయులకు సూచన:–

1. ఆంధ్రదేశాన్ని పరిపాలించిన రాజవంశాలను గూర్చి విద్యార్థులకు తెలపండి.

## ప్రణాళికా పని

కింద పేర్కొన్న రాష్ట్రాల్లోని రాష్ట్రభాషను పట్టికలో పూరించండి.

| క్ర.సం. | రాష్ట్రాలు | భాషలు |
|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ | తెలుగు |
| 2. | ఉత్తర ప్రదేశ్ | |
| 3. | ఒరిస్సా | |
| 4. | కర్ణాటక | |
| 5. | కేరళ | |
| 6. | గుజరాత్ | |
| 7. | తమిళనాడు | |
| 8. | పంజాబు | |
| 9. | బెంగాల్ | |

### సూక్తి

"మన అజ్ఞానాన్ని తెలుసుకోవడమే నిజమైన విజ్ఞానం".

– సర్వేపల్లి రాధాకృష్ణ



8th Std _Telugu_Reader-Full Book.indd 5 03-06-2019 13:50:08

గద్యభాగం

# విభాగం 1

# 1.2. ద్రావిడ భాషలు

## అభ్యసన లక్ష్యాలు

1. 'భాష యొక్క ప్రయోజనాన్ని' తెలుసుకోవడం.
2. మన దేశంలోని భాషలను గురించి తెలుసుకోవడం.
3. మనదేశంలోని భాషా కుటుంబాల గురించి తెలుసుకోవడం.

"భాషించేది భాష" అంటే అర్థవంతమైన శబ్దాలను "వాక్" రూపంలో వెలువరించేది భాష. మానవులు ఒకరి అభిప్రాయాలను మరొకరు పరస్పరం తెలుసుకోవడానికి ఉపయోగించే దానిని "భాష" అని అంటారు. మానవుడు తన ఆలోచనలను, భావాలను ఇతరులకు తెలియజేయడమే "భాష" ముఖ్య ఉద్దేశం. భారతదేశం అనేక మతాలకు, జాతులకు, భాషలకు పుట్టినిల్లు. మన దేశంలో సుమారు 1652కు పైగా భాషలున్నాయి.




### మీకు తెలుసా !

1. ద్రావిడ భాషలో అతి ప్రాచీనమైన భాష తమిళం.

**వీటిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:**

**1. లిఖిత భాషలు 2. వాగ్రూప భాషలు**

లిపిని కలిగి గ్రంథరచనకు ఉపయోగపడే భాషల్ని "లిఖిత రూప భాషలు" అని, లిపి లేకుండా గ్రంథరచనకు వీలుకాని భాషల్ని "వాగ్రూప భాషలు" అని అంటారు. మన దేశంలో వాగ్రూప భాషలే ఎక్కువగా ఉన్నాయి. భారతదేశంలోని భాషలను నాలుగు ప్రధాన భాషా కుటుంబాలకు చెందినవిగా భాషా శాస్త్రజ్ఞులు గుర్తించారు. అవి

**1. ఇండో ఆర్యన్ భాషా కుటుంబం.**

**2. సైనో - టిబెటన్ భాషా కుటుంబం.**

**3. ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబం.**

**4. ద్రావిడ భాషా కుటుంబం.**

## 1. ఇండో ఆర్యన్ భాషా కుటుంబం.

ఇండో ఆర్యన్ భాషలన్నింటికి సంస్కృతం మూల భాష. సంస్కృత భాషకు, యూరప్ ఖండంలోని గ్రీక్, లాటిన్ మరికొన్ని ప్రాచీన భాషలకు సోదర సంబంధం ఉంది. ఈ భాషలు నిర్మాణంలోను, స్వరూపంలోను దగ్గర సంబంధం కల్గి ఉండడం వల్ల వీటిని "ఇండో-యూరోపియన్ భాషా కుటుంబం" అని పేర్కొన్నారు. ఇందులోని ఒక శాఖ "ఇండో - ఆర్యన్ భాషా కుటుంబం". సంస్కృత భాష ఈ భాషా కుటుంబానికి చెందినది. అవంతి, శౌరసేని, పైశాచి, మరాఠి, రాజస్థానీ, ఒరియా, పంజాబి, గుజరాతి, కాశ్మీరి, కొంకిణి మొదలైన భాషలన్నీ సంస్కృ తం నుండి ఉద్భవించాయి.


మన దేశానికి ఆర్యుల రాకతో వచ్చిన భాష సంస్కృతం. సుమారు మూడు నాలుగు వేల సంవత్సరాలకు పూర్వం ఆర్యులు మనదేశానికి వలస వచ్చినట్లు కొందరి చరిత్రకారుల అభిప్రాయం. మన దేశానికి ఆర్యులు రాక ముందు వారు ఆసియా ప్రాంతంలోను లేదా మధ్యధరా ప్రాంతంలోనో నివసించేవారు. వీరిలో ఒక గుంపు పశ్చిమ దిశగా వలస వెళ్ళినట్లు మరొక గుంపు తూర్పు దిశగా పర్షియా దేశం మీదుగా భారతదేశం తరలివచ్చినట్లు చరిత్రకారులు నిర్ణయించారు. ఆర్యులు రెండు శాఖలుగా చీలి అటువైపు యూరప్ ప్రాంతాలకు ఇటు తూర్పు దేశాలకు వలసపోవడం వల్ల గ్రీక్, లాటిన్, కెల్టిక్, జర్మానిక్ మొదలైన ప్రాచీన భాషలు, పర్షియన్, సంస్కృతం వంటి ప్రాచ్య భాషలు ఆయా వలస దేశ ప్రాంతాలలో పరిణమించాయని భాషా చరిత్రకారుల సిద్ధాంతం. ఈ భాషల మధ్య గల సంబంధం సోదర సంబంధం వంటిది. ప్రాచీన కాలంలోనే ఆర్యులు అటు యూరప్ వరకు, ఇటు ఇండియా వరకు వ్యాపించిన కారణంగా తొలి ఆర్యుల్ని "ఇండో-యూరోపియన్స్" అనీ, వీరు వ్యవహరించిన భాషకు "మూల ఇండో-యూరోపియన్" అని భాషాశాస్త్రజ్ఞులు తెలిపారు. సంస్కృతంలో తొలి రచనలుగా కనపడేవి వేదాలు.

## 2. సైనో - టిబెటన్ భాషా కుటుంబం:

చైనా, టిబెటిన్, బర్మా, థాయ్‌లాండ్ వంటి దేశాల్లో వ్యవహరించే భాషలు ఈ భాషా కుటుంబానికి చెందుతాయి. మన దేశంలో ఈ కుటుంబానికి చెందిన భాషలు సుమారు వంద దాకా ఉన్నాయి. వాటిలో బోడ్, మణిపురి, లుషాయి, గారో, మూతిబ, నాగజాతి భాషలు ముఖ్యమైనవి. ఈ కుటుంబానికి చెందిన భాషలు చాలా వరకు "వాగ్రూప భాషలు". ప్రస్తుతం కొన్నింటికి లిపిని కల్పించి పాఠశాలలో బోధిస్తున్నారు.

### 3. ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబం:

ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో ఇండియా, బర్మా, ఇండో-చైనా, మలేషియా దీవుల్లో వ్యవహారంలో ఉన్న మరొక భాషా కుటుంబం. మన దేశంలో బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, అస్సాం, అండమాన్ దీవుల్లో ఈ కుటుంబానికి సంబంధించిన భాషలు సుమారు ఇరవైదాకా ఉన్నాయి. వీటిలో ముఖ్యమైనవి సంతాలి, ముండారి మొదలైనవి.




### 4. ద్రావిడ భాషా కుటుంబం:

సుమారు ఒక శతాబ్దం క్రితం వరకు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం మొదలైన దక్షిణాది భాషలన్నింటికి కూడా సంస్కృతమే మూలమని పండితులు భావించారు. కనుకనే "జనని సంస్కృతంబు సకల భాషలకు" అని ప్రాచీన కవులు పేర్కొన్నారు. కాని రాస్మస్ రాస్క్ (Rasmus Rask) అనే జర్మన్ భాషా శాస్త్రజ్ఞుడు 1816 నుండి 1823 వరకు అనేక దేశాలు పర్యటించి, ద్రావిడ భాషలను గూర్చి పరిశోధించి, అవి సంస్కృత భాష కంటె భిన్నమైన ద్రావిడ భాషకు చెందినవని నిరూపించాడు. ద్రావిడ భాషల మధ్య సోదర సంబంధం ఉంది. కాబట్టి ఈ ద్రావిడ భాషలకు మూలం "మూలద్రావిడ భాష"గా పరిగణించారు. కనుకనే ఇతనిని ద్రావిడ భాషా వాదానికి మూలపురుషునిగా కీర్తించారు. మొట్టమొదట ద్రావిడ భాషలపై కాల్డ్‌వెల్ విశేష పరిశోధన చేసి "A Comparative Grammar of the Dravidian or South Indian Family of Languages" అనే గ్రంథాన్ని రచించాడు. తర్వాత ఈ భాషలకు కాల్డ్‌వెల్ (Cald well) ద్రావిడ భాషలనే పేరు పెట్టాడు. ఈ తులనాత్మక వ్యాకరణం వెలుగులోనికి వచ్చినప్పటి నుండి పాశ్చాత్యులు అనేకులు ద్రావిడ భాషలపై పరిశోధనలు చేశారు. వారిలో కిటెల్, గుండర్ట్, యూల్ బ్లాక్, విన్ స్లో, పోప్, బ్రౌన్, ఆర్డెన్, క్యాంప్‌బెల్, గ్రియర్‌సన్,గ్రిగ్‌నార్డ్,



8th Std _Telugu_Reader-Full Book.indd 8 03-06-2019 13:50:09

ఎమినో, బరో మొదలైనవారున్నారు. ప్రాచ్య భాషా శాస్త్రజ్ఞులు కూడా ఎందరో ద్రావిడ భాషలపై పరిశోధనలు గావించారు. వారిలో ప్రధానులు – ఎస్.కె.ఛటర్జీ, కె.వి.సుబ్బయ్య, గిడుగు సీతాపతి, కోరాడ రామకృష్ణయ్య, గంటిజోగి సోమయాజి, భద్రిరాజు కృష్ణమూర్తి, పి.యస్.సుబ్రహ్మణ్యం మున్నగువారు. వీరందరూ ఎన్నో వ్యాసాలు, గ్రంథాలు ప్రకటించారు.

### నాగరిక, అనాగరిక భాషలు

కాల్డ్‌వెల్ రాసిన "A Comparative Grammar of the Dravidian or South Indian Family of Languages" గ్రంథంలో తమిళం, మలయాళం, తెలుగు, కన్నడం, తుళు, కొడుగు అనే ఆరు భాషల్ని నాగరిక భాషలుగా (సాహిత్య భాషలు), తొద, కోత, గోండి, కూయి, కూడుఖ్, రాజమహల్ (మాల్తో) అనే ఆరు భాషల్ని అనాగరిక (సాహిత్య రహిత భాషలు) భాషలని పేర్కొన్నాడు. కాల్డ్‌వెల్ తన గ్రంథంలో కేవలం పన్నెండు ద్రావిడ భాషలనే పేర్కొన్నాడు.

### ద్రావిడ భాషల వర్గీకరణ:

ఆధునిక భాషావేత్తలు భౌగోళికంగా, ఇంకా పలు అంశాల ఆధారంగా ద్రావిడ భాషలను ప్రధానంగా మూడు వర్గాలుగా విభజించారు. ఇందులో మొత్తం 25 ద్రావిడ భాషలు కలవని పేర్కొని వాటిని ఈ కింది విధంగా విభజించారు.

**ఉత్తర ద్రావిడ భాషలు:** 1. కూడుఖ్ 2. మాల్తో 3.బ్రాహూయి

**మధ్య ద్రావిడ భాషలు:** 4. తెలుగు 5. కుయి 6. కువి 7. కొండ 8. గోండి 9. కొలామి 10. నాయికి 11. పర్జి 12. ఒల్లారి 13. గదబ 14. పెంగొ 15. మండ

**దక్షిణ ద్రావిడ భాషలు:** 16. తమిళం 17. మలయాళం 18.కన్నడం 19.తుళు 20. కొడగు 21. తొద 22. కోత 23. బడగ 24. ఇరుళ 25. కొరగ

భారతదేశంలో ఈ ద్రావిడ భాషలను సుమారు 20 కోట్లకు పైగా మాట్లాడుతున్నారు. ద్రావిడభాషల్లో ఎంతో విలువైన సాహిత్యమున్న భాషలు – తమిళం, కన్నడం, తెలుగు, మలయాళం

1. ద్రావిడ భాషల్లో అతి ప్రాచీనమైన భాష తమిళం; క్రీ.శ. 1వ శతాబ్దం నాటికి సంగ సాహిత్యం ఉంది. "తొల్కాపియం" ను ఆది కావ్యంగా పరిగణిస్తున్నారు.
2. కన్నడ సాహిత్యం 10 వ శతాబ్దంలోనే విలసిల్లింది. "కవిరాజమార్గ" అనే లక్షణ గ్రంథం లభించిన మొదటి రచన. పంప రచించిన "విక్రమార్జున విజయమే" మొదటి కావ్యం.
3. తెలుగులో 11వ శతాబ్దంలో నన్నయ రచించిన మహాభారతమే ఆదికావ్యం.
4. క్రీ.శ. 12వ శతాబ్దంలో చేరన్ రచించిన రామచరితమే మలయాళ భాషలో మొదటి కావ్యం.

భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత ప్రజాస్వామ్య పద్ధతులద్వారా దేశపాలనకు అవసరమైన రాజ్యాంగాన్ని తయారుచేశారు. అప్పుడు భారత రాజ్యాంగంలో 18 భాషలు జాతీయ భాషలుగా గుర్తించబడ్డాయి. అవి తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, పంజాబి, మరాఠి, బెంగాలి, హిందీ, గుజరాతి, అస్సామి, సింధి, కొంకణి, మణిపురి, నేపాలి మొదలైనవి. భారతదేశపు అధికార భాషగా "హిందీ"ని గుర్తించారు. ఇలా భారతదేశంలో లిఖిత రూపంలో ఉన్న భాషలు చాలా తక్కువ. మౌఖిక రూపంలో జన వ్యవహారంలో ఉన్న భాషలు ఎక్కువ.



8th Std _Telugu_Reader-Full Book.indd 9 03-06-2019 13:50:09



## అభ్యాస వేదిక

### I. అర్థాలు.

1. ప్రాచ్య భాషలు = తూర్పు భాషలు
2. లిఖితరూపం = రాతరూపం
3. లక్షణ గ్రంథం = వ్యాకరణ గ్రంథం
4. పాశ్చాత్యులు = పశ్చిమ దేశస్థులు

### II. ప్రకృతి – వికృతి

1. భాష – బాస
2. కావ్యం – కబ్బం

### III. కలిపి రాయండి

1. శత + అబ్దం =
2. భాషలు + అన్నింటికి =
3. మొదలు + ఐన =
4. ప్రాచీనము + ఐన =

### IV. ఖాళీలను పూరించండి:

1. అర్థవంతమైన శబ్దాలను ______________ రూపంలో వెలువరించేది భాష.
2. మనదేశంలో సుమారు ______________ కు పైగా భాషలున్నాయి.
3. భారతదేశంలో ______________ భాషాకుటుంబాలున్నాయి.
4. ద్రావిడ భాషలకు మూలం ______________ అని గుర్తించారు.
5. గ్రంథరచనకు వీలుకాని భాషలను ______________ అని అంటారు.

### V. ప్రశ్నలు

1. "భాష" అంటె ఏమిటి?
2. భారతదేశంలో ఎన్ని భాషాకుటుంబాలు ఉన్నాయి? అవి ఏవి?
3. నాగరిక భాషలేవి?
4. అనాగరిక భాషలేవి?
5. మన రాజ్యాంగం గుర్తించిన జాతీయ భాషలు ఎన్ని?

### VI. విద్యార్థులకు సూచన

1. మన రాజ్యాంగం గుర్తించిన భాషల పేర్లతో ఒక పట్టికను తయారుచేయండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 10 03-06-2019 13:50:09

## VII ఉపాధ్యాయులకు సూచన

1. సోదర భాషలపట్ల విద్యార్థులకు భాషాభిమానాన్ని పెంపొందించండి..

## ప్రణాళికా పని

మీరు నేర్చుకొన్న ఈ పాఠం ఆధారంగా కింది ప్రణాళికా పనిని చేయండి.

**భారతదేశంలోని భాషా కుటుంబాలు**

- ఇండో ఆర్యన్ భాషా కుటుంబం.
- సైనో – టిబెటన్ భాషా కుటుంబం.
- ఆస్ట్రో–ఏషియాటిక్ భాషా కుటుంబం.
- ద్రావిడ భాషా కుటుంబం.

| | | | |
|---|---|---|---|
| | | | |

### సూక్తి

ఉలిదెబ్బలు తిన్నప్పుడే రాయి శిల్పంగా మారుతుంది.

ఎదురుదెబ్బలు తిన్నప్పుడే విజయం ప్రాప్తిస్తుంది.



8th Std _Telugu_Reader-Full Book.indd 11 03-06-2019 13:50:09

ఉపవాచకం

విభాగం 1

# 1.3. కల్నల్ కాలిన్ మెకంజీ



ఆంగ్లేయులు మన దేశాన్ని మూడు వందల ఏళ్ళు పాలించారు. ఇంగ్లండు నుండి వచ్చిన అధికారులలో దాదాపు 90 శాతం మంది మన దేశాన్ని దోచుకున్నారు. తక్కిన 10 శాతంలో కొందరు మాత్రం మన దేశాన్ని, మన భాషలను సంస్కృతిని గౌరవించారు. అలా తెలుగు ప్రజలు మరువరానివారిలో మొదటి ఆంగ్లేయుడు సర్ థామస్ మన్రో. ఇతను శాంతి భద్రతలను సుస్థిరపరచి రైతులకు ఎంతగానో సహాయపడ్డాడు.

చెదపురుగులకు ఆహారం అవుతున్న తెలుగు కావ్యాలను వేలాదిగా సేకరించి వాటికి శుద్ధ ప్రతులను రాయించి తెలుగు భాషకు నిఘంటువును సమకూర్చి తెలుగు సాహిత్యానికి మహోపకారం చేసిన దొర సి.పి. బ్రౌన్.

గోదావరిపై ఆనకట్ట కట్టించి, మరెన్నో జలాశయాలు నిర్మించి లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం కావించిన అన్నదాత సర్ ఆర్థర్ కాటన్.

మన చరిత్రకు కావలసిన ముడి సరుకును సమకూర్చి, మెకంజీ కైఫియత్తులుగా పేరుగాంచిన అమూల్యమైన చరిత్రలను మనకు అందించిన మహనీయుడు కల్నల్ కాలిన్ మెకంజీ.

మెకంజీ స్కాట్లాండుకు పడమరగా ఉన్న లూయీ అనే ద్వీపంలోని స్టార్నొవే అనే గ్రామంలో క్రీ.శ.1754లో జన్మించారు. తండ్రి మర్డొక్ మెకంజీ. తల్లి బార్బరా మెకంజీ. తండ్రి చిన్న వ్యాపారాలు చేస్తూ తన గ్రామంలో పోస్టుమాస్టర్‌గా ఉండేవారు.

స్టార్నొవేలోని బడిలో చదువు సాగించాడు కాలిన్ మెకంజీ. గణితం పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. కొంతకాలం స్టార్నొవే లోనే పన్నులు వసూలు చేసే ఆఫీసులో గుమస్తాగా పనిచేశాడు మెకంజీ. జాన్ నేపియర్ అనే సంపన్నుడు మెకంజీని తనకు సహాయకుడుగా నియమించుకున్నాడు. నేపియర్ పూర్వీకులలో గొప్పవాడైన జాన్ నేపియర్ చరిత్ర రాయడానికి కావలసిన ఆధారాలన్నీ సేకరించాడు. జాన్ నేపియర్ గణితశాస్త్రానికి చాలా అవసరమైన " సంవర్గమానాలు"లో గరిథమ్స్ కనిపెట్టాడు. దానికి కావలసిన విషయసేకరణలో మెకంజీ అతనికి చాలా సహాయపడ్డాడు. అప్పుడే భారతీయ గణితశాస్త్రం గురించి తెలుసుకున్నాడు.

నేపియర్ చనిపోయిన తర్వాత మెకంజీ 1782లో మద్రాసుకు (చెన్నపట్టణానికి) వచ్చాడు. ఈస్టిండియా కంపెనీ వారు ఇతనికి ఇంజనీరింగ్ శాఖలో ఉద్యోగమిచ్చారు. నేపియర్ అల్లుడు శామ్యూయల్ జాన్‌స్టన్ అప్పుడు మధురలో కంపెనీ ఉద్యోగిగా ఉండేవాడు. జాన్‌స్టన్ కోరిక మేరకు మధురలో కొంతకాలం ఉన్నాడు. అక్కడి పండితులతో స్నేహం చేసి భారతదేశ చరిత్రకు కావలసిన కొంత సామగ్రిని సంపాదించాడు.

ఇంజనీరింగ్ శాఖలో ఉద్యోగిగా ఉన్నందువలన కంపెనీ వారి సైన్యంతో పాటు దిండిగల్లు, కోయంబత్తూరు మొదలగు చోట్ల పని చేశాడు. 1784- 90 సంవత్సరాల మధ్య సర్కారు రాయలసీమ ప్రాంతాలలో పని చేశాడు. నెల్లూరు నుండి తూర్పు కనుమల ద్వారా రాయలసీమ ప్రాంతానికి రహదారి మార్గాల నమూనాలతో దేశ పటాలు తయారుచేశాడు. కొంతకాలం గుంటూరు ప్రాంతంలో పని చేశాడు. తన పనిని ఎంతో శ్రద్ధతో,



8th Std _Telugu_Reader-Full Book.indd 12 03-06-2019 13:50:09

తెలివితేటలతో చేసినందుకు మెచ్చుకొన్న కంపెనీవారు మెకంజీని గుంటూరు సీమను సర్వే చేయడానికి 1790లో అధికారిగా నియమించారు. 1792లో టిప్పుసుల్తాన్ అధీనంలోని శ్రీరంగపట్నం పై కారన్ వాలిస్ దాడి చేశాడు. అప్పుడు మెకంజీ కంపెనీ సైన్యపు ఇంజనీర్‌గా పనిచేశాడు. కారన్‌వాలిస్, మెకంజీని దత్త మండలాల (నేటి రాయలసీమ)తో పాటు నెల్లూరు సీమ సర్వే చేయడానికి నియమించారు. రాయలసీమ, నెల్లూరు ప్రాంతాలకు సంబంధించిన దేశ పటాన్ని, నైసర్గిక పటాన్ని మొట్టమొదట తయారు చేసినవాడు మెకంజీ.

**మీకు తెలుసా !**

మొట్టమొదటిసారిగా వేమన పద్యాలను సేకరించి ముద్రించి మనకు అందించినవారు సి.పి.బ్రౌన్. ఈయన "The Verses of Vemana" అనే గ్రంథాన్ని రాశారు. తెలుగు భాషకు ఎనలేని సేవచేసి 'కడప'లో ఉన్న తన ఇంటిని గ్రంథాలయంగా మార్చి తెలుగువారికి కానుకగా ఇచ్చిన మహనీయుడు సి.పి.బ్రౌన్.

ఈ సర్వే పనుల్లో భాగంగా దేశమంతా సంచారం చేశాడు. సుందరమైన దేవాలయాలను సందర్శించాడు. శాసనాల పట్ల ఆసక్తిని మరింత పెంచుకున్నాడు. ఆ కాలంలోనే ఏలూరులో ఉన్న కావలి వెంకట సుబ్బయ్యగారి కుమారులతో మెకంజీకి పరిచయం కలిగింది. వారు వెంకటనారాయణ, వెంకట బొర్రయ్య, వెంకట రామస్వామి, సీతయ్య గార్లు. వీరిలో బొర్రయ్య గొప్ప తెలివితేటలు గలవాడు. మెకంజీ యువకుడైన బొర్రయ్య సహాయంతో తెలుగు, కన్నడ శాసనాలలోని విషయాలను తెలుసుకున్నాడు. గ్రామ చరిత్రలు రాయడానికి, తాళపత్ర గ్రంథాలను సేకరించడానికి చరిత్రకుపయోగపడే నాణాలను సేకరించడానికి బొర్రయ్యకు వేతన మిచ్చి వినియోగించుకున్నాడు. బొర్రయ్య 27 ఏళ్ళ ప్రాయంలోనే చనిపోయాడు. ఆ వయసులోనే బొర్రయ్య చాలా విషయాలు సేకరించాడు. ఆ తర్వాత బొర్రయ్య తమ్ముడు లక్ష్మయ్య మెకంజీకి సహాయకుడయ్యాడు.

1810లో మెకంజీ మదరాసు ప్రాంత సర్వేయర్ జనరల్‌గా నియమించబడ్డాడు. 1811– 15లో జావా ద్వీప ఆక్రమణకు వెళ్లిన సైన్యంలోని ఇంజనీర్లకు అధికారిగా వెళ్ళాడు. ఆ తర్వాత 1816లో భారతదేశపు మొదటి సర్వేయర్ జనరల్‌గా నియమించబడ్డాడు.

1793 నుంచి 1816 వరకు దక్షిణ భారతదేశంలో ఉద్యోగం చేసినపుడు మెకంజీ తాళపత్ర గ్రంథాలు, వ్రాతప్రతులు 1560 వరకు సేకరించాడు. ఇవికాక అతని సేకరణలో ప్రధానమైనవి.

1. స్థానిక చరిత్రలు: 2070
2. శాసన పాఠాలు: 8076
3. దేశ పటాలు: 79
4. బొమ్మలు ( డ్రాయింగ్స్) : 2630
5. నాణాలు: 6218
6. శిల్ప చిత్రాలు: 106
7. పురాతన వస్తువులు: 40

మెకంజీ గురించి చెప్పేటప్పుడు బొర్రయ్యను మరవలేం. కంపెనీ కొలువు కోసం మచిలీపట్నంలో హిందుస్తానీ, పర్షియన్, ఆంగ్లభాషలను బాగా నేర్చుకున్నాడు. జైనుల వృత్తాంతం, మొఘలుల తర్వాత కర్ణాటకలోని సంఘటనలు" అను రచనలను ఆంగ్లంలో చేశాడు. మెకంజీ బొర్రయ్యను ఎంతగానో ఆదరించాడు. తన ఆస్తిలో కొంత భాగం బొర్రయ్యకు చెందేటట్లు వీలునామా రాశాడు. బొర్రయ్య తమ్ముడు కావలి వెంకట రామస్వామి

మొట్టమొదటిసారి దక్కన్ కవుల జీవిత చరిత్రలు రాశాడు. తెలుగు కవుల జీవిత చరిత్రలను గ్రంథస్తం చేసిన వారిలో మొదటివాడు బొర్రయ్య.

మెకంజీ సొంత పైకం 15 వేల రూపాయలు ఖర్చుచేసి తాళపత్రాలు, శాసనాలు, నాణాలు మొదలగువాటిని సేకరించాడు. మెకంజీ మరణానంతరం ఈస్టిండియా కంపెనీ తరఫున వారన్ హేస్టింగ్స్ 10 వేల డాలర్లకు కొన్నాడు.

మెకంజీ కృషి వల్లే అమరావతిలో బౌద్ధ స్థూపమున్న విషయం వెల్లడైంది. 1792లో అమరావతిని దర్శించిన మెకంజీ వెంకటాద్రినాయుడుగారిని కలుసుకొని అమరావతి స్థూపం యొక్క వర్ణనను ఏషియాటిక్ సొసైటీ వారి సంపుటాలలో ప్రచురించాడు. హైందవ విజ్ఞాన మందిరానికి కావలి బొర్రయ్య అను మహాద్వారం నాకు లభించిందని మెకంజీ రాశాడు.

వారన్ హేస్టింగ్స్ సంస్కృతం, అరబ్బీ, ఫారసీ, జపనీస్, బర్మీస్ భాషలలోని తాళపత్ర గ్రంథాలను, శిల్పాలు, నాణాలు మొదలగువాటిని ఇంగ్లాండుకు పంపాడు.

దక్షిణ భారతదేశ భాషలలోని స్థానిక చరిత్రలు, తాళపత్రాలు మొత్తం సంఖ్య 5,31,255. ఇవన్నీ మద్రాసు ప్రాచ్య లిఖిత భాండాగారంలో భద్రపరచబడినాయి. దాదాపు 40 ఏళ్ళు మన చరిత్రకు కావలసిన వస్తు సామాగ్రిని సేకరించాడు. ప్రపంచ చరిత్రలో అన్ని చారిత్రక పరికరాలు సేకరించినవారు మరొకరు లేరు. మెకంజీ 1821లో కలకత్తాలో చనిపోయారు. నలభై ఏళ్ళ తర్వాత మెకంజీ సేకరించిన కైఫీయత్తులలో చాలావాటికి శుద్ధ ప్రతులను రాయించి ఆ గ్రంథాలను మనకిచ్చిన మరో మహనీయుడు సి.పి.బ్రౌన్.



## అభ్యాస వేదిక

**ప్రశ్నలు:**

1. మెకంజీ ఎక్కడ జన్మించాడు? విద్యాభ్యాసం ఎక్కడ జరిగింది?
2. తెలుగుదేశానికి, తెలుగు భాషకు సేవ చేసిన ఆంగ్లేయులను తెలపండి.
3. మెకంజీ సర్వేయర్‌గా ఏయే ప్రాంతాల్లో పనిచేశారు?
4. మెకంజీ సేకరించిన తాళపత్రాలు, రాతప్రతులు మొదలగు వాటిని వివరించండి.
5. బొర్రయ్య గురించి క్లుప్తంగా రాయండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 14 03-06-2019 13:50:09

వ్యాకరణం

# విభాగం 1

# 1.4 తెలుగు వర్ణమాల - వర్గీకరణ

తెలుగు భాషా వర్ణ సమామ్నాయాన్ని వర్ణమాలని అంటారు. భాషలో లిపి సంకేతాలను ఏర్పరుస్తున్నప్పుడు ఆ భాషలో ఎన్ని ధ్వనులను ఉచ్చరిస్తున్నారో అన్ని ధ్వనులకు లిపి సంకేతాలను ఏర్పాటు చేస్తారు. వర్ణమాలను అక్షరాలు, ధ్వనులు, వర్ణాలు అని కూడా పిలుస్తారు. మూడింటికి గల స్వల్ప భేదాన్ని గమనించటం అవసరం.

**1. ధ్వని:-** వ్యక్తి వాగింద్రియాల నుండి వెలువడి భాషాజ్ఞానానికి తోడ్పడే శబ్దం ధ్వని.

ఉదా॥ చ చే    జ జే

**2. వర్ణం:-** అర్థభేదక శక్తి కలిగిన ధ్వనిని వర్ణం అంటారు.

ఉదా॥ ఆట - పాట

కంప - గంప

**3. అక్షరం:-** వర్ణాలకు ఏర్పరచుకొన్న లిపి సంకేతాలు అక్షరాలు. అక్షరం తప్పనిసరిగా ఒక అచ్చును కలిగి ఉంటుంది.

ఉదా॥ అమ్మ - ఇందులో అక్షరాలు రెండు, ధ్వనులు నాలుగు.

వాగింద్రియ వ్యాపారం వలన కలిగే భేదాలను బట్టి వర్ణమాలలోని అక్షరాలు రూపొందాయి. క్షరం లేనిది అక్షరం. అనగా నాశనం లేనిది అక్షరం. అక్షరాలు కలిసి పదాలు, పదాలు కలిసి వాక్యాలు, వాక్యాలు కలిసి భాష ఏర్పడింది. భాషకు మూలం అక్షరం.

**అక్షరాలను మూడు వర్గాలుగా విభజించవచ్చును.** అవి:

1. అచ్చులు    2. హల్లులు    3. ఉభయాక్షరాలు

**1. అచ్చులు:-** **'అ'** నుండి **'ఔ'** వరకు గల 16 అక్షరాలను అచ్చులని అంటారు. వీటిని **స్వరాలు** అని కూడా అంటారు.

ఉదా॥ **అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ**



8th Std _Telugu_Reader-Full Book.indd 15    03-06-2019 13:50:10

**2. హల్లులు:-** **'క'** నుండి **'హ'** వరకు గల 37 అక్షరాలను హల్లులని అంటారు. వీటిని **వ్యంజనాలు** అని కూడా పిలుస్తారు. ఇవి అచ్చుల సహాయంతో ఉచ్చరించబడుతాయి.

ఉదా॥ క్ +అ = క

క, ఖ, గ, ఘ, ఙ,

చ, చ఼, ఛ, జ, జ఼, ఝ, ఞ

ట, ఠ, డ, ఢ, ణ

త, థ, ద, ధ, న

ప, ఫ, బ, భ, మ

య, ర, ఱ, ల, ళ, వ,

శ, ష, స, హ

**3. ఉభయాక్షరాలు:-**

ఉభయ మంటే రెండు. అచ్చులతోగాని, హల్లులతోగాని చేరి పలుకబడు అక్షరాలను ఉభయాక్షరాలు అని అంటారు. వీటిని విడిగా పలుకలేం. ఇవి మూడు అక్షరాలు. అవి:

ఉదా॥ ం, ఁ, ః

**అచ్చుల వర్గీకరణ**

**1. హ్రస్వాలు :** పొట్టిగా పలుకబడేవి.

ఉదా॥ అ, ఇ, ఉ, ఋ, ఎ, ఒ

**2. దీర్ఘాలు :** దీర్ఘంగా పలుకబడేవి.

ఉదా॥ ఆ, ఈ, ఊ, ౠ,ఏ, ఓ

**3. వ్రకములు :** వంకరగా పలుకబడేవి.

ఉదా॥ ఎ,ఏ, ఒ,ఓ

**4. వక్రతమములు :** మిక్కిలి వంకరగా పలుకబడేవి.

ఉదా॥ ఐ, ఔ

**సూక్తి**

"లక్షలకన్నా అక్షరం మిన్న".



8th Std _Telugu_Reader-Full Book.indd 16 03-06-2019 13:50:10

పద్యభాగం

# విభాగం 2

# 2.1. కుసుమోపదేశం

డా॥ వానమామలై వరదాచార్యులు

## అభ్యసన లక్ష్యాలు

1. మానవ జీవిత పరమార్థాన్ని తెలుసుకోవడం.
2. పువ్వులాగా ఆనందంగా, సేవా గుణంతో జీవించాలని గుర్తించడం.

## కవి పరిచయం



| | | |
|---|---|---|
| కవి | : | డా॥ వానమామలై వరదాచార్యులు |
| కాలం | : | 1912- 1984 |
| జన్మస్థలం | : | మడికొండ, వరంగల్ జిల్లా |
| రచనలు | : | పోతన చరిత్రం, మణిమాల, సూక్తి వైజయంతి, జయధ్వజం, భోగినీలాస్యం, కూలిపోయే కొమ్మ, రైతు బిడ్డ మొదలగునవి. |
| బిరుదులు | : | అభినవ పోతన, అభినవ కాళిదాసు, మధురకవి, కవి చక్రవర్తి. |
| శైలి | : | వీరి శైలి తేటతెలుగు పద ప్రయోగాలతో సులభంగా ఉంటుంది. |

## పాఠ్యభాగ నేపథ్యం

ఎంతకాలం బతికామన్నది కాదు, ఎలా బతికామన్నదే ముఖ్యమని, పరోపకార బుద్ధితో జీవించడంలోనే సంతృప్తి, గొప్పదనం ఉన్నాయని చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం

1.* పుష్పమా! నీదు చరితమ్ము పూర్ణమగును
ఒక్క రెన్నాళ్ళలో నేమి దక్కె నీకు?
మంచివాసనల నెడంద నుంచికొనియు
చిత్రవర్ణాల పోషాకుఁ జేసికొనియు

2. కడుపునిండారఁ దేనెపాల్గుడుచుచుండి
తీగెటుయ్యల న్ముదముతో నూగుచుంటి
వగ్రిమస్థానమున క్షణ మ్మాగవైతి
కూర్చు తేనెను తుమ్మెదల్ గుడిచిపోయె



8th Std _Telugu_Reader-Full Book.indd 17 03-06-2019 13:50:10



3. అందమెల్లను మట్టిలో నడఁగిపోయె
కోమలత నెల్ల యెండలు కుములఁజేసే
ఆ సువాసన న్వాయువు లపహరించె
నొక్క రెన్నాళ్ళలో నేమి దక్కె నీకు?

4. రాలిపడి మాతృ భూపూజఁ దేలుమనుటె
ఉన్న రెన్నాళ్ళె నవ్వుచు నుండుమనుటె
యునికి కగ్రిమస్థానమే యొప్పుననుటొ
వని సువాసనవలె కీర్తివైభవములు



8th Std _Telugu_Reader-Full Book.indd 18 03-06-2019 13:50:10

**ఆలోచించండి ! చెప్పండి?**

1. పగటిపూట వికసించే పుష్పాలేవి?
2. రాత్రివేళ మాత్రం వికసించే పుష్పాలేవి?

5. వ్యాప్తి గావింపుమనుటొ యీ వసుధపైని
విత్త మదియొ మధూకర వృత్తిసేయు
బీదలకె తేనెవలె పంచివేయు మనుటొ
యిట్టి లోకసేవారతు కెవనికేని

6. పెత్తనము దేవతల తలస్బీర మిడదె
అందమున సుందరుల తలక్రిందుc గాదె!
మా యంతరంగాల మాధురిమ సొంపు
మా యెదల నుదయించు మంచివాసన పెంపు

7. మీ మనమ్ములc గలదె యో మానవుల్లార
* అనుచు మము పరిహాసమాడు గతి నిత్యమ్ము
నవ్వుదువె యో చిన్నిపువ్వు కోమలిరో!
మావలెనె మీరు తలమానికా లగుదురే





8th Std _Telugu_Reader-Full Book.indd 19 03-06-2019 13:50:11

8. మా తీరు ముక్కుముత్యాలగుదురే మీరు
మా దండలకు గళము మరలుకొన దెట్లు
అత్యంత ప్రేమతో నలముకొనదెట్లు
అనుచు మము ప్రతిదినమ్మపహసించెడి ననఁగ
నవ్వుటే యీ రీతి పువ్వుకోమలిరో!

**భావం:**

అనేక రకాల అందమైన రంగులను అద్దుకుని మంచి వాసనలను గుండెలో నింపుకొన్న ఓపుష్పమా! నీ జీవితం ధన్యమైంది. కాని ఒకటి రెండు రోజుల నీ జీవిత కాలంలో నీకు మిగులుతున్నదేమిటి?

కడుపునిండా పాలు, తేనెలను నింపుకొని తీగల ఉయ్యాల మీద సంతోషంతో ఊగుతుంటావు. చిటారు కొమ్మన నువ్వు పూయగానే నీలోని తేనెలను తుమ్మెదలు తాగిపోతాయి.

పుష్పమా! నీ అందమంతా మట్టి కింద అణిగిపోతుంది. నీ సౌకుమార్యమంతా ఎండలకు కమిలిపోతుంది. నీ సువాసనలను గాలి దొంగిలిస్తుంది. ఒకటి రెండు రోజుల నీ జీవిత కాలంలో నీకు మిగులుతున్నదేమిటి?

భూమి మీద రాలిపడిన పువ్వు మాతృభూమికి పూజచేయమని సందేశమిస్తూంది. తనలాగే జీవించి ఉన్న రెండు రోజులు నవ్వుతూ బతకమని చెపుతోంది. కొమ్మ పైనే పూస్తూ ఉంటే ఉన్నత స్థానంలోనే ఉండాలని నిరూపిస్తుంది. లోకంలో మన కీర్తి ప్రతిష్ఠలు పూల సువాసనలాగ వ్యాప్తిచెందాలని కోరుకుంటూంది.

తుమ్మెదలకు తాను తేనెను పంచినట్టు మన వద్దనున్న ధనాన్ని బీదసాదలకు పంచిపెట్టాలని చెపుతున్నది. ఇలా లోకానికి సేవ చేసేవారికి ఉన్నత స్థానం తప్పక దొరుకుతుంది. పువ్వు దేవతల తలమీదే కదా స్థానం సంపాదించేది. పూల అందాలకు సుందరీమణులు కూడా తల దించుతారు.

'ఓ మానవుల్లారా! మా హృదయాల్లోని మాధుర్యం, అందం, మా మనసులో ఉండే సువాసనలు మీలో ఉన్నాయా?' అని మమ్మల్ని ఎప్పుడూ వేళాకోళం చేస్తున్నట్లుగా నవ్వుతుంటారెందుకు? మాలాగా మనుషులు ఉన్నత స్థాయిని అందుకోగలరా? మమ్మల్ని ముత్యాల ముక్కుపుడకగా అలంకరించుకుంటారు. మీలో అలాంటి ముత్యాల్లాంటి మనుషులున్నారా? మేము పూలదండలుగా మారి మీ మెడలో వేలాడుతూ హృదయాలకు హత్తుకునిపోతాం. అలా మీరు సాటి మనుషులను హృదయాలకు హత్తుకుని సహృదయతతో ఉంటారా? అని పూలు మనుషులను సున్నితంగా ప్రశ్నిస్తున్నాయి.



8th Std _Telugu_Reader-Full Book.indd 20 03-06-2019 13:50:11

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. ఎడంద = మనసు
2. వర్ణాలు = రంగులు
3. కోమలం = అందం
4. వసుధ = భూమి
5. మధూకరం = తుమ్మెద
6. మధురిమ = తీయదనం
7. పరిహాసమాడు = వేళాకోళమాడు
8. తలమానికం = మిక్కిలి గొప్పతనం
9. కుసుమం = పువ్వు

### II. పర్యాయపదాలు

1. హృదయం – ఎద, మనసు
2. కుసుమం – పుష్పం, పువ్వు
3. వసుధ – భూమి, అవని

### III. ప్రకృతి– వికృతి

1. కీర్తి – కీరితి
2. నిత్యం – నిత్తెం
3. భూమి – బూమి

### IV. కింది పదాలను విడదీసి రాయండి

1. కుసుమోపదేశం =
2. అందమెల్లను =
3. వృత్తి సేయు =

### V. సొంత వాక్యాలు రాయండి

1. చరిత్ర –
2. సువాసన –
3. అంతరంగం –
4. పరిహాసం –



8th Std _Telugu_Reader-Full Book.indd 21 03-06-2019 13:50:11

## VI. ప్రశ్నలు

1. పూల జీవితం ఎలా ధన్యమైంది?
2. పూవు మనిషికి ఎలాంటి సందేశమిస్తోంది?
3. మానవులు తమ ధనాన్ని ఎవరికి పంచాలని పూవు భావిస్తోంది?
4. పూవు మనుషులను ఏమని ప్రశ్నించింది?
5. ఈ పాఠానికి 'కుసుమోపదేశం' అనే పేరు సమంజసమేనా? ఎందుకు?

## VII. విద్యార్థులకు సూచన

1. పుష్పవిలాపం- పద్యాలను సేకరించండి.
2. పూలను గురించిన కవితలను ఇతర భాషల్లోంచి సేకరించండి.

## VIII. ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థుల చేత పుష్పాల పైన కవితలు రాసే విధంగా ప్రోత్సహించండి.
2. పద్యాలను విద్యార్థుల చేత రాగయుక్తంగా పాడించండి.

## ప్రణాళికా పని

1. మీ పరిసరాలలో లభించే రకరకాల పూలను సేకరించి పుష్పగుచ్ఛం తయారుచేయండి.
2. రంగురంగుల పూల మొక్కలు గల అందమైన పూలతోట చిత్రాన్ని గీయండి. ఆ పూలతోట మీద ఒక కవిత రాయండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 22 03-06-2019 13:50:11

గద్యభాగం

# విభాగం 2

# 2.2. చింతచెట్టు

## అభ్యసన లక్ష్యాలు

1. చింతచెట్టు వలన చాలా ఉపయోగాలున్నాయని తెలుసుకోవడం.
2. " పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లని " తెలుసుకోవడం.

## పాఠ్యభాగ నేపథ్యం

చెట్లతో మనకు అవినాభావ సంబంధం ఉన్నది. చెట్ల ఆకులు, పూలు, కాయలు మొదలుకొని కాండం వరకు అనేక రకాలుగా ఉపయోగపడుతున్నాయి. అటువంటి వాటిలో ఒకటైన 'చింతచెట్టు' గురించి తెలియజేస్తూ చెట్లను పెంచితే అవి మనలను కాపాడుతాయని చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.





8th Std _Telugu_Reader-Full Book.indd 23 03-06-2019 13:50:12

అరెరే...... పిల్లలూ......! ఇక్కడికి రండి.....! నా దగ్గరకు రండి. బాగా ఆటలాడి అలసిపోయినట్లున్నారు. నా నీడకు రండి. క్షణంలో మీ అలసట మాయమైపోతుంది. నేను గుబురుగ గొడుగులాగా ఉన్నాను. నా నీడ చల్లగా ఉంటుంది. నాలుగు చింతకాయలు కోసుకొని తింటూ, నా మాటలు వింటూ కూర్చోండి. నా గురించి మీ పెద్దోళ్ళకు బాగా తెలుసు. మీరు కూడా తెలుసుకోవాలని చెబుతున్నాను.



ఆటపాటలంటె మీకెంతో ఇష్టం కదా! నా కొమ్మలకు తాళ్ళను కట్టి ఉయ్యాలలూగుతుంటె ఎంత ఆనందం! చెప్పడానికి మాటలు చాలవు. ఊగి చూడండి. మీకు తెలుస్తుంది. తాళ్ళు తేలేదని బాధపడకండి. నా కొమ్మలను పట్టుకొని ఊగొచ్చు, కొమ్మలిరిగి కింద పడతాయని భయపడకండి. నేను గట్టిదాన్ని కొమ్మల మీద 'కోతి కొమ్మచ్చి' కూడా ఆడుతారు. ఈ ఆటలో ఎంత ఆనందం! నా మానుకున్న తొర్రలోకి తొంగి చూడండొక సారి . దాగుడుమూతలు ఆడేటప్పుడు దీంట్లో దాక్కొనేవాళ్ళు.

నా గింజలను పగులగొట్టి చిట్టిబొత్తు ఆట ఆడుతారు. పందెం వేయడానికి గవ్వలకు బదులు నా గింజలను వాడుతారు. అష్టా చెమ్మ, పులి జూదం, వామన గుంటలు ...... ఇలాంటి ఆటలు ఆడాలంటే నేనుండాల్సిందే. ఇవన్నీ తెలివిని పెంచే ఆటలు, కొత్త ఆటలు వచ్చాక ఇవన్నీ మరుగునపడిపోయాయి.పూర్వం లెక్కలు నేర్పడానికి నా గింజలనే వాడేవాళ్ళు. ఇంతకూ నా గింజ ముట్టి చూశారా? ఎంత గట్టిగా ఉందో! అందుకే ఎవరైనా బలిష్టంగా ఉండేవాడిని "చింతగింజ"లాగా ఉన్నాడంటారు. నేను ఎక్కడైనా దొరుకుతాను. అందుకే ఎవరైనా డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేస్తుంటే డబ్బులను "చింత గింజల్లాగా ఖర్చు పెడుతున్నాడంటారు". కాని నా గింజలంత లెక్కలేనివేం గాదు. చింత గింజలంతా సేకరించి అంగట్లో ఇస్తే, దానికి సమానంగా ఉప్పు, ఇతర వస్తువులు ఇచ్చేవాళ్ళు. నా గింజల పైన బొమ్మలు గీస్తారు. పై పొట్టు తీసి లోపలి తెల్లభాగాన్ని అందమైన శిల్పంగా చెక్కే కళాకారులు ఉన్నారు. నా విలువ వారికి తెలుసు.

ఇక తిండి విషయం చెప్పుకొందాం. నా చిగురు, పూత, కాయ, పండుతో ఎన్నో వంటకాలు తయారు చేస్తారు. నేను లేకుంటే ముద్ద లోపలికి దిగుతుందా? నేనెప్పుడు ఖాళీగా ఉండను. మొదట చిగురు, తరువాత పూత. ఆ తరువాత కాయ. ఆపై పండు. మళ్ళీ చిగురు....... ఇలా నాకు తీరికే ఉండదు. సోమరితనమంటే నాకస్సలు పడదు. అది మంచిది కాదు.ఎప్పుడూ ఏదో పనిలో మునిగిపోయే వాడిని గురించి వీనికి "చింత చెట్టంత తీరిక" అంటారు. నా చిగురు, పూతతో పప్పు, తొక్కు చేసుకుంటారు. ఇక చింతకాయ..... అంటుంటేనే



8th Std _Telugu_Reader-Full Book.indd 24 03-06-2019 13:50:12

నోట్లో నీళ్ళూరుతున్నాయి కదా! చింతకాయంటె మీకు బాగా ఇష్టమని నాకు తెలుసు. బడికి వెళ్ళేటప్పుడు చింతకాయలను,ఉప్పును పుస్తకాల సంచిలో పెట్టుకోవడం నాకు తెలియదనుకున్నారా! ఒకప్పుడు ఎవరైనా తప్పు చేస్తే కొట్టడానికి నా బర్రలనే వాడేవాళ్ళు. మీ పెద్దలు చింతకాయ అంబలి చేసేవాళ్ళు. గొంగళ్ళు తయారు చేసేటప్పుడు ఈ అంబలిని వాడుతారు. మిరపకాయ నాకు మంచి మిత్రుడు. నన్ను, పండు మిరపకాయను కలిపి తొక్కులు (పచ్చళ్ళు) చేస్తారు. చింతకాయ తొక్కును ఏడాది పొడుగునా నిల్వ జేసుకొని తింటారు. పాత చింతకాయ తొక్కు పత్యానికి మంచిది. బలమైనది కూడా. అందుకే “చింతకాయ తొక్కు–దేవునికి మొక్కు” అన్నారు పెద్దలు. ఈ రెండు మనల్ని కాపాడుతాయని వాళ్ళ ఆలోచన. జ్వరమొచ్చి తగ్గిన తరువాత నాలిక రుచి తప్పుతుంది.అప్పుడు పాత చింతకాయ తొక్కు నాలికకు తగిలితే స్వర్గం కనిపిస్తుంది.

ఇక నా పండు “చింతపండు.” పప్పు, తొక్కు, పచ్చి పులుసు, పప్పుచారు, పులిహోర జేయడానికి నేను కావలసిందే. పచ్చిపులుసు పేదోళ్ళ అమృతం. ఎంత రుచిగా ఉంటుందో! చింతపండు పులిహోర అంటేనే నోరూరుతుంది. గుడిలో ప్రసాదం గుర్తొస్తుంది కదా! ఉగాది పచ్చడి నేను లేకుండా తయారవుతుందా! ఇత్తడి, రాగి పాత్రలను, పంచలోహ విగ్రహాలను పాత చింతపండుతో తోమితే తళ తళ మెరుస్తాయి. నాతో ఇన్ని ఉపయోగాలున్నాయి. కాబట్టి నన్ను చెరువు గట్టున, రహదారుల ప్రక్కన, పొలాల దగ్గర, ఇండ్ల దగ్గర మురిపెంగ పెంచుకుంటారు. దేవాలయాల పక్కన, జాతర్లు జరిగే చోట గుంపులు గుంపులుగా పెంచుతారు. దీనివల్ల నీడకు నీడ, చల్లదనానికి చల్లదనం. ఇటువంటి చింతచెట్ల గుంపును “చింతతోపు” అంటారు. హైదరాబాద్‌లోని పెద్ద బస్టాండ్ కట్టింది ఈ చింతతోపులోనే. అందుకే దీనికి “ఇమ్లీబన్ బస్టాండ్”అని పేరు. “ఇమ్లీ” అంటే చింతకాయ, “బన్”అంటే వనం.



ఇంకో విషయం హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రి ఆవరణలో 1908 సం॥లో మూసీ నదికి వరదలు వచ్చినప్పుడు దాదాపు 150 మంది దాకా నా మీద ఎక్కి ప్రాణాలు దక్కించుకున్నారు. రోడ్డు విస్తరణ సమయంలో దారికడ్డంగా ఉన్నానని సర్కారోళ్ళు నన్ను నరికేస్తానంటే అక్కడి ప్రజలు నన్ను నరకనియ్యలేదు. ఇప్పటికీ నన్ను భాగ్యనగరం ప్రజలు గౌరవంగా చూసుకుంటున్నారు.



8th Std _Telugu_Reader-Full Book.indd 25 03-06-2019 13:50:14

నేను రుచినే కాదు ఆరోగ్యాన్ని గూడా ఇస్తాను. నాలో 'సి' విటమిన్ ఎక్కువగా ఉన్నది. ఇది శరీరానికి ఎంతో మంచిది. చింతపుల్లల తోటి పండ్లు తోమితే పండ్లకు, చిగుళ్ళకు మంచిది. నా ఆకుల తోటి కాపడం పెట్టుకుంటే ఒంటి నొప్పులు తగ్గుతాయి. నా బెరడు మందులకు పనికొస్తుంది. చింతపండు పులుసు, చారు మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. నీళ్ళలోని ఫ్లోరైడ్‌తో వచ్చే రోగాలను కూడా తగ్గిస్తుంది.

> **ఆలోచించండి ! చెప్పండి?**
>
> 1. మనం ఇంటిలో "తులసి చెట్టును"పూజిస్తాం. ఎందుకు?
> 2. ప్రపంచంలోనే అతిపెద్ద వృక్షం ఏది?

నేను వంటలోకే కాదు. వంట చేయడానికి కూడా కట్టెలిస్తాను. నా బొగ్గులకు ఒక ప్రత్యేకత ఉన్నది. అవి కణకణ మండుతాయి. ఎక్కువ వేడినిస్తాయి. ఎక్కువసేపు కాలుతాయి. అందుకే "చింత నిప్పు" అన్న మాట పుట్టింది. కోపంతో కండ్లు ఎర్రగా మారినప్పుడు ఈ మాట వాడుతారు. అలాగే ఎటువంటి స్థితిలో అయినా పౌరుషంగా ఉండేవాణ్ణి చూస్తే "చింత చచ్చినా పులుపు చావలేదని" అంటారు. నేను అంత సులభంగా రాలను. అందుకే "మంత్రాలకు చింతకాయలు రాలవు" అన్న మాట పుట్టింది. చిలుకు దోటితో కొమ్మలను పట్టి ఊపితే గుత్తులు గుత్తులుగా రాలుతాయి. ఇది చూసి, ఎవరైనా గుంపులుగా పడితే "చింతకాయలల్లె రాలిపోతున్నారు" అంటారు. కొద్దిగా గూడ చింతలేకుండా బ్రతికే వాడిని చూసి వీనికి "చింతాకంత చింత కూడా లేదురా!"అంటారు.

విన్నారా! నా పేరును గూడ ఎంత చక్కగా వాడుకున్నారో! తెలిసింది కదా! నేను మీకు ఎన్ని రకాలుగా మేలు జేస్తానో! నాకు ఆయుషు గూడ ఎక్కువే! ఎక్కువ కాలం బ్రతుకుతాను. మీ బ్రతుకుకు ఆధారమవుతాను. చింత చెట్టు ఉంటే చాలు. మీకు ఏ చీకూ చింతలు ఉండవు. సరే! మీ అలసట తీరింది కదా! ఇక ఇంటికి వెళ్ళండి. ఇంకో మాట. నా దగ్గరకు వచ్చిన వాళ్లను వొట్టి చేతులతో పంపను. ఇదిగో నా చిగురు తింటూ వెళ్ళండి. ఇన్ని చింతకాయలు తీసుకెళ్ళి అమ్మకియ్యండి.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. గొంగళ్ళు = దుప్పట్లు
2. సర్కారు = ప్రభుత్వం
3. భాగ్యనగరం = హైదరాబాదు.
4. చింతబర్ర = చింత బెత్తం

### II. ప్రకృతి –వికృతి

1. దేవాలయం – దేవళం
2. కళ – కల
3. శిల్పం – శిల



8th Std _Telugu_Reader-Full Book.indd 26 03-06-2019 13:50:14

## III. కింది పదాలను కలిపి రాయండి.

1. చింత + ఆకు =
2. మీకు + ఎంతో =
3. కొమ్మలు + ఇరిగి =

## IV. కింది ఖాళీలను పూరించండి

1. నా గింజలను పగులగొట్టి.----------- ఆడుతారు.
2. చింతకాయ తొక్కు ------------- మొక్కు.
3. ఇమ్లీ అంటే --------
4. చింత చచ్చినా -------- చావలేదని అంటారు.

## V. ప్రశ్నలు


1. చింతచెట్టు దగ్గర ఏ ఆటలు ఆడుతారు?
2. చింతపండు వలన ఉపయోగాలేవి?
3. చింతగింజలనుపయోగించి ఏ ఆటలు ఆడుతారు?
4. చింతచెట్లను ఎక్కడెక్కడ పెంచుతారు?
5. చింతచెట్ల వలన ఉపయోగాలేవి?

## VI. విద్యార్థులకు సూచన

1. మీ ఇంటి దగ్గర ఖాళీ ప్రదేశాల్లో చెట్లను పెంచండి.
2 . చెట్లు ఔషధాలుగా ఎలా ఉపయోగపడుతున్నాయి- మీ అవ్వాతాతలను అడిగి తెలుసుకోండి.

## VII. ఉపాధ్యాయులకు సూచన

1. బడిలో చెట్లను పెంచే బాధ్యతను విద్యార్థులకు ఇవ్వండి.
2. ప్రతి విద్యార్థి వారి పుట్టినరోజునాడు ఒక చెట్టును నాటే విధంగా ప్రోత్సహించండి.
   ప్రణాళికా పని



## ప్రణాళికా పని

1. వేప చెట్టు వలన ఏ విధమైన ఉపయోగాలున్నాయో చార్టు ద్వారా వివరించండి.
2. పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో ఒక వ్యాసం రాయండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 27 03-06-2019 13:50:14

విభాగం 2

ఉపవాచకం

# 2.3 చిన్నారి కల

ప్రజ్ఞకు ఆరోజు కొత్త పుస్తకాలు వచ్చాయి. తన వద్ద చాలా కథల పుస్తకాలు కూడా ఉన్నాయి. కథల పుస్తకాలు, తరగతి పుస్తకాలను సర్దుకోవాలనుకుంది. పుస్తకాల అల్మారా పైభాగం ఖాళీ చేయాలి. ఆ చోటు దుమ్ముతోను, కాగితం సంచుల తోను నిండి ఉంది. ప్రజ్ఞ కాగితపు సంచులన్నీ చెత్త బుట్టలో పారేసింది. అల్మారా లోపల పుస్తకాలను చక్కగా అమర్చింది. అలసిపోయిన ప్రజ్ఞ తనకిష్టమైన కథల పుస్తకం చదువుకుంటూ నిద్రపోయింది.



నిద్రపోయిన ప్రజ్ఞకు కల వచ్చింది. కలలో తాను పారేసిన కాగితపు సంచులన్నీ ఒక దగ్గర చేరి మాట్లాడుకుంటున్నాయి.

ఆ మాటలను ప్రజ్ఞ శ్రద్ధగా వింటుంది.

“ఇప్పుడు మనల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంతకుముందైతే ప్రజ్ఞ వాళ్ళ అమ్మానాన్నలు మనల్ని చాలా జాగ్రత్తగా దాచి పెట్టి వాడేవారు.” అన్నది ఓ సంచి.

“ఇప్పుడంతా ప్లాస్టిక్ యుగమే కదా! కాగితపు సంచులు ఎవరికి కావాలి? కుర్చీలు, బల్లలు, గిన్నెలు, డబ్బాలు అన్నీ ప్లాస్టిక్ మయమే! ఎటు చూసినా ప్లాస్టిక్! ప్లాస్టిక్! చివరికి ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే జెండాలు, ఫోటోలు కూడా బట్టతో చేసినవి కాక ప్లాస్టిక్‌వే కదా! అందరికీ ప్లాస్టిక్ పిచ్చే పట్టింది.” అన్నది మరో సంచి.

ఈ మాటలు విన్న ప్రజ్ఞ కాగితపు సంచులతో ఇలా అన్నది. “అవును మరి! ప్లాస్టిక్‌తో ఎన్నో లాభాలున్నాయి. కాబట్టే అందరికీ ప్లాస్టిక్‌పై మోజు పెరిగింది. ప్లాస్టిక్ వస్తువులు ఆకర్షణీయంగా ఉంటాయి. మట్టి వస్తువులలాగా అవి తొందరగా పగిలిపోవు. అలాగే కాగితపు వస్తువులలాగా నీళ్ళు తగలగానే చినిగిపోవు. స్టీలు వస్తువుల లెక్క ఎక్కువ ఖరీదు కూడా ఉండవు.”

“ప్లాస్టిక్‌తో ఎంతో నష్టం ఉంది. అది తెలుసా నీకు?’ అని మరో కాగితపు సంచి ప్రజ్ఞతో అన్నది.



8th Std _Telugu_Reader-Full Book.indd 28 03-06-2019 13:50:15



"తెలియదు" అన్న ప్రజ్ఞతో కాగితపు సంచి ఇలా అన్నది. అందుకే "విను! కాగితపు సంచులు, మట్టి వస్తువులు, కట్టె వస్తువులు పాడైనప్పుడు వాటిని పారేస్తారు కదా! అవి కొన్ని రోజుల తర్వాత కరిగి మట్టిలో కలుస్తాయి. కానీ, ప్లాస్టిక్ వస్తువులను పారేస్తే అవి మట్టిలో కలిసిపోవు, మట్టి అంతా ప్లాస్టిక్‌మయమవుతుంది.

ప్లాస్టిక్ వస్తువులు, సంచులు ఎన్ని సంవత్సరాలైనా నశించకుండా భూమి పొరల్లో అలాగే ఉండి, పంటలు పండకుండా చేస్తాయి. ఈ ప్లాస్టిక్/ పాలిథిన్ సంచులు చెరువులు, కాలువలు, జలాశయాల్లో ఉండి నీటిలో ఉన్న చేపలు, కప్పలు, తాబేళ్లను చనిపోయేటట్లు చేస్తాయి. కాలుష్యానికి కారణాలవుతున్నాయి. పోనీ! వాటిని కాల్చేద్దాం అని అనుకుంటే కరిగిన ఆ ప్లాస్టిక్ నుండి విషవాయువులు విడుదలై జీవకోటికి ముప్పు జరిగే ప్రమాదం ఉన్నది తెలుసా?" అన్నది కాగితపు సంచి.

"అయితే సరే! ప్లాస్టిక్ పర్యావరణాన్ని పాడు చేస్తుంది. నష్టపరుస్తుందని నమ్ముదాం. కానీ మనం ప్లాస్టిక్ వాడటం మానేసి, కాగితాన్నే వాడడం మొదలుపెడితే ఎంత కాగితమైనా సరిపోదు కదా! అందుకు ఎన్నో చెట్లను నరికి వేయాల్సి వస్తుంది కదా! దీనివల్ల పర్యావరణం నష్టపోదా! చెప్పండి." అని ప్రజ్ఞ ఎదురు ప్రశ్న వేసింది.

పెద్ద కాగితపు సంచి ప్రజ్ఞకు నచ్చచెబుతూ ఇలా అంది. "మన అవసరాలకు కావలసినంత వినియోగించుకోవడంలో తప్పులేదు. కానీ వృథా చేయడం సరికాదు. గాంధీ గారు "ప్రకృతి వనరులు మనిషి అవసరాలకు కావలసినంతగా ఉన్నాయి. కానీ వాటిని వృథా చేసేంతగా వనరులు మనకు లేవు" అన్నారు. మనం కాగితాన్ని పద్ధతిగా, పొదుపుగా వాడుకుంటే అనవసరంగా ఎక్కువ చెట్లను నరకాల్సిన పని కూడా ఉండదు.



8th Std _Telugu_Reader-Full Book.indd 29 03-06-2019 13:50:15

"మరో మాట ప్రజ్ఞా! ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటారనుకో! చెట్లకు కొదవే ఉండదు కదా! నీకు గుర్తుందా! మన పక్కింటి రుత్విక్ పుట్టినప్పుడు వాళ్ళ నాన్న శీను అంకుల్ గుర్తుగా అదే రోజు ఓ వేప మొక్కను నాటాడు. నువ్వు కూడా నీ ప్రతి పుట్టినరోజు నాడు ఒక మొక్క నాటితే ఎంత బాగుంటుందో ఆలోచించు" అని అంది.

"ఔను నిజంగానే మంచి ఆలోచన. చాలా మంచి మాటలు చెప్పావు. ఇప్పుడే అఖిల్, మనోజ్ఞ, నిఖిల్, లిఖిత, నితీశ్, శివ వాళ్ళందరికీ ఈ విషయం చెబుతాను. మీ సలహా తప్పక పాటిస్తాం. తప్పక చెట్లను నాటుతాం" అంది ప్రజ్ఞ.

"మరి అలాగని నాకు మాట ఇవ్వు" అని ఓ చిన్న కాగితపు సంచి అనగానే, ప్రజ్ఞ చిరునవ్వు నవ్వి "నేను మీకు మాట ఇస్తున్నా. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి మీ కాగితంతో తయారైన వస్తువులనే ఎక్కువగా వినియోగిస్తాం." అంది. ఇంతలోనే "ప్రజ్ఞా! లే, తెల్లవారింది" అంటూ ప్రజ్ఞను వాళ్ళమ్మ నిద్ర లేపింది.

ప్రజ్ఞ వెంటనే లేచి చెత్తబుట్ట దగ్గరకు పోయి చెత్తబుట్టలో పడేసిన కాగితపు సంచులను తీసి దుమ్ముదులిపి జాగ్రత్తగా అల్మారాలో సర్దింది. అది చూసి వాళ్ళ అమ్మ చిరునవ్వు నవ్వింది.



## అభ్యాస వేదిక

**ప్రశ్నలు:**

1. ప్రజ్ఞకు ఏ విధమైన కల వచ్చింది?
2. కలలో ప్రజ్ఞతో మాట్లాడిన వారెవరు?
3. ప్లాస్టిక్‌లోని లాభనష్టాలను రాయండి?
4. ప్లాస్టిక్ వాడడం వలన జీవకోటికి కలిగే ప్రమాదం ఎటువంటిది?
5. చెట్లను నాటడం వల్ల కలిగే ఉపయోగాలేమి?

## నీతి పద్యాలు

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సమతీ!

**భావం:** మేలు చేసిన వానికి తిరిగి మేలు చేయడంలో ఆశ్చర్యం లేదు. కాని కీడు చేసిన వానికి కూడా ఏ కారణం లేకుండానే ఎవడు మేలు చేస్తాడో వాడే గొప్పవాడు.



8th Std _Telugu_Reader-Full Book.indd 30 03-06-2019 13:50:15

వ్యాకరణం

# విభాగం 2

# 2.4 తెలుగు వర్ణమాల - వర్గీకరణ

## హల్లులు - వర్గీకరణ

ధ్వని విధానాన్ని బట్టి హల్లులను రెండు రకాలుగా విభజించవచ్చు.



### మొదటి విభజన

1. పరుషాలు :- కఠినంగా పలుకబడేవి.

   ఉదా॥ క, చ, ట, త, ప

2. సరళాలు :- తేలికగా సరళంగా పలుకబడేవి.

   ఉదా॥ గ, జ, డ, ద, బ

3. స్థిరాలు :- స్థిరమైన ఉచ్చారణ కలిగినవి స్థిరాలు. పరుష, సరళాలు గాక మిగిలిన హల్లులు స్థిరాలు.

   ఉదా॥ ఖ, ఛ, ఠ, థ, ఫ, ఘ, ఝ, ఢ, ధ, భ

**ముఖయంత్ర పటం**

| | |
|---|---|
| 1. నాసికా రంధ్రం | 2. నాసికా కుహరం |
| 3. ఓష్ఠ్యం | 4. వర్త్స్యం |
| 5. పార్శ్వం | 6. మూర్ధం |
| 7. తాలువు | 8. కాకలం |
| 9. ఓష్ఠ్యం | 10. దంతం |
| 11. జిహ్వాగ్రం | 12. జిహ్వ మధ్యం |
| 13. జిహ్వ ప్రష్ఠం | 14. గళగర్తం |
| 15. జిహ్వ మూలం | 16. గోజిహ్వక |
| 17. స్వర పేటిక | 18. నాద తంత్రికలు |
| 19. శ్వాస నాళిక | 20. ఆహార నాళిక |

### రెండవ విభజన

1. కంఠ్యాలు:-కంఠం నుండి పలుకబడే వాటిని కంఠ్యాలని అంటారు.

   ఉదా॥ అ, ఆ, క, ఖ, గ, ఘ

2. తాలవ్యాలు :- తాలువుల సహాయంతో ఉచ్చరింపబడే వాటిని తాలవ్యాలని అంటారు.

   ఉదా॥ ఇ, ఈ, ఎ, ఏ, ఐ, చ, ఛ, జ, ఝ, ఞ, య, శ

3. మూర్ధన్యాలు :- మూర్ధ భాగాన్ని నాలుక కొన తాకినప్పుడు ఏర్పడే వర్ణాలను మూర్ధన్యాలంటారు.

   ఉదా॥ ఋ, ౠ, ట, ఠ, డ, ఢ, ణ, ళ, ష



8th Std _Telugu_Reader-Full Book.indd 31 03-06-2019 13:50:16

4. దంతవ్యాలు :- దంతాల సహాయంతో ఉచ్చరింపబడే అక్షరాలను దంత్యాలని అంటారు.

ఉదా॥ చే, జే, త, థ, ద, ధ, న, ల, స

5. ఓష్ఠ్యాలు :- పెదవుల సహాయంతో పలుకబడే అక్షరాలను ఓష్ఠ్యాలని అంటారు..

ఉదా॥ ఉ, ఊ, ప, ఫ, బ, భ, మ

6. కంఠోష్ఠ్యాలు :- పెదవుల సహాయంతో కంఠం నుండి పలికే అక్షరాలను కంఠోష్ఠ్యాలని అంటారు.

ఉదా॥ ఒ, ఓ, ఔ

7. అనునాసికాలు :- ముక్కు సహాయంతో ఉచ్చరించే అక్షరాల్ని అనునాసికాలంటారు.

ఉదా॥ ఙ, ఞ, ణ, న, మ

8. దంతోష్ఠ్యం :- ఓష్ఠ్యాల సహాయంతో దంతం దగ్గర పుట్టే ధ్వనులను దంతోష్ఠ్యాలని అంటారు.

ఉదా॥ వ

## నీతి పద్యాలు

అల్పుడెప్పుడు పల్కు ఆడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినుర వేమ!

**భావం:** కంచును మోగిస్తే మంచి శబ్దం వస్తుంది. కంచు కన్నా ఎక్కువ విలువైన బంగారాన్ని మోగిస్తే శబ్దం తక్కువగా ఉంటుంది. అలాగే మంచివారు మర్యాదగా మాట్లాడుతారు. చెడ్డవారు ఆడంబరంగా మాట్లాడుతారు.



8th Std _Telugu_Reader-Full Book.indd 32 03-06-2019 13:50:16

పద్యభాగం

# విభాగం 3

# 3.1. బుక్కులు

శ్రీశ్రీ

## అభ్యసన లక్ష్యాలు

1. శ్రీశ్రీ కవితా వైభవాన్ని తెలుసుకోవడం.
2. తెలుగు కవిత్వంలో అంత్యప్రాసలను గూర్చి తెలుసుకోవడం.


## కవి పరిచయం



| | | |
|---|---|---|
| కవి | : | శ్రీశ్రీ |
| పూర్తిపేరు | : | శ్రీరంగం శ్రీనివాసరావు |
| కాలం | : | 1910 –1983 |
| రచనలు | : | మహాప్రస్థానం, ఖడ్గసృష్టి, చరమరాత్రి, ప్రభవ మొదలగునవి. |
| అవార్డులు | : | 1966లో సోవియట్ భూమి నెహ్రూ అవార్డు, 1973లో కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు, 1979లో శ్రీరాజ్యలక్ష్మి ఫౌండేషన్ వారి తొలి అవార్డును అందుకున్నారు. |

## పాఠ్యభాగ నేపథ్యం

20వ శతాబ్దాన్ని ప్రభావితం చేసిన కవులలో శ్రీశ్రీ అగ్రగణ్యుడు. ప్రాచీన సాహిత్యం అంతా పురాణాలు, ఇతిహాసాలు, ఊహాకల్పనలతో నిండిపోయింది. శ్రీశ్రీ వాటికి భిన్నంగా సామాన్యుని వేదనను, ఆకలిని వస్తువుగా చేసుకొని కవిత్వం రాశారు. నిన్నటి వరకు నిర్లక్ష్యం చేయబడిన సామాన్యుడు నేడు కవితా వస్తువైనాడు. అందుకే అగ్గిపుల్ల, కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ ఇలా దేనిపైనయినా కవిత రాయవచ్చు, ఎందుకంటే ఈ ప్రపంచం ఒక పద్మవ్యూహం, తన కవిత్వం తీరని దాహం .. అంటాడు శ్రీశ్రీ.





కుక్కపిల్లా,
అగ్గిపుల్లా,
సబ్బుబిళ్ళా –
హీనంగా చూడకు దేన్నీ:
కవితామయమేనోయ్ అన్నీ:






8th Std _Telugu_Reader-Full Book.indd 33 03-06-2019 13:50:16







రొట్టె ముక్కా

అరటి తొక్కా

బల్ల చెక్కా –

నీ వేపే చూస్తూ ఉంటాయ్:

తమ లోతు కనుక్కోమంటాయ్:

**ఆలోచించండి ! చెప్పండి?**

1. “అనంతం” ఎవరి ఆత్మకథ?
2. “తెలుగువీర లేవరా … దీక్షబూని సాగరా..” అనే గేయాన్ని రాసింది ఎవరు?





తలుపుగొళ్ళెం,

హారతిపళ్ళెం,

గుర్రపుకళ్ళెం –

కాదేది కవిత కనర్హం:

ఔనౌను శిల్ప మనర్ఘం:



ఉండాలోయ్ కవితావేశం:

కానీవోయ్ రస నిర్దేశం:

దొరకదటోయ్ శోభాలేశం:

కళ్ళంటూ ఉంటే చూసి

వాక్కుంటే వ్రాసీ;

ప్రపంచ మొక పద్మవ్యూహం:

కవిత్వ మొక తీరని దాహం:

**మీకు తెలుసా?**

**పద్మవ్యూహం**

ప్రాచీనకాలంలో యుద్ధం చేసేటప్పుడు చక్రవ్యూహం, పద్మవ్యూహం, త్రిశూలవ్యూహం అనే వ్యూహాలను పన్నేవారు. మహాభారత యుద్ధంలో ఉపయోగించిన యుద్ధ వ్యూహాలలో ఒకటి పద్మవ్యూహం. ఈ వ్యూహం ఏడు వలయాలలో కూడి ఉంటుంది. శత్రువులు ప్రవేశించడానికి దుర్భేధ్యంగా ఉంటుంది. మహాభారత కురుక్షేత్ర యుద్ధంలో పాండవులను సంహరించడానికి పద్మవ్యూహాన్ని పన్నగా అందులో అభిమన్యుడు చిక్కుకొని వీరోచితంగా పోరాడి మరణించాడు.



8th Std _Telugu_Reader-Full Book.indd 34 03-06-2019 13:50:17

### భావాలు

కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ – ఇవి చాలా సాధారణమైనవే అని భావించకండి. హీనంగా చూడకండి. కవిత్వం రాసే శక్తి మనలో ఉండాలే కాని ప్రతి వస్తువు కవితామయమే.

రొట్టెముక్కా, అరటితొక్కా, బల్లచెక్కా రోజూ మనం చూసేవే అయినా, లోతైన దృష్టితో చూస్తే వీటిలోను ఓ కవిత దాగుంటుంది.

తలుపుగొళ్ళెం, హారతిపళ్ళెం, గుర్రపుకళ్ళెం ఇలా ఏదైనా సరే! కవిత రాయడానికి అర్హత లేనిదంటూ ఏదీలేదు, ప్రతి వస్తువులోను కవితా శిల్పం ఉంది.

రసజ్ఞత, కవితావేశం, ప్రకృతి పరిశీలనా ఇవన్నీ ఉన్నప్పుడు మనం చూసే ప్రతి వస్తువు పైన కవిత రాయవచ్చు.

ఎంత రాసినా ఈ కవిత్వం తీరని దాహం లాంటిదే, ఈ ప్రపంచం బయటపడడానికి వీలుకాని పద్మవ్యూహం లాంటిది.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. ఋక్కులు = వేద భాగం
2. పళ్ళెం = భోజన పాత్ర
3. కళ్ళెం = గుఱ్ఱం నోట తగిలించి త్రిప్పు సాధనం
4. గొళ్ళెం = చిలుకు
5. దాహం = దప్పిక
6. హీనం = తక్కువ
7. పద్మవ్యూహం = యుద్ధాలలో ఒక వ్యూహం

### II. పర్యాయపదాలు

1. ప్రపంచం – లోకం, జగం
2. పళ్ళెం – పళ్ళెరం, పాత్ర
3. వ్యూహం – బలవిన్యాసం, రచన, మోహరం
4. గుర్రం – అశ్వం, తురగం



8th Std _Telugu_Reader-Full Book.indd 35 03-06-2019 13:50:17

### III. ప్రకృతి – వికృతి

1. కవిత – కైత
2. అగ్ని – అగ్గి
3. దాహం – దప్పి
4. శిల్పం – సిల

### IV. విడదీసి రాయండి

1. కవితావేశం –
2. కాదేది –
3. ఔనౌను –
4. వాక్కుంట –

### V. కింది పదాలకు సొంత వాక్యాలు రాయండి

1. అరటి తొక్క –
2. కుక్క పిల్ల –
3. దాహం –
4. కవిత –

### VI. ప్రశ్నలు

1. కవి దేనిని హీనంగా చూడకూడదు అన్నాడు?
2. కవిత రాయడానికి అర్హత కలిగినవి ఏవి?
3. కవిత రాయడానికి మనలో ఏముండాలి?
4. తీరని దాహం ఏది?

### VII. విద్యార్థులకు సూచన

1. శ్రీశ్రీ అభ్యుదయ కవి అని అతని రచనలను చదివి తెలుసుకోండి.

### VIII. ఉపాధ్యాయులకు సూచన

1. శ్రీశ్రీ కవితలను మరికొన్నింటిని విద్యార్థులకు పరిచయం చేయండి.




8th Std _Telugu_Reader-Full Book.indd 36 03-06-2019 13:50:17

## ప్రణాళికా పని


1. అంత్యప్రాస పదాలను రాయండి

| | |
|---|---|
| రొట్టెముక్కా | పళ్ళెం |
| అరటి తొక్కా | కళ్ళెం |
| | |
| | |
| | |

2. 'వి' తో అంతమయ్యే పదాలు రాయండి




3. 'ల' తో ప్రారంభమయ్యే పదాలు రాయండి.






8th Std _Telugu_Reader-Full Book.indd 37 03-06-2019 13:50:17

గద్యభాగం

# విభాగం 3

# 3.2. జీవ గడియారాలు

వింజనంసాటి రాఘవరావు

## అభ్యసన లక్ష్యాలు

1. ప్రకృతిలోని ప్రతి ప్రాణి విశిష్టమైనదని గుర్తించడం.
2. సమయపాలన ఆవశ్యకతను తెలుసుకోవడం.

"నా కోడి, కుంపటీ లేకపోతే తెల్లారదు" అందిట వెనకటికో ముసలమ్మ. కథ సంగతి పక్కకు పెడితే, అలారం గడియారం రాక ముందు మనిషికి సమయాన్ని తెలియజేసిన, ఇప్పటికీ తెలియజేస్తున్న జీవగడియారం కోడిపుంజు.

కోడిపుంజు సమయాన్ని ఎలా లెక్క కడుతుందో మనకు తెలీదు. కాని ప్రతి రోజూ దాదాపు ఒకే సమయానికి కూస్తుందన్న సంగతి మాత్రం మనకు తెలుసు. జీవ ప్రపంచంలో సమయాన్ని లెక్కకట్టగలిగేది ఒక్క కోడి మాత్రమేనా? ఇంకేవైనా జంతువులు లేదా వృక్షాలు ఉన్నాయా? ఉంటే అవి కాలాన్ని ఎలా లెక్కిస్తాయి? మనందరకూ వచ్చే అనుమానాలు ఇవి. వీటికి సమాధానం కోసం ప్రయత్నిద్దాం.

మళ్ళీ కోడిపుంజు దగ్గరకు వద్దాం. 'ఇంటి నింటా కోళ్లు ఉన్నవి కాని, కూసేందుకు కోడిలేదు' అని సామెత. కోడిపుంజు మాత్రమే కూస్తుందని మనకు తెలుసు. కోడిపుంజు వేకువ ఝామునే కాక పగలు కూడా చాలాసార్లు నియమిత సమయాల్లో కూస్తుంది. కానీ మనం దాన్ని పట్టించుకోం. ఎందుకంటే మనకు దాని అవసరం లేదు కాబట్టి. కాని కోడిపుంజు కూయడానికి కారణం దాని శరీరంలో ఉన్న, ఎవరికీ కనిపించని గడియారం. దాని ప్రభావం వల్ల అది అప్రయత్నంగానే కూస్తుంది. మనం ఏ ప్రయత్నం చేసినా కూయకుండా ఆపలేం.



మనుషులకు సంబంధించిన ఓ చిన్న ఉదాహరణ తీసుకుందాం. మనం రాత్రి వేళప్పుడు పడుకున్నా, రోజూ మనం నిద్రలేచే వేళకే మెలకువ వస్తుంది. మంచం దిగాలా వద్దా అన్నది మన నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఒక్క కోమాలోకి వెళ్లిన వాళ్లు తప్ప మిగిలిన వారెవరైనా నిర్విరామంగా నిద్రపోలేరు. మనకు రోజూ అన్నం తినే వేళకు ఆకలి వేస్తుంది. మరి మనకు మెలకువ కలిగించేది, రాత్రి కాగానే నిద్రపోవాలని సూచించేది, ఆకలి ద్వారా భోజన సమయం అయిందని గుర్తుచేసేందుకు మన శరీరంలో ఎక్కడో ఏదో ఒక అలారం గడియారం ఉండి ఉండాలి. ఈ గడియారాలు మనకు కనిపించకపోయినా వాటి ప్రభావం మనకు తెలుస్తూనే ఉంటుంది. మనకు అనుభవంలోకి వచ్చే, మనకు కనిపించకుండా మన శరీరంలోనే ఉన్న ఈ జీవ గడియారాల ప్రపంచంలోకి తొంగిచూద్దాం రండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 38 03-06-2019 13:50:18

భూమి మీద నివసించే జీవులన్నింటిలో జరిగే దైనందిన కార్యకలాపాలు, 24 గంటల ఆవృత్తి (Cycle) లో జరుగుతుంటాయన్నమాట. ఈ 24 గంటల కాలంలో, ఒక జీవి ప్రదర్శించే దైనందిన కార్యకలాపాలను దైనందిన లయలు లేదా సర్కేడియన్ రిథమ్స్ అంటారు.



మానవులలో ఎన్ని గంటలకు నిద్ర పోవాలి, ఎన్ని గంటలకు నిద్రలేవాలి, ఆహారం ఎప్పుడు తీసుకోవాలి అనే విషయాలు ఆరేడు నెలల వయసులో ఉన్నప్పుడే స్థిరపడతాయి.

చురుకుగా ఉండే సమయాన్ని ఆధారం చేసుకుని జంతు ప్రపంచంలోని జంతువులను రెండు వర్గాలుగా విభజించారు. దివాచరాలు- పగలు చురుగ్గా ఉండేవి. నిశాచరాలు- రాత్రివేళ చురుగ్గా ఉండేవి.

మన ఇంట్లో ఉండే ఎలుకలు, బొద్దింకలు, దోమలు ఇత్యాదులు రాత్రి వేళ మాత్రమే బయటకు వస్తాయి. పగలు విశ్రాంతి తీసుకుంటాయి. పిచ్చుకలు, కాకులు, అవులు, ఇతర జంతువులు పగలు చురుగ్గా ఉంటాయి. మానవునితో సహవాసం చేస్తున్నందుకు గాను కుక్క, పిల్లి వంటి జంతువులు పగటి వేళ మేలుకొని ఉన్నా, రాత్రిళ్లు మాత్రం చురుగ్గా ఉంటాయి. కారణం సహజసిద్ధంగా అవి రాత్రిళ్లు ఆహారం కోసం వేటాడతాయి. ఈ జీవులను శాస్త్రవేత్తలు రకరకాల పరీక్షలకు గురిచేశారు. ఉదాహరణకు రాత్రిపూట సంచరించే గబ్బిలాన్ని పగటి సమయంలో చీకటి గదిలో ఉంచడం, పగటిపూట సంచరించే ఉడతను రాత్రిపూట పగటిలా వెలుగులో ఉంచడం వంటివి. అన్ని పరీక్షలలోనూ, జీవులన్నీ ఈ దైనందిన లయలను నిర్దిష్ట క్రమంలోనే ప్రదర్శిస్తాయి అని రుజువైంది.



ఈ దైనందిన లయలు జంతువులకు మాత్రమే పరిమితం అనుకుంటే పొరపాటే. మొక్కలలో కూడా ఇవి ఉంటాయి. కొన్ని చెట్ల ఆకులు మన మాదిరిగా రాత్రికాగానే నిద్రపోయి తెల్లవారగానే మేలుకుంటాయి. చిక్కుడు జాతికి చెందిన కొన్ని మొక్కలలో ఆకులు ఉదయం నిక్కబొడుచుకొని ఉండి, సాయంత్రానికి వాలిపోతాయి. అలాగే పూలు వికసించడం కూడా. ఈ మొక్కలను పూర్తిగా చీకటిలో ఉంచినా, లేదా 24 గంటలూ వెలుగులో ఉంచినా వాటి పనిలో మార్పు రాదు. ఒక మల్లెపూవును పగటివేళ కటిక చీకటిగదిలో ఉంచినా కూడా వికసింపచేయడం సాధ్యం కాదు. ఈ విధంగా సూర్యుని వెలుతురు ఆధారం చేసుకొని జీవులు చూపే, ఈ మార్పులను పగటి లయలు – 'డయర్నల్ రిథమ్స్' అంటారు.

ఇంతకుముందు ఉదహరించిన లయలన్నీ శరీరం లోపలి నుండి జరిగేవే కాని, వాటిపై బయటి పరిస్థితుల ప్రభావం చాలా పరిమితంగా ఉంటుంది. అందుచేత వీటిని అంతర్గత లయలు అంటారు. ఈ లయలు గడియారంలోని 24 గంటలను పోలి ఉంటాయి. కాబట్టి వీనిని జీవగడియారం లేదా శరీరధర్మ గడియారం అనవచ్చు.



8th Std _Telugu_Reader-Full Book.indd 39 03-06-2019 13:50:18

ఇంతకూ ఈ గడియారాల వల్ల ఉపయోగాలేమిటి? వీటి అధ్యయనంవల్ల మనకు ప్రయోజనం ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు ముందు ముందు చూద్దాం.

మనం చేతి గడియారం చూచుకుని ఏ పని ఎప్పుడు చేయాలో నిర్ణయించుకున్నట్లే, జీవుల శరీరంలోని గడియారం ఏ సమయంలో జీవి ఒక పని సమర్థంగా చేయగలదో నిర్ణయిస్తుంది. మొక్కలు సూర్యుడు ఉండే పగటివేళ ఆహారాన్ని తయారు చేయగలుగుతాయి. అంటే రాత్రివేళ ఆకులు విస్తరించి ఉండడం వల్ల ఉపయోగం లేదన్నమాట.

సీతాకోకచిలుకలు పుట్టిన వెంటనే సూర్యతాపానికి గురి కాకుండా ఉండడానికి తెల్లవారుజామునే ప్యూపా నుండి బయటకు వస్తాయి. కీటకాలు మకరందం లభించే సమయాల్లో చురుగ్గా ఉంటాయి. మొక్కలు కూడా కీటకాలు చురుగ్గా ఉండే సమయాల్లోనే పుష్పాలను వికసింపజేసేస్తాయి. ఇది పరస్పర సంబంధాలపై ఆధారపడి ఉంటుంది.

ఒక జీవి పుట్టిన నాటి నుంచి ఏర్పడిన ఈ లయలు, ఆ జీవి బాహ్య పరిస్థితులు మారినా లయలు మాత్రం మారవు. అందుకే కాబోలు పుట్టుకతో వచ్చిన బుద్ధులు పుడకలతో కానిపోవు అంటారు మన వాళ్ళు.

సముద్రపు ఒడ్డున నివసించే 'ఫిడ్లర్ క్రాబ్' అనే వాయులీన పీత, ఉదయం ముదురు రంగులో ఉండి రాత్రిళ్ళు లేత రంగులకు మారిపోతుంది. బహుశః శత్రువుల నుండి రక్షించుకోవడానికి కాబోలు ఈ రంగులు మార్చడం దాన్ని ఎప్పుడూ వెలుతురు ఉండే ఎ.సి.గదిలోకి మార్చినా, రంగుల మార్పిడిలో మాత్రం తేడా రాలేదు. అంటే సూర్యునితో సంబంధం లేకుండానే ఈ లయ కొనసాగుతుందన్నమాట. "పీత కష్టాలు పీతవి". అలాగే నిద్ర గన్నేరు మొక్కలో ఆకుల కదలిక ఈ కోవకు చెందినదే.

మానవులలో ఆహారం తీసుకోవడం ఒక అలవాటుగా మారడం వల్ల ఈ లయలో కొంత మార్పు ఉండవచ్చు. ప్రతిరోజూ నియమబద్ధంగా ఆహారం తీసుకొనేవారికి, నిర్ణీత సమయానికి ఆకలి వేస్తుంది. రోజుకు ఒకసారి మాత్రమే భోజనం చేసేవారికి రోజులో ఒకసారి మాత్రమే ఆకలి వేస్తుంది. అలాగే నిద్ర మెలుకువ కూడా.

సంవత్సరం పొడుగునా పగలు, రాత్రి సమానంగా ఉండవు. మరి పగలు, రాత్రి సమానంగా లేనపుడు, పగటి లయలు ప్రదర్శించే జీవులు ఏం చేస్తాయి?

వేగంగా నడిచే గడియారాన్ని మనం రోజూ నిద్రలేవగానే సరిచేసుకున్నట్లుగా, ప్రతిరోజూ జీవుల శరీరంలోని ఈ కనిపించని గడియారం తన్ను తాను సరి చేసుకుంటుంది. ఈ గడియారాన్ని మనం కృత్రిమంగా కూడా సరిచేయవచ్చు. ఉదాహరణకు ఒక బొద్దింకను కొన్ని రోజులపాటు కృత్రిమ పగలు, రాత్రి వాతావరణంలో ఉంచితే దాని శరీరంలోని గడియారం ఈ కృత్రిమ లయకు అలవాటైపోతుంది. అలాగే మనం విమానంలో ఖండాంతర ప్రయాణం చేసినపుడు అక్కడి రాత్రి, పగలు భేదాలకు అలవాటుపడడానికి వారం రోజుల వరకూ సమయం పడుతుంది. దీన్ని 'జెట్‌లాగ్' అంటారు. అలాగే రాత్రి, పగలు షిఫ్ట్‌లలో పనిచేసేవారికి, ఈ తేడాకు అలవాటుపడటానికి కొంత సమయం పడుతుంది. ఎంత ప్రయత్నం చేసినా నిర్ణీత సమయాన్ని మించి మేల్కొని ఉండటం ఎవరికీ సాధ్యం కాదు.

24 గంటల సమయంలో జరిగే దైనందిన లయలే కాక ఇతర రకాల లయలు కూడా జీవులు ప్రదర్శిస్తాయి. చంద్రకళలకు అనుగుణంగా ఉండే ఈ లయలను చంద్రలయలు అంటారు. సముద్రపు ఒడ్డున నివసించే జీవులు సముద్రపు ఆటుపోట్లకు అనుగుణంగా ప్రవర్తిస్తాయి.



8th Std _Telugu_Reader-Full Book.indd 40 03-06-2019 13:50:18

ఆసక్తి కలిగించే మరొక విచిత్రమైన ఉదాహరణ ఏమిటంటే, సాధారణంగా చేపలు నీళ్ళలోనే గుడ్లు పెడతాయని మనందరకు తెలుసు. కాని కాలిఫోర్నియా తీరంలో ఉండే 'గ్రునియన్' అనే జాతి చేపలు సముద్రం పోటులో ఉండే సమయంలో తీరానికి వస్తాయి. ఆడచేపలు ఇసుకలో బొర్రెలు చేసి గుడ్లు పెడతాయి. అలలు తగ్గే సమయానికి చేపలు సముద్రంలోకి వెళ్లి పోతాయి. గుడ్లు నీటి మట్టానికి ఎగువగా ఉండి, వేడికి పొదగబడి పిల్లలౌతాయి. పెద్ద అలలు వచ్చే సమయంలో మాత్రమే గుడ్డు నుంచి పిల్లలు వెలువడి సముద్రంలోకి వెళ్లిపోతాయి.

మనందరకూ తెలిసిన మరో ఉదాహరణ: పెసలు, శెనగలు వంటి పప్పు గింజలు నానబెట్టినప్పుడు వాటిలో కొన్ని నానకుండా గట్టిగా ఉంటాయి. వాటిని ఎన్ని గంటలు నానబెట్టినా నానవు. వీటిని నిద్రావస్థలోనున్న గింజలంటారు. తర్వాతి సీజన్‌లో మాత్రమే మొలకెత్తుతాయి. అకాల వర్షాలు మొక్కల జాతి మొత్తాన్ని ధ్వంసం చేయకుండా ప్రకృతి చేసిన ఏర్పాటు ఇది. అలాగే మార్చి, ఏప్రిల్ నెలల్లో కోశాన్ని నిర్మించుకున్న సీతాకోకచిలుక లార్వాలు, వర్షాకాలం వచ్చిన తర్వాతే కోశం నుండి బయటకు వస్తాయి. ఎండాకాలంలో వాటికి ఆహారం లభ్యం కాదు. వాటిని నియంత్రించే కారకాలను గురించి పరిశోధన జరగాల్సి ఉంది. ఈ లయలు, గడియారాలు ఎలా పని చేస్తాయన్నది ఇంకా స్పష్టం కాకపోయినా, కణాలలో ఉండే కేంద్రకం ప్రధాన పాత్ర వహిస్తుంది అన్నది నిర్వివాదాంశం. ఇక నాడీవ్యవస్థ, హార్మోన్లు సంయుక్తంగా ఈ లయలను నిర్వహిస్తాయి.

ఈ లయలను మన కనుగుణంగా మార్చుకోవడంలో శాస్త్రవేత్తలు విజయం సాధించారు. ప్రధానంగా వ్యవసాయ రంగంలో వెలుతురు, చీకట్లను మార్చడం ద్వారా ఫలసాయాన్ని పెంచవచ్చని గుర్తించారు. కాబట్టే నేడు మనం ఋతువులతో సంబంధం లేకుండా కాయలు, పండ్లు పొందుతున్నాం.

మొక్కలు చైతన్యవంతంగా ఉన్నప్పుడే పోషకాలను అందించడం ద్వారా వృథావ్యయాన్ని తగ్గించి, అధిక దిగుబడిని సాధించవచ్చు. చేపలు, రొయ్యలు ఎప్పుడు ఆహారాన్ని ఎక్కువ తీసుకుంటాయో తెలియడం వలన చేపల చెరువు శుభ్రంగా ఉండడమే కాక వృథావ్యయం తగ్గుతుంది. కోళ్ల ఫారంలో ఎక్కువ సమయం వెలుగు ఉంచడం వల్ల గుడ్ల ఉత్పత్తి పెరగడం రైతులందరికీ తెలిసిందే. పగలు తక్కువ ఉన్న కాలంలో గొర్రెలలో ఉన్ని ఎక్కువవుతుంది . కాబట్టి ఎండాకాలం చీకటిలో ఉంచడం వలన ఉన్ని ఉత్పత్తి ఎక్కువ చేయవచ్చు. ఇక మన సంగతి, రక్తంలో కొలెస్టరాల్, గ్లూకోజ్‌ల శాతం లయబద్ధంగా మారుతుంది. కాబట్టి ఏ సమయంలో మనం మందులు వాడితే పూర్తిస్థాయిలో ఫలితం ఉంటుందో డాక్టర్లు నిర్ణయిస్తారు. ఉదాహరణకు ఆస్థమా రోగులలో రాత్రిళ్లు శ్వాస సమస్యలు అధికమౌతాయి. అంచేత ఎడ్రినలిన్ అనే ఇంజక్షన్ రాత్రిళ్ళు ఇస్తారు. అలాగే ఇన్సులిన్ ఇంజక్షన్ రక్తంలో గ్లూకోజ్ శాతం పెరిగినపుడే ఇవ్వాలి.





8th Std _Telugu_Reader-Full Book.indd 41 03-06-2019 13:50:19

తెలతెలవారుతుండగానే సందడి చేసే కాకులు, చీకట్లు ముసురుతుండగానే ముడుచుకుపోయే ఆకులు, ఇరవై ఒక్క రోజులు కాగానే గుడ్డులోంచి బయటకు వచ్చే కోడిపిల్ల ఇలా ఎన్నెన్నో మనకు ప్రకృతి నియమాలను తెలియజేస్తూంటాయి. ఇంత లయబద్ధంగా కదులుతున్న ప్రకృతిని చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది కదా! అందుకే ప్రకృతి తనను గురించి తెలుసుకోమంటూ నిరంతరం సవాళ్ళు విసురుతూనే ఉంటుంది.



## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. శరీరం = దేహం
2. పీత = ఎండ్రకాయ
3. ఉత్పత్తి = పుట్టుక
4. కుంపటి = పొయ్యి

### II. కలిపి రాయండి

1. ముసలి + అమ్మ =
2. లయలు + అన్నీ =
3. నిద్ర + అవస్థ =
4. మొలక + ఎత్తుతాయి =
5. పిల్లలు + ఔతాయి =

### III. ప్రకృతి – వికృతి

1. కథ – కత
2. భోజనం – బోనం
3. నిద్ర – నిదుర
4. ఆహారం – ఓగిరం
5. రాత్రి – రాతిరి

### IV. ఖాళీలను పూరించండి

1. “నా కోడీ, కుంపటీ ---- తెల్లారుదు.

2. ఇంటినిండా కోళ్ళు ఉన్నవి కాని ----- కోడిలేదు.



8th Std _Telugu_Reader-Full Book.indd 42 03-06-2019 13:50:19

3. సూర్యుని వెలుతురు ఆధారంగా జీవులు చూపే మార్పులు -------

4. కోడి గుడ్డులో నుంచి కోడిపిల్ల బయటికి రావడానికి ---- రోజులు పడుతుంది.

### V. కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1. కోడిపుంజు నిర్ణీత సమయాలలో కూయడానికి కారణాలేవి?
2. డయర్నల్ రిథమ్స్ అంటే ఏమిటి? వివరించండి.
3. జెట్‌లాగ్ అంటే ఏమిటి? వివరించండి.
4. జీవగడియారాలు పాఠం నుండి మీరు ఏమి గ్రహించారో సంక్షిప్తంగా రాయండి.

### VI. విద్యార్థులకు సూచన

1. పక్షుల పట్ల దయతో వ్యవహరించాలని తెలుసుకోండి.

### VII. ఉపాధ్యాయులకు సూచన

1. పర్యావరణ పరిరక్షణలో పక్షుల, జంతువుల పాత్రను వివరించండి.



## ప్రణాళికా పని

జంతువులు వాటి పనులను రాయండి

| జంతువుల పేర్లు | వాటి పనులు |
|---|---|
| కుక్క | కాపలాకాయడం |
| కోడిపుంజు | |
| గాడిద | |
| గుఱ్ఱం | |
| ఎద్దు | |
| ఏనుగు | |



8th Std _Telugu_Reader-Full Book.indd 43 03-06-2019 13:50:19

ఉపవాచకం

విభాగం 3

# 3.3. ప్రపంచ ప్రసిద్ధ క్యాన్సర్ వైద్య నిపుణుడు

## డా॥ నోరి దత్తాత్రేయుడు



జీవితాన్ని ప్రేమించినవాడు, భవిష్యత్తును గురించి కలగన్నవాడు ఎన్ని కష్టాలైనా ఇష్ట పూర్వకంగా భరిస్తూ తాను అనుకున్నది సాధించేంత వరకు విశ్రమించడు. తన అనుభవ పాఠాల్ని, పరిశోధన ఫలితాలను ప్రజలకు పంచి ఆనందాన్ని చవి చూస్తాడు. ఇలాంటి దివ్యమైన దీక్షతో జీవితాన్ని రూపొందించుకొని వైద్య వృత్తిలో కాలుమోపి భయంకరమైన క్యాన్సర్‌పై పరిశోధనలు చేస్తూ వ్యాధిగ్రస్తుల జీవితాలలో వెలుగులు నింపుతున్న ప్రపంచ ప్రసిద్ధ రేడియో అంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారి జీవిత విశేషాలను తెలుసుకుందాం.

కృష్ణాజిల్లా 'మంటాడ' గ్రామంలో నోరి సత్యనారాయణ, కనకదుర్గమ్మ దంపతులకు పదవ సంతానంగా 1947 అక్టోబర్ 21న దత్తాత్రేయుడు జన్మించారు. తండ్రి ఉపాధ్యాయుడు, తల్లి గృహిణి. ఐదుగురు ఆడపిల్లలు, ఐదుగురు మగపిల్లల్లో దత్తాత్రేయుడు చివరివాడు. ఐదవ ఏటనే తండ్రి మరణించటం వల్ల తల్లి పెంపకంలోనే పెరిగాడు. బందరులోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను పూర్తిచేశాడు. తరువాత పి.యు.సి, బి.యస్సీ డిగ్రీని బందరు జాతీయ కళాశాలలో చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. సరైన వైద్య సదుపాయం లేకపోవడం వల్ల, వైద్యం ఖరీదైనది కావడం వల్లనే తండ్రి మరణించాడని ఇలాగే ఎందరో జీవితాలను కోల్పోతున్నారని తల్లి తరచుగా చెబుతుండేది. ఈ మాటలు దత్తాత్రేయ మీద ఎంతగానో ప్రభావితం చూపాయి.

వైద్యున్ని కావాలని చిన్నతనంలోనే నిర్ణయించుకున్నారు. తమ మనసులోని కోరికను పెద్దమ్మ శ్రీమతి జొన్నలగడ్డ సుందరమ్మకు చెప్పారు. ఆమె ఆయన చదువుకు కావలసిన సహాయ సహకారాలందించింది. కర్నూలు వైద్య కళాశాలలో యం.బి.బి.యస్‌లో చేరారు. 1971లో ప్రథముడిగా ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థిగా నోరి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించేవారు. అందుచేత ప్రతి తరగతిలోనూ స్కాలర్‌షిప్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహించింది.

1972వ సంవత్సరంలో యం.బి.బి.యస్. పూర్తికాగానే గాంధీ ఆసుపత్రిలో వైద్యులుగా నియమితులయ్యారు. ఏడాది కాలంలోనే మంచి వైద్యులుగా గుర్తింపు పొందాడు.



8th Std _Telugu_Reader-Full Book.indd 44 03-06-2019 13:50:20

ఆ తరువాత 1973 నుండి 1976 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న రేడియం ఇనిస్టిట్యూట్ అండ్ క్యాన్సర్ హాస్పిటల్‌లో రెసిడెంట్ వైద్యునిగా సేవలందించారు. అదే సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి యమ్.డి.లో ఉత్తీర్ణత సాధించారు. వ్యాధి సరైన సమయంలో గుర్తించలేకపోవడం, వైద్యం చాలా భారమైనదిగా ఉండడం, మందులు అందుబాటులో లేకపోవడం మొదలైన కారణాల వల్ల ఎందరో వ్యాధిగ్రస్తులు మరణం తప్ప మరొక శరణ్యం లేదని కుమిలిపోవడం ఆయనను ఎంతగానో కలిచివేసింది. క్యాన్సర్‌పై పరిశోధనలకు కంకణం కట్టుకున్నారు.

1977వ సంవత్సరంలో కేన్సర్‌పై పరిశోధన చేయడానికి అమెరికాకు వెళ్ళారు. పరిశోధనల్లో ఎన్నో వైఫల్యాలు ఎదుర్కొన్నారు. ఎక్కడా నిరాశ చెందకుండా తాము అనుకున్నది సాధించే వరకు నిరంతరం కృషి చేస్తూ విజయాన్ని చేజిక్కించుకున్నారు. ముఖ్యంగా మహిళలకు వచ్చే క్యాన్సర్ వ్యాధుల్ని నివారించటం కొరకు విశేషమైన కృషి చేశారు. 1979 నుండి బ్రాకిథెరఫి (brachy therapy) అనే వైద్య ప్రక్రియలో పరిశోధనలు జరిపి అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యుడిగా అనేక వేలమంది క్యాన్సర్ రోగులను నయం చేశారు.

భారతదేశం నుండి క్యాన్సర్ వ్యాధి సోకిన సంపన్నవర్గాల వారు అమెరికాలో ఉన్న డా॥ నోరి దత్తాత్రేయుడు వద్ద వైద్యం చేయించుకొని ఆరోగ్యవంతులైన వారు అనేక మంది ఉన్నారు. అమెరికాలోని మెమోరియల్ స్లోన్ కేటరింగ్ ఆసుపత్రిలో క్యాన్సర్ విభాగానికి అధిపతిగా పనిచేస్తున్నప్పుడు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి యన్.టి.రామారావు గారి సతీమణి బసవతారకం గారికి కేన్సర్ వ్యాధికి చికిత్స చేశారు. ఆ సందర్భంలో యన్.టి.రామారావు గారు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించమని డా॥ నోరివారికి ఒక విజ్ఞాపన చేశారట. అప్పుడు డా॥ నోరి తనకూ సొంతగడ్డపై క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించి సేవలందించాలనే తలంపు ఉన్నట్లు మనసులో మాట వెల్లడించారు. వెంటనే ముఖ్యమంత్రి ఏడెకరాల భూమిని క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించడం కోసం కేటాయించారు. ఈ సంగతి తెలుసుకున్న అమెరికాలో ఉన్న ప్రవాసాంధ్రులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు. ప్రభుత్వం నుండి కూడా ఆర్థిక సహాయం అందడంతో ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలతో 200 పడకల "బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్" నిర్మాణం జరిగింది. ప్రస్తుతం ఇక్కడ ఫెలోషిప్ కోర్సులను కూడా అందిస్తున్నారు.

దత్తాత్రేయ గారి సతీమణి సుభద్ర కూడా వైద్యురాలిగా విశేషమైన సేవలందిస్తున్నారు. క్యాన్సర్ వైద్య పరిశోధనలో ఆమె సహకారం అపూర్వమని ఆయన ఎప్పుడూ గుర్తు చేసుకుంటారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వైద్య సలహా మండలి సభ్యుడిగా కొనసాగుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న విస్తృత పరిశోధనల ఫలితంగా మొదటి, రెండో దశలో ఉన్న క్యాన్సర్ వ్యాధిని పూర్తిగా నయం చేసేందుకు మూడు, నాలుగు దశలకు చేరిన వ్యాధి మరింతగా పెరగకుండా నిలవరించగలిగే మార్గాలు లభించాయని తిరుపతిలోని వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) స్నాతకోత్సవంలో పాల్గొనడానికి వచ్చినప్పుడు ఆయన తెలిపారు. మన రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు కూడా తెలియజేశారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవడానికి నవ్యాంధ్రలో రాష్ట్రస్థాయి కేన్సర్ ఆసుపత్రి, దానికి అనుబంధంగా ప్రతి మూడు జిల్లాలకు ఒక అనుబంధ క్యాన్సర్ వైద్య కేంద్రం ఏర్పాటు కానున్నాయి. వీటి ద్వారా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలూ నిర్వహిస్తున్నారు.



8th Std _Telugu_Reader-Full Book.indd 45 03-06-2019 13:50:20

విద్యార్థి దశలో ప్రతి తరగతిలోనూ ప్రథముడిగా నిలిచి, ఉపకార వేతనాలు, బహుమతులు అందుకున్న డాక్టర్ నోరి వైద్యునిగా చేస్తున్న విశేషమైన సేవలకు గుర్తింపుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు పొందారు. 1984లో అమెరికన్ క్యాన్సర్ సొసైటీ వారు 'క్లినికల్ ఫెలోషిప్ ఫ్యాక్టరీ' అవార్డు ఇచ్చారు. 1990లో 'అమెరికన్ కాలేజీ ఆఫ్ రేడియేషన్ ఫెలోషిప్'కు ఎంపికయ్యారు. 1994లో అలుమిని సొసైటీ, మెమోరియల్ ప్లాన్, కెటరింగ్ క్యాన్సర్ సెంటర్ డిస్టింగ్విష్డ్ అలుమినస్ అవార్డు అందుకున్నారు. 1995లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గోల్డ్ మెడల్ అందుకున్నారు. 2003లో అమెరికన్ కాలేజీ ఆఫ్ రేడియేషన్ అంకాలజీ ఫెలోషిప్ అందుకున్నారు. గత 50 సంవత్సరాలలో అమెరికాలోని క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న ఉన్నత సేవలకు గాను అమెరికన్ క్యాన్సర్ సొసైటీ "ట్రిబ్యూట్ టు లైఫ్" గౌరవాన్ని బహూకరించింది. ప్రపంచ స్థాయి వైద్యునిగా గుర్తింపు పొందిన డాక్టర్ నోరిని భారత ప్రభుత్వం 2015 సంవత్సరంలో "పద్మశ్రీ" బిరుదుతో సత్కరించింది.

ప్రస్తుతం హైదరాబాద్‌లోని "బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్" నిర్వహణ బాధ్యతలను చేపట్టి వైద్య సేవలందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన మండలి సలహా సభ్యుడిగా ప్రభుత్వానికి ఆరోగ్య విషయాల్లో లక్ష్యాలను సాధించడానికి సహకరిస్తున్నారు. తాను పుట్టిన గడ్డపై అందరూ ఆరోగ్యంగా ఉండాలని దృఢనిశ్చయంతో తాను సంపాదించినదంతా పరిశోధనల కోసం వెచ్చించిన ఈ అంతర్జాతీయ ఆణిముత్యం తెలుగు వాడవడం మనందరికీ గర్వకారణం.



## అభ్యాస వేదిక

**ప్రశ్నలు:-**

1. డా॥ నోరి దత్తాత్రేయుడు గారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారు?
2. నోరి దత్తాత్రేయుడు గారి విద్యాభ్యాసం గురించి రాయండి?
3. అమెరికాలో నోరి గారి వైద్య సేవలను తెలపండి?
4. నోరి దత్తాత్రేయుడు గారు అందుకున్న పురస్కారాలను తెలపండి?

### సూక్తి

"భారతదేశం నాకు పావన గంగ"

"సమస్త భారతం ఒక పవిత్రభూమి"

– స్వామి వివేకానంద



8th Std _Telugu_Reader-Full Book.indd 46 03-06-2019 13:50:20

వ్యాకరణం

# విభాగం 3

## 3.4. పదవిభాగం

తెలుగుభాషలోని పదాల్ని ప్రధానంగా ఐదు రకాలుగా విభజింపవచ్చు.

**అవి:**

1. తత్సమం 2. తద్భవం 3. దేశ్యం 4. అన్యదేశం 5. గ్రామ్యం

1. తత్సమం: తత్ + సమం = తత్సమం అంటె సంస్కృత ప్రాకృత పదాలకు సమానమైన తెలుగు భాషా పదాలను తత్సమం అంటారు. వీటినే 'ప్రకృతులు' అంటారు.

| ఉదా॥ | సంస్కృతం | ప్రాకృతం | తత్సమం |
|---|---|---|---|
| | అగ్నిః | అగ్గీ | అగ్గి |
| | శ్రీ | సిరీ | సిరి |

| ఉదా॥ | సంస్కృతం | తత్సమం |
|---|---|---|
| | రామః | రాముడు |
| | ధేనుః | ధేనువు |
| | భూః | భువి |

2. తద్భవం: తత్+ భవం = తద్భవం అంటె సంస్కృత ప్రాకృత పదాల నుండి పుట్టిన పదాలను తద్భవాలంటారు. వర్ణలోప, వర్ణాగమ, వర్ణాదేశ, వర్ణవ్యత్యయం వంటి మార్పులతో సంస్కృత, ప్రాకృత పదాల నుండి పుట్టినవి తద్భవాలు. వీటిని 'వికృతులు' అంటారు.

| ఉదా॥ | సంస్కృతం | - | తద్భవం | |
|---|---|---|---|---|
| | తామరసమ్ | - | తామర | (వర్ణలోపం) |
| | రథః | - | అరదం | (వర్ణాగమం) |
| | పారావతమ్ | - | పావురం | (వర్ణవ్యత్యయం) |
| | కుడ్యమ్ | - | గోడ | (వర్ణాదేశం) |

వర్ణలోపం: – వ్యాకరణకార్యం జరిగేటప్పుడు పదంలో వర్ణం లోపించినట్లయితే దానిని 'వర్ణలోపం' అంటారు.

ఉదా॥ తామరసమ్ – తామర



8th Std _Telugu_Reader-Full Book.indd 47 03-06-2019 13:50:20

వర్ణాగమం: వ్యాకరణకార్యం జరిగేటప్పుడు ఉన్న అక్షరానికి తోడుగా మరొక అక్షరం వచ్చి చేరడాన్ని వర్ణాగమం అంటారు.

ఉదా॥ రథః - అరదం

వర్ణవ్యత్యయం: వ్యాకరణ కార్యం జరిగేటప్పుడు పదంలోని వర్ణాలు స్థానమార్పు చెందడాన్ని "వర్ణవ్యత్యయం" అని అంటారు.

ఉదా॥ పారావతమ్ - పావురం

వర్ణాదేశం: వ్యాకరణకార్యం జరిగేటప్పుడు ఉన్న అక్షరాన్ని తొలగించి మరొక అక్షరం వచ్చి చేరడాన్ని "వర్ణాదేశం" అంటారు.

ఉదా॥ కుడ్యమ్ - గోడ

3. దేశ్యం: తెలుగుదేశంలో ప్రాచీనకాలం నుండి వాడుకలో ఉన్న పదాలను దేశ్యాలని అంటారు.

ఉదా॥ అన్న, అక్క, ఆవు, కోట, పేట, దూడ

4. అన్యదేశ్యం: తెలుగు భాషలోకి ఇతర దేశ భాషల నుండి వచ్చి చేరిన పదాలను అన్యదేశ్యాలని అంటారు.

ఉదా॥ రేడియో, రైలు, రోడ్డు, పెన్ను

5. గ్రామ్యం: లక్షణ విరుద్ధమైన (వ్యాకరణ విరుద్ధమైన) భాషను గ్రామ్యమని అంటారు.

ఉదా॥ వత్తాడు, తెత్తాడు

### సూక్తి

"తమ స్వార్థం కోసం గానీ, తమ ప్రయోజనాల కోసం గానీ'

ఇతరులను బాధ పెట్టకుండా ఉండేవారు ఉత్తములు"

– జ్యోతిరావు పూలే



8th Std _Telugu_Reader-Full Book.indd 48 03-06-2019 13:50:20

పద్యభాగం

# విభాగం 4

## 4.1. తెలుగు పూలు

నార్ల చిరంజీవి

### అభ్యసన లక్ష్యాలు

1. ఎన్ని భాషలు నేర్చినా, మాతృభాష గొప్పదని తెలుసుకోవడం.
2. చేయవలసిన పనులు, చేయకూడని పనులు తెలుసుకోవడం.

### కవి పరిచయం



కవి : నార్ల చిరంజీవి

కాలం : 1925 – 1971

జన్మస్థలం : కాటూరు గ్రామం, కృష్ణాజిల్లా

రచనలు : ఎర్ర గులాబీ, తెలుగు పూలు, కర్రా చెప్పులు, పేనూ– పెసర చేను మొదలగునవి.

### పాఠ్యభాగ నేపథ్యం

జాతి, మత, కుల భేదాలను పాటించరాదని విద్యార్థి దశ నుండే సమతా భావాన్ని పెంపొందించుకోవాలని, తమ నీతి నియమాలను, సంస్కృతీసంప్రదాయాలను తెలుసుకుంటేనే భావి భారత నిర్మాతలు కాగలరని తెలుగు బాలురకు ఉపదేశించడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

1. * మధుర మధురమైన మన భాష కంటెను
చక్కనైన భాష జగతిన లేదు
తల్లి పాల కంటె తనయులకేపాలు
బలము నీయగలవు? తెలుగు బిడ్డా!



8th Std _Telugu_Reader-Full Book.indd 49 03-06-2019 13:50:20



2. ✶ శ్రద్ధలేనియెడల చదువు సాములు రావు
శ్రద్ధ యున్న రాని చదువు లేదు
శ్రద్ధ కలిగెనేని చంద్రమండల యాత్ర
సులభ సాధ్యమే యగు తెలుగు బిడ్డా!

3. ఉన్నవాని చదువు ఊరేగబోవదు
లేని వాని చదువు హీనపడదు
చెఱకు వంటి చదువు చేరి తినిన నోట
తీపి రసమే చిందు తెలుగు బిడ్డా!

4. కోట్లు ఖర్చు చేసి గుళ్ళు కట్టింతురు
కూడు లేని వారి గోడు వినరు
పాప మెల్ల చేసి వట్టి పూజలు చేయ
ఫలితమేమి కలదు తెలుగు బిడ్డా!

5. ✶ జన్మ భూమి కంటే స్వర్గంబు వేరేది
మాతృ భాష కంటే మధుర మేది
కన్నతల్లి కంటే ఘన దైవమింకేది
తెలియుమయ్య నీవు తెలుగు బిడ్డా!

**ఆలోచించండి? చెప్పండి ?**

1) భారతీయ భాషలలో మన తెలుగు సంఖ్యాపరంగా ఎన్నో స్థానంలో ఉంది?
2) 'దేశ భాషలందు తెలుగు లెస్స' –అని చెప్పిన కవి రాజు ఎవరు?

## భావాలు

1) ఓ తెలుగు బిడ్డా! బిడ్డలకు తల్లి పాల కంటే శ్రేష్ఠమైన పాలు మరొకటి లేదు. అలాగే మన తెలుగు భాష కంటే తీయనైన భాష గాని, చక్కనైన భాష గాని ఈ జగత్తులో మరొకటి లేదు.

2) ఓ తెలుగు బిడ్డా! ఏ కార్యాన్ని సాధించాలన్నా శ్రద్ధ అవసరం. చదువు సాములు రావాలంటే శ్రద్ధ కావాలి. శ్రద్ధ ఉంటే ఎలాంటి పనినైనా సాధించవచ్చు. అలాగే చంద్రమండలంపై కూడా కాలుమోపవచ్చు.

3) చెరుకును ధనవంతుడు తిన్నా, పేదవాడు తిన్నా తియ్యగానే ఉంటుంది. అలాగే ధనవంతుని చదువు, పేదవాని చదువు సమానమే.

4) ఓ తెలుగు బిడ్డా! పాపులు కోట్లు ఖర్చుచేసి గుళ్ళను, గోపురాలను కట్టిస్తారు. కాని పేదసాదలను గూర్చి ఆలోచించరు. పాపిష్టి సొమ్ములతో పూజలు చేసినంత మాత్రాన ఫలితముండదు కదా!

5) ఓ తెలుగు బిడ్డా! జన్మభూమిని మించిన స్వర్గం, తల్లి భాష కంటే తీయనైనది, తల్లిని మించిన మరో దైవం ఈ లోకంలో లేదనే విషయాన్ని తెలుసుకో!



## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. మధురం = తియ్యదనం
2. జగతి = లోకం
3. తనయులు = కొడుకులు
4. హీనపరుచు = కించపరుచు
5. కట్టించు = నిర్మించడం
6. గోడు = బాధ
7. మాతృభాష = అమ్మ ఒడి నుండి నేర్చుకొను భాష
8. ఘనమైన = గొప్పదైన

### II. పర్యాయపదాలు

1) మధురం – తీపు, అమృతం
2) జగతి – లోకం, ప్రపంచం
3) తల్లి – మాత, అమ్మ
4) భూమి – అవని, ధరణి



8th Std _Telugu_Reader-Full Book.indd 51 03-06-2019 13:50:20

**III. ప్రకృతి- వికృతి**

1) భాష- బాస

2) శ్రీ- సిరి

3) ఆకాశం- అకసం

**IV. కింది పదాలను విడదీసి రాయండి**

1) పాపమెల్ల-

2) శ్రద్ధయున్న-

3) ఊరేగబోవు-

**V. సొంత వాక్యాలు రాయండి**

1) చదువుసాములు

2) చంద్రమండలం

3) మాతృభాష

4) జన్మభూమి

**VI. ప్రశ్నలు**

1) మన భాష ఎలాంటిది?

2) శ్రద్ధ వల్ల కలిగే సాధ్యాసాధ్యాలను వివరించండి.

3) ధనవంతుని చదువు, పేదవాని చదువులు ఎలా ఉంటాయి?

4) దానధర్మాలు చేయక, గుళ్లు గోపురాలు కట్టించిన వాని ఫలితాలెలా ఉంటాయి?

5) కన్నతల్లి, మాతృభాష విశిష్టతలను తెల్పండి?

**VII. విద్యార్థులకు సూచన**

1) నార్ల వెంకటేశ్వరరావు తెలుగుబాల శతకాన్ని సేకరించి చదవండి.

2) శతకం యొక్క లక్షణాలను తెలుసుకొనండి.

**VIII. ఉపాధ్యాయులకు సూచన**

1) విద్యార్థుల చేత నీతి శతకాలను చదివించండి.

2) నీతి శతకాల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయండి.



## ప్రణాళికా పని

1) ధర్మమార్గంలో జీవించిన వారి జీవిత చరిత్రలు సేకరించండి.

2. రాయప్రోలు వారి 'జన్మ భూమి' గేయాన్ని సేకరించి రాగయుక్తంగా ఆలపించండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 52 03-06-2019 13:50:20

గద్యభాగం

# విభాగం 4

# 4.2 శ్రీనాథ కవిసార్వభౌముడు

రచయితల బృందం

## అభ్యసన లక్ష్యాలు

1. శ్రీనాథ కవిని గూర్చి తెలుసుకోవడం.
2. సాహిత్య సేవలో కవుల యొక్క కృషిని తెలుసుకోవడం.



పిల్లలు : నమస్కారం మాస్టారు!

మాస్టారు : నమస్కారం పిల్లలు

రవి : మాస్టారు ఈరోజు మీరు 'శ్రీనాథుడు' గురించి చెబుతానన్నారు.

మాస్టారు : రవి బాగానే గుర్తు పెట్టుకున్నావే! అవును ఈరోజు 'శ్రీనాథ మహాకవి' గురించి తెలుసుకుందాం.

లత : మాస్టారు ఈయన ఏ కాలం వారు?

మాస్టారు : ఈయన 15వ శతాబ్దానికి చెందినవారు.

రవి : శ్రీనాథునిది ఏ ఊరు మాస్టారు?

మాస్టారు : కాల్పట్టణం అని అంటారు. అది ఎక్కడ కాల్పట్టణమో వివరంగా తెలియడంలేదు.

రాము : మాస్టారు శ్రీనాథుని గురించి మాకు వివరంగా చెప్పండి.

మాస్టారు : శ్రీనాథుని గురించి తెలియజేసే పద్యం ఒకటి ఉంది అది చెబుతాను వినండి.

"చిన్నారి పొన్నారి చిరుత కూకటి నాడు
రచియించితి మరుత్తరాట్చరిత్ర,
నూనూఁగు మీసాల నూత్నయవ్వనమున
శాలివాహన సప్తశతి నొడివితి,



8th Std _Telugu_Reader-Full Book.indd 53
03-06-2019 13:50:21

సంతరించితి నిండు జవ్వనంబున యందు
హర్ష నైషధ కావ్య మాంధ్ర భాష
ప్రౌఢ నిర్భర వయః పరిపాకము నc గొని
యాడితి భీమనాయకుని మహిమ,
ప్రాయమింతకు మిగులcగై వ్రాలకుండాc
'గా  శిఖాఖండ' మను మహాగ్రంథ మేను
దెనుcగు చేసెదc గర్ణాటక దేశ కటక
పద్మవనహేళి శ్రీనాథ భట్ట సుకవి.

### ఆలోచించండి చెప్పండి

1. విశ్వదాభిరామ వినుర వేమా అనే మకుటంతో పద్యాలు రాసిన కవి ఎవరు?
2. శ్రీ వెంకటేశ్వర స్వామిపై 16 వేల కీర్తనలు రాసిన ప్రసిద్ధ తాళ్ళపాక వాగ్గేయకారుడు ఎవరు?

ఈ పద్యంలో ఆయన ఏ ఏ వయసులో ఏ కావ్యం రాసింది చాలా స్పష్టంగా చెప్పాడు

లత : మాస్టారు శ్రీనాథుడు చాలా చిన్న వయసు నుంచే కావ్యాలు రాశారా?

మాస్టారు : అవునమ్మా "చిన్నారి పొన్నారి చిఱుత కూకటి నాడు రచియించితి మరుత్తరాట్చరిత్ర" అన్నారు దీనిని బట్టి శ్రీనాథుడు చాలా చిన్న వయసులోనే కావ్యాలు రాయగలిగేటంత గొప్ప కవి అయినాడు.

రవి : చిన్న వయసులోనే కావ్యాలు రాశారా! చాలా ఆశ్చర్యంగా ఉంది మాస్టారు

మాస్టారు : శ్రీనాథుడు బాల కవిగానే రచనలు చేయడం ప్రారంభించాడు. ఇంకా "నూనూగు మీసాల నూత్న యవ్వనమున శాలివాహన సప్తశతి నొడివితి" నూనూగు మీసాల నాటికే రెండు కావ్యాలు పూర్తి చేశాడు యవ్వన దశలో శృంగారనైషధం కూడా రాశాడు.

లత : శ్రీనాథుడు చాలా కావ్యాలు రాసినట్టున్నారు మాస్టారు

మాస్టారు : అవునమ్మా బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు చాలా కావ్యాలు రాశారమ్మా. భీమఖండం, కాశీ ఖండం, హరవిలాసం, శివరాత్రి మహత్యం, పలనాటి వీరచరిత్ర, చాలా చాటు పద్యాలు కూడా రాశారమ్మా శ్రీనాథుడు ఆజన్మకవిగా జీవించాడు.

రాము : మాస్టారు శ్రీనాథుడు ఇన్ని కావ్యాలు రాశారు కదా! మరి రాజుల ఆస్థానంలో ఏమైనా ఉన్నారా?

మాస్టారు : మంచి ప్రశ్న అడిగావు నాయనా! ప్రాచీన కాలంలో కవులు రాజాశ్రయంలోని కావ్యాలు రాసి వారికి అంకితం ఇచ్చేవారు. శ్రీనాథుడు కూడా "పెదకోమటి వేమారెడ్డి" అనే రాజు గారి దగ్గర ఆస్థాన పండితులుగా, విద్యాధికారిగా చాలా కాలం ఉన్నాడు. తరువాత వీరభద్రారెడ్డి రాజు ఆస్థానంలో కూడా ఆస్థాన పండితులుగా ఉన్నారు.

లత : కావ్యాలను అంకితం ఇవ్వడం అంటే ఏమిటి మాస్టారు!



8th Std _Telugu_Reader-Full Book.indd 54 03-06-2019 13:50:21

మాస్టారు : ప్రాచీన కాలంలో కవులు వారు రాసిన కావ్యాలను రాజులకో, మంత్రులకో, ధనవంతులకో అంకితం చేసేవారు. అంకితం తీసుకోవడం ద్వారా ఆ కావ్యం ఉన్నంత కాలం వారి పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. అందుకే కావ్యాలను కోరి మరీ అంకితం తీసుకునేవారు.

రవి : శ్రీనాథుడు తన కావ్యాలను ఎవరికి అంకితం చేశాడు మాస్టారు.

> **మీకు తెలుసా?**
>
> శ్రీనాథుడు ప్రౌఢదేవరాయల ఆస్థానంలో డిండిమభట్టును ఓడించి 'కనకాభిషేకం –'కవిసార్వభౌమ' బిరుదును పొందారు. ఈ అపూర్వ సంఘటన తిరుపతి సమీపంలో ఉన్న చంద్రగిరి కోటలో జరిగింది.

మాస్టారు : కాశీ ఖండం–వీరభద్రారెడ్డికి, భీమఖండం–బెండ పూడి అన్నయ్యకు, శృంగారనైషధం–మామిడి సింగనకు, శివరాత్రి మాహాత్మ్యం–ముమ్మడి శాంతయ్యకు అంకితమిచ్చాడు. శ్రీనాథుడు చాలా ప్రాంతాలు తిరిగి రాజులను దర్శించి తన పాండిత్యంతో వారిని మెప్పించాడు.

రాము : మాస్టారు ఇన్ని గొప్ప కావ్యాలు శ్రీనాథుడు రాశాడు కదా! మరి సన్మానాలు, బిరుదులు ఏవైనా పొందాడా? ఆ విషయం చెప్పండి మాస్టారు.

మాస్టారు : శ్రీనాథుడు తన పాండిత్యంతో ఎంతో మంది కవులను, పండితులను ఓడించాడు. ఒకసారి విజయనగర సామ్రాజ్యంలో ప్రౌఢదేవరాయల ఆస్థానంలో గౌడ డిండిమభట్టు అనే మహాపండితుడు ఉండేవాడు. ఆయన దగ్గర తన పాండిత్యానికి చిహ్నంగా "కంచుఢక్క" ఉండేది. పండితులెవరైనా గౌడడిండిమ భట్టును పాండిత్యంలో వాదనలో ఓడిస్తే ఆ కంచు ఢక్కను పగలగొట్టవచ్చు అని పండితులను ఆహ్వానించేవారు. ఇంతవరకు ఎంతో మంది పండితులు గౌడ డిండిమభట్టుతో వాదనలో తలపడ్డారు గాని ఎవరు గౌడడిండిమభట్టును ఓడించలేదు, కంచు ఢక్కను పగులగొట్టనూ లేదు.

లత : మరి శ్రీనాథుడు గెలిచాడా! కంచుఢక్కను పగలగొట్టాడా మాస్టారు!

మాస్టారు : శ్రీనాథుడు దేశాటన చేస్తూ ప్రౌఢ దేవరాయల ఆస్థానానికి వచ్చాడు. అక్కడ గౌడ డిండిమభట్టుతో కవితా వాదనకు సిద్ధమయ్యాడు. ఆ ఇద్దరు మహాకవుల పాండిత్య వాదనను చూడడానికి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఎవరో శ్రీనాథుడంట మన గౌడ డిండిభట్టును ఓడించడానికి వచ్చాడు. రెడ్డిరాజుల ఆస్థానంలో మహాకవి అట! అందరిలాగా ఈయన ఓడిపోతాడా లేదా గెలుస్తాడా! అని ప్రజలు తమలో తాము మాట్లాడుకుంటున్నారు.

రవి : మాష్టారు ఇద్దరూ గొప్ప కవులే కదా మరి వాదన ఎలా జరిగింది?

మాస్టారు : సాక్షాత్తు సరస్వతీ వరప్రసాదుడులాగా గంభీరంతో ప్రౌఢదేవరాయల సభలోకి ప్రవేశించాడు శ్రీనాథుడు, మహా కవులిద్దరు వాదనకు సిద్ధమయ్యారు. సభంతా నిశ్శబ్దాన్ని ఆవరించింది. చుట్టూ ఉన్న పండితులు, ప్రజలు ఆసక్తిగా కన్నార్పకుండా చూస్తున్నారు. ఇద్దరు కవితా వాదనను ప్రారంభించారు. కవిత్వం, వేదార్థం, తర్కం, సకల శాస్త్రాలలోను శ్రీనాథుడు ప్రవాహవేగంతో



8th Std _Telugu_Reader-Full Book.indd 55 03-06-2019 13:50:21

గుక్క తిప్పుకోవడానికి వీలు లేకుండా తన పాండిత్యాన్ని ప్రదర్శించాడు. డిండిమభట్టు కూడా పూర్తిగా తన ప్రతిభను చూపుతున్నాడు. అంతకంతకూ వాదన పెరుగుతుంది. సాక్షాత్తు సరస్వతీదేవి తన నాలుకపై నాట్యం చేస్తున్నట్లుగా శ్రీనాథుడు కవితా ప్రవాహాన్ని కురిపిస్తున్నాడు. సభలోని వారంతా ఇతనిని తక్కువ అంచనావేశామే! ఇతను సామాన్యుడు కాదు అనుకున్నారు. రసవత్తరంగా జరిగిన ఆ పోటీలో శ్రీనాథుడు గెలిచాడు. డిండిమభట్టు కూడా తన ఓటమిని అంగీకరించాడు. తన కంచుఢక్కను సభ మధ్యలోకి తీసుకొచ్చాడు. సభలోని పండితులందరూ శ్రీనాథుని పాండిత్యానికి మెచ్చుకున్నారు. ప్రౌఢ దేవరాయలు ఆనందంతో "శ్రీనాథ మహాకవి! నీలాంటి కవి ఈ భూమిలోనే లేడు" మీ విజయం గుర్తుగా ఈ రోజు మేము మీకు 'కనకాభిషేకం చేస్తాం' అని సభలో ప్రకటించాడు.

లత : మాష్టారు పాలాభిషేకం అంటే విన్నాం. కాని ఈ కనకాభిషేకం అంటే ఏంటి మాష్టారు? శ్రీనాథునికి ఎలా కనకాభిషేకం జరిగిందో చెప్పండి.

మాస్టారు : ప్రౌఢదేవరాయలు వెంటనే బంగారు సింహాసనం తెప్పించాడు. శ్రీనాథ మహాకవిని సింహాసనంపై కూర్చోబెట్టి బంగారు నాణాలను తెచ్చి ఒక వైపు ప్రౌఢదేవరాయలు మరోవైపు డిండిమభట్టు ఇరువురు బంగారు నాణాలతో శ్రీనాథునికి కనకాభిషేకం చేశారు. సభ జయ జయ ధ్వానాలతో మారుమ్రోగింది. శ్రీనాథ మహాకవి నీవు కవి కులానికి కులపతివి, కవి దళానికి దళపతివి. ఈరోజు నుంచి "కవిసార్వభౌముడు" అనే బిరుదుతో మీరు పిలువబడుతారు అని బిరుదును ప్రదానం చేశారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు నేడు. ఈ ప్రపంచంలో ఎవరికీ దక్కని అదృష్టం మీకు దక్కింది. మీకు కనకాభిషేకం చేసే అదృష్టం నాకు కలిగింది. సూర్యచంద్రులున్నంత వరకు మీ పేరు ప్రతిష్టలు చిరస్థాయిగా ఉంటాయి. మీ వల్ల మాకు కూడా కీర్తి లభించింది అని ప్రౌఢదేవరాయలు శ్రీనాథునికి కనకాభిషేకం చేసి "కవిసార్వభౌముడు" అనే బిరుదును కూడా ఇచ్చాడు. కంచఢక్కను అందరి ముందు పగలగొట్టించాడు. ఈ కనకాభిషేకం తెలుగు సరస్వతికి జరిగిన కనకాభిషేకమే!

రవి : మాష్టారు మీరు చెబుతుంటే మాకు ఒళ్ళు పులకరిస్తుంది, మరి శ్రీనాథుడు అక్కడే ఉన్నారా లేదా తిరిగి రెడ్డి రాజ్యానికి వెళ్లిపోయారా?

మాస్టారు : లేదు నాయనా! శ్రీనాథుడు తిరిగి రెడ్డిరాజ్యానికి వచ్చాడు. శ్రీనాథుని కీర్తి ప్రతిష్టలు నలుదిక్కులా వ్యాపించాయి. తనకెంతో ఇష్టమైన సీస పద్యాలు తన గంటానికి శిరసు వంచాయి. కాశీఖండం లాంటి కఠినమైన కావ్యాలను రచించాడు. శ్రీనాథుడు రచించిన ఒక్కొక్క కావ్యం 'మణిపూస'లాగా తెలుగు సాహిత్యంలో శాశ్వతంగా నిలిచిపోయాయి. విలాసవంతమైన జీవితం గడుపుతున్న కాలంలో తనను ఆదరించిన రెడ్డి రాజులు రాజ్యాన్ని కోల్పోయారు. శ్రీనాథుని ఆదరించే రాజులు కరువయ్యారు.

రాము : ఆదరించే వారు లేకపోతే చాలా కష్టం కదా మాష్టారు.

మాస్టారు : అవును శ్రీనాథుని జీవితంలో కష్టకాలం మొదలైంది. రాజ్యాన్ని వదిలిపెట్టి పలనాడు



8th Std _Telugu_Reader-Full Book.indd 56 03-06-2019 13:50:21

పయనమయ్యాడు. కొండలు కోనలు రాళ్లు రప్పలు దాటి పోతున్నాడు దాహం వేసింది

'సిరిగల వానికి జెల్లును

దరుణులు బదియారువేల దగ బెండ్లాడన్

దిరిపెమున కిద్దరాండ్రా పరమేశ

గంగ విడువు పార్వతి చాలున్' –

చాటు పద్యంలో రాయలసీమలోని నీటి కష్టాలను ఈ పద్యంలో చమత్కారంగా వర్ణించాడు.

రవి : మాష్టారు అంత కష్టంలో కూడా ఎంత చక్కని పద్యం చెప్పాడు. చాలా బాగుంది మాష్టారు నీళ్ళ కోసం ఇన్ని కష్టాలైతే తిండి కోసం ఎన్ని కష్టాలు పడ్డాడో.

మాస్టారు : రాజభోగాలను అనుభవించిన శ్రీనాథుడికి వరుసగా కష్టాలు ఎదురయ్యాయి. పల్నాడు ప్రాంతంలో సన్నటి బియ్యం దొరకదు, ఎక్కువగా సజ్జలు, జొన్నల సంగటి, అంబలి తాగాలి. శ్రీనాథ కవికి కష్టమైంది. అప్పుడు ఆశువుగా

చిన్న చిన్న రాళ్ళు చిల్లర దేవుళ్ళు

నాగులేటి నీళ్ళు నాపరాళ్ళు

సజ్జ జొన్న కూళ్ళు సర్పంబులును దేళ్లు

పలనాటి సీమ పల్లెటూళ్ళు – పలనాటి సీమలో జొన్నన్నము కష్టంగా తినాల్సి వచ్చింది.

లత : ఎంతో వైభవంగా బ్రతికిన ఈ కవిసార్వభౌముడు ఇన్ని కష్టాల పాలయ్యాడా మాష్టారు.

మాస్టారు : అంతేనా, ఇంకా ఉంది. కొంత పొలాన్ని గుత్తకు తీసుకొని పైరు చేశాడు. పక్షులు గింజలను తినేశాయి మిగిలిన పంట కృష్ణా నది వరదలో మునిగిపోయింది. అప్పుడు వేదనతో చెప్పిన చాటు పద్యమిది.

"కృష్ణవేణమ్మ గొనిపోయె నింత ఫలము

బిలబిలాక్షులు తినిపోయె తిలలు పెసలు

బొడ్డుపల్లెను గొడ్డేరి మోసపోతి

నెట్లు చెల్లింతు సుంకంబు నేడునూర్లు"

పంట దెబ్బ తినింది ఏడుమార్లు పన్ను కట్టాలి చేతిలో ఒక రూపాయి లేదు. అసలే ఒడ్డె రాజులు కనికరం లేని వాళ్ళు.

రవి : మాష్టారు మరి శ్రీనాథుడు పన్ను ఎలా కట్టాడు? ఒడ్డె రాజులు ఏమి చేశారు?



8th Std _Telugu_Reader-Full Book.indd 57 03-06-2019 13:50:21

మాస్టారు : పన్ను కట్టనందుకు శ్రీనాథునికి రాజుగారు శిక్ష వేశారు. చేతులకు ఇనుప సంకెళ్ళు వేశారు. భుజాలపై బరువైన గుండుపెట్టి, కొరడాలతో కొడుతూ తీసుకెళ్ళుతున్నారు.

రవి : కావ్యాలు రాసిన మహనీయుని చేతులకు ఇనుప సంకెళ్ళు వేశారా?

లత : కనకాభిషేకం పొందిన ఆ మహనీయుణ్ణి కొరడాదెబ్బలు కొట్టారా?

రాము : కవిసార్వభౌముని వీపుపై బరువైన గుండు పెట్టారా? ఎంత అన్యాయం, వినడానికే కష్టంగా ఉంది మా కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి మాష్టారు.

మాస్టారు : కొరడా దెబ్బలు తగిలింది శ్రీనాథుని ఒంటికి మాత్రమే కాదు, తెలుగు జాతి గుండెకు కూడా" విధి బలీయమయింది" ఎప్పుడు ఏం జరగాలో ఎవరు నిర్ణయించగలరు? ఒడ్డె రాజుల అన్యాయాన్ని ఆపడం ఎవరి తరం. ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు సాక్షాత్తు శివుడులాంటి శ్రీనాథుని స్థితిని చూసి దుఃఖించని వారు లేరు. చరిత్రలో చాలా దుర్దినమైన రోజు. ఆ కష్టాలు భరించలేని కవిసార్వభౌమునికి అంత్య కాలం సమీపించింది. ఆ సమయంలో ఆయన చెప్పిన పద్యం వినండి.

దివిజ కవివరులు గుండియల్ దిగ్గురనగ

అరుగుచున్నాడు శ్రీనాథుడు దమరపురికి

ఇంతవరకి భూమిలో ఉన్న కవులను ఓడించి

వారి కంచు ఢక్కలు పగలగొట్టాడు. ఇంక శ్రీనాథుడు దేవలోకం వెళుతున్నాడు. అక్కడున్న కవుల గుండె ఆగిపోయింది. దేవలోకంలో ఉన్న కంచుఢక్కలను కూడా ఎక్కడ శ్రీనాథుడు పగలగొడతాడేమో అని దేవలోకంలోని కవులు భయపడ్డారట! ఎంత చమత్కారంగా చెప్పాడు చూడండి. ఇలా కవిసార్వభౌముని శకం పూర్తయ్యింది.

పిల్లలు : మాష్టారు ఈరోజు మీరు చెప్పిన శ్రీనాథుని జీవిత కథ ఎన్నటికీ మరువలేను మాష్టారు. మా కళ్ళు చెమ్మగిల్లాయి.

మాస్టారు : సూర్య చంద్రులున్నంతవరకు ఆయన రాసిన కావ్యాలు శాశ్వతంగా ఉంటాయి. మరి ఈ రోజు తరగతి ముగిద్దామా?

పిల్లలు : ధన్యవాదాలు మాష్టారు.



8th Std _Telugu_Reader-Full Book.indd 58 03-06-2019 13:50:21



## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. సిరి = సంపద
2. దివిజులు = దేవతలు
3. అమరావతి = దేవలోకం
4 . టంకంబు = పన్ను

### II. కలిపి రాయండి

1. పాల + అభిషేకం =
2. కనక + అభిషేకం =
3. కష్టాలు + అయితే =
4. జొన్న + అన్నం =

### III. ప్రకృతి- వికృతి

1. యవ్వనం - జవ్వనం
2. కావ్యం - కబ్బం
3. రాజు - ఱేడు
4. భృంగారం - బంగారం
5. కీర్తి - కీరితి

### IV. ఖాళీలను పూరించండి

1. శ్రీనాథుడు ______________ కాలానికి చెందినవాడు.
2. చిన్నారి పొన్నారి చిఱుత ప్రాయంలో ______________ రచించెను.
3. శ్రీనాథుని బిరుదు ______________
4. శ్రీనాథునికి కనకాభిషేకం చేసిన రాజు ______________



8th Std _Telugu_Reader-Full Book.indd 59 03-06-2019 13:50:21

## V. ప్రశ్నలు

1 శ్రీనాథుని రచనలు ఏవి?

2 శ్రీనాథుడు తన కావ్యాలను ఎవరెవరికి అంకితం చేశాడు?

3 శ్రీనాథుడు, డిండిమభట్టుకు జరిగిన కవితా వాదనను వివరించండి.

4 శ్రీనాథ కవికి జరిగిన కనకాభిషేకాన్ని వివరించండి.

## VI. విద్యార్థులకు సూచన

1 శ్రీనాథుని చాటువులను కంఠస్థం చేయండి.

2 కవుల యొక్క జీవిత చరిత్రలు చదవండి.

## VII. ఉపాధ్యాయులకు సూచన

1 విద్యార్థులకు నచ్చిన కవులను గూర్చి వ్యాసం రాసే విధంగా ప్రోత్సహించండి.

2 కవితాగోష్ఠులను, వాదనలను గూర్చి విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

1. నీవు, నీ మిత్రుడు తిరునాళ్ళలో పాల్గొనిన విషయాల్ని సంభాషణ రూపంలో రాయండి

2. ఆంగ్ల పదాలను ఉపయోగించకుండా ఒక సంభాషణను రాయండి

### సూక్తి

"ఆత్మ విశ్వాసం కోల్పోవదు

నీకీ లోకంలో అసాధ్యమేదీ లేదు"

– స్వామి వివేకానంద



8th Std _Telugu_Reader-Full Book.indd 60 03-06-2019 13:50:21

ఉపవాచకం

# విభాగం 4

# 4.3 వినాయక చవితి


పండుగలంటే అందరికీ సరదా. ఒక్కో పండుగను ఒక్కో రకంగా జరుపుకుంటాం. అన్ని పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తాయి. ప్రతి పండుగకు దాని ప్రత్యేకతను తెలియజేసే కథ ఉంటుంది. మనదేశంలో జరుపుకొనే ముఖ్యమైన పండుగలో "వినాయక చవితి" ఒకటి. దీనినే "వినాయక చతుర్థి" లేదా "గణేశ చతుర్థి" అని కూడా అంటారు. ఈ పండుగ భాద్రపద మాస శుక్లపక్ష చతుర్థినాడు వస్తుంది.

వినాయకుని పుట్టుకకు ఒక కథ ఉంది. పూర్వం గజాసురుడనే రాక్షసుడు ఉండేవాడు. దేవతల కోరిక మేరకు పరమశివుడు గజాసురుణ్ణి సంహరించి కైలాసానికి తిరిగి వస్తున్నాడు. పార్వతిదేవికి ఈ శుభవార్త తెలిసింది. శివుడు వచ్చేలోగా స్నానం చేయాలనుకొంది. తను స్నానం చేస్తున్నప్పుడు గుమ్మం దగ్గర కాపలాగా ఎవరినైనా ఉంచాలనుకొంది. వెంటనే నలుగుపిండితో ఒక బాలుని బొమ్మ చేసి, దానికి జీవం పోసింది. ఆ బాలుడినెంతో ముద్దాడింది. "పుత్రా! నేను స్నానం చేయడానికి వెళుతున్నాను. ఎవ్వరినీ లోపలికి రానివ్వకుండా కాపలా ఉండు" అని చెప్పి వెళ్ళింది పార్వతిదేవి.

ఆ చిన్న బాలుడు కాపలా కాస్తూ గుమ్మం దగ్గరే నిలుచున్నాడు. ఇంతలో పరమశివుడు వచ్చాడు. ఆ బాలుడు అడ్డుకున్నాడు. తనను లోపలికి వెళ్లనీయకుండా మొండిగా అడ్డుపడుతున్న బాలుడు మీద శివునికి కోపం వచ్చింది. వెంటనే ఆ బాలుని తలను నరికేశాడు. ఇంతలో పార్వతీదేవి వచ్చింది. జరిగిన ఘోరాన్ని చూసి ఆవేదన చెందింది. బోరుమని ఏడ్చింది. అసలు విషయం తెలుసుకున్న పరమ శివుడు కూడా చింతించాడు. తన ఆజ్ఞ మేరకు తన ప్రమదగణాలు తెచ్చిన ఏనుగు తలను బాలుని మొండేనికి అతికించాడు. తిరిగి ప్రాణం పోశాడు. పార్వతీదేవి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.



శివపార్వతులు ఆ బాలునికి "గణేశుడు" అని పేరు పెట్టారు. అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. గణేశుడు "అనింద్యుడు" అనే ఎలుకను వాహనంగా చేసుకుని కైలాసమంతా ఆనందంగా తిరుగుతున్నాడు.



కొంతకాలం తర్వాత శివపార్వతులకు మరో కుమారుడు కుమారస్వామి జన్మించాడు. కుమారస్వామి కొంచెం పెద్దయ్యాక నెమలిని తన వాహనంగా చేసుకున్నాడు.

ఒకరోజున దేవతలంతా కలిసి పరమశివుని దగ్గరకు వచ్చారు. "మానవుల సమస్యలు తీర్చడానికి మాకు ఒక నాయకుడు కావాలి. ఆ నాయకుడెవరో సూచించమని" పరమశివుణ్ణి కోరారు. తన కుమారులలో ఒకరిని ఎంపిక చేయాలని పరమశివుడు అనుకున్నాడు. అందుకోసం వారిద్దరికీ ఒక పరీక్ష పెట్టాడు. అందులో గెలిచిన వారు మానవుల సమస్యలను పరిష్కరించే "గణనాయకుడు" అవుతాడని చెప్పాడు.



పిల్లలను పిలిచి "ఇద్దరూ వెళ్లి ముల్లోకాల్లో ఉన్న అన్ని నదుల్లో స్నానం చేసి రావాలి. ఇలా చేసి ఎవరు ముందుగా తిరిగి వస్తారో అతనే గణనాయకుడౌతాడని" పరమశివుడు తెలియజేశాడు. తండ్రి మాటలు పూర్తి కాకముందే కుమారస్వామి ఆతృతతో తన వాహనం ఎక్కాడు. ఆకాశంలోకి ఎగిరిపోయాడు, తన చిన్ని ఎలుక వాహనంతో సోదరుడితో ఎలా పోటీపడాలో అర్థం కాక గణేశుడు ఆలోచనలో పడ్డాడు.

గణేశుడికి ఒక ఉపాయం తట్టింది. వెంటనే నారాయణ జపం చేస్తూ, శివపార్వతుల చుట్టూ భక్తితో మూడు సార్లు ప్రదక్షిణం చేశాడు. అంతే! ముల్లోకాల్లో ఉన్న మూడు కోట్ల యాభై లక్షల నదులలో స్నానం చేసిన ఫలితం వచ్చేసింది. గణేశుని సమయస్ఫూర్తికి, బుద్ధిబలానికి శివపార్వతులు అమితానందపడ్డారు. మెరుపు వేగంతో వెళ్ళిన కుమారస్వామి అలసి, సొమ్మసిల్లి కైలాసానికి చేరుకున్నాడు. గణేశుడు అప్పటికే అక్కడ ఉండడం చూసి కుమారస్వామి అవాక్కయ్యాడు.

నిజం తెలుసుకున్న కుమారస్వామి "సోదరా! నీ శక్తియుక్తులను నేను గ్రహించలేకపోయాను. సమస్యలను పరిష్కరించి, విఘ్నరాజువు కాదగిన అర్హత కలవాడివి నీవే" అని గణేశుణ్ణి కౌగిలించుకున్నాడు. ఇలా వినాయకుడు గణనాయకుడు అయ్యాడు. ఆ రోజే "గణేశ చతుర్థి" గా ప్రసిద్ధి చెందింది. ఇది కూడా భాద్రపద మాసంలో శుక్లపక్ష చతుర్థినాడే జరిగింది. అందుకే మన దేశంలో అందరూ వినాయక చవితి పండుగను ఎంతో విశేషంగా జరుపుకొంటున్నారు.


ఆరోజున మట్టితో చేసిన వినాయక విగ్రహానికి పూజలు చేయడం ఆచారం అయింది. ప్రాచీన గ్రంథం "ముద్గల పురాణం" ప్రకారం వినాయకుణ్ణి 32 రూపాల్లో పూజిస్తారు. వినాయకుడు కార్యారంభాలకు అధిపతి. అందుకే ఏ పని ప్రారంభించినా విఘ్నాలు తొలగించడానికి వినాయకుడి పూజను విధిగా చేస్తారు.

వినాయకచవితి రోజున పూలతో బాటు ప్రత్యేకంగా 21 రకాల ఆకులతో పూజ చేస్తారు. వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, లడ్డూలు, కుడుములు, పండ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. గణపతి నవరాత్రి వేడుకలను



8th Std _Telugu_Reader-Full Book.indd 62 03-06-2019 13:50:22

గొప్పగా చేస్తారు. తర్వాత వినాయక విగ్రహాలను ఘనంగా ఊరేగిస్తారు. దగ్గరలోని సముద్రం, నది, చెరువు లేదా బావి నీటిలో నిమజ్జనం చేసి పండుగను ముగిస్తారు.



ఈ పండుగను మన రాష్ట్రంలోనే కాక దేశమంతటా వైభవంగా జరుపుకుంటారు. మహారాష్ట్రలో వినాయకచవితిని అత్యంత వైభవంగా చేస్తారు. వినాయక చవితిని జాతీయ సమైక్యత కోసం వినియోగించిన ఘనత బాలగంగాధర్ తిలక్ గారికి దక్కుతుంది. బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడడానికి ఐకమత్యం అవసరమని ఆయన గుర్తించారు. అందుకని 1892లో వినాయకచవితిని సాంఘిక సంభరంగా నిర్వహించారు. ఆనాటి నుంచి ఈ పండుగను ఊరు, వాడా సంబరంగా జరుపుకోవడం సంప్రదాయంగా మారింది. వాడ, వాడల్లో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించి తొమ్మిది రోజులు ఘనంగా నవరాత్రులు జరుపుకుంటారు. చివరి రోజు నిమజ్జనం చేస్తారు.

వినాయకుని విగ్రహాలను రకరకాల ఆకృతులలో చేస్తారు. వినాయకుని విగ్రహాల తయారీలో వాడే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు నిమజ్జనం చేసినప్పుడు నీటిలో కలవడం వల్ల జల కాలుష్యం సంభవిస్తున్నది. ఎన్నో జలచరాలు చనిపోతున్నాయి. అందువల్ల బంకమట్టితో, ప్రకృతి సిద్ధమైన రంగులను వాడుతూ వినాయకుని విగ్రహాలను తయారు చేయాలి. ఈ పండుగ ప్రకృతినీ, దేవుణ్ణీ అనుసంధానం చేస్తుంది. అందుకే ఈ పండుగతో పాటు ప్రకృతికి ప్రాధాన్యమిద్దాం. ఆనందంగా పండుగ జరుపుకొని పర్యావరణాన్ని రక్షిద్దాం.

## అభ్యాస వేదిక

### I. ప్రశ్నలు

1) వినాయకచవితి ఎప్పుడు జరుపుకుంటారు?

2) వినాయకునికి ఏనుగు తలను ఎందుకు అమర్చారు?

3) గణేశుడు ఎందుకు తల్లిదండ్రులకు ప్రదక్షణం చేశాడు?

4) వినాయకచవితిని ఎందుకు జరుపుకుంటున్నాం?

5) వినాయకచవితిని జాతీయ సమైక్యత కోసం నిర్వహించింది ఎవరు?

6) వినాయకుని విగ్రహాలను మట్టితోనే ఎందుకు చెయ్యాలి?



8th Std _Telugu_Reader-Full Book.indd 63 03-06-2019 13:50:23

వ్యాకరణం

# విభాగం 4

# 4.4. సంధులు - పరిచయం

**సంధి నిర్వచనం :** పూర్వపరస్వరంబులకు పరస్వరంబేకాదేశంబగుట సంధియనబడు.

**వివరణ :** మొదటి పదం చివరగల అచ్చుకు, రెండవ పదం మొదటగల అచ్చుకు బదులుగా రెండవ పదం మొదట గల 'అచ్చే' రావడాన్ని "సంధి" అని అంటారు.

**ఉదా॥** రాముడు + అతడు = రాముడతడు

**వివరణ :** రాముడ్ + ఉ + అతడు = రాముడతడు

ఈ సంధులు రెండు రకాలు

**I. సంస్కృత సంధులు**

1. సవర్ణదీర్ఘ సంధి
2. గుణ సంధి
3. వృద్ధి సంధి
4. యణాదేశ సంధి

**II. తెలుగు సంధులు**

1. ఉకార సంధి
2. యడాగమ సంధి
3. ఇకార సంధి
4. అకార సంధి



8th Std _Telugu_Reader-Full Book.indd 64 03-06-2019 13:50:23

పద్యభాగం

# విభాగం 5

## 5.1. బాల్య క్రీడలు

బమ్మెర పోతన

### అభ్యసన లక్ష్యాలు

1. బలరామకృష్ణులు బాల్యంలో ఆడిన ఆటలను తెలుసుకోవడం.
2. పోతన కవితా వైశిష్ట్యాన్ని తెలుసుకోవడం.

### కవి పరిచయం



కవి – బమ్మెర పోతన

గ్రంథం – "ఆంధ్ర మహాభాగవతం"లోని దశమస్కందం.

కాలం – 15వ శతాబ్దం

రచనలు – భోగినీ దండకం, వీరభద్ర విజయం, ఆంధ్ర మహాభాగవతం.

బిరుదు – సహజ పండితుడు

జన్మస్థలం – బమ్మెర గ్రామం, వరంగల్ జిల్లా,

### పాఠ్యభాగ నేపథ్యం

రేపల్లెలో శ్రీకృష్ణుని చంపడానికి కంసుడు అనేక మంది రాక్షసులను పంపాడు. ఆ రాక్షసులను ఒక్కొక్క రీతిగా కృష్ణుడు చంపాడు. ఇవన్నీ చూసి రేపల్లెలో నందుడు సమావేశం పెట్టాడు. అంతవరకు జరిగిన భయంకరమైన విషయాలను గురించి చర్చించాడు. ఆ సమయంలో ఉపనందుడనే వృద్ధ గోపాలకుడు ఇన్ని సమస్యలను ఎదుర్కొంటూ రేపల్లెలో ఉండటం కన్నా బృందావనం వెళ్ళడం మంచిదని సూచించాడు. అందుకు అందరూ అంగీకరించి బృందావనం చేరారు అక్కడ బలరామకృష్ణులు తమ తోటి బాలురతో ఆడిన ఆటలను గురించి ఈ పాఠ్యాంశం వివరిస్తుంది.

1. కసవు గల దిరువు పసులకు,
   లస దద్రినదీ మహీజ లతికావలి పెం
   పెసఁగును బృందావనంబు వొదఁడచ్చుటికిన్

### ఆలోచించండి –చెప్పండి

1. భాగవతాన్ని సంస్కృతంలో ఎవరు రాశారు?
2. పోతన ఆంధ్ర మహాభాగవతంలో ఎన్ని స్కంధాలు ఉన్నాయి?



8th Std _Telugu_Reader-Full Book.indd 65
03-06-2019 13:50:23


2. వ. ఇట్లు బృందావనంబుఁ జెందియందుఁ గొంత కాలంబునకు
రామకృష్ణులు సమానవయస్కులైన గోపబాలకులం గూడికొని
వేడుక లూదు కొన దూడలఁ గాచును.

3. సీ॥ వేణువు లూఁదుచు వివిధరూపములతో
గంతలు వైతురు కౌతుకమున
గురుకంబళాదుల గోవృషంబులఁబన్ని
పరవృషభము లని ప్రతిఘటిండు,
రల్లులు దట్టించి యంఘ్రుల గజ్జెలు
మొరయఁ దున్నుదు రోలి మమ్మరముగఁ
బన్నిదంబులు వైచి ఫలమంజరులు గూల్చి
వ్రేటులాడుదురు ప్రావీణ్యమొప్ప

తే॥ వన్య జంతుచయంబుల వాని వాని,
వదరు వదరుచు వంచించి పట్టఁబోదు,
రంబుజాకరములఁ జల్లులాడఁజనుదు
రాకుమారులు బాల్యవిహారులగుచు.

4. క॥ పోరుదురు గికురు వొడుచుచు,
దూఱుదురు భయంబు లేక తోరపు టిరవుల్,
జాఱుదురు ఘనశిలంతటి,
మీఱుదు రెన్నంగరాని మెలఁకువల నృపా!








8th Std _Telugu_Reader-Full Book.indd 66 03-06-2019 13:50:24

5. సీ॥ కపులమై జరాశిఁగట్టుదమా యని
కట్టుదు రడ్డంబుఁగాలువలకు,
మునులమై తపములు మొనయుదమా యని
యౌనులై యుందురు మాట లేక,
గంధర్వవరులమై గాన విద్యలు మీఱఁ
బాడుదమా యని పాడఁ జొత్తు,
రప్సరోజనులమై యాడుదమా యని
యాఁడప రూపుల ఁ దాల్చి యాడఁజనదు

ఆ॥ రమర దైత్యవరులమై యబ్ధిఁద్రత్తమా,
యని సరోవరములయందు హస్త
దండచయముఁ ద్రిప్పి తరుతరు తమ యీడు
కొమరులను చరింపఁ గొమరు మిగిలి.

6. క॥ ఒకనొకని చల్దికావడి,
నొకఁడొకఁ డడకించి దాఁచు, నొకఁడొకఁడదివే
ఱొకనొకని మొఱగికొని చన
నొకఁడొకఁడదివే దెచ్చి యిచ్చు నుర్వీనాథా!

7. క॥ ఒక్కడు మున్నే మఱి చన
నొక్కఁడు బలుబొబ్బ వెట్టు నులికిపడన్,వే
ఱొక్కడు ముట్టి తటాలున,
నొక్కని కనుడోయి మూయునొక్కఁడు నగఁగన్.






8th Std _Telugu_Reader-Full Book.indd 67 03-06-2019 13:50:24

8. కII తీపుగల కజ్జ మన్యుఁడు,
గోపింపఁగ నొడిసి పుచ్చుకొని పోవాఁడుం
బైపడి యదిగొని యొక్కఁడు,
క్రేపులలో నిట్టునట్టుఁగికురించు నృపా!

9. కII వనజాక్షుడు మున్నరిగిన,
* మునుపడగా నేనేయతని ముట్టెద'నను చుం
గని మును ముట్టని వానిన్,
మును ముట్టినవాడు నవ్వ మొనసి నరేంద్రా!

10. ఉII ఎన్నఁడునైన యోగివిభు లెవ్వని పాదపరాగ మింతయుం
* గన్నులఁగానరట్టి హరిఁగౌఁగిటఁ జేర్చుచుఁ జెట్టుచుం
దన్నుచుగ్రుద్దుచున్ నగుచుఁ బైపడి కూడియాడుచున్
మన్నన సేయు వల్లవ కుమారుల భాగ్యము లింత యొప్పునే?



**భావాలు**

1. బృందావనం అనే ప్రదేశంలో పశువులకు మేత సమృద్ధిగా ఉన్నది. అక్కడ అందమైన చెట్లు, కొండలు, నదులు, తీగలు ఉన్నాయి. నివసించడానికి తగినట్లుగా ఉంది. అక్కడికి పోదాం పదండి.

2. ఈ విధంగా బృందావనం చేరిన కొంతకాలానికి బలరామకృష్ణులు తమతో సమానమైన వయసు గల గోపబాలురతో కలిసి సంతోషంగా దూడలను (మేపుచు) కాస్తూ ......



8th Std _Telugu_Reader-Full Book.indd 68 03-06-2019 13:50:24

3. ఆ కుమారులు పిల్లనగ్రోవులను ఊదుతూ, అనేక రూపాలతో సంతోషంగా గంతులు వేస్తున్నారు. పెద్ద కంబళ్ళను కప్పుకొని ఎద్దుల్లాగా ఒకరినొకరు ఎదిరించుకొంటున్నారు. బట్టలతో తయారు చేసిన బొమ్మలను తన్నుకుంటూ ఆడుతుంటే వాళ్ళ కాళ్ళ గజ్జెలు ఘల్లు ఘల్లుమన్నాయి. పండ్ల గుత్తులను నేల రాల్చడానికి పందేలు వేసుకొని వారి వారి నేర్పరితనాన్ని చూపిస్తున్నారు. అడవి జంతువుల మాదిరి అరుస్తూ దగ్గరకు వచ్చిన జంతువులను అమాంతంగా పట్టబోతున్నారు. సరస్సులోకి వెళ్ళి నీళ్ళు జల్లుకుంటూ ఆడుతూ విహరిస్తున్నారు.

4. ఉత్తుత్తి యుద్ధాలు చేస్తూ ఒకరినొకరు దొంగదెబ్బ తీసుకుంటున్నారు. కొత్త ప్రదేశాలకు ఏ మాత్రం భయం లేకుండా పోతున్నారు. పెద్ద పెద్ద బండరాళ్ళ పైకి జారుతున్నారు. ఇవన్నీ చేయడంలో అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

5. మనమంతా కోతులలాగా సముద్రానికి వారధి కడదామా అంటూ కాలువలకు అడ్డుకట్టలు కడుతున్నారు. మనమంతా మునులలాగా మరి తపస్సు చేద్దామా? మాట్లాడకుండా మునులలాగా కూర్చుంటున్నారు మనమంతా గంధర్వులు లాగా చక్కగా పాటలు పాడుదాం అంటూ చెవులకింపుగా గొంతెత్తి పాడుతున్నారు. మనమంతా అప్సరసలలాగా చక్కగా నాట్యం చేద్దామా? అంటూ ఆడ వేషాలు వేసుకొని నాట్యం చేస్తున్నారు. మేం దేవతలం, మీరు రాక్షసులట, కలిసి సముద్రాన్ని మదిద్దామా?" అంటూ కొలనులలో చేతులతోనే నీళ్ళను చిలుకుతున్నారు. ఈ విధంగా తమ ఈడు పిల్లలతో ఆనందంగా ఆటలు ఆడుతున్నారు.

6. ఒకని చల్ది (చద్దన్నం) కావడిని మరొకడు బెదిరించి తీసుకొని దాచాడు. అతన్ని మోసగించి ఇంకొకడు లాక్కుని వెళ్ళాడు. వాడి దగ్గర నుంచి వేరొకడు తెచ్చి మొదటి వాడికి ఇచ్చాడు.

7. ఒకడు పరధ్యానంగా నడుస్తుంటే ఇంకొకడు వెనుకనుంచి గట్టిగా కేక పెట్టాడు. అది విని వాడు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. ఇంకోచోట ఒకడు వెనుక నుంచి వచ్చి మరొకని కళ్ళు మూశాడు. అది చూసి నవ్వుతున్నాడు.

8. ఒకని చేతిలోని తియ్యని పిండి వంటను మరొకరు లాక్కొని పారిపోతున్నాడు. పిండి వంట తెచ్చుకున్న వాడికి చాలా కోపం వచ్చింది. కాని ఆ పారిపోతున్న వాడి దగ్గరి నుంచి దాన్ని లాక్కుని పోయి దూడల మధ్య అటు ఇటు తిరుగుతూ దొరకకుండా ఏడిపిస్తున్నాడు.

9. కృష్ణుడు ముందు నడుస్తుంటే చూసి ఇద్దరు బాలకులు ఎవరు కృష్ణుని ముందుగా తాకుతారో చూద్దామని పందెం వేసుకున్నారు. పందెంలో కృష్ణుని తాకలేని వాడిని చూసి తాకిన వాడు నవ్వుతున్నాడు.

10. యోగి శ్రేష్ఠులు సైతం పరమపురుషుడైన శ్రీకృష్ణుని పాదధూళిని రవ్వంత కూడా చూడలేదు. అటువంటి శ్రీకృష్ణుణ్ణి గోపబాలురు కౌగిలించుకుంటూ, చెట్టపట్టాలు వేసుకొంటూ, కొట్టుకుంటూ, గుద్దుకుంటూ నవ్వుతూ మీద పడుతూ కలిసి ఆడుకొంటున్నారు. ఈ గోపాలకుల అదృష్టమెంత గొప్పదో కదా!

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. కసవు = గడ్డి
2. మహి = భూమి
3. వృషభం = ఎద్దు
4. కౌతుకం = సంతోషం
5. కరాలు = చేతులు
6. కపులు = కోతులు
7. అమరులు = దేవతలు
8. నృపా = రాజా
9. పన్నిదంబులు = పందాలు
10. బృందావనం = శ్రీకృష్ణుడు నివసించేటువంటి తులసి తోట

### II. పర్యాయపదాలు

1. వృషభం – గిత్త, ఎద్దు, బసవుడు
2. సముద్రం – అబ్ధి, ఉదధి, కడలి
3. తరువు – చెట్టు, మహీరుహం, వృక్షం

### III. ప్రకృతి – వికృతి

1. కుమారుడు – కొమరుడు
2. ఘన – గనం
3. పణిత – పన్నిదం

### IV. విడదీసి రాయండి

1. నరేంద్ర =
2. భాగ్యములింత =
3. బాల్య విహారులగుచు =



8th Std _Telugu_Reader-Full Book.indd 70 03-06-2019 13:50:24

## V. సొంత వాక్యాలు రాయండి

1. బాల్య క్రీడలు

2. భాగ్యం

3. ప్రావీణ్యం

4. వన్య జంతువులు

## VI. ప్రశ్నలు:

1. బృందావనం ఎలా ఉందని కవి వర్ణించాడు?

2. గోపబాలురు తమ నేర్పరితనాన్ని ఎలా చూపిస్తున్నారు?

3. బలరామకృష్ణులు తమ ఈడు పిల్లలతో ఆనందంగా ఎలా ఆటలాడారు?

4. పోతన గోపబాలకుల అదృష్టాన్ని ఏమని చెప్పాడు?

## VII. విద్యార్థులకు సూచన:

1. పోతన పద్యాలలో చెప్పిన ఆటల్లో మీరు ఆడే ఆటలు ఉంటే వాటిని వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

## VIII. ఉపాధ్యాయులకు సూచన:-

1. ఈ పాఠం ఆధారంగా బృందావనం ఎలా ఉంటుందో ఊహించి చిత్రాలు గీయమని విద్యార్థులకు చెప్పండి.



## ప్రణాళికా పని

| మీ అమ్మ, నాన్న, మీ తాతయ్యలు, అమ్మమ్మలు, బామ్మలను అడిగి వాళ్ళు చిన్నతనంలో ఏ ఏ ఆటలు ఆడుకొనేవారు అడిగి తెలుసుకోండి వాటి ఆధారంగా కింది పట్టికను పూరించండి. | |
|---|---|
| 1. తాతయ్య, అమ్మమ్మలు, బామ్మలు వారు చిన్నప్పుడు ఆడిన ఆటలు | |
| 2. నాన్న, అమ్మ, అత్త మొదలైనవారు చిన్నప్పుడు ఆడిన ఆటలు | |
| 3. మీరు ఇప్పుడు ఆడుకునే ఆటలు | |



8th Std _Telugu_Reader-Full Book.indd 71 03-06-2019 13:50:24

గద్యభాగం

# విభాగం 5

## 5.2. తోలుబొమ్మలాటలు

ఎల్లోరా

### అభ్యసన లక్ష్యాలు

జానపద కళల ప్రాముఖ్యతను గురించి తెలుసుకోవడం.

తోలుబొమ్మలాట ప్రాముఖ్యాన్ని, గొప్పతనాన్ని గురించి తెలుసుకోవడం.

### కవి పరిచయం

గొడవర్తి భాస్కర రావు గారి కలం పేరు 'ఎల్లోరా'. తూర్పుగోదావరి జిల్లా, కోనసీమలోని "ముంగడ అగ్రహారం" వీరి జన్మస్థలం. వీరు 1930 సెప్టెంబర్ 19న జన్మించారు. గొడవర్తి రమణమ్మ, గొడవర్తి రామమూర్తి గారలు వీరి తల్లిదండ్రులు. వీరి పత్రికా రంగ ప్రవేశం 1951లో ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రారంభమైంది. వీరి రచనలు ఇతర భాషలలోనికి కూడా అనువదించబడినవి. వీరు రచించిన "నిశ్శబ్ద తరంగాలు" అనే పద్య కవితకు 1975లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

'తోలు బొమ్మలాటలు' అను ప్రస్తుత పాఠ్యభాగం 'కిన్నెర' అను సాహితీ మాస పత్రికలో ప్రచురింపబడిన వ్యాసం నుండి గ్రహింపబడినది.

ఆంధ్ర దేశంలో కొన్ని వందల సంవత్సరాల నుండీ ప్రజల చేత ఆదరింపబడతూ ప్రజాభిమానం పొందుతూ దేశదేశాలకు ప్రాకిన ఆంధ్రుల ప్రాచీన కళలలో మొట్టమొదటిగా పేర్కొనదగింది తోలుబొమ్మలాటే!

ఆంధ్రుల ప్రాచీన వైదగ్ధ్యాన్ని ఆంధ్ర నుంచి జావా బోర్నియా మొదలగు దేశాంతర ద్వీపాల వరకు వెదజల్లి ఆంధ్ర సంస్కృతికి రేఖలు దిద్దింది తోలుబొమ్మలాటే!!

కాల ప్రవాహంలో అనేక ప్రాచీన కళలు ఆదరణ, పోషణ లేక కనబడకుండా పోయినా నేడు ప్రతి గ్రామ సీమకూ సినిమాలు అందుబాటులో ఉండి ఆనందం అందిస్తున్నా ఆంధ్రుల ప్రాచీన కళాఖండం అనదగిన తోలుబొమ్మలాటలను మాత్రం సినిమాలు వెనుకకు నెట్టలేకపోయాయి; మరిపించలేక పోయాయి.

### తోలుబొమ్మలాట పుట్టుక:

ఈ తోలుబొమ్మలాట మొట్టమొదట మహారాష్ట్ర దేశంలో పుట్టింది. ఈకళకు రానురాను మహారాష్ట్ర దేశంలో ఆదరణ, పోషణ లేకపోవడం చేతనైతేనేమి, అక్కడి జొన్నకూడు తినలేకనైతేనేమి మన ఆంధ్ర దేశానికి పొట్ట చేత పట్టుకుని వారు వచ్చేశారు. ఇక్కడి నదుల నీటి తియ్యదనమూ, సన్నటి వరి బియ్యపు కమ్మదనమూ రుచిమరిగి ఇక్కడనే స్థిరనివాసం ఏర్పరచుకున్నారు.



8th Std _Telugu_Reader-Full Book.indd 72 03-06-2019 13:50:25

అంతే కాకుండా, వీరు మహారాష్ట్ర దేశం నుంచి మనదేశానికి వచ్చారనడానికి రెండు బలమైన కారణాలు ఉన్నాయి.

1. ఇప్పటికి మన ఆంధ్రదేశంలో తోలుబొమ్మల ప్రదర్శకులు మాట్లాడే భాష మరాఠీ.
2. వీరి పేర్లు ఎక్కువగా మహారాష్ట్ర సరిహద్దు నామాలయిన రామప్ప, వెంకప్ప అని ఉండటం.

**ఆలోచించండి ! చెప్పండి?**

1. ఏవైనా రెండు జానపద కళల పేర్లు రాయండి.
2. తోలుబొమ్మల ప్రదర్శన నివాస స్థలం ఏది?
3. తోలుబొమ్మల వారు ఏ శాఖకు చెందినవారు?

వీరి పేరిట ఒక గ్రామం కూడా వ్యవహారంలో ఉంది. బళ్ళారి జిల్లాలో బొమ్మలాటపల్లి వారి నివాసం. వీరి పూర్వీకులు మహారాష్ట్ర సంప్రదాయకులు. ఆంధ్రులకూ, అరవలకూ సోదరులుగా ఎలా పొత్తువుందో అంతకంటే ఎక్కువగా మహారాష్ట్రులకు తరతరాలుగా కట్టులో బొట్టులో, నిత్యజీవిత వ్యవహారాలలో నిత్యజీవితమైన సంబంధం అనుయాయంగా వస్తుంది .

ఇప్పటికీ కన్నడం, మహారాష్ట్రం మాట్లాడే తెలుగు వారు బళ్లారిలో లేకపోలేదు. వీరందరూ తెలుగు వారుగానే చెల్లుబడి. ఆ శాఖకు చెందిన వారే ఈ తోలుబొమ్మలాట వారు. వీరిని మహారాష్ట్ర దేశంలో క్షత్రియులు అంటారు. మీరు చక్కటి స్పురద్రూపులు. చక్కటి రూపురేఖా విలాసాలూ, తరతరాలుగా పుట్టుకతో వచ్చిన కంఠధ్వనీ వీరి ప్రత్యేక లక్షణాలు. వీరి ఇంట పుట్టే ప్రతికుర్రాడూ మంచి పాటగాడే.

మనం భూములనూ, డబ్బునూ పంచుకున్నట్లుగానే వీరు తోలుబొమ్మలను వాటాలుగా పంచుకొంటారు. అలా వాటాలో వచ్చిన బొమ్మలను డబ్బు సంపాదనగా గౌరవంగా చూస్తారు. వీరు ఎక్కడ ప్రదర్శించినా పురాతన కావ్యమైన రంగనాథ రామాయణం గాథనే ప్రదర్శిస్తుంటారు .





8th Std _Telugu_Reader-Full Book.indd 73 03-06-2019 13:50:25

తోలు బొమ్మల తయారీ:

తోలు బొమ్మలను రెండు రకాల చర్మాలతో తయారు చేస్తారు.



1. **జింక చర్మం:** ఈ చర్మాన్ని దేవతా విగ్రహాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. దీనికి కారణం దేవుడు బొమ్మల మీద ఉన్న పవిత్రమైన భక్తి.
2. **మేక చర్మం:** ఈ చర్మాన్ని రాక్షస బొమ్మలకు ఉపయోగిస్తారు. ఇక్కడ జింక చర్మాన్ని ఉపయోగించకుండా అంతకంటే తక్కువ దయిన మేక చర్మాన్ని ఉపయోగించడంలో వీరి భావం రాక్షసత్వం మీద వీరికున్న అసహ్యతే.

ఎప్పుడైతే మహారాష్ట్ర దేశం వదిలి ఆంధ్రదేశం వచ్చారో తిరిగి ఈ కళకు పోషణ, ప్రచారం ఆదరణ దొరికింది. వీరు తోలుబొమ్మలు ప్రదర్శించడం చూసిన కొంతమంది గోదావరి తీరవాసులైన విత్తనాల వారు తోలుబొమ్మల ప్రదర్శనలు ఇవ్వడం మొదలుపెట్టారు.

జావాలో తోలుబొమ్మలాట:

ఆంధ్రదేశం నుంచి వలస పోయిన ఆంధ్రులు జావా, బోర్నియా మొదలగు దేశాంతర ద్వీపాలలో స్థిరనివాసం ఏర్పరచుకొని అక్కడ ఈ తోలుబొమ్మల ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించారు. ప్రచారం చేశారు ఆనాటికే ఈ తోలు బొమ్మల కళ ఆంధ్రలో ప్రజామన్ననలందుకుని గొప్పగా పొగడబడింది. నేటికీ మన ఆంధ్ర దేశంలో లాగానే దేశాంతర ద్వీపాలైన జావా బోర్నియా మొదలైన ప్రదేశాలలో ఈ తోలుబొమ్మల ప్రదర్శనలు అమలులో ఉన్నాయి. అమలులో ఉండడమే కాదు – అక్కడి ప్రజలలో రానురాను "ఈ తోలుబొమ్మల కళ మన చారిత్రక కళే" అనే భావాన్ని కలుగజేశాయి ఈ ప్రదర్శనలు.

తోలుబొమ్మలలో విశిష్టత:

ఈ తోలుబొమ్మలాటను గ్రామాలలో ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. చిన్నచిన్న దేవాలయాల వద్ద గాని, మందిరాల వద్ద గాని, పెద్ద పెద్ద ఉత్సవాలలోగాని ప్రదర్శనలు ఇస్తుంటారు. వేలకొలది జనం, హెచ్చుతగ్గుల భేధాలు లేకుండా వచ్చి చూసి ఆనందిస్తుంటారు. ఆనందించడమే కాదు, ఆ కథాగమనంలో వచ్చే పాత్రలలో లీనమైపోతారు. వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటారు.

కష్టాలతో కూడిన ఘట్టాలను చూస్తున్నప్పుడు కనుల నుండి నీరు పెట్టుకునీ, దౌర్జన్య చర్యలతో కూడిన ఘట్టాలను చూచునపుడు మండిపడుతూ, హాస్య సంభాషణలతో జుట్టుపోలిగాడు–బంగారక్క తెరకెక్కినపుడు మహానందం పొందుతూ ఆయా ఘట్టాలలో పాత్రలో కలిసిపోతారు ప్రేక్షకులు. అందులో పండితుని మొదలు పామరుని వరకు ఆటను చూస్తూ మురిసిపోవడం ఒక విశేషం.



8th Std _Telugu_Reader-Full Book.indd 74 03-06-2019 13:50:26

ఈ తోలుబొమ్మల తయారీలోనే గొప్ప కళా నైపుణ్యం, చిత్రం నైపుణ్యం మనకు కనబడుతాయి. సినిమాలలో లాగా ఏ సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండా, ఏ కృత్రిమ దృశ్యాల కల్పన లేకుండా కనబడకుండా ఉండే కళగా కనిపించేది ఈ కళ ఒక్కటే. ఈ తోలుబొమ్మల ప్రదర్శనాలలో చాలా రకాలైన చారిత్రక గాథలు చూపబడతాయి. కాని ఎక్కువగా ప్రధానమైనదిగా ప్రదర్శించబడేది రంగనాథ రామాయణ గాథే.



కథ నడవడానికీ, కథలోని వివరం చెప్పడానికీ తెరలోపలనే ఒకరు ఉంటారు. ఆ వ్యక్తి చాలా చురుకైన వాడుగా ఉంటాడు. అతడు కథను అనేక పద్ధతులలో గేయాలు గాను, పద్యాలు గాను, వచనంలోనూ నడుపుకు పోతూవుంటారు. ఇలా కథను నడిపించే వ్యక్తిలో మనకు కనిపించే గొప్పదనమల్లా పాత్రలను బట్టి గొంతును మార్చి మాట్లాడడంలోనే. రావణాసురుని దౌర్జన్య చర్యల వర్ణనను చూసి మండిపడకుండా ఉండటం ఆ సమయంలో చాలా కష్టం. అలాగే సీతాదేవి అశోకవృక్షం కింద దుఃఖిస్తూ ఉండడం వర్ణించి చెబుతున్నప్పుడు ఎటువంటి కటిక గుండె మానవుడైనా ఆ సమయంలో కన్నీరు కార్చకుండా ఉండలేడు. దీనిని బట్టే ఈ ప్రదర్శన ఎంత ఉన్నత స్థాయిలో నడపబడుతుందో మనం గ్రహించవచ్చు.

ఈ తోలు బొమ్మల ప్రదర్శనం రాత్రి పది గంటలు మొదలు తెల్లవార్లూ ఉంటుంది. అంత సేపూ కూర్చుని విని విసుగు చెందకుండా మధ్య మధ్య జుట్టుపోలిగాడు, బంగారక్క వచ్చి తమ హాస్య ధోరణిలో సంభాషిస్తూ ప్రేక్షకులను నిద్ర పోనివ్వకుండా గిలిగింతలు పెడతారు.

సర్వసాధారణంగా తోలుబొమ్మలాటలో వంతపాడేవారు ఆడవారైయుంటారు. వారు పాడే రాగాలలోముఖ్యంగా ముఖారి రాగం వాడబడుతుంటుంది. కథ నడిపే సంధానకర్త మాత్రం అందరిలోకి కొంచెం వాక్శుద్ధి ఉన్నవాడై ఉంటాడు. మధ్య మధ్యన అమరంలాంటి శ్లోకాలను కూడా వాడుతుంటాడు.

ప్రదర్శన ఏర్పాట్లు: ఏ గ్రామంలో అయితే ప్రదర్శించదలచుకున్నారో అక్కడ అందరికీ కనిపించేలా మధ్య ప్రదేశంలో స్థల నిర్ణయం చేస్తారు. అక్కడ మూడు వైపుల ఒకవైపు తెర కట్టడానికి వీలుగా పందిరి వేస్తారు. ప్రేక్షకులకు ఎదురుగుండా తెరకడతారు. పందిరి లోపలి భాగాన తెరను ఆనుకొని పెద్ద బల్ల ఒకటి వేస్తారు. ఆ బల్లను కుడి ప్రక్క, ఎడమ పక్క రెండు పెట్రొమాక్స్ లైట్లు వేలాడకడతారు. పూర్వం వీటికి బదులుగా ఆముదం పోసి ప్రమిదలను వెలిగించేవారు. ఆటకు ముందుగానే వినాయకుని బొమ్మ తెర మీద ఎక్కించి ప్రార్థన చేస్తారు.



8th Std _Telugu_Reader-Full Book.indd 75 03-06-2019 13:50:26

పందిరి లోపల నేలమీద చాప పరచుకొని హార్మోనియం వాయించేవారు కూర్చుంటారు. అక్కడే తాళం వాయించేవారూ, రాగాలు అందుకునేవారూ ఆసీనులవుతారు.



### బొమ్మలు – తెర:

బొమ్మలను పలుచని చర్మంతో తయారు చేస్తారు. తోలును కావలసిన రూపాలలో కత్తిరించి, వానికి ముదురు రంగు పూస్తారు. కన్ను, ముక్కు, నోరు, చేతులు, కాళ్లు అమర్చి ఆకారం కలుగ జేస్తారు. వీటిని భద్రంగా చెదలు పట్టకుండా తడిసిపోకుండా, చిరిగిపోకుండా ఉండేలా వెదురు బుట్టలు అల్లి ఆ వెదురు పెట్టెలలో భద్రపరుస్తారు.

ఈ తోలుబొమ్మలను తెరమీద ఆడించడానికి ఒక వెదురు బద్దను బొమ్మ మధ్యగా కడతారు. బొమ్మను ఏ సమయంలోనూ చేతితో ముట్టరు. ఇంకో చిన్న కొంకి కర్ర ఎడమ చేతిలో పెట్టుకొని ఆ కర్ర సహాయంతో సన్నివేశాలకు సరిపోయేటట్లు కదుపుతూ ఆడిస్తుంటారు. ఈ బొమ్మలను తెరకు తగిలించడానికి ఎక్కువగా ఈత ముళ్లను ఉపయోగిస్తుంటారు. కథకూ, కథాగమనానికి తగిన నటనలో బొమ్మలను ఆడిస్తూ గొప్ప ప్రదర్శనా ప్రతిభను కనబరుస్తారు.

### మహిళల పాత్ర:

రాత్రి జరిగే తోలుబొమ్మల ప్రదర్శనకు మగవారు పందిరి వేసుకుంటూ ఉంటారు. ఆడవారు ఒక హార్మోనియాన్ని భుజాన వేసుకుని పాటలు పాడుకుంటూ ప్రతి ఇంటికీ వెళ్ళి బియ్యం, పచ్చళ్లు, కూరలు అడిగి సంపాదించుకొస్తారు. ఇలా గ్రామంలో తిరగడం వలన రెండు లాభాలు కనిపిస్తాయి. ఒకటి ఈరోజు గ్రామంలో తోలుబొమ్మలాటలు సుమా అని అందరికీ తెలపడం; రెండు– వీలయినన్నీ ఆహార పదార్థాలు సంపాదించుకు రావడం; ఇది వీరి పని. ఇంకో విషయం.... వర్షాకాలంలో ఎక్కడా ప్రదర్శనలు దొరకవు. కనుక ఈ ఆడవారే గ్రామాల వెంట తిరిగి పాటలు పాడి సంపాదించి ఆ మూడు నెలలు పోషిస్తారు.

పల్లె ప్రజలలో చారిత్రక గాథల ప్రచారం ఈ తోలు బొమ్మల ద్వారా ఎంతో మార్గదర్శకంగానూ, గొప్ప కళా నైపుణ్యంతోనూ జరిగింది – ఇది తోలు బొమ్మల చరిత్ర.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. సంస్కృతి = నాగరికత
2. జీవించడం = బతకడం
3. జాతరలు = సంబరాలు
4. ప్రజలు = ప్రేక్షకులు



8th Std _Telugu_Reader-Full Book.indd 76 03-06-2019 13:50:26

## II. ప్రకృతి – వికృతి

1. భాష – బాస
2. కళ – కల
3. రాత్రి – రాతిరి
4. చరిత్ర – చరిత

## III. కలిపి రాయండి

1. ప్రజ + అభిమానం =
2. ప్రధానము + అయిన =
3. జన + ఆదరణ =

## IV. ఖాళీలను పూరించండి

1. తోలుబొమ్మలాట మొట్టమొదట పుట్టింది ______________
2. ఆంధ్రదేశంలో తోలుబొమ్మల ప్రదర్శకులు మాట్లాడే భాష ______________
3. తోలుబొమ్మలను ______________ చర్మాలతో తయారు చేస్తారు.
4. తోలుబొమ్మలాటను ఎక్కువగా ___________ లో ప్రదర్శిస్తుంటారు.

## V. ప్రశ్నలు

1. తోలుబొమ్మలవారు ఎందువలన ఆంధ్రదేశంలో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు?
2. తోలుబొమ్మలు తయారు చేసే విధానాన్ని వివరించండి.
3. తోలుబొమ్మలాటలో గల విశిష్టత ఎట్టిది?
4. జావాలో తోలుబొమ్మలాటలు పొందిన ప్రాధాన్యతను తెలపండి.
5. బొమ్మలాట ప్రదర్శనకు ఏర్పాట్లు ఎలా చేస్తారు?

## VI. విద్యార్థులకు సూచనలు

1. మీ ఊరిలో ప్రదర్శించిన ఏదైనా జానపద కళ గురించి రాయండి.

## VII. ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థులలో జానపద కళల పట్ల ఆసక్తి కలిగించే బొమ్మలను తయారు చేయించండి.
2. విద్యార్థులతో కొన్ని తోలుబొమ్మలను తయారు చేయించండి.



## ప్రణాళిక పని

1. మీ గ్రామంలో, మీకు తెలిసిన ఒక కళాకారుని గురించి తెలుసుకొని రాయండి. తరగతిలో చర్చించండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 77 03-06-2019 13:50:26

ఉపవాచకం

విభాగం 5

# 5.3. ఎలుకమ్మ పెళ్లి



తుంగభద్రా నది ఒడ్డున ఒక ఊరుండేది. ఆ ఊరికి దూరంగా చిన్న కుటీరంలో బ్రహ్మయ్య, అతని భార్య నివసిస్తూ ఉండేవాళ్ళు. వాళ్ళకు పిల్లలు లేకపోవడంతో ఎవరినైనా తెచ్చి పెంచుకోవాలని భార్యకు కోరిక కలిగింది. భార్య మాట కాదనలేక చుట్టుపక్కల గ్రామాలకు వెళ్ళి ఎవరిని అడిగినా పెంచుకోవడానికి పాపనిచ్చేందుకు ఎవరూ ఇష్టపడలేదు.

ధనం లేకపోయినా బ్రహ్మయ్యకు కొన్ని అపూర్వ శక్తులున్నాయి. ఒక రోజున ఆ బ్రహ్మయ్య కుటీరం ముందర కూర్చొని ఉన్నాడు. కాకి ఒకటి ఎలుక పిల్లను ముక్కున కరచుకొని వెళుతుండగా జారి ఆ బ్రహ్మయ్య ఇంటి ముందర పడింది. వెంటనే బ్రహ్మయ్య అతని భార్య దాన్ని పైకి తీసి ఒళ్ళంతా తుడిచి చక్కగా నిమిరారు. భార్య భర్తను చూసి "మనకు పిల్లలు లేరు కదా! మీ మంత్ర శక్తిని ఉపయోగించి ఈ ఎలుకను పాపగా మార్చండి" అన్నది.

భార్య మాట కాదనలేక, 'సరే, నీ ఇష్టం!" అన్నాడు బ్రహ్మయ్య. ఏదో మంత్రం జపించి కమండలంలోని నీటిని ఆ చిట్టెలుక మీద చల్లాడు. వెంటనే ఆ ఎలుక చిన్న పాపగా మారిపోయింది. బ్రహ్మయ్య భార్య ఆనందించింది. ఆ పాపను అల్లారుముద్దుగా పెంచుతూ దొరికిన ఆహారం పెడుతూండేది. వాళ్ళిద్దరూ ఆ పాపకు 'మూషికబాల' అని పేరు పెట్టారు.



కొంతకాలం గడిచింది. పాప పెరిగి పెద్దదయ్యింది. ఎప్పుడూ ఒక చోట స్థిరంగా ఉండకుండా తిరగడం అలవాటయ్యింది. కనిపించిన వస్తువులన్నీ కొరకడం, చిరుతిండ్ల కోసం వెతకడం, పచ్చి కారగాయలు తినడం, పప్పు డబ్బాలు వెతకడం, వడ్ల బస్తా దగ్గర, బియ్యం బస్తాల దగ్గర తిరగడం, రంధ్రాలున్నచోటే ఆటాడుకోవడం, పిల్లలు కనిపిస్తే భయంతో పరిగెత్తడం మూషికబాలకు సహజ లక్షణాలుగా మారిపోయాయి.

ఇదిలా ఉండగా హఠాత్తుగా ఒకరోజు మూషికబాల కనపడకుండా పోయింది రాత్రి పొద్దుపోయే వరకు కూడా అమ్మాయి కనిపించకపోవడంతో బ్రహ్మయ్య దంపతులకు ఆందోళన అధికమయింది. ఉదయం లేవగానే పరిసరాలన్నీ వెతికారు. ఎక్కడా కనబడలేదు. ఆనవాళ్ళను బట్టి అటువంటి అమ్మాయి శివాలయంలో కనిపించిందని ఒకాయన చెప్పాడు.



8th Std _Telugu_Reader-Full Book.indd 78 03-06-2019 13:50:26

"మీరు చెప్పిన గుర్తులన్నీ ఉన్న అమ్మాయిని నేను శివాలయంలోనే చూశానయ్యా. అయితే ఆలయ ప్రాంగణంలో వినాయక నవరాత్రుల సందర్భంగా పెద్ద వినాయక విగ్రహం ఒకటి ఏర్పాటు చేశారు. నిన్న ఉదయం నుంచి ఆ అమ్మాయి అక్కడే ఉన్నది" అని అసలు సంగతి చెప్పాడా మనిషి.



వెంటనే బ్రహ్మయ్య, అతని భార్య శివాలయానికి వెళ్ళారు. అక్కడ మూషికబాల పూజారి దగ్గరే కూర్చొని పూజలో అతనికి సాయం చేస్తున్నది. భక్తులకు ప్రసాదాలు ఇస్తున్నది. తదేకంగా వినాయకున్నే చూస్తూ తన్మయమైపోతున్నది. తల్లిదండ్రులను చూసి, తననక్కడనుంచి తీసుకొనిపోతారేమోనని భయంతో దేవుడి విగ్రహం వెనుకకు వెళ్ళి దాక్కున్నది.

విషయం గ్రహించిన బ్రహ్మయ్య, వినాయకుడి పట్ల మూషికబాలకున్న భక్తి నెరిగి దగ్గరికి పిలిచాడు. భయం భయంగానే తండ్రి వద్దకు వచ్చిన మూషికబాల "నాన్నగారూ! నన్ను ఇక్కడ నుంచి తీసుకెళ్ళకండి. నవరాత్రులైపోయేదాకా నేను ఇక్కడే ఉంటాను" అని బతిమాలుతూ కన్నీళ్ళు పెట్టింది.

తల్లి వద్దని మందలించబోయింది. కాని తండ్రి కూతురు జన్మ విశ్వాసాన్ని గ్రహించి, "సరేనమ్మా! ఉత్సవాలు పూర్తయ్యేదాకా ఇక్కడే ఉండు, కాని నిన్ను చూడకుండా మేము ఉండలేం కదా! రోజూ ఉదయమే ఇంటికి వచ్చి స్నానం చేసి, మళ్ళీ పూజ సమయానికి ఇక్కడికి వచ్చేసెయ్యి సరేనా?" అన్నాడు.

ఇష్టం లేకపోయినా తండ్రిమాట కాదనలేక సరేనంది మూషికబాల. అయితే నవరాత్రుల తరువాత కూడా మూషికబాలలో మార్పు రాలేదు. వినాయక నిమజ్జనం తర్వాత కూడా ఆ అమ్మాయి తెల్లవారుజాము నుండి, రాత్రి గుడిమూసే వరకు గుడిలోనే ఉండేది. శివాలయంలో వినాయకుడి విగ్రహం దగ్గరే సమయమంతా గడిపేది. శివుడి కంటే గొప్పగా వినాయకుడికే పూజాదికాలు చేసేది. అతనికి సమర్పించిన నైవేద్యం తినేది.

కూతురులోని ఈ విపరీత ధోరణి బ్రహ్మయ్యకు నచ్చలేదు. మార్పు వస్తుందని ఆశించి, స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. అయినా రోజు గుడికి వెళ్ళి బడివేళ దాకా వినాయకుడి సేవలో గడిపేది. సెలవు రోజుల్లో అయితే ఇంటి ముఖం కూడా చూసేది కాదు. బడిలో కూడా బాగా అల్లరి చేసేది. ఎక్కడా స్థిరంగా ఉండేది కాదు. పుస్తకాలన్నీ కొరికేసేది.

మూషిక బాల నాలుగో తరగతిలో ఉండగా ఒక సంఘటన జరిగింది. బడి పిల్లలను తీసుకొని వాళ్ళ టీచర్ అడవిలోని చెరువు దగ్గరికి వెళ్ళారు. దారిలో గీత అనే ఒక అమ్మాయి ప్రమాదవశాత్తు, ఆ అడవిలో వేటగాడు పన్నిన వలలో ఇరుక్కున్నది. ఎంతమంది ప్రయత్నించినా ఆ వలనుంచి తప్పించుకోలేక పోయారు. అప్పుడు మూషికబాల తన బలమైన పండ్లతో ఆ వల తాళ్ళను క్షణాల్లో కొరికి, గీతను కాపాడింది. దాంతో పిల్లలందరికీ మూషికబాల పట్ల ప్రత్యేక అభిమానం ఏర్పడింది. పరుగుపందెంలో కూడా ప్రతిసారీ మూషికబాలదే మొదటి బహుమతి, క్రమేణా మూషికబాలకు చదువు పట్ల ఆసక్తి పెరిగి కళాశాల విద్య కూడా నిరాఘాటంగా పూర్తి చేసింది.



8th Std _Telugu_Reader-Full Book.indd 79 03-06-2019 13:50:26

పెళ్ళీడు రాగానే అమ్మాయికి పెళ్ళి చేయాలనుకున్నారు బ్రహ్మయ్య దంపతులు. మీ మంత్రశక్తిని మరోసారి ఉపయోగించి అమ్మాయికి యోగ్యుడైన భర్తను తీసుకురండి, అంది అతని భార్య.

"నా కూతురు పెళ్ళి చేసుకుంటానంటే సూర్యుడినైనా తెచ్చి చేస్తాను" అన్నాడు బ్రహ్మయ్య. "మీకు అంత శక్తి ఉందని నాకు తెలుసు. సూర్యుడే మన అల్లుడవుతాడంటే ఇంకేం కావాలి! నిజం చేయండి," అంది.

బ్రహ్మయ్య సరేనని కళ్ళు మూసుకుని ధ్యానం చేయగా వెంటనే సూర్యుడు ప్రత్యక్షమయ్యాడు. తన కూతురిని పెళ్ళాడమని సూర్యుణ్ణి అడిగాడు.

"మీ అమ్మాయిని పెళ్ళి చేసుకోవడం నాకిష్టమే! కాని ఆమెకు నేను నచ్చానో లేదో అడగండి," అన్నాడు సూర్యుడు.

వెంటనే బ్రహ్మయ్య కూతుర్ని పిలిచి అడిగాడు.

"నాన్నగారు, మీరు తెచ్చిన వరుడు బాగానే ఉన్నాడు. కాని మరీ వెలుగులు చిమ్ముతున్నాడు. ఇంతటి మిరుమిట్లుగొలిపే కాంతిని భరించలేను, అంటూ కళ్ళు మూసుకుని ఇంతకంటే మంచి వరుడు ఎవరు లేరా?" అందామె.

సూర్యుడి కంటే గొప్పవాడెవరా? అని ఆలోచించాడు బ్రహ్మయ్య. వెంటనే సూర్యుడు బ్రహ్మయ్యను చూసి "నాకంటే మేఘుడు గొప్పవాడు," అన్నాడు.

"ఒక్కొక్కసారి దట్టమైన మేఘాలు, నేను పూర్తిగా భూమిపైన కనపడకుండా మూసేస్తాయి," అంటూ సూర్యుడి వెళ్ళిపోయాడు. ఇంతలో మేఘుడొచ్చాడు. "మా మూషికబాలను పెళ్ళి చేసుకుంటావా?" అన్నాడు బ్రహ్మయ్య. కుమార్తెను కూడా అడిగాడు వెంటనే. మూషికబాల ఒక్క నిమిషం ఆ మేఘుడి వంకచూసి "నాన్నగారు వరుడు అందగాడే కాని నల్లగా ఉన్నాడు. ఇంతకంటే వరున్ని ఎవర్నైనా చూడండి," అంది.

బ్రహ్మయ్య మేఘుడి వంక చూశాడు. వెంటనే మేఘుడు "వాయుదేవుడు నా కంటే గొప్పవాడు. తన వేగంతో ఆకాశంలో దట్టంగా అలముకుని నన్ను నెట్టేస్తూంటాడు," అంటూ వెళ్ళిపోయాడు.

మేఘుడి వెళ్ళగానే  వాయుదేవున్ని రప్పించగా, అతన్ని చూసిన మూషికబాల "అందగాడే కాని, ఇతనికి బొత్తిగా నిలకడలేదు. ఈయనకంటే మంచి వాడూ గొప్పవాడూ లేడా?" అని తండ్రిని ప్రశ్నించింది.

బ్రహ్మయ్య అన్ని వైపులా చూశాడు. వెంటనే వాయుదేవుడు "మీరేం బాధపడకండి, నాకంటే అన్ని విధాలా బలవంతుడైన మేరుపర్వతుడు ఉన్నాడు. నేను నా బలంతో పెద్ద వృక్షాలను, ఇండ్లను కూడా ధ్వంసం చేయగలను. నీ కూతుర్ని ఆయనకిచ్చి పెళ్ళి చేస్తే సంతోషిస్తుందన్న నమ్మకం ఉంది." అని వాయుదేవుడు వెళ్ళిపోయాడు. ఆయన వెళ్ళిపోగానే మేరు పర్వతుడు ప్రత్యక్షమైనాడు.

వెంటనే మూషికబాల అతన్ణి చూసి, "ఈయనేమంత బాగోలేదు; మృదుత్వం లేదు; బండబారినట్లున్నాడు. ఇంతకంటే గొప్పవరుడు లేడా?" అని ప్రశ్నించింది. వెంటనే మేరుపర్వతుడు మూషికరావు ఉన్నాడు. బలమైన కఠినమైన బండలా ఉన్న పర్వత శరీరాన్ని కూడా కొరికి రంధ్రాలు చేస్తాడు. ఆ శక్తి అతనికొక్కడికే ఉంది. నీ



8th Std _Telugu_Reader-Full Book.indd 80 03-06-2019 13:50:26

కూతురికి అతనే సరియైన వరుడు," అని చెప్పి వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళాక "మూషికరావు" అక్కడికి వచ్చాడు. అతన్ని చూసీ చూడగానే మూషికబాల సిగ్గుతో తలవంచుకుని వినయంగా నమస్కరించింది "ఈ వరుడు ఎంత బాగున్నాడో! ఇంత మంచివాడిని దగ్గర్లోనే ఉంచుకొని సూర్యుడనీ, వాయువనీ, మేఘుడనీ ఎవరెవర్నో ఎందుకు చూపించారు? ఏమైతేనేమి ఆలస్యం చేయకుండా ఈ అందగాన్ని పెళ్లాడటానికి అనుమతించండి." అన్నది.

వెంటనే తల్లిదండ్రులు మూషికరావుకు మూషికబాలకు పెళ్ళి చేసి వాళ్ళను తమ దగ్గరే ఉంచుకుందామనుకున్నారు. కాని మూషికబాల, పెళ్ళి కాగానే వాళ్ళను వదిలి భర్తతో వెళ్ళి పోయింది.

బ్రహ్మయ్య అతని భార్య ఆశ్చర్యపోయి "అందరి కంటే ధనవంతుడు, యోగ్యుడూ, చక్కటి అందగాడూ, చదువుకున్నవాడయిన వరున్ని తేవాలనుకున్నా, విధిని ఎవరు తప్పించగలరు? దీని బుద్ధి పోనిచ్చుకోలేదు. ఎలుకగా పుట్టింది, ఎలుకనే పెళ్ళాడింది. "ఏమిటో ఈ మాయ" అనుకుంటూ బాధను దిగమింగుకుని ఉండిపోయారు.



## అభ్యాస వేదిక

### I. ప్రశ్నలు

1. బ్రహ్మయ్య ఎవరు? ఆయన ఎక్కడ నివసించేవాడు?
2. బ్రహ్మయ్య మంత్రశక్తితో ఏమి చేశాడు?
3. "ఎవరి బుద్ధి వారిది – అది మారనే మారదు" అనేది ఎలుక విషయంలో నిజమైందా? లేదా?
4. మూషికబాల ఎందుకు అందరిని నిరాకరించింది?

### సూక్తి

"ఉన్నతమైన ఆదర్శం ఉండటం, దాన్ని చేరుకోడానికి ఓపిక, కష్టపడటం, మన జీవిత సూత్రంగా ఉండాలి"

– డా॥ బి. ఆర్. అంబేద్కర్

వ్యాకరణం

# విభాగం 5

# 5.4. తెలుగు సంధులు - 1

## తెలుగు సంధులు

### 1. ఉకార సంధి:

**సూ॥** : ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధియగు.

**వివరణ** : హ్రస్వమైన ఉకారాన్ని "ఉత్తు" అని అంటారు. దానికి అచ్చు చేరినట్లయితే సంధి తప్పకుండా జరుగుతుంది. పూర్వపదం చివర హ్రస్వమైన ఉకారం మాత్రమే ఉండాలి. దీర్ఘమైన ఉకారం ఉండకూడదు. అలాగే పరపదంలో "అచ్చు" అని అన్నప్పుడు (దీర్ఘం, హ్రస్వం) ఎటువంటి అచ్చయినా ఉండవచ్చు.

ఉదా॥ రాముడు + అతడు

= రాముడ్ (ఉ+అ)తడు

= రాముడతడు - ఉకార సంధి.

### 2. అకార సంధి :

**సూ॥** అత్తునకు సంధి బహుళముగానగు.

**వివరణ** : "అత్తు" అంటె హ్రస్వమైన అకారం. హ్రస్వమైన అకారానికి అచ్చుపరమైతే సంధి బహుళం గా జరుగుతుంది. బహుళం అంటె సంధికార్యం నాలుగు విధాలుగా జరుగుతుంది.

**1. నిత్యం :** సంధి కార్యం తప్పకుండా జరుగుతుంది.

ఉదా॥ సీత + అమ్మ

= సీత్ + (అ+అ)మ్మ

= సీతమ్మ

**2. నిషేధం :** సంధి కార్యం జరగదు.

ఉదా॥ కట + కట

= కటకట

**3. వైకల్పికం :** సంధికార్యం ఒకసారి జరుగుతుంది. ఒకసారి జరగదు.

ఉదా॥ పుట్టిన + ఇల్లు

= పుట్టిన్ + (అ+ఇ) ల్లు

= పుట్టినిల్లు – సంధి జరిగింది – అకారసంధి

= పుట్టిన + ఇల్లు

= పుట్టిన్ +(అ+య్+ఇ=యి)ల్లు

= పుట్టినయిల్లు – సంధి జరుగలేదు – యడాగమ సంధి.

**4. అన్యవిధం :** సంధికార్యం చెప్పిన విధంగా కాక వేరొక విధంగా జరుగుతుంది.

ఉదా॥ ఒక + ఒక

= ఒక్+అ + ఒక

= ఒకా+(న్ + ఒ) =క

= ఒకానొక

= ఒక్కొక్క



8th Std _Telugu_Reader-Full Book.indd 83 03-06-2019 13:50:27

పద్యభాగం

# విభాగం 6

# 6.1. కర్షకా!


డా॥ కాళోజీ నారాయణరావు

## అభ్యసన లక్ష్యాలు

1. రైతు గొప్పతనాన్ని తెలుసుకోవడం.
2. దేశాభివృద్ధి రైతు కృషి మీద ఆధారపడిందని తెలుసుకోవడం.

### కవి పరిచయం

| | | |
|---|---|---|
| కవి | – | కాళోజీ నారాయణరావు |
| కాలం | – | 20వ శతాబ్దం |
| ఇతర రచనలు | – | "నా గొడవ" కవితా సంపుటం, కాళోజీ కథలు, "బాపూ! బాపూ! బాపూ!". |
| శైలి | – | వీరి శైలి సులభతరంగా పామరులకు సైతం అర్థం అయ్యే రీతిలో ఉంటుంది. |



### పాఠ్యభాగ నేపథ్యం

కవితా ఖండిక కవి కర్షకుని సంబోధించి రాసింది. చెమటోడ్చి కష్టించి భూమి దున్ని పండించడం తన బ్రతుకు తెరువుగా, వృత్తి ధర్మంగా భావించే రైతు, ఈ ప్రపంచంలో మానవాళికంతటికీ మూలాధారమని ఈ కవిత వ్యక్తీకరిస్తుంది. జాతికి అన్నం పెట్టే రైతు దేశానికి వెన్నెముక. అట్టి రైతన్నను సంబోధించిన ఈ గేయం అతని ప్రాముఖ్యాన్ని వివరిస్తోంది.

1. ✶ నర్తకుని నాట్యాలు గాయకుని గానాలు
వాదకుని వాద్యాలు శిల్పకుని శిల్పాలు
చిత్రకుని చిత్రాలు అంగనలు అందాలు
కందర్పు కయ్యాలు కవిరాజు కావ్యాలు
కర్షకా! నీ కఱ్ఱు కదలినన్నాళ్ళే

### ఆలోచించండి ! చెప్పండి?

1. కర్షకుని సాధనం ఏది?
2. "నేను ప్రస్తుతాన్ని, నిన్నటి స్వప్నాన్ని, రేపటి జ్ఞాపకాన్ని, గతానికి శిఖరాన్ని అంటూ తన కవితా లక్ష్యాన్ని ప్రకటించిన కవి ఎవరు?








2. డాంబికుని తత్వాలు మాంత్రికుని మంత్రాలు
తాంత్రికుని తంత్రాలు
గురువుల గోప్యాలు గుడు గుడు గుంచాలు
దేవుళ్ళ తిరునాళ్ళు దివ్యనదీ తీర్థాలు
కర్షకా! నీ కళ్ళు కదలినన్నాళ్ళే




3. ధార్మికుని దానాలు పండితుని భాష్యాలు
జ్యోతిషుని జోస్యాలు తార్కికుని తర్కాలు
వర్తకుని వ్యాజ్యాలు వకీళ్ళ వాదాలు
సైనికుని శౌర్యాలు యాత్రికుని యంత్రాలు
యోధుల యుద్ధాలు రాజుల రాజ్యాలు
కర్షకా! నీ కళ్ళు కదలినన్నాళ్ళే



8th Std _Telugu_Reader-Full Book.indd 85 03-06-2019 13:50:27

### భావాలు

1. కూడు, గూడు, గుడ్డ అనేవి మనుష్యుని ప్రాథమిక అవసరాలు. ఆ అవసరాలలో ప్రధానమైనది కూడు. రెక్కలు ముక్కలు చేసుకొని పంటలు పండించి ప్రపంచానికి రైతన్న అన్నం పెడ్తేనే .... మానసికోల్లాసాలు, మనోవికాసాలు కలిగించే సంగీత సాహిత్యాలు, చిత్రలేఖనం, శిల్పకళల వంటి అరవై నాలుగు కళల పోషణ, సౌందర్య పోషణ, సరసం, విరహం, విరసం ప్రణయం వంటి చేష్టలు కొనసాగుతాయి.

2. గర్వితుల గర్వాలు, మాంత్రికుల మంత్రాలు, తాంత్రికుల సిద్ధాంతాలు, ఉపాయాలు గురువుల రహస్యాలు, చివరకు దేవుళ్ళ తిరునాళ్ళు, పుష్కరాలు మొదలైన ఆధ్యాత్మికతకు సంబంధించిన పనులు సజావుగా సాగడానికి కర్షకుని పనులు సజావుగా సాగడానికి కర్షకుని కృషే కారణం.

3. దానధర్మాలు, పండితుల భాష్యాలు (ప్రసంగాలు), జోస్యాలు, తర్కాలు, తగవులు, వాదోపవాదాలు, పరాక్రమ ప్రదర్శనలు, యంత్రశక్తి, యుద్ధాలు, రాజ్య నిర్మాణాలు, రాజ్య విస్తరణలు మొదలయినవన్నీ కొనసాగాలంటె రైతు నాగలి కదలాలి.

( రైతు నాగలి సక్రమంగా కదిలినంతకాలం పైన చెప్పిన పనులన్నీ ఏ ఆటంకాలు లేకుండా జరుగుతాయి. రైతు కష్టపడి పండించకపోతే సమాజంలో జరిగే అన్ని కార్యకలాపాలు ఆగిపోతాయని కవి రైతు యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తున్నాడు.)



## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. నర్తకుడు = నాట్యగాడు
2. వాదకుడు = వాద్యగాడు
3. చిత్రకుడు = బొమ్మలను గీసేవాడు
4. కందర్పుడు = మన్మధుడు
5. డాంభికుడు = గర్వితుడు
6. తాంత్రికుడు = తంత్ర విద్య తెలిసినవాడు
7. తీర్థాలు = పుణ్యనదులు
8. తార్కికుడు = తర్కశాస్త్రం తెలిసినవాడు
9. శౌర్యం = పరాక్రమం



8th Std _Telugu_Reader-Full Book.indd 86 03-06-2019 13:50:27

10. కఱ్ఱు = నాగలికొన భాగంలో ఉండే ఇనుప ముల్లు

11. భాష్యాలు = సూత్ర వ్యాఖ్యానాలు

12. అంగన = స్త్రీ

## II. పర్యాయపదాలు

1. అంగన – స్త్రీ, ఇంతి, వనిత

2. వర్తకుడు – వ్యాపారి, వణిజుడు, బేహారి

3. యోధుడు – సైనికుడు, వీరుడు, సిపాయి

## III. ప్రకృతి – వికృతి

1. కావ్యం – కబ్బం

2. యంత్రం – జంత్రం

3. యోధుడు – జోదుడు

## IV సొంత వాక్యాలు రాయండి

1. కర్షకుడు –

2. గురువు –

3. సైనికులు –

## V. ప్రశ్నలు:

1. మీ పాఠ్యభాగంలో పేర్కొనబడిన కళాకారులు ఎవరు?

2. మీ పాఠ్యభాగంలో పేర్కొనబడిన కళలు ఏవి?

3. కర్షకుని ప్రాధాన్యం ఎట్టిది?

## VI. విద్యార్థులకు సూచన:

1. భారతదేశానికి "గ్రామాలే వెన్నెముక" అని ఎవరు, ఎందుకు చెప్పారో తెలుసుకోండి.

2. మీరు మీ గ్రామాలకు వెళ్ళినప్పుడు రైతులు ఎలా పంటలు పండిస్తున్నారో తెలుసుకోండి.

## VII. ఉపాధ్యాయులకు సూచన:–

1. రైతుల కోసం కృషిచేసిన వ్యక్తుల గురించి విద్యార్థులకు తెలియజేయండి.

2. వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమని విద్యార్థులకు తెలియజేయండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 87 03-06-2019 13:50:27

## ప్రణాళికా పని

**ఈ కింద పేర్కొన్న వారి వృత్తులను ఎంపికచేసి గదులను నింపండి.**

| క్ర.సం. | | వృత్తులు |
|---|---|---|
| 1. | రైతు | |
| 2. | కుమ్మరి | |
| 3. | కమ్మరి | |
| 4. | సాలెలు | |
| 5. | కంసాలి | |
| 6. | ఉపాధ్యాయుడు | |
| 7. | గాయకుడు | |
| 8. | నర్తకి | |
| 9. | జాలరి | |
| 10. | నటుడు | |

(చక్రం, వడ్రంగి, వ్యవసాయం, మగ్గం, బంగారం, నాట్యం, రంగస్థలం, పాట, వల, బోధన)

గద్యభాగం

# విభాగం 6

# 6.2. సేంద్రియ వ్యవసాయం

రచయితల బృందం

## అభ్యసన లక్ష్యాలు

1. భారతీయ వ్యవసాయానికి మూలం సేంద్రియ వ్యవసాయమని తెలుసుకోవడం.
2. జీవ, ప్రకృతి పరిరక్షణకు సేంద్రియ వ్యవసాయం అవసరమని తెలుసుకోవడం.



వేల సంవత్సరాలకు ముందు నుండి భారతీయ సంస్కృతిలో సేంద్రియ వ్యవసాయం ఆచరణలో ఉంది. సేంద్రియ వ్యవసాయం భారతీయ సంస్కృతీ సంప్రదాయాలతో వర్ధిల్లింది. ఒకప్పుడు భారతదేశం ప్రపంచ దేశాలలో సంపన్న దేశంగా గుర్తింపబడటానికి సేంద్రియ వ్యవసాయం ప్రముఖ పాత్ర వహించింది. భారతీయ సంప్రదాయంలో వ్యవసాయం పూర్తిగా సేంద్రియ విధానాలపై ఆధారపడింది. క్రిమిసంహారకాలు, ఎరువులు మొదలైనవన్నీ మొక్కలు, జంతువుల వ్యర్థాల నుండి తయారుచేయబడ్డాయి. ఆవును పాల కొరకు మాత్రమే ఉపయోగించక ఆవుపేడ, ఆవుమూత్రం ఎరువులకు, క్రిమిసంహారక తయారీలకు వాడేవారు. అంతేకాదు ఎద్దులు, దున్నపోతులు సైతం దున్నడానికి, బండి లాగడానికి, ఒబ్బిడి చేయడానికి ఉపయోగిస్తూ, వాటి పేడను బలవర్ధకమైన ఎరువుగా ఉపయోగించేవారు. వేపనూనె, వేపాకు, అల్లం మొదలైన వాటిని సహజసిద్ధమైన క్రిమిసంహారక తయారీలకు ఉపయోగించేవారు.

భారతదేశంలో 1950 – 60 కరువులు, ఆకలి మరణాల వలన అత్యవసర పరిస్థితులలో ఆహార ఉత్పత్తులు అధికం చేయవలసిన పరిస్థితి ఎదురైంది. పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఆహార ఉత్పత్తులను దిగుమతి చేయవలసిన పరిస్థితి ఎదురైంది. అందువలన ప్రారంభమైన హరిత విప్లవంలో సేంద్రియ ఎరువుల స్థానంలో రసాయనిక ఎరువులు, సేంద్రియ క్రిమిసంహారకాలు స్థానంలో రసాయనిక క్రిమిసంహారకాలు చోటుచేసుకున్నాయి. సహజ కాయగూరలు, పండ్ల స్థానంలో సంకర (హైబ్రిడ్) కూరగాయలు, పండ్లు పండించబడినాయి. అధిక ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకుని సంకర విత్తనాల వాడకం మొదలైంది. సంకర వ్యవసాయ ఉత్పత్తులు అధికమయ్యాయి. "హరిత విప్లవం" ఖచ్చితమైన ఫలితం చూపిన కారణంగా 1990నాటికి భారతదేశం ఆహార ఉత్పత్తిలో దేశ ప్రజల ఆహార అవసరాలను తీర్చడమేగాక దేశం నుండి ఆహార ఎగుమతులు చేసే స్థాయికి అభివృద్ధి చెందింది.



8th Std _Telugu_Reader-Full Book.indd 89 03-06-2019 13:50:28



కాలక్రమేణా అత్యధికంగా రసాయనిక ఎరువుల వినియోగం తన మరొక చీకటికోణం చూపించడం మొదలైంది. అధిక మొత్తం రసాయనిక ఎరువులు, క్రిమిసంహారకాలు వాడటం వలన వ్యవసాయ భూమి తన సారాన్ని కోల్పోయింది. వ్యవసాయ ఖర్చులు అధికమైనందువలన రైతులు ఋణాల ఊబిలో చిక్కుకొని వేరే మార్గం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పలు రసాయనిక ఎరువులతో సేద్యం చేయడం వలన రైతులు కూడా రోగాల బారినపడి, మందులు చల్లుతూ ఎంతో మంది రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు. అంతేకాకుండా హానికర రసాయనాలతో పండించిన ఆహార ఉత్పత్తులను తీసుకోవడం వలన క్రమంగా ప్రజలు కూడా అనేక రకాల చర్మవ్యాధులు, కేన్సర్ వంటి ఇంకా ఎన్నో రకాల ఇతర వ్యాధుల బారిన పడుతున్నారు.

సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యకరమని ప్రజలు తెలుసుకోవడంతో ప్రస్తుతం వాటికి గిరాకి ఎక్కువయింది. సేంద్రీయ విధానం ద్వారా పండించని ఆహార ఉత్పత్తులను అమెరికా మరియు ఐరోపా దేశాలు నిషేధించడంతో దేశీయంగా, అంతర్జాతీయంగా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకీ అధికమైంది.

## సేంద్రియ వ్యవసాయం:

సేంద్రియ వ్యవసాయం అంటే ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా కేవలం ప్రకృతి సిద్ధమైన ఎరువులు; వేపపిండి సహజసిద్ధమైన పదార్థాలు వాడి పంటలు పండించడం. సహజ వనరుల ద్వారా భూసారాన్ని పెంపొందించడానికి సేంద్రియ వ్యవసాయంలో రెండు పద్ధతులను అవలంభిస్తున్నారు.

మొదటి పద్ధతి: ఈ పద్ధతిలో కేవలం ప్రకృతి సిద్ధమైన ఎరువులు అంటే ఎండిన ఆవు/గేదెపేడ, ఆకు తుక్కు, వర్మీ కంపోస్ట్ (వానపాముల విసర్జన), వేపపిండి వంటి పదార్థాలు వాడి పంటలు పండించడం జరుగుతుంది. ఇది సాధారణ పద్ధతి, ఈ పద్ధతి కేరళ, ఈశాన్య రాష్ట్రాలలో కొనసాగుతోంది. సేంద్రియ వ్యవసాయంలో సిక్కిం మొదటి స్థానంలో ఉంది.

రెండవ పద్ధతి: గో ఆధారిత పద్ధతి లేదా సుభాష్ పాలేకర్ పద్ధతి అని అంటారు. ఈ పద్ధతిలో సేంద్రియ వ్యవసాయం “జీవామృతం” అనే సహజ రసాయనంతో సాగుతుంది. ఇక కీటకనాశనులుగా నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్ని అస్త్రం అనే సహజ రసాయనాలు వాడబడుతాయి.

## సేంద్రియ వ్యవసాయం వలన లాభాలు:

1. ఎరువుల వినియోగం వలన మొక్కలకు అవసరమైన స్థూల సూక్ష్మ పోషక పదార్థాలు, నత్రజని, భాస్వరం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఇనుము, జింక్, రాగి మొదలైన మూలకాలు తగినంతగా లభిస్తాయి.
2. నేల ఉత్పాదకత, భూసారం మెరుగవుతాయి. నేల భౌతిక స్థితిగతులను మెరుగుపరుస్తుంది అంటే నీరు నిల్వ ఉంచే శక్తి, నేలలో గాలి ప్రసరణ, మట్టి రేణువులు ఒకదానికొకటి పట్టి ఉంచే శక్తి మెరుగుపడతాయి.
3. సేంద్రియ ఎరువులు నేలలో ఉన్న సూక్ష్మజీవులకు ఆహారంగాను, అవి అభివృద్ధి చెంది చురుకుగా పనిచేయడానికి ఉపయోగపడతాయి. సేంద్రియ ఎరువుల వాడకం వలన భూమిలో సూక్ష్మపోషక పదార్థాల నిష్పత్తి మారుతుంది. నేలలో మొక్కలకు హాని కలిగించే ఉత్పత్తి తగ్గుతుంది.



8th Std _Telugu_Reader-Full Book.indd 90 03-06-2019 13:50:28



### ఆలోచించండి ! చెప్పండి?

1. గో ఆధారిత పద్ధతి అంటే ఏమిటో చెప్పండి?
2. "వరల్డ్ ఆర్గానిక్ కాంగ్రెస్" దేని కోసం కృషి చేస్తుంది?

4. రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుంది. సేంద్రియ ఎరువుల నుంచి నత్రజని మెల్లగా విడుదల అవడం వలన నత్రజని నష్టం తక్కువగా ఉంటుంది.
5. నేలలు గుల్ల భారి వేర్లు చక్కగా పెరగడానికి, నీటిని గ్రహించి తేమను ఎక్కువ కాలం నిలువ ఉండటానికి సేంద్రియ ఎరువులు సహాయపడతాయి. భూమిలోని వ్యాధి కారక సూక్ష్మజీవులను నశింపజేసి మొక్కలకు రక్షణ కల్పిస్తాయి. మొక్కలలో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. సేంద్రియ ఎరువుల వాడకం చాలా తేలిక, వాతావరణ కాలుష్యం తగ్గుతుంది.

గడిచిన మూడేళ్ళలో సేంద్రియ సాగు 20 శాతం మేరకు పెరిగిపోయింది. ప్రపంచంలో డెన్మార్క్ పూర్తి సేంద్రియ సాగు చేసే దేశంగా తయారవుతుంది. భారత్‌లో కూడా సేంద్రియ వ్యవసాయం అభివృద్ధి చెందుతోంది. సేంద్రియ వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి ఎక్కువగా అమలుచేస్తున్న మొదటి పది దేశాల్లో భారత్ ఒకటి. ఇథియోపియా, మెక్సికో, ఉగాండా, ఫిలిప్పిన్స్, టాంజానియా, టర్కీ, పరాగ్వే, ఇటలీ, ఆస్ట్రేలియా, చైనా సేంద్రియ వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాయి. సేంద్రియ పంటలను సాగుచేస్తూ అత్యధిక దిగుబడులు సాధిస్తున్న దేశాల్లో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. మనదేశంలో 58, 5200 హెక్టార్లలో సేంద్రీయ సేద్యం సాగుతోంది. ప్రజలు సేంద్రీయ ఉత్పత్తులపై ఆసక్తి పెంచుకున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రోత్సాహం కూడా అవసరం. "ఆర్గానిక్ వరల్డ్ కాంగ్రెస్" కూడా ప్రపంచవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం మొదటి ఐదేళ్ళ తర్వాత నుండి సేంద్రియసాగు వలన భూసారం పెరగడం, కాలుష్యం తగ్గడం వంటి మేలు జరుగుతాయని పేర్కొన్నారు.

2022 నాటికి రైతుల ఇప్పటి ఆదాయానికి రెట్టింపు అవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపేలా చైతన్యం తీసుకువచ్చేందుకు చాలా స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి.



## అభ్యాస వేదిక

### I. అర్థాలు.

1. సేద్యం = వ్యవసాయం
2. ఋణం = అప్పు
3. సంకరం = మిశ్రమం

### II. కలిపి రాయండి

1. అవసరము + ఐన =



8th Std _Telugu_Reader-Full Book.indd 91 03-06-2019 13:50:28

2. ప్రాధాన్యతను + ఇస్తూ =

3. బ్రహ్మ + అస్త్రం =

4. ఆరోగ్యకరము + అని =

### III. ప్రకృతి- వికృతి

1. మొక్క - మూలిక

2. ఉత్పత్తి - ఉప్పతిల్లు

3. సహజం - సాజం

4. అగ్ని - అగ్గి

### IV. ఖాళీలు

1. వేల సంవత్సరాలకు ముందు ------------- వ్యవసాయం ఆచరణలో ఉంది.

2. ప్రపంచంలో --------- పూర్తి స్థాయి సేంద్రియ సాగుచేసే దేశంగా తయారవుతుంది.

3. మొక్కలలో---------- శక్తి పెరుగుతుంది.

4. భారతదేశంలో -------- హెక్టార్‌లలో సేంద్రియ సేద్యం సాగుతోంది.

5. సేంద్రియ సేద్యం చేస్తూ అత్యధిక దిగుబడులు సాధిస్తున్న దేశాలలో ---- మొదటి స్థానంలో ఉంది.

### V. ప్రశ్నలు

1. భారతదేశంలో సేంద్రియ వ్యవసాయం ఎప్పటి నుండి వాడుకలో ఉంది?

2. సేంద్రియ వ్యవసాయంలో వినియోగించే ఎరువులు ఏవి?

3. రసాయనిక ఎరువుల వలన కలిగే నష్టాలను వివరించండి.

4. సేంద్రియ వ్యవసాయంలో ఎన్ని పద్ధతులున్నాయి? వివరించండి.

5. ప్రపంచవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చే దేశాలు ఏవి?

6. సేంద్రియ వ్యవసాయం వలన కలిగే లాభాలేవి? వివరించండి.

### VI. విద్యార్థులకు సూచన

1. మీ గ్రామంలో సేంద్రియ వ్యవసాయం ఎలా చేస్తున్నారో తెలుపుతూ ఒక వ్యాసం రాయండి.

### VII. ఉపాధ్యాయులకు సూచన

1. సేంద్రియ ఎరువుతో కుండీలలో మొక్కలకు ఎలా పెంచాలో విద్యార్థులకు తెలియజేయండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 92 03-06-2019 13:50:28

# ప్రణాళికా పని

**ఈ విషయాన్ని చదివి ఖాళీలను పూరించండి**

రోజురోజుకు ఎక్కువ అవుతున్న రసాయనిక ఎరువుల వినియోగం వలన వానపాములు అంతరిస్తున్నాయి. పనికిరాని వ్యర్థ పదార్థాలను వానపాముల సహాయంతో వర్మీ కంపోస్ట్ తయారు చేసుకోవచ్చు. వానపాములు మట్టిలో ఉండి నేలను తవ్వి గుల్ల చేస్తాయి. ఇవి విసర్జించే పదార్థాల వలన సారవంతమైన మంచి ఎరువు తయారవుతుంది. ఇవి రెండు రకాలు, మొదటి రకం వానపాములు భూమి పై పొరలలో సంచరిస్తాయి.రెండవ రకం వానపాములు నేలను గుల్ల చేసి భూమి లోపల ఉంటాయి. మొదటి రకం వానపాములు ఎరువులు తయారు చేయడానికి పనికివస్తాయి. భూమిపై ఉండే ఆకులను, చెత్తచెదారాన్ని సేంద్రియ పదార్థంగా మారుస్తాయి. 'వర్మీ కంపోస్ట్' తయారు చేయడానికి 60 -70 రోజులు పడుతుంది. ఇది నల్ల రంగులో చాలా తేలికగా ఉండి టీపొడిలా ఉంటుంది. ఒక ఎకరానికి ఒక టన్ను వర్మి కంపోస్టు మాత్రమే వాడాలి. మోతాదు ఎక్కువైతే పంటకు ప్రమాదం కలుగుతుంది. వర్మీ కంపోస్ట్ ఎరువు సాధారణ ఎరువుల కంటే మూడింతలు ఎక్కువ ఫలితాన్ని ఇస్తుందని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పంటకు, ఇతర మొక్కలకు కావలసిన పోషకాలు దీని ద్వారా లభిస్తాయి. తక్కువ పెట్టుబడితో మంచి ఆరోగ్యకరమైన పంటను రైతులు పండించుకోవచ్చు.

**ప్రశ్నలు**

1. రసాయనిక ఎరువులు వలన ---------- అంతరిస్తున్నాయి.
2. వానపాములు విసర్జించే పదార్థాల వలన ----- మంచి ఎరువు తయారవుతుంది.
3. వాన పాములు -------- రకాలు.
4. ---------- తయారుచేయడానికి 60 -70 రోజులు పడుతుంది.
5. వర్మీ కంపోస్ట్ ------ చాలా తేలికగా ఉండి ---------- ఉంటుంది.
6. ఒక ఎకరానికి ------- వాడాలి.

**సూక్తి**

"నేటి తెలివైన నిర్ణయమే రేపటి భవిష్యత్తుకు పునాది"

– గాంధీజీ



8th Std _Telugu_Reader-Full Book.indd 93 03-06-2019 13:50:28

ఉపవాచకం

# విభాగం 6

# 6.3. కష్టనష్టాలు



రామనాథం ఆ ఊళ్ళో మోతుబరి రైతు. అతని ఏకైక పుత్రుడు సోమనాథం. అతడు పెద్ద చదువులు చదివి ఇంటికి తిరిగి వచ్చాడు. తాను చేస్తున్న వ్యవసాయం తన కొడుక్కి అప్పగించి తాను విశ్రాంతి తీసుకొందామనుకున్నాడు రామనాథం.

కాని సోమనాథునికి వ్యవసాయం చేయాలని లేదు. అతడు తన తండ్రితో "వ్యవసాయం అంత లాభసాటి కాదు, కష్టపడినందుకు తగిన ఫలితం ఉంటుందనుకోవడానికి వీలులేదు. అతివృష్టి, అనావృష్టి ఏర్పడి చేసిన శ్రమ అంతా వృథా కావచ్చు" అన్నాడు.

కొడుకు మాటలకు నివ్వెరపోయి రామనాథం "అయితే ఏం చేయాలని ఉద్దేశం? ఆ విధంగానే చెయ్యి" అని అన్నాడు.

సోమనాథం ఆ ఊళ్ళోనే లక్షల మీద వ్యాపారం చేస్తున్న ఓ ప్రముఖున్ని కలుసుకొని "ఏ విధమైన వ్యాపారం లాభసాటిగా ఉంటుందంటారు?" అని అడిగాడు.

ఆ వ్యాపారి నిట్టూర్చి "ఏం వ్యాపారం నాయనా! చదువుకున్నవాడివి, చూస్తూ చూస్తూ ఈ రొంపిలో ఎందుకు దిగుతావు? వ్యాపారం ఇంతకు ముందులాగా లాభసాటిగా ఉండటంలేదు. వ్యాపారస్తులు ఎక్కువయ్యారు, పోటీ పెరిగింది, వ్యాపారం చేసేవాడికి సుఖం లేదు, శాంతి లేదు" అన్నాడు.



వ్యాపారంలోని కష్టనష్టాలను గురించి వివరంగా విన్న తర్వాత సోమనాథునికి వ్యాపారం మీద విముఖత కలిగింది. అతను అక్కడి నుండి నేరుగా నగరానికి వెళ్ళి అక్కడ ఒక పెద్ద ప్రభుత్వోద్యోగిని కలుసుకొని తన విషయమంతా చెప్పి ఏదైనా ఒక ఉద్యోగం ఇప్పించమన్నాడు, "ఎందుకు నాయనా! ఉద్యోగం చేస్తానంటున్నావ్? ఉద్యోగం చేయడమంటే కత్తిమీద సామే! యజమానికి ఆగ్రహం వచ్చిన, అనుగ్రహం కలిగిన ప్రమాదమే. ఆత్మాభిమానం చంపుకొని నౌకరీ చేయాలి. ఎంత చేసినా మాత్రం ఊరా? పేరా? చదువుకున్నావు, తెలివితేటలున్నాయి. భూములున్నాయంటున్నావు. నీ తెలివితేటలు వ్యవసాయంలో చూపావంటే నీ తిండి నీవు తిని పదిమందికి ఇంత కూడు పెట్టగలుగుతావు. ఈ ఉద్యోగాల బతుకులు, చాలీచాలనివి. ఇంతా చేసి ఉద్యోగం దొరకాలంటే మాటలు కాదు.



8th Std _Telugu_Reader-Full Book.indd 94 03-06-2019 13:50:28

ఆ ఉద్యోగి చెప్పిన మాటల్లో నిజం ఉందని సోమనాథునికి తోచింది. ఇంటికి తిరిగి వచ్చాడు. ముఖం వేలాడేసుకుని వచ్చిన కొడుకును చూసి రామనాథం విషయం తెలుసుకొని ఇలా అన్నాడు

"నువ్వు ఒక్క వ్యవసాయంలోనే కషనష్టాలున్నాయనుకున్నావు నాయనా! అది నీ తప్పు కాదు. నీకు వ్యవసాయం గురించి ఏమాత్రం అనుభవం ఉంది? వాస్తవం ఏమిటంటే ఎక్కడ లాభమనేది ఉంటుందో అక్కడ కాస్తో కూస్తో నష్టం కూడా ఉంటుంది. పూర్తి సుఖంతో కూడి అచ్చంగా లాభమే వచ్చే పని ఎక్కడా ఉండదు. జీవితంలో కష్ట నష్టాలు అడుగడుగునా ఉంటాయి. మనిషికి కావాల్సింది దీక్ష, ఆత్మస్థైర్యం. ఇవి ఉంటే ఎన్ని కష్టనష్టాలెదురైనా వాటిని ఎదుర్కొని జయించవచ్చు" అన్నాడు.

తండ్రి మాటలతో సోమనాథం మనస్సు కుదుట పడింది. అతను వ్యవసాయమే చేసి సమర్థుడనిపించుకొన్నాడు.

## ప్రశ్నలు

1. రామనాథం ఏం చేద్దామనుకున్నాడు?
2. సోమనాథుడు తండ్రితో ఏమని చెప్పాడు?
3. సోమనాథునికి వ్యాపారి ఏం చెప్పాడు?
4. సోమనాథునికి ఉద్యోగి ఏమి సలహా ఇచ్చాడు?

(శ్రీ గంగిశెట్టి శివకుమార్ గారి రచన 'యథారాజా తథాప్రజ – బాలల అకాడమీ ప్రచురణ')

### సూక్తి

"మోసం చేయడం కంటే ఓటమిని పొందటమే గౌరవదాయకమైన విషయం"

– అబ్రహం లింకన్



8th Std _Telugu_Reader-Full Book.indd 95 03-06-2019 13:50:28

వ్యాకరణం

# విభాగం 6

# 6.4. తెలుగు సంధులు – 2

**3. ఇకార సంధి:**

సూ॥ : ఏమ్యాదుల యిత్తునకు సంధి వైకల్పికముగానగు.

**వివరణ:**

ఏమి + ఆదులు = ఏమ్యాదుల

ఏమి, మఱి, అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి – వీటిని "ఇత్తు" = హ్రస్వమైన ఇకారం.

వైకల్పికం : ఒకసారి సంధి కార్యం జరుగుతుంది.

ఒకసారి సంధి కార్యం జరుగదు.

ఏమి మొదలయిన పదాల చివర ఉన్న హ్రస్వమైన ఇకారానికి అచ్చులు పరమైతే సంధి కార్యం ఒకసారి జరుగుతుంది. ఒకసారి జరగదు. సంధి జరిగితే ఇకార సంధి, సంధి జరగకపోతే యడాగమం వస్తుంది.

ఉదా॥

1. ఏమి + అంటివి

 = ఏమ్ + (ఇ+అ)ంటివి

 = ఏమంటివి – సంధి జరిగింది – ఇకార సంధి.

2. ఏమి + అంటివి

 = ఏమ్ + (ఇ+య్+అ =య)ంటివి

 = ఏమియంటివి – సంధి జరగలేదు – యడాగమ సంధి.

**1. యడాగమ సంధి:**

సూ॥ సంధి లేని చోట స్వరంబు కంటె పరంబైన స్వరంబునకు యడాగమంబగు.

వివరణ : రెండు అచ్చుల మధ్య సంధి జరగని సమయంలో 'యట్' ఆగమంగా వస్తుంది. ఆగమం అంటె ఒక అక్షరం అధికంగా చేరడం.

సంధి జరగని పదాలలో పూర్వ స్వరానికి బదులుగా పరస్వరానికి 'య్' ఆగమంగా వస్తుంది.

ఉదా॥ సెల + ఏఱు

 = సెల + (య్+ఏ) +ఱు

 = సెలయేఱు



8th Std _Telugu_Reader-Full Book.indd 96 03-06-2019 13:50:28

పద్యభాగం

# విభాగం 7


# 7.1. మన కర్తవ్యం

సురగాలి తిమోతి జ్ఞానానంద కవి

## అభ్యసన లక్ష్యాలు

1. మన దేశం భిన్న సంస్కృతులకు, సంప్రదాయాలకు నిలయమని తెలుసుకోవడం.
2. "భిన్నత్వంలో ఏకత్వానికి" భారతదేశం ప్రసిద్ధిచెందినదని తెలుసుకోవడం.

### కవి పరిచయం



| | |
|---|---|
| కవి | – సురగాలి తిమోతి జ్ఞానానంద కవి |
| కాలం | – 20వ శతాబ్దం |
| బిరుదు | – పద్మశ్రీ |
| ఇతర రచనలు | – దీనబంధు శతకం, ఆమ్రపాలి, పాంచజన్యం, క్రీస్తుశతకం, నా జీవిత గాథ, గోల్కొండ మొదలగునవి |
| రచనా శైలి | – వీరి శైలి సరళంగా ఉండి సామాజిక చైతన్యాన్ని కలిగించింది. |

### పాఠ్యభాగ నేపథ్యం

భిన్న సంస్కృతులకు, సంప్రదాయాలకు ఆలవాలమైనది మన దేశం. "భిన్నత్వంలో ఏకత్వానికి నిలయమైన మన భారతదేశం గొప్పతనాన్ని, కాపాడుకోవాల్సిన బాధ్యతను, కర్తవ్యాన్ని ఈ కవితలో కవి చాలా సరళంగా పేర్కొన్నారు. ఈ కవిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖవారు ప్రచురించిన 'సమైక్యభారతి' కవితా సంకలనంలోనిది.

1. చం॥ పరమ తపోనివేశనము బంగరు పంటలకు న్నివాస మ
బ్బురమగు శాంతి చంద్రికల భూమి ప్రపంచ చరిత్రలోన బం
ధురతరకీర్తిగొన్న భరతోర్వర నాజనయిత్రియంచు పా
దర! శిరమెత్తరా! విజయ ఢంకను గొట్టుమురా! సహోదరా!



8th Std _Telugu_Reader-Full Book.indd 97 03-06-2019 13:50:29


2. మ॥ ఇది నా దేశము నన్నుఁ గన్నయది నాయీదేశ సౌభాగ్య సం
పదలీ విశ్వమునందు వర్ధిలగదోడ్పాటున బొనర్తున్ మహా
భ్యుదయమ్మున్ నెలకొల్పుదున్ భవనముల్ పూజింపనంచేవునీ
యెదలో గట్టి ప్రతిజ్ఞఁ గైకొనుమురా! హిందూ కుమారాగ్రణీ!

3. ఉ॥ జాతి శిరస్సు నెత్తికొని క్ష్మాతల వీధిని గౌరవాన హుం
దాతన మొప్పగాఁ దిరిగినన్ గడుకీర్తి భారత
క్ష్మాతలి కట్టి భాగ్యమును గల్గి శాంతి సముద్ధరింప లే
రా! తరుణమ్మిదే మరలాదు సుమీ! గతకాల మెన్నడున్.

4. మ॥ మతమేదైనను భాషయేదయిన సంపాదించుకొన్నట్టి సం
స్కృతి యేదైనను నిండునీ తనువులో జీర్ణించు జాతీయతా
హితనవ్యోజ్జ్వల భావబంధురుత లీ హింసా ప్రపంచాన క
ద్భుత రీతిన్ గనింపగా వలయు బాబూ! శాంతి దీక్షారతా!

5. తే.గీ॥ నిఖిల ధరణికి శాంతిని నేర్పినట్టి
భరత భువనమ్ము నీ తల్లి ప్రథితయశము
నిలువఁబెట్టుట నీవంతు నిశ్చయముగ
నీకుఁగలదు బాధ్యతయు హిందూకుమార!







8th Std _Telugu_Reader-Full Book.indd 98 03-06-2019 13:50:29

6. సీ॥ శిరమెత్తరాదు మచ్చరికించి విషపు దౌ
ర్జన్య కులమత హింసాపిశాచి
నిలవఁగారాదుపెన్ బలిసిపోయిన దుష్ట
నయ వంచకాళి గుండాయిజమ్ము
తొలఁగారాదు విద్రోహాన దేశ భా
గ్యాల దార్ఢతను లంచాల జలగ
వచియుంపఁగారాదు ప్రతినిధి యగువాడు
పగనసల్ మొలకెత్త పలుకుబడులు.

ఆ.వె॥ అంద అన్నదమ్ములన్న మధురమైన
ధర్మమునకు దెబ్బతగులరాదు
నాదురా! సమేకతా డిండిమయు మ్రోగు
వసుధ పొగడ నవ్యభారతమున

7. శా॥ ఈ గంగానది బ్రహ్మపుత్రయును నీకృష్ణమ్మ కావేరియును
ఈ గోదావరి సింధు నర్మదలు నీ యీదేశ సౌభాగ్య ధా
న్యాగారాలకు పట్టుగొమ్మలు నఖండంచైన నీ ధారుణీ
భాగ్యమ్మీ సకల ప్రపంచమునకున్ స్వామిత్వముంబూనెడిన్

8. తే.గీ॥ ముసలి సన్యాసి బాపుజీ బోసినోరు
విప్పి పలికిన పలుకుకే విశ్వజగతి
జోతలర్పించె జాతికి ఖ్యాతి యదియ
ఆ మహామౌని నేల పాడయ్యెనేడు.

9. ఆ.వె॥ దేశభక్తి మఱియు దేశ సమగ్రత
ప్రజల నాడులందు ప్రబలి ప్రబలి
కర్మభూమియగు నఖండ భారత మహా
క్షితిని నెగురు ప్రగతి కేతనమ్ము.

**ఆలోచించండి ! చెప్పండి?**

1. మనదేశంలో ప్రవహించే జీవనదుల పేర్లను తెలపండి?

## భావాలు

1. ఓ సోదరా! మనదేశం తపోభూమి. బంగారు పంటలకు నిలయం. శాంతి వెన్నెలలు కురిసే పుణ్యభూమి. ప్రపంచంలో అఖండ కీర్తిని పొందిన భరత భూమి నా తల్లి అని గర్వంగా తల ఎత్తుకుని చాటిస్తూ, విజయఢంకాను మోగిస్తూ నీ దేశం గురించి కీర్తించు.

2. ఓ భారత కుమార శ్రేష్ఠుడా! "ఇది నా దేశం, నన్ను కన్నదేశం. నా దేశ సౌభాగ్య సంపదలు, అభివృద్ధి చెందడానికి నేను సహాయపడతాను. ప్రపంచమంతా దీన్ని పూజించేటట్లుగా గొప్ప ప్రగతిని నెలకొల్పుతాను "అంటూ నీ మనస్సులో గట్టిగా "ప్రతిజ్ఞ" చేయి.

3. భారతజాతి తలెత్తుకొని ప్రపంచ వీధిలో సగౌరవంగా తిరిగినప్పుడే గొప్ప కీర్తి కలుగుతుంది. మన దేశానికి అటువంటి సౌభాగ్యం కలిగే విధంగా శాంతిని పెంపొందించడానికి సరైన సమయం ఇదే! అందుకు సిద్ధంకండి. ఎందుకంటే పోయినకాలం తిరిగిరాదు కదా!

4. శాంతిదీక్ష యందు ఆసక్తి కలవాడా! నీ మతం, భాష సంస్కృతి ఏవైనప్పటికీ నీ సరదాల్లో నిండిన భారతీయ భావన, హింసతో నిండిన ఈ ప్రపంచానికి నూతన కాంతులు ప్రసరిస్తూ కనిపించాలి.

5. ఓ భారత కుమారా! సమస్త ప్రపంచానికీ శాంతిని నేర్పినట్టి భారతమాత నీ తల్లి. కాబట్టి ఆమె సముజ్జ్వల కీర్తిని నిలబెట్టాల్సిన బాధ్యత నీదే!

6. ఇటువంటి పుణ్యదేశంలో అసూయలు, దౌర్జన్యాలు, కుల, మత హింసలను తలెత్తనీయకూడదు. నానాటికీ పెరిగిపోతున్న దుష్టులు, మోసగాళ్ళ గూండాయిజం నిలువకూడదు. బలిష్ఠమైన దేశ సౌభాగ్యాన్ని లంచాలనే జలగలు పట్టి పీల్చకూడదు. పగలు, సెగలు రగిలించే మాటలు ప్రతినిధులైన వాళ్ళు మాట్లాడకూడదు. మనమంతా అన్నదమ్ములమనే తీయనైన ధర్మానికి దెబ్బతగలనీయకూడదు. అలా జరిగినప్పుడు సమైక్యత అనే ఢంకా మోగి నవ భారతాన్ని గురించి ప్రపంచం పొగుడుతుంది.

7. గంగ, బ్రహ్మపుత్ర, కృష్ణ, కావేరి. గోదావరి, సింధు, నర్మద అనే జీవనదులు ఈ దేశ సౌభాగ్యానికీ, ధాన్యాగారాలకూ ముఖ్యమైన ఆధారం. అఖండమైన సౌభాగ్య సంపదలు కలిగిన ఈ దేశం ప్రపంచానికే అధిపతి అయ్యింది.

8. గాంధీజీ పలికిన పలుకుల వలన ప్రపంచంలో మన జాతికి ఖ్యాతి వచ్చింది. అటువంటి మహాత్ముని కన్నభూమి నేడు, ఆయన ఆశయాలకు అనుగుణంగా లేదు.

9. దేశభక్తి, దేశ సమగ్రత అనే భావాలు ప్రజల నగరాల్లో వ్యాపించి, పుణ్యభూమియైన అఖండ భారతదేశంలో ప్రగతి జెండా రెపరెపలాడుతుంది.



8th Std _Telugu_Reader-Full Book.indd 100 03-06-2019 13:50:29



## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. ధరణి = భూమి
2. కేతనం = జెండా
3. శిరస్సు = తల
4. సౌభాగ్యం = సుభగత్వం
5. తరుణం = తగిన సమయం
6. తనువు = శరీరం

### II. పర్యాయపదాలు

1. దేశం – రాజ్యం, జానపదం, సీమ
2. కులం – వంశం, వంగడం, జాతి
3. కీర్తి – యశం, సమాఖ్య, పడగ

### III. ప్రకృతి – వికృతి

1. భక్తి – బత్తి
2. ప్రతిజ్ఞ – ప్రతిన
3. తపం – తబం
4. పుణ్యం – పున్నెం

### IV విడదీసి రాయండి

1. శిరమెత్తరా =
2. మధురమైన =
3. మతమేదైనను =
4. హితనవ్యోజ్జ్వల =



8th Std _Telugu_Reader-Full Book.indd 101 03-06-2019 13:50:29

## V. సొంత వాక్యాలు రాయండి

1. ప్రతిజ్ఞ
2. శాంతి
3. సౌభాగ్యం
4. దేశభక్తి

## VI. ప్రశ్నలు

1. భారతీయులు ఏమని ప్రతిజ్ఞ చేయాలి?
2. నవ భారతాన్ని గురించి ప్రపంచం ఎప్పుడు పొగుడుతుంది?
3. మన జీవనదులు దేశానికి ఎటువంటి పరిపుష్టిని కలిగిస్తున్నాయి?
4. మనదేశ కేతనం ఎప్పుడు రెపరెపలాడుతుంది?

## VII. విద్యార్థులకు సూచన

1. మనదేశానికి కీర్తి తెచ్చిన కొందరు వ్యక్తులను ప్రశంసిస్తూ సొంతమాటల్లో వివరించండి.
2. దేశసమైక్యతను గురించి కరపత్రం తయారుచేయండి.

## VIII. ఉపాధ్యాయులకు సూచన

1. దేశభక్తిని గురించి గేయాలు, కవితలు, పద్యాలను కవులు ఎందుకు రాస్తారో విద్యార్థులకు వివరించండి.
2. భారతీయ సంస్కృతిలో విద్యార్థులకు బాగా నచ్చిన అంశాలు ఏమిటో వారితో చర్చించండి.

## ప్రణాళికా పని

### X. పాఠానికి సంబంధించిన మాటలను కింది గళ్ళ నుండి వెతికి పక్క గళ్ళల్లో రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| శ్రీ | ధు | జీ | ము | రా | వి |
| సిం | పూ | శ | మా | క | క్తి |
| బా | దే | ది | ద | భ | ష్వ |
| సం | దూ | నం | శ | కృ | తి |
| హిం | నా | దే | శ | ము | శాం |
| జ్ఞా | స | గం | గా | న | కు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | | | | | | |
| 2 | | | | | | |
| 3 | | | | | | |
| 4 | నా | దే | శ | ము | | |
| 5 | | | | | | |
| 6 | | | | | | |
| 7 | | | | | | |
| 8 | | | | | | |
| 9 | | | | | | |
| 10 | | | | | | |



8th Std _Telugu_Reader-Full Book.indd 102 03-06-2019 13:50:29

గద్యభాగం

# విభాగం 7

# 7.2. జాతీయ పతాక ఆవిష్కర్త (జెండా కథ)

## అభ్యసన లక్ష్యాలు

1. పింగళి వెంకయ్యలాంటి దేశభక్తుల గురించి తెలుసుకోవడం.
2. జెండాకథ పూర్వ చరిత్రను తెలుసుకోవడం.



స్వాతంత్ర్యం రాక మునుపు మనదేశంలో చాలాకాలం మన నాయకులు బ్రిటిష్ దేశపు జెండా "యూనియన్ జాక్" (జెండా)ను ఎగుర వేసేవారు. దీనిని నిరసిస్తూ, మనదేశానికి ప్రత్యేకంగా జాతీయ జెండా ఉండాలని అహర్నిశలు ఆలోచించిన మహనీయుడైన శ్రీ పింగళి వెంకయ్యగారు త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు. గాంధీజీ కోరిక మేరకు ఈ తెలుగు పుణ్యపురుషుడు ముచ్చటైన మువ్వన్నెల జెండాను రూపొందించారు.

1906 లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి పింగళి వెంకయ్యగారు వెళ్ళారు. ఆయనకెదురుగా బ్రిటిష్‌వారి జెండా ఎగరడం కనిపించింది. మన దేశానికి ప్రత్యేకంగా ఒక జెండా ఉండాలని ఆయనలో ఆలోచన రేకెత్తింది. ఆందోళన చెందిన పింగళి వెంకయ్యగారు భారతీయులకు ప్రత్యేక జెండా రూపొందించడం కోసం అహోరాత్రులు ఆలోచించసాగారు. తన అనుభవాలతో ఎన్నో నమూనాలను తయారు చేశారు. 1916లో భారతదేశ జాతీయ పతాకం అను పేరుతో 30 రకాలైన జెండా నమూనాలతో ఒక పుస్తకాన్ని ప్రకటించారు. ఆ పుస్తకాన్ని దేశభక్తులందరకు చూపించారు.

పింగళి వెంకయ్యగారు ఎక్కడ సభ జరిగినా జాతీయ పతాకం గురించే మాట్లాడేవారు. ఆ సంవత్సరమే జాతీయ కాంగ్రెస్ సదస్సు జరిగింది. మొట్టమొదట ఆ సదస్సులో వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ విషయాన్ని విన్న గాంధీజీ 1921లో విజయవాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభలో వెంకయ్యగారిని ప్రత్యేకంగా ఆహ్వానించి జాతీయ జెండాను రూపొందించాల్సిందిగా కోరారు. వెంకయ్యగారు అదే సమయంలో కేవలం మూడు గంటల వ్యవధిలో ఎరుపు, తెలుపు, ఆకుపచ్చ రంగులతో జెండాను రూపొందించి,



8th Std _Telugu_Reader-Full Book.indd 103 03-06-2019 13:50:29

గాంధీజీ సంప్రదింపులతో కొన్ని మార్పులు చేసి మధ్యలో రాట్నం ఉండే విధంగా ఏర్పాటు చేశారు. 1947లో భారత రాజ్యాంగ సభ వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకాన్ని అంగీకరించింది. వీరి సంకల్పం నెరవేరింది. ఆ జెండాకు ఎంతో ప్రచారం లభించింది.



పింగళివెంకయ్య పెద్దలు బాగా ఆలోచించి స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ సభలో జాతీయ జెండా ప్రవేశపెట్టినప్పుడు త్రివర్ణ పతాకంలోని రాట్నం గుర్తుకు బదులుగా సారనాథ్ స్థూపంలోని అశోకుని ధర్మచక్రం ఉండాలని సూచించారు. అశోక చక్రం ధర్మచక్రం. ధర్మం నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో చక్రాన్ని నిలిపారు.

త్రివర్ణం అనగా మూడు రంగులు. కాషాయం, శ్వేతం, హరితం. కాషాయరంగు ధైర్యసాహసాలకు, త్యాగానికి చిహ్నం. శ్వేతం శాంతికి, సమతకు చిహ్నం. హరితం విశ్వాసం పట్టుదలకు, పాడిపంటకు చిహ్నం. ఈ విధంగా పింగళి వెంకయ్యగారు రూపొందించిన జెండా స్వాతంత్రోద్యమ కాలంలో కూడా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. అలాగే అందరి ప్రశంసలను అందుకుంది.

పింగళి వెంకయ్య 1876 ఆగస్టు 2న కృష్ణా జిల్లా దివి తాలూకాలోని భట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారు. వీరి తండ్రి శ్రీ హనుమంతరాయుడు యార్లగడ్డ గ్రామ కరణం. ప్రాథమిక ఉన్నత విద్యలు కృష్ణాజిల్లాలో పూర్తిచేశారు. సైన్యంలో చేరాలన్న కోరికతో తన 19వ యేట దక్షిణాఫ్రికాకు వెళ్ళారు. అక్కడే గాంధీజీతో పరిచయం అయ్యింది. తర్వాత స్వదేశానికి తిరిగి వచ్చి ఎన్నో ఉద్యోగాలు చేశారు. అవన్నీ దాస్యజీవితాలుగా భావించారు. వెంకయ్య పై చదువులు చదవాలని రాజకీయ, అర్థశాస్త్రం చదివారు. రాజకీయ అర్థశాస్త్రం అధ్యయనం కోసం కొలంబో విశ్వవిద్యాలయానికి వెళ్ళారు. సంస్కృతం ఉర్దూ భాషలు నేర్చుకొని అనర్గళంగా మాట్లాడగల దిట్ట అని పేరు సంపాదించారు.

వ్యవసాయ రంగంలో విశేష పరిశోధనలు చేసి సన్నని నూలును అందించే కొత్త పత్తి వంగడాలను రూపొందించారు. వ్యవసాయ రంగంపై తన అనుభవాలతో పుస్తక రచన కూడా చేసి మరెన్నో కొత్త వంగడాలను రూపొందించారు. వీరు ఖనిజశాస్త్రంలో కూడా అపారమైన జ్ఞానాన్ని సంపాదించి, దేశంలో ఏ రాష్ట్రంలో, ఏ ప్రాంతాలలో ఎటువంటి ఖనిజం లభిస్తుందోనన్న విషయంలో పరిశోధనలు చేశారు. వ్యవసాయ రంగం గురించి, ఖనిజశాస్త్రం గురించి ఉపన్యాసాలిచ్చారు. అపారమైన జ్ఞానాన్ని సంపాదించారు ఇంకా ముఖ్యమైన విషయాలు ఎన్నో ఉన్నాయి.

పింగళి వెంకయ్యగారు వృద్ధాప్య వయసులో తన చివరి కోరికను వెల్లడిస్తూ నా అంత్యదశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతికకాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ



8th Std _Telugu_Reader-Full Book.indd 104 03-06-2019 13:50:30

పతాకాన్ని తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టాల్సిందిగా కోరారు. భారతమాత కోసం తన సర్వస్వం త్యాగం చేసిన మహామనిషి శ్రీ పింగళి వెంకయ్యగారు.

మన జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి వెంకయ్యగారు.



జాతీయ పతాకం నియమాలు:

జాతీయ పతాకం విషయంలో ఎవరికి తోచినట్లు వారు ఉపయోగించకుండా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు కొన్ని నియమాలను సూచించారు. అవి జాతీయ జెండా కొలతలు 2:3.

పరిమాణం మాత్రమే ఉండాలని, మూడు రంగుల జెండాలోని ధర్మచక్రంలో 24 గీతలుండాలని సూచించారు.

జాతీయ జెండా అలంకరణ కోసం వాడరాదని ఎగరవేయునప్పుడు ఎట్టిపరిస్థితులలోను నేలను తాకరాదని. జెండా ఎగురవేసేటప్పుడు వేగంగా ఎగురవేయవలెను. కిందకుదించేటప్పుడు మెల్లగా దించాలి. కాషాయం రంగు అగ్రభాగాన ఉండాలి. సూర్యోదయానంతరం మాత్రమే పతాకం ఎగురవేయాలి. అలాగే సూర్యాస్తమయం కాగానే జెండాను దించాలి. ఎవరైనా దేశనాయకులు, దేశభక్తులు మొదలగువారు మరణించినప్పుడు సంతాపసూచకంగా జాతీయ పతాకాన్ని మధ్యలో ఉంచుతారు. త్రివర్ణాలలో కాషాయ వర్ణం పై భాగంలో ఉండాలి.



## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. ఉద్యమం = సమరం
2. ఆందోళన = నిరసన
3. నిస్వార్థంగా = స్వార్థం లేకుండా
4. త్రివర్ణం = మూడు రంగులు
5. శ్వేతం = తెలుపు రంగు
6. హరితము = ఆకుపచ్చ
7. స్వదేశం = పుట్టిన దేశం
8. దాస్యజీవనం = సేవక వృత్తి
9. వంగడం = వంశం



8th Std _Telugu_Reader-Full Book.indd 105 03-06-2019 13:50:30

10. ప్రశంస = పొగడటం

11. పిదప = తర్వాత

12. అహర్నిశలు = రాత్రింబవళ్లు

13. బానిస = దాసి

## II. విడదీసి రాయండి

1. స్వాతంత్రోద్యమం
2. దక్షిణాఫ్రికా
3. సూర్యోదయం
4. సూర్యాస్తమయం
5. ముఖ్యమైన

## III. ప్రకృతి – వికృతి

1. యోధు – జోదు
2. కథ – కత
3. కవిత – కైత
4. విద్య – విద్దె
5. పట్టణం – పత్తనం
6. పుస్తకం – పొత్తం

## IV. ప్రశ్నలు

1. వెంకయ్యగారు ఎక్కడ జన్మించారు?
2. వెంకయ్యగారి విద్యాభ్యాసం గురించి రాయండి.
3. వెంకయ్యగారు ఎవరిని సంప్రదించి జెండా నమూనాను రూపొందించారు.
4. పింగళి వెంకయ్య చేసిన దేశసేవ ఎట్టిది?
5. జెండాకు నిర్ణయించిన నియమ నిబంధనలు ఏవి?
6. వెంకయ్యగారు ఎప్పుడు స్వర్గస్తులైరి. వారి చివరి కోరిక ఏమి?
7. వెంకయ్యగారు ఏఏ భాషలు మాట్లాడగలరు?
8. జెండా కొలతలు గురించి రాయండి.

## V. విద్యార్థులకు సూచన

1. దేశభక్తి గీతాలను నేర్చుకొని, జాతీయ జెండాను గౌరవించే విధానాన్ని తెలుసుకోవాలి.



8th Std _Telugu_Reader-Full Book.indd 106 03-06-2019 13:50:30

### VI. ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థులకు జెండా నియమాలను తెలియజేయండి.
2. జాతీయ జెండాకు ఉన్న నియమ నిబంధనలను విద్యార్థులకు బోధించండి.



## ప్రణాళికా పని

కింది పట్టికలో కొందరి స్వాతంత్ర సమరయోధుల పేర్లు దాగి ఉన్నాయి. వాటిని కనుగొని, కింద రాయండి

| | |
|---|---|
| 1. లా గు బె దా దా మం రా ఝా న్సీ ల క్ష్మీభాయి | |
| 2. లా రు జ దా జా గ ణి ర వీం ద్ర నాథ్ ప | |
| 3. ల గో వా భావ్ లో చె ర్ గూ టా ధ్ టే లు | |
| 4. జ విం డ మ్ త పాం న్న క జు కం ద్ ప హ్రూ | |
| 5. ప ద గో నౌ న్న డే మ్మ రా గొ ల సా య్ నె | |
| 6. తి సిం పా రో యి జు మ యు తి ద్ ప్ర భా ల్ | |
| 7. రా గ్ ల్ జి భ రా మ్ ర ర వి ద్ర ల్ల లా | |
| 8. య్ రం రె రె తా త ధ బా బూ రా జేం వ ర్ | |
| 9. గా ర డి సీ మ గా ప్ర కా శం ప ధీ ర్ హ | |
| 10. ద యా రి త గం ధ కం ఇం ది రా గాం ర్ధా వ | |
| 11. వ్ ల్లూ ర్ల ల సిం త్ గ భ మ హా త్మా స జ | |
| 12. అ ల బా లు గ్ రా మ్ య్య క వెం లి గ పి | |



8th Std _Telugu_Reader-Full Book.indd 107 03-06-2019 13:50:30

ఉపవాచకం

# విభాగం 7

## 7.3 నిజం నిజం

మునిమాణిక్యం నరసింహారావు

### అభ్యసన లక్ష్యాలు

1. నిత్య జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా నిజమే చెప్పాలని తెలుసుకోవడం.
2. సత్యం యొక్క విలువను గుర్తించడం.

ప్రతి మనిషి మంచి అలవాట్లతో, నీతి మార్గంలో నడవాలి తద్వారా జీవితంలో గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారు, సమాజాభివృద్ధికి పాటుపడతారు. అందువల్ల మనిషికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని నష్టాలు పొందిన నీతి మార్గంలో నడవాలని, అబద్ధాలు చెప్పకూడదని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం. ఈ కథ మునిమాణిక్యం వారు రచించిన "తెలుగు హాస్యం" అనే కథల సంపుటి లోనిది.

పొద్దున ఎనిమిది గంటలైంది. మా ఆవిడ ఇచ్చిన వెచ్చని కాఫీ తాగుతూ గదిలో కూర్చుని ఆవిడితో మాట్లాడుతున్నాను. ఆవిడ ఏదో తమాషా అయిన మాటలు చెబుతున్నది. అవి వింటూ, ఆనందిస్తున్నాను. అంతలో శీను ప్రవేశించాడు శీను ఎర్రటి నిక్కరు తొడుక్కునాడు. తెల్లటి షర్టు నిక్కరులోకి దోపి, పైన బెల్టుపెట్టి, ఠీవిగా నుంచున్నాడు. వాడిని చూస్తే ముద్దొచ్చింది.

"ఏం కావాలి రా సీనూ?" అని అడిగాను.

"ఈ సెలవులు నాలుగు రోజులూ ఇంటి దగ్గర ఉండివస్తాను మామయ్యా," అన్నాడు. "మళ్ళీ ఎందుకురా వెళ్ళటం?" అన్నాను, శీను బిక్కముఖంతో అక్కడే నుంచుని ఉన్నాడు.

"శీను అంటే ఎవరో కాదు. మా రంగయ్య కొడుకు. బంధుత్వం ఎలాగున్నా! రంగయ్యా, నేనూ చిన్నప్పటి నుండి స్నేహితులం. అందుకనే వాడు తన కుర్రవాణ్ణి నా దగ్గర వదిలిపెట్టి, కాస్త కనిపెట్టి చూస్తూ ఉండరా! అని చెప్పి వెళ్ళాడు. కుర్రవాడు నా దగ్గరవుంటే వాడికోముక్క వస్తుందని, మంచి బుద్ధిమంతుడు అవుతాడనీ వాడి ఉద్దేశ్యం.

నేను శీను కోసం పడుతున్న బాధ ఏమీ లేదు. కాకపోతే ఎప్పుడైనా వాడు ఇంటికి ఆలస్యంగా పొద్దుపోయి వస్తే కోప్పడటం. వేళకు భోజనం చేస్తున్నదీ, లేనిదీ కనుక్కోవడం, ఇవీ వాన్ని గురించి నాకు గల బాధ్యతలు.

మధ్యమధ్య వీడు ఏవో కుర్రతనపు చేష్టలు చేస్తుంటాడు. ఎంతో జాగ్రత్తగా కనిపెట్టి చూస్తూ ఉన్నా , మొన్న దసరా సెలవులకు ఇంటికి వెళ్ళాడు, వెళ్ళినవాడు స్కూలు తెరవడంతోనే రాక నాలుగు రోజులు ఆలస్యంగా వచ్చాడు. ఎందుకురా ఇంత ఆలస్యంగా వచ్చావు అని అడిగితే "నాన్న ఉండమన్నాడు మామయ్యా," అన్నాడు. సెలవు చీటీ తెచ్చావురా అంటే ఎక్కడో పారవేశానన్నాడు. నిజమో, అబద్ధమో చెప్పలేనుగాని మొత్తంమీద వాడు



8th Std _Telugu_Reader-Full Book.indd 108 03-06-2019 13:50:30

అబద్ధాలు ఆడుతున్నాడని మాత్రం నాకు అనుమానం కలిగింది.



చదువు వస్తే వస్తుంది, లేకపోతే లేదు కుర్రవాడి ప్రవర్తన బాగుపడాలి. అదీ నా ఉద్దేశం. అందుచేతనే ఈ చిన్నతనంలోనే శీనును కాస్త మంచి మార్గాన పెట్టాలని నేను ఆలోచిస్తున్నాను. ఈ నాలుగు రోజులూ ఇంటి దగ్గర ఉండివస్తానని శీను అడిగితే నేను వెంటనే ఒప్పుకోకపోయింది అందుకనే!

"ఎందుకురా శీనూ, ఇప్పుడు నీవు మళ్ళీ ఊరికి వెళ్లటం? మొన్ననే కదా వెళ్ళి వచ్చావు! ఇంతలోనే ఏమి తొందర? హాయిగా ఇక్కడే ఉండి చక్కగా చదువుకో. పరీక్షలు కూడా దగ్గరకు వస్తున్నవి" అన్నాను. శీను బిక్కముఖం పెట్టి "మా నాన్న తప్పక రమ్మన్నాడు," అన్నాడు.

నాకు ఏమి చెప్పాల్సింది తోచలేదు. "సరే అంత అవసరం అయితే వెళ్లొద్దువుగానిలే" అని అప్పటికి వాణ్ణి పంపివేశాను. వాళ్ళ నాన్న నిజంగా రమ్మన్నాడేమో! పోవద్దని వాన్ని నిర్బంధించడం మంచిది కాదు అనుకొని 'సరే పో' అని అందామనే అనుకున్నాను.

తమాషాగా ఆ రోజు సాయంత్రమే బజారులో హఠాత్తుగా మా రంగయ్య కనపడ్డాడు. ఆయన ఏదో తొందర పనిమీద బెజవాడ వెడుతున్నాడు. మేమిద్దరం కొంచెం సేపు మాట్లాడాం. పిల్లవాడి చదువు సంగతీ అదీ వచ్చింది. చదువు ఎల్లా ఉన్నా, కుర్రవాడు చెడ్డసహవాసాలు చేస్తున్నట్లు నాకు అనుమానంగా ఉందని కూడా చెప్పాను.

ఆయన నా చెయ్యి పట్టుకొని "కుర్రవాడిని బాగుచేసే బాధ్యత నీదిరా అబ్బాయి. మరి మీ ఇంట్లో ఉంచింది ఎందుకూ! కాస్త మంచీ చెడ్డ చూస్తావని కాదూ! వాడిని ఒక దారిన పెట్టాలి నీవు. పన్నెండేళ్ళ వెధవ ఇప్పుడే నీవు వాడిని సన్మార్గంలోకి దింపు. అంతా నీదే భారం." అంటూ బస్సు ఎక్కాడు.

"అయితే చూడు, స్కూలు మళ్ళీ నాలుగు రోజులు వస్తారు. ఈ నాలుగు రోజులు ఇక్కడే ఉండి చదువుకోరా అంటే, నాన్న రమ్మన్నాడంటాడు. నిజంగా రమ్మన్నావా?" "వర్ధిది! దొంగ, నేను రమ్మనలేదు. రానక్కరలేదు. ఇక్కడే ఉండి చదువుకోమను," అని చెప్తూతూ ఉండగానే బస్సు బయలుదేరి వెళ్ళిపోయింది.

ఒక విషయం –మటుకు తేలిపోయింది. శీను–అబద్ధమాడాడు. రేపు ఇంకా ఎన్ని అయినా ఆడుతాడు! దాని తరువాత దొంగతనాలు నేర్చుకుంటాడు! ఇక ఆపైన స్కూలు ఎగ్గొట్టి ఎందుకు పనికిరాకుండా పాడయిపోతాడు. ఏదో కాస్త గట్టి ఏర్పాటుచెయ్యాలి. చెయ్యిచేసుకోవాల్సిన అవసరం ఉండదనుకొంటాను. శీను



8th Std _Telugu_Reader-Full Book.indd 109 03-06-2019 13:50:30

ఇంకా భయభక్తులలోనే ఉన్నాడు. ఈ దఫా గట్టిగా చీవాట్లు వేస్తే చాలుననుకున్నాను.

నేను ఇంటికి వెళ్ళటంతోనే "ఒరే, శీనూ, మీ నాన్న కనపడ్డాడు. నిన్ను రమ్మనలేదట! అబద్ధాలు ఆడుతున్నావు! వెధవా!" అని కోప్పడలేదు. ఏమి జరుగుతుందో, ఇంకా ఏమంటాడో చూద్దాం అని ఊరుకున్నాను.

మరునాడు సాయంత్రం మూడు గంటలకు శీను నా గదిలోకి వచ్చి పిల్లిలాగా నుంచున్నాడు. మాట్లాడటానికి వాడికి ధైర్యం లేకపోయింది. కాని వాడు ఎందుకు వచ్చిందీ నాకు తెలుసు. వాళ్ళ ఊరు వెళ్ళడానికి రెండు రూపాయలు కావాలి వాడికి. నేనే మాట్లాడించాను.

"ఏం రా?"

............

"వెడతావా?"

"ఏం వెళ్లకపోతే?"

"మా నాన్న కోప్పడతాడు."

"ఊహూ, పాపం మీ నాన్న కోప్పడతాడేం? నిన్ను గట్టిగా రమ్మని చెప్పాడా?"

"చెప్పాడు."

వెధవ! సులువుగా బ్రహ్మాండమైన అబద్ధం ఆడేశాడు. నాకు చాలా కోపం వచ్చింది. రెండు బాదుదామా అనిపించింది. కాని అంత చిన్నవాడిని కొడితే ఏమి ప్రయోజనం? వాడికి అబద్ధం ఆడటం తప్పు అని నచ్చజెప్పాలి. అదీగాక ఇంకొకటి తోచింది. వీడు ఒక్కడూ ఎప్పుడూ ప్రయాణం చేయలేదు, అది కారణంగా చూపి ప్రస్తుతం వారి ప్రయాణం ఆపేద్దామనుకొని, అన్నాను 'ఒరే, నీవు ఒక్కడివీ, ఎలా వెడతావురా! ఎప్పుడన్నా వెళ్ళావుగనుకనా? ఎవ్వరన్నా మీ ఊరు వాళ్ళు వస్తే వాళ్ళతో పంపిస్తాను. అందాకా ఉండు!

శీను ఒక్క నిమిషం కాస్త ఆలోచిస్తున్నట్లు చూసి, "మా ఊరి కుర్రాడొకడు మా స్కూలులో ఉన్నాడు. వాడు కూడా వెళ్ళుతున్నాడు. మేమిద్దరం కలిసి వెడతాం మామయ్యా," అన్నాడు.

"వాడి పేరు?"

"సీతయ్య"

"ఏ క్లాసు?"

"ఫోర్తు ఫారం"

సరే వెళ్ళు. రేపు పొద్దున్న తొమ్మిది గంటల బండికి వెళుదువు గానిలే. నీకు కావలసిన డబ్బు ఇస్తాను. శీను సరేనని తల ఊపాడు. "నీకు ఒక ఉత్తరం ఇస్తాను. అది మీ నాన్నకు ఇచ్చి, దానికి జవాబు రాయించుకొనిరా. తెలిసిందా?"

" ........... "



8th Std _Telugu_Reader-Full Book.indd 110 03-06-2019 13:50:30

"ఉత్తరం రాయించుకుని రాకపోయినా, మీ నాన్న ఇచ్చిన ఉత్తరం ఎక్కడైనా పారేసినా నాకు చాలా కోపం వస్తుంది". శీను మళ్ళీ అంగీకారాన్ని సూచిస్తూ తల ఊపాడు.

"నేను చెప్పిన విషయాలన్నీ తెలిసినవా?"

"తెలిసినవి"

"ఏం చేయాలి చెప్పు?" అని అడిగాను.

శీను ఏడుపు ముఖంతో అన్నాడు. "మా నాన్న చేత ఉత్తరం రాయించుకొని రావాలి." "ఉత్తరం లేకపోతే?" ఈ ప్రశ్న పెద్ద గొంతుకతో హడలిపోయేలాగున అడిగాను.

"నీకు కోపం వస్తుంది" అని జవాబు చెప్పి, శీను మెల్లగా నా గది లోంచి జారిపోయినాడు.

మరునాడు పొద్దున్న తొమ్మిదింటికి శీను నా గదిలోకి వచ్చి, తలవంచుకు నుంచున్నాడు.

"ఏం రా? డబ్బు కావాలా?" శీను తలఊపి అక్కరలేదన్నాడు. "ఏం?" "వెళ్ళను మామయ్యా". తండ్రికి ఈ సంగతంతా తెలిసిపోతుందనీ, తాను అబద్ధం ఆడినట్లు బయటపడుతుందనీ భయపడి అసలు ప్రయాణమే మానుకొన్నాడు. వాడిని చీవాట్లు వేయడానికి అంతకంటే మంచి సమయం లేదని తోచింది.

"ఎందుకు వెళ్ళవురా?" అని అడిగాను.

శీను తలవంచుకుని తెల్లముఖం వేశాడు. అప్పుడు నేను ఇట్లా అన్నాను. "వెధవా! నీవు ఆడుతున్న నాటకం అంతా నాకు తెలియదనుకున్నావా? వట్టి అబద్ధం. అవునా? 'అవును' అన్నాడు శీను భయపడిపోయి. 'వెధవా! చెడిపోతున్నావు. నీవేమీ బాగుపడే పనులు చేయడం లేదు. పచ్చి అబద్ధాలు ఆడటం నేర్చుకొన్నావు. నిజం దాగదు. ఎప్పుడో ఒకప్పుడు బైటపడుతుంది. అవునా?'

'అవును.' ప్రాణం పోయినాసరే అబద్ధం ఆడకూడదు. తెలిసిందా? 'తెలిసింది'. 'హరిశ్చంద్రుని కథ తెలుసునా?' 'తెలుసు'. ఏం చేశాడూ?' 'అబద్ధం ఎప్పుడూ ఆడలేదు' 'ఎన్ని కష్టాలు వచ్చినా?' ఓర్చుకున్నాడు అంతేకాని 'అబద్ధం ఆడలేదు.' 'చూశావా! అది మన ఆదర్శం. నోటివెంట అబద్ధం రాగూడదు. ఇకనుంచి ఎప్పుడూ నిజం చెపుతావా? 'చెబుతాను' 'ఇంకొకటి, చెడ్డపిల్లలతో సహవాసం చేయకూడదు. అట్లాంటివాళ్ళు ఏంజేస్తారో తెలుసునా? సినిమాలకూ, నాటకాలకూ తీసుకెళ్ళి, మనిషిని నిమిషంలో పాడుచేస్తారు. చదువు పాడైపోతుంది. నిజమా, అబద్ధమా?'

'నిజమేనని శీను తల ఊపాడు. 'నీవు ఇప్పటికే ఎంతో పాడైపోయావు! ఏం అట్లా చూస్తావు? నిజమా, అబద్ధమా? 'నిజమే' అన్నాడు శీను 'కాకపోతే ఇద్దరూ కలిసి వెడదామనుకొంటారా?' అన్నాను నేను.

'కాదు మామయ్యా'. 'కాదు ఏమిటి, నీ మొఖం! మీరిద్దరూ కలిసి వెడదాం అని అనుకోలేదూ?' శీను సిగ్గుపడి 'అనుకోలేదు' అన్నాడు 'మరి నీవు అనలేదూ, మేమిద్దరం కలిసి వెడతామని?' అన్నాను.

' .......... ' ఐతే అది కూడా అబద్ధం అన్న మాట! 'అవును'. ఓరి సన్యాసి, ఎన్ని అబద్ధాలు ఆడావురా! మీ నాన్న నిన్ను రమ్మన్నమాట అబద్ధమే! సీతన్నా, నీవూ కలిసి వెడదామనుకొన్నమాట అబద్ధమే! రెండు అబద్ధాలాడావు! ఛీ వెధవా!' అని చీదరించుకునేసరికి, శీనుకు పాపం ఎందుకు ఇన్ని అబద్ధాలు ఆడానా అని



8th Std _Telugu_Reader-Full Book.indd 111 03-06-2019 13:50:30

పశ్చాత్తాపం కలిగినట్లుంది. పెద్దగా ఏడ్చాడు. పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపాలని వాడు ఎంత ప్రయత్నం చేసినా ఆగలేదు. వాడు వెక్కి వెక్కి ఏడ్వటం సాగించాడు. 'ఛా పో, వెధవా, ఇక ఎప్పుడూ అబద్దాలాడకు' అని చెప్పి వాడిని పంపేశాను.

శీనుకు పశ్చాత్తాపం కలిగినట్లు నాకు బాగా నమ్మకం కలిగింది. ఇక వాడు ఎప్పుడూ అబద్ధం చెప్పడు. ఒక కుర్రవాడిని సన్మార్గంలోకి తిప్పగలిగానని నాకు చాలా సంతోషం కలిగింది. కాని ఒక్క విషయం నన్ను చాలా బాధపెట్టింది. వాడు ఇన్ని అబద్దాలు ఎందుకు ఆడినట్లు! ఈ ప్రశ్నకు సమాధానం కోసం నేను చాలాసేపు ఆలోచించాను. ఇంటికి వెళ్లాలని ఆదుర్దాపడి ఉంటాడు. అంతకు పూర్వం నాలుగు రోజుల క్రితమే పది రోజులు తల్లిదండ్రుల దగ్గర ఉండి వచ్చినవాడికి, అంత ఆరాటం ఎందుకో వాడినే అడగాలని అనుకున్నాను.

పది గంటలకు శీను గదిలోకి వెళ్ళాను. వాడు ఖిన్నుడై కుర్చీలో కూర్చొని ఏదో పుస్తకం వంక చూస్తున్నాడు. నేను వెళ్ళగానే లేచి నుంచున్నాడు. వాడి మీద చెయ్యివేసి మెల్లగా వాన్ని నా గదిలోకి నడిపించుకొనివచ్చి, కుర్చీలో కూర్చోబెట్టి, బుజ్జగించి అడిగాను.

"ఎందుకురా శీనూ, అన్ని అబద్ధాలాడావు?" శీను మాట్లాడలేదు. "ఇంటికి వెళ్లాలని ఉందా?" అవునని తల ఊపాడు. "మొన్ననేగా వెళ్ళి వచ్చింది? ఎందుకు ఇంతలో వెళ్లాలని బెంగ పెట్టుకొన్నావు? భయం లేదు చెప్పు!" అని బుజ్జగించాను. వాడికి మాట పెగిలిరాలేదు. కాసేపు అయిన తరువాత అన్నాడు, 'నేను వచ్చే రోజునే అనుకుంటున్నారు; మా ఆవు ఆరోజో మరునాడో ఈనుతుందని ... '

ఈ మాటలు దుఃఖంతో అని, తరువాత కాస్త దుఃఖం ఆపుకొని, మళ్ళీ అన్నాడు రుద్ధకంఠంతో 'నాయనా శీనూ జున్ను తినకుండా వెడుతున్నావు! ఇంకొక్క రెండు రోజులు ఉండరాదురా! జున్ను నీకు పెట్టకుండా మేమందరం ఎట్లా తింటామురా! అని మా అమ్మ ఎన్నోసార్లు అనుకొన్నది. అందుకని, శీను ఆపైన ఒక్క మాటైనా అనలేక పెద్దగా ఏడ్చాడు. నాకు చాలా జాలివేసింది. రెండు చొక్కాలూ, రెండు లాగులూ వాడి పెట్టెలో నుంచి తీయించి, ఒక సంచిలో పెట్టుకోమని, వాడిని వెంటబెట్టుకొని బస్టాండుకు బయలుదేరాను.

శీను విషయమే ఆలోచిస్తూ నడుస్తున్నాను. వీన్ని ఇక జన్మలో అబద్ధం ఆడకుండా చెయ్యాలి. బహుశా వాడు ఆ నిశ్చయానికే వచ్చి ఉంటాడని తోచింది. కాని వాడెవడో ఆ సీతన్న స్నేహంలో పడ్డాడో! నేనుచేసిన పని అంతా వ్యర్థమైపోతుంది. అందుకని ఆ సీతన్నతో ఇక ముందు ఎప్పుడూ కూడా సహవాసం చేయవద్దని గట్టిగా చెప్పితే, నేను ఈ కుర్రవాడిని బాగుచేసినవాడిని అవుతానని అనుకొన్నాను. అందుకని అన్నాను 'ఒరే శీనూ, నీవు ఇక నుంచి బుద్ధిమంతుడివిగా ఉండాలి. ఆ సీతన్న వట్టి వెధవ! వీధుల వెంట తిరిగే వెధవ! వాడు వట్టి అబద్దాలకోరు వాడు మీవూరువాడు అయినా సరే ఎప్పుడు గాని వాడితో మాట్లాడకు'. 'అదికాదు మామయ్యా!' "ఏది కాదురా వెధవా! సీతన్నను నేను ఎరుగననుకొన్నావా?"

ఈ స్థితిలో నాకు ఒకటి తోచింది సీతన్నను నేను ఎరగను అనుకొని ఉంటాడు శీను. నిజానికి ఎరుగను. అందుకనే వాడి విషయమై ఏమన్నా! "కాదు మామయ్యా' అంటున్నాడు. సీతన్నను నేను బాగా ఎరిగి ఉన్నట్లు నటించి, దబాయిస్తేగాని ఆ విషయమై కూడా ఉన్న సంగతి బయటపడదు. వీడికి ఇన్ని అబద్ధాలాడాలని తోచి ఉండదు. ఆ వెధవే బోధించి ఉంటాడు. మీ మామయ్యతో ఇలా చెప్పి రారా అని. ఇలా అనుకుని నేను మళ్ళీ శీనును దబాయించాను, పెద్ద గంభీరమైన గొంతుకతో



8th Std _Telugu_Reader-Full Book.indd 112 03-06-2019 13:50:30

"ఒరే శీనూ, నువ్వూ సీతన్నా కలిసి వెళ్ళదామనుకొన్నమాట అబద్ధమేనన్నావు. నీవు అంతవరకు నిజమే చెప్పి ఉంటావు. నమ్మకమే కాని, ఒక్క అనుమానం ఉన్నది. నిన్ను ఇలాగ అబద్ధాలు ఆడమని చెప్పింది వాడే అయి ఉంటాడు. అవునా? "కాదు మామయ్యా."

నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. కాదంటున్నాడు! వీడికి స్వయంగా ఈ బుద్ధి పుట్టిందని నేను నమ్మలేక మరోసారి భయపెట్టాను. ఆ సీతన్న విషయమై నాకు తెలియదనుకున్నావా? నాకు అంతా తెలుసు! వాళ్ళ మాస్టరు కూడా చెప్పాడు. ఆ సీతన్న వట్టి దుర్మార్గుడని, వాడి సహవాసం వల్ల నీవు కూడా చెడిపోతున్నావనీ!' 'శీను' కళ్ళనీళ్లు కుక్కుకుంటూ అన్నాడు వర్థిదే మామయ్యా.

నాకు ఒళ్ళు మండిపోయింది 'చెంపలు పగలగొడతాను వెధవా! మేస్టరు కూడా అబద్ధం చెప్పాడంటావా? అని గర్జించాను. "అది కాదు మామయ్యా, అసలు సీతన్న అంటూ ఎవరూ లేరు, మా ఊరి కుర్రాళ్ళల్లో ఊరికేనే, నేను ఏదో పేరు అన్నాను!"

ఈ మాట వినేసరికి నా ఒళ్ళు ఝల్లుమన్నది. కాస్త తెప్పరిల్లి 'సరేలే, అయినా ఒకటి సీతన్న బోటి వాళ్ళు చాలా మంది ఉంటారు. అటువంటి వాళ్ళతో సహవాసం చేయకేం!' అన్నాను. శీను విధేయతతో, తల ఊపుతూ బస్సు పైకి ఎక్కాడు. నేను కిందే నుంచున్నాను. వాడు పైన – నేను కింద ఉన్నాం.

"ఒరే నాయనా, వెళ్ళిరా. జున్ను తిని.. నేను చెప్పిన విషయం ఎప్పుడూ మరిచిపోకేం." శీను తలవూపాడు. 'ఏమిటి నేను చెప్పింది?' అని అడిగాను. "ఎప్పుడూ అబద్ధం ఆడకూడదు మామయ్యా!" అన్నాడు శీను. ఆ మాటలు విని నేను 'నిజం, నిజం' అనుకున్నాను. బుర్రుమంటూ బస్సు వెళ్ళిపోయింది. నేను విచారంతో వచ్చేశాను. వాడు ముందుకు వెళ్ళాడు. నేను వెనక్కు వచ్చాను.



## అభ్యాస వేదిక

**ప్రశ్నలు**

1. 'శీను' ను గురించి వాళ్ళ మామయ్యకు గల బాధ్యతలు ఏవి?
2. మామయ్య, 'శీను'ను ఊరికి పంపక పోవడానికి కారణమేమిటి?
3. 'శీను' తమ ఊరికి ఎందుకు వెళ్లాలనుకున్నాడు?
4. మామయ్య 'సీతన్న' గురించి శీనుతో ఏం చెప్పాడు?
5. ఈ కథ వల్ల మీరు గ్రహించిన విషయాలు ఏవి?

### సూక్తి

"ఒక మంచి తల్లి వందమంది ఉపాధ్యాయులతో సమానం."

– రామకృష్ణ పరమహంస



8th Std _Telugu_Reader-Full Book.indd 113 03-06-2019 13:50:31

వ్యాకరణం

# విభాగం 7

# 7.4. సంస్కృత సంధులు – 1

## 1. సవర్ణదీర్ఘ సంధి:

సూ॥ : అ,ఇ,ఉ,ఋలకు సవర్ణములైన అచ్చులు పరంబగునపుడు వాని దీర్ఘమేకాదేశమగును.

వివరణ:

అ – అ, ఆ

ఇ – ఇ, ఈ

ఉ – ఉ, ఊ

ఋ – ఋ, ౠ

ఒకే విధంగా పలుకబడే అక్షరాల్ని "సవర్ణా"లంటారు. అ,ఇ,ఉ,ఋలకు అవే అచ్చులు పరమైతే దీర్ఘమైన సవర్ణం ఆదేశమవుతుంది.

ఉదా॥

1. రామ + ఆలయం

 = రామ్ + (అ+ఆ) లయం

 = రామాలయం

2. రవి + ఇంద్రుడు

 = రవ్ + (ఇ+ఇ)ంద్రుడు

 = రవీంద్రుడు

3. భాను + ఉదయం

 = భాన్ + (ఉ+ఉ)దయం

 = భానూదయం

4. పితృ + ఋణం

 = పిత్ + (ఋ+ఋ)ణం

 = పితౄణం



8th Std _Telugu_Reader-Full Book.indd 114 03-06-2019 13:50:31

### 1. గుణసంధి:

సూ।। : అకారమునకు ఇ,ఉ,ఋ,లు పరంబగునపుడు క్రమముగా ఏ,ఓ,అర్ లు ఆదేశమగును.

వివరణ: అకారానికి ఇ,ఈ లు పరమైతే "ఏ" కారం, ఉ,ఊ లు పరమైతే "ఓ"కారం, ఋ,ౠ లు పరమైతే "అర్"కారం, ఏకాదేశంగా వస్తాయి.

" ఏ,ఓ,అర్" లను గుణములని అంటారు.

అ → ఇ → ఏ
అ → ఉ → ఓ
అ → ఋ → అర్

ఉదా।।

1. ఉప + ఇంద్రుడు

= ఉప్+(అ+ఇ → ఏ)ంద్రుడు

= ఉప్ + (అ+ఏ)ంద్రుడు

= ఉపేంద్రుడు

2) గంగ+ ఉదకం

= గంగ్ + (అ+ఉ → ఓ)దకం

= గంగ్ + (అ+ఓ)దకం

= గంగోదకం

3) మహా + ఋషి

= మహ్ + (ఆ+ఋ → అర్)షి

= మహ్ + (ఆ+అర్) షి

మహర్షి



8th Std _Telugu_Reader-Full Book.indd 115 03-06-2019 13:50:31

పద్యభాగం

# విభాగం 8

# 8.1. జటాయువు కథ

ఆతుకూరి మొల్ల

## అభ్యసన లక్ష్యాలు

1. కవయిత్రులలో ఆతుకూరి మొల్ల గొప్పతనాన్ని తెలుసుకోవడం.
2. రామాయణ కథా ప్రాముఖ్యతను తెలుసుకోవడం.

### కవి పరిచయం

| | |
|---|---|
| కవయిత్రి | - ఆతుకూరి మొల్ల |
| కాలం | - 16వ శతాబ్దం |
| శైలి | - తేనె వలె తేట మాటలతో మొల్ల కవిత మనోహరంగా ఉంటుంది. |



### పాఠ్యభాగ నేపథ్యం

సీతను రావణుడు కపట మహర్షి లాగా వేషం వేసుకొని ఎత్తుకువెళతాడు. ఆమె ఆర్తనాదాలు విన్న జటాయువు రావణునితో యుద్ధం చేయగా రెక్క తెగి పడిపోతుంది. సీతను వెతుక్కుంటూ వచ్చిన రాముడికి కనిపిస్తుంది. జటాయువు జరిగిన విషయాలను రాముడికి చెప్పడమే ప్రస్తుత పాఠ్యభాగ నేపథ్యం.

1. వ. రామ లక్ష్మణులు జనస్థానంబు వెడలి జనక నందన నన్వేషించుచు దక్షిణాభిముఖులై చనుచు ముందుట.

2. క॥ పక్షములు గాళ్ళుఁ దునిఁగిన
పక్షీంద్రుని ఁ జూచి రామభద్రుడు మదిలో
రాక్షసమాయయొ యనుచును
శిక్షింపఁ దలచునంత శీఘ్రమె పలికెన్.

3. క॥ నీ తండ్రికి నతి మిత్రుఁడ
నో తండ్రీ! నన్ను నేయ నుచితమె నీకున్
నా తగు పేరు జటాయువు
సీతాధిప! నన్ను నెఱుఁగు చిత్తములోనన్

### ఆలోచించండి - చెప్పండి

1 శ్రీరామచంద్రుని భార్య ఎవరు?

2 రెక్కలు, కాళ్లు తెగిపడిన పక్షి పేరేమి?



8th Std _Telugu_Reader-Full Book.indd 116 03-06-2019 13:50:31



4. వ. అని చెప్పి వెండియు నా జటాయువిట్లనియె.

5. మ॥ వినుమో రాఘవ! పంక్తి కంధరుడు దోర్వీర్యంబు సంధిల్లగా
జనకక్ష్మాపతి నందనన్ గొనుచు స్వేచ్ఛా వృత్తితోనేఁగుచో
వనితారత్నము దీనయై పలుకు తద్వాక్యంబు లేర్పాటుగా
విని పోరాడగ బ్రాప్తమయ్యే మఱి యీ వేషంబు భూమీశ్వరా!

6. క॥ అని సీత తెఱగు దనపని
జననాయకుఁడైన రామచంద్రుని తోడన్
వినిపించి యా జటాయువు
తను వెరియఁగ నంత గాల ధర్మమునొందెన్.

7. వ. ఇట్లు రామచంద్రునకు సకల వృత్తాంతమును నెఱిఁగించి శరీరంబు విడిచిన యప్పక్షి రాజునకు భక్తి పూర్వకంబుగా నగ్ని సంస్కార విధులు దీర్చిరి.

## భావాలు



8th Std _Telugu_Reader-Full Book.indd 117 03-06-2019 13:50:31

1. రామలక్ష్మణులు సీతాదేవిని వెతుకుతూ దక్షిణ దిక్కుగా వెళ్తున్నప్పుడు వారి ఎదురుగా ....

2. రెక్కలు, కాళ్లు తెగిపడివున్న జటాయువును వీరు చూశారు. అప్పుడు శ్రీరాముడు అది రాక్షసమాయ అని తలచి, శిక్షించబోగా జటాయువు ఇట్లు పలికింది.

3. ఓ శ్రీరామా! నేను నీ తండ్రి ప్రాణమిత్రున్ని. నా పేరు జటాయువు. నన్ను శిక్షించుట నీకు న్యాయమా? కొంచెం ఆలోచిస్తే నేను ఎవరినో నీకు తెలుస్తుంది

4. అని పలికి ఆ జటాయువు ఇంకా ఇలా చెప్పింది.

5. ఓ శ్రీరామచంద్రా! రావణుడు తన బాహుబలంతో సీతను తీసుకొని పోతున్నాడు. ఆమె దీనంగా పలికిన పలుకులు నా చెవిలో పడ్డాయి. నేను ఆ రావణునితో పోరాడగా నాకు ఈ దుస్థితి ఏర్పడింది. (రెక్కలు, కాళ్లు తెగిపోయాయని అర్థం.)

6. ఈ విధంగా సీత వృత్తాంతాన్ని, తాను చేసిన సాహసాన్ని గురించి శ్రీరామునకు చెప్పి దెబ్బతిన్న జటాయువు బాధతో మరణించింది.

7. చనిపోయిన జటాయువుకు శ్రీరాముడు భక్తిపూర్వకంగా దహనసంస్కారాలు జరిపించాడు.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. పక్షములు = రెక్కలు
2. ఉచితం = తగినది
3. చిత్తం = మనస్సు
4. పంక్తి కంధరుడు = రావణాసురుడు
5. తెఱగు = విధం
6. ఎఱిగించి = తెలియజేసి

### II. పర్యాయపదాలు:-

1. పంక్తి - పరంపర, పాళి, వరుస
2. పక్షి - ఖగం, విహంగం, పతంగం

### III. ప్రకృతి - వికృతి

1. పక్షి - పక్కి
2. రాక్షసుడు - రక్కసుడు
3. రత్నం - రతనం



8th Std _Telugu_Reader-Full Book.indd 118 03-06-2019 13:50:31

4. భక్తి - బత్తి

5. రాజు - ఱేడు

**IV విడదీసి రాయండి**

1. పక్షీంద్రుడు =
2. భూమీశ్వరా =
3. అప్పక్షిరాజు =
4. దక్షిణాభిముఖులు =
5. తద్వాక్యంబు =

**V సొంత వాక్యాలు రాయండి**

1. అన్వేషించు
2. వనితారత్నం
3. శీఘ్రం
4. భక్తిపూర్వకం

**VI. ప్రశ్నలు**

1. రామలక్ష్మణులు సీతాదేవిని వెతుకుతూ ఎవరిని చూశారు?
2. శ్రీరామచంద్రునితో జటాయువు ఏమనెను?
3. జటాయువునకు కలిగిన దుస్థితి ఎలాంటిది?

**VII. విద్యార్థులకు సూచన**

1. గ్రంథాలయానికి వెళ్ళి మొల్ల రామాయణ కథను పూర్తిగా తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

**VIII. ఉపాధ్యాయులకు సూచన**

1. ఇతర కవులు రచించిన రామాయణాలను గూర్చి తెలిపి, ఆ గ్రంథాలలో గల ప్రత్యేకతలను వివరించాలి.

**సూక్తి**

"మతమేదైనా మనిషిలోని మంచితనాన్ని పెంచాలి."

– నారాయణదాసు



8th Std _Telugu_Reader-Full Book.indd 119 03-06-2019 13:50:31

## ప్రణాళికా పని

**IX. రామాయణ కథలోని పాత్రల పేర్లు కింది పట్టికలో ఇవ్వబడింది. వాటిని సరిగ్గా కనుక్కొని రాయండి.**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| కౌ | చ | వ | న | తి | ల | డు | రా | ధ |
| స | అ | ఇ | పా | క్ష | వు | భ | వ | ర |
| ల్య | ఉ | సం | క | గ్రీ | శ | ర | ఋ | శ |
| చి | ప | హ | సు | డ | న | తు | డు | ద |
| హ | ను | మం | తు | డు | స | డు | ఊ | ళ |
| అం | గ | దు | డు | గ | ల | క్ష్మ | ఋ | డు |

1. కౌసల్య ______________________
2. ______________________
3. ______________________
4. ______________________
5. ______________________
6. ______________________
7. ______________________
8. ______________________
9. ______________________
10. ______________________



8th Std _Telugu_Reader-Full Book.indd 120 03-06-2019 13:50:31

గద్యభాగం

# విభాగం 8

# 8.2. యోగా - ప్రయోజనాలు

రచయితల బృందం

## అభ్యసన లక్ష్యాలు

1. యోగా ప్రాముఖ్యతను, ప్రయోజనాన్ని తెలుసుకోవడం.
2. 'యోగా'కు పుట్టినిల్లు భారతదేశమని గుర్తించడం.



**"శరీర మాద్యంఖలు ధర్మసాధనమ్"** అని మన పెద్దల అభియుక్తోక్తి. అంటే ధర్మాన్ని సాధించడానికి శరీరం మూలమైనదని దానిని జాగ్రత్తగా కాపాడుకొన్నప్పుడే ధర్మాన్ని సాధించగలమని అర్థం. ఎవరికైనా శారీరక ఆరోగ్యంతోపాటు, మానసికారోగ్యం కూడా ఉన్నప్పుడే వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా పరిగణించాలి. వ్యాయామాలు, ఔషధాలు శారీరక ఆరోగ్యాన్ని చేకూర్చగలవు. కాని మానసికారోగ్యాన్ని చేకూర్చలేవు. శారీరక, మానసికారోగ్యం రెండింటిని యోగాసనాలను అభ్యసించడం ద్వారా సాధించవచ్చు.

యోగర్షి పతంజలి అందించిన యోగ సూత్రాలు మానవజాతికి వరాలు. ఆయన రచనల్ని బట్టి క్రీ.పూ. రెండు లేదా మూడో శతాబ్దానికి చెందినవారై ఉంటారని పరిశోధకుల అభిప్రాయం. మహారణ్యాల్లో, హిమాలయాల్లో తపస్సు చేసుకుంటున్న ఋషులు శరీరదారుఢ్యం కోసం అనేక ఆసనాల్ని రూపొందించుకున్నారు. వాటిని సేకరించి 'యోగా'కు ఒక శాస్త్ర ప్రతిపత్తిని కల్పించిన ఘనత పతంజలి మహర్షిదే. ఆయన దృష్టిలో యోగా వ్యాయామం కాదు .... ఆధ్యాత్మిక జీవన శైలిలో ఒక భాగం. ఆయుర్వేదాన్ని, వ్యాకరణాన్ని సంకలనం చేసిన ఘనత కూడా పతంజలిదే" అన్న వాదన ఉంది. "యోగా ద్వారా మనసును, ఆయుర్వేదం ద్వారా శరీరాన్ని, వ్యాకరణం ద్వారా భాషను శుద్ధిచేసిన పతంజలికి ప్రణామాలు" అని భోజమార్తాండుడు అనే ప్రాచీన కవి తన గ్రంథంలో ప్రస్తుతించారు. చాలామంది యోగా అంటే శారీరక వ్యాయామం, ఆసనాలు, ఇంకా శ్వాస ప్రక్రియ అని మాత్రమే అనుకుంటారు. కాని నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తుల కలయికే "యోగా".

యోగాలో ఉన్న అందమేమంటే యోగాసనాలు శరీరానికి దృఢత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైనా, చిన్నవారైన దృఢంగా ఉన్నవారైనా, లేనివారైనా ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. మానవుని ఆరోగ్యజీవితానికి



8th Std _Telugu_Reader-Full Book.indd 121 03-06-2019 13:50:32



ఒక చక్కటి మార్గం 'యోగ' అని చెప్పవచ్చు.

యోగాసనాలు అభ్యసించాలనుకునేవారు యోగా గురువు సహకారంతో అభ్యసించడం మంచిది. పుస్తకాల ద్వారా చిత్రపటాలను పరిశీలించడం ద్వారా కొంత తెలుసుకోవచ్చు. కాని గురువు సహకారంతో యోగాసనాలు వేసినట్లయితే పొరపాట్లు జరగవు. అటువంటి సాధనే శ్రేయస్కరమైంది. ప్రాణాయామం వంటి ప్రక్రియను చేయాలంటే తప్పనిసరిగా గురుముఖంగా నేర్చుకోవాలి. చిన్న పొరపాటు జరిగినా ప్రమాదం జరుగుతుంది. యోగాసనాలు అభ్యసించాలంటే పతంజలి "అష్టాంగ మార్గాలను" అనుసరించాలి.

**యోగాసనాలు వేయడానికి ముందు పాటించాల్సిన నియమాలు:**

1. బ్రాహ్మి ముహూర్తంలో నిద్ర మేల్కోవాలి, కాలకృత్యాలు తీర్చుకోవాలి, ఇష్టదేవతా ప్రార్థన చేసుకోవాలి.
2. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగి, కొన్ని నిమిషాల తర్వాత 'యోగా'ను మొదలుపెట్టాలి.
3. సూర్యోదయానికి ముందుగానే యోగాసనాలు వేస్తే చాలా మంచిది. యోగాసనాలు వేయడానికి కొంత కాల నియమం ఉందని చెప్పచ్చు. సూర్యుడు ఉదయించిన తరువాత ఎండ ఎక్కిన వేళ ఆసనాలు వేయడం మంచిది కాదు. ఎండలో ఆరుబయట ఆసనాలు వేయకూడదు. శారీరక రుగ్మతలతో బాధపడేటప్పుడు ఆసనాలు వేయకూడదు. ఆసనాలు వేసేటప్పుడు 'శ్రమ' అనిపిస్తే మానేయాలి.
4. ఆసనాలు వేసేటప్పుడు 'వస్త్రధారణ' చేసే ఆసనాలకు అనుగుణంగా ఉండాలి.
5. ఆసనాలు వేయడానికి నిర్ణయించుకున్న స్థలం పరిశుభ్రంగా ఉండాలి. గాలి వెలుతురు బాగా ఉండాలి.

**ఆలోచించండి - చెప్పండి?**

1. అష్టాంగ మార్గాలు ఏమిటో తెలుసా?
2. ధ్యానం వలన కలిగే ప్రయోజనాలు ఏమిటి?



8th Std _Telugu_Reader-Full Book.indd 122 03-06-2019 13:50:33



**యోగాసనాలు వేయాలనుకునేవారు పాటించాల్సిన జాగ్రత్తలు:**

1. ఆహారం మితంగా తీసుకోవాలి. సాత్వికాహారాన్నే తీసుకోవాలి. ఉప్పు, కారం తక్కువగా తీసుకోవాలి. మసాలా ద్రవ్యాలు తీసుకోరాదు.
2. పొగ త్రాగడం, కాఫీ, టీ మొదలైన పానీయాలు తీసుకోవడం, మత్తుపదార్థాలు తీసుకోవడం నిషిద్ధం.
3. త్రిసంధ్యల్లోను ఇష్టదేవతా ప్రార్థన చేయాలి.
4. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం స్నానం చెయ్యాలి.
5. మంచి పుస్తకాలు చదవాలి. ఆవేశం, ఉద్రేకం కలిగించే పుస్తక పఠనం చేయకూడదు. టి.వి., సినిమాలు వంటి కార్యక్రమాలు చూడకూడదు.
6. బ్రహ్మచర్యం పాటించాలి. సత్సాంగత్యం చెయ్యాలి. ఔదార్యాన్ని, భూతదయను అలవరుచుకోవాలి.

**యోగాసనాల వలన కలిగే ప్రయోజనాలు:**

1. ప్రతిరోజు యోగా చేసేవారు వ్యాధినిరోధకశక్తిని ఎక్కువ కలిగి ఉంటారు. క్యాన్సర్ మొదలైన అనేక జబ్బులకు నివారణ శక్తినిస్తూ ఆరోగ్యంగా ఉండటానికి 'యోగా' శక్తినిస్తుంది.



8th Std _Telugu_Reader-Full Book.indd 123 03-06-2019 13:50:33

2. శరీరంలో అన్ని భాగాలకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. అధిక బరువును, స్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి నాడీమండలం చురుగ్గా పనిచేయడానికి యోగా మంచి సాధనంగా ఉపయోగపడుతుంది.

3. ఆధునిక జీవన విధానంలో ఒత్తిడి అధికంగా ఉంటుంది. దీని వలన రక్తపోటు, గుండెజబ్బులు వంటి రోగాల బారిన పడుతున్నారు. కొన్ని రకాలైన ఆసనాలు వేయడం ద్వారా రక్తపోటును, గుండెజబ్బులను పూర్తిగా నివారించవచ్చు.

4. ఆధునిక కాలంలో యువత గంటల కొద్దీ కూర్చుని చేసే ఉద్యోగాల మూలాన శరీరానికి తగిన వ్యాయామం లభించడంలేదు. తద్వారా ఏర్పడే వెన్ను నొప్పి సమస్యలకు యోగా చేయడం వల్ల అద్భుతమైన ఫలితాన్ని పొందుతున్నారు.

5. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ బాధిస్తున్న చేదైన వ్యాధి మధుమేహం (షుగర్). ఆహారనియమాల్ని పాటిస్తూనే కొన్ని యోగాసనాలు, ప్రాణాయామం ద్వారా ఈ మధుమేహాన్ని నియంత్రించవచ్చు.

6. కిశోరావస్థలో ఉన్న పిల్లల్లో పాలిసిస్టిక్ గ్రంథి పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. వారు ప్రతి రోజు 30 –40 నిమిషాలు యోగాభ్యాసం చేస్తే దాని వలన కలిగే దుష్ఫలితాలను నివారించవచ్చు.

7. ఆకలి తక్కువగా ఉండటం, జీర్ణశక్తి తగ్గిపోవడం, మలబద్ధకం మొదలైన రోగాలను త్వరగా నయం చేసుకోవచ్చు.

8. "ధ్యానయోగం" ఆధ్యాత్మిక సాధనకు, మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుంది. యోగా ద్వారా ఇంద్రియాలను, మనస్సును నిగ్రహించగలిగే శక్తి లభిస్తుంది. తద్వారా మోక్ష ప్రాప్తి సిద్ధిస్తుందని "యోగదర్శనం" చెపుతుంది.

9. యోగా, ప్రాణాయామం, ధ్యానం వీటిని సాధన చేసినట్లయితే శరీరం, మనస్సు, ఆత్మ, బుద్ధి శక్తివంతమవుతాయి. హఠ యోగానికి యోగాసనాలు మొదటి మెట్టు. 'యోగా' అంటే ఒక జీవన విధానం. ఒక ప్రయాణం.

ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నందువల్లనే మన భారతీయ తత్త్వశాస్త్రాల్లో ఒకటైన "యోగ" ప్రస్తుతం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో విశ్వవిద్యాలయాలు, వైద్య కళాశాలలు 'యోగా' పై అనేక పరిశోధనలు చేశారు. మానసిక ఆరోగ్యానికి, శారీరక ఆరోగ్యానికి, ఆశావాద దృక్పథానికి, మంచి జీవన శైలికి "యోగాసనాలు" ఉత్తమ సాధనమని గుర్తించారు.

భారతదేశంతో సహా ప్రపంచ దేశ ప్రజలంతా 2015 నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన "అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని" ఘనంగా జరుపుకుంటున్నారు.



8th Std _Telugu_Reader-Full Book.indd 124 03-06-2019 13:50:33

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. అభియుక్తోక్తి = స్పష్టమైన మాట
2. ధర్మం = నీతి, పుణ్యం
3. మోక్షం = ముక్తి
4. బ్రాహ్మీ ముహూర్తం = తెల్లవారుఝాము సమయం
5. ఔదార్యం = ఉదారత

### II. కలిపి రాయండి

1. యోగ + ఆసనాలు =
2. మానసిక + ఆరోగ్యం =
3. కిశోర + అవస్థ =
4. సూర్య + ఉదయం =
5. శత + అబ్దం =

### III. ప్రకృతి -వికృతి

1. నియమం - నేమం
2. స్నానం - తానం
3. స్థలం - తలం
4. పుస్తకం - పొత్తం

### IV. ఖాళీలు

1. శారీరక, మానసిక ఆరోగ్యం రెండింటిని ------ అభ్యసించడం ద్వారా సాధించవచ్చు.
2. 'యోగా'కు శాస్త్ర ప్రతిపత్తిని కల్పించిన ఘనత ---------- మహర్షిదే.
3. ------------ యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తుల కలయిక "యోగా".
4. యోగాసనాలకు పతంజలి --------- మార్గాలను అనుసరించాలి.
5. ----------- తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నారు.

### V. ప్రశ్నలు

1. పతంజలి గురించి రాయండి.
2. యోగాను ఎవరెవరు అభ్యసించవచ్చు?



8th Std _Telugu_Reader-Full Book.indd 125 03-06-2019 13:50:33

3. పతంజలిని భోజమార్తాండుడు తన గ్రంథంలో ఏమని ప్రశంసించాడు?

4. యోగాసనాలకు ముందు పాటించాల్సిన నియమాలు ఏవి?

5. యోగాసనాలకు పాటించాల్సిన జాగ్రత్తలేవి?

6. యోగాసనాల వలన కలిగే ప్రయోజనాలను వివరించండి.

## VI. విద్యార్థులకు సూచన

1. మీ పాఠశాలలో చెప్పే యోగాసనాలను ఇంట్లో కూడా రోజూ అభ్యాసం చేయండి.

## VII. ఉపాధ్యాయులకు సూచన

1. ఎన్ని రకాల ఆసనాలు ఉన్నాయో విద్యార్థులకు వివరించి, వాటి చిత్రపటాలను సేకరించమని చెప్పండి.

## ప్రణాళికా పని

**క్రింది చిత్రాలను చూసి యోగాసనాల పేర్లను గుర్తించండి**

(పద్మాసనం, గోముఖాసనం, శీర్షాసనం, మయూరాసనం, చక్రాసనం, భుజంగాసనం)



----------------



----------------



----------------



----------------




8th Std _Telugu_Reader-Full Book.indd 126 03-06-2019 13:50:33

ఉపవాచకం

# విభాగం 8

# 8.3. కన్యాశుల్కం



గురజాడ అప్పారావు పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేది దేశభక్తి.

దేశమును ప్రేమించుమన్నా

మంచి అన్నది పెంచుమన్నా

................................

దేశమంటే మట్టికాదోయ్

దేశమంటే మనుషులోయ్ – అన్న గురజాడ మాటల్ని ఎప్పటికీ మరువలేం. దేశం కోసం, దేశంలో ఉండే ప్రజల కోసం పరితపించిన మహాకవి గురజాడ. సామాజిక ప్రయోజనం కోసం కలం పట్టిన మొట్టమొదటి తెలుగు కవి. ఈయన రచనలలో ముఖ్యమైనవి కన్యాశుల్క నాటకం. కన్యాశుల్కం అంటే డబ్బులు తీసుకొని ఆడపిల్లలను ఇచ్చి పెళ్ళి చేయడం. అందునా ముక్కుపచ్చలారని పసిపిల్లలను కాటికి కాళ్ళు చాపుకున్న ముసలి వానికిచ్చి పెళ్ళి చేసేవారు. పెళ్ళి అయిన కొద్ది రోజులకే అతను మరణిస్తే అభం శుభం తెలియని ఆడపిల్లలకు గుండు కొట్టి, తెల్ల చీర కట్టి, వితంతువును చేసి ఒక మూల కూర్చోపెట్టేవారు. వీరు ఏ శుభకార్యాలలో పాల్గొనకూడదు. మళ్ళీ పెళ్ళి చేసుకోకూడదు. తల్లిదండ్రులు రాసిన సంప్రదాయపు శాసనాలకు ఆడపిల్లలు సమిధలయ్యేవారు. ఆడపిల్లల మూగవేదన ఈ నాటకంలో చిత్రించాడు. వివాహ వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపాడు. ఆడపిల్లల సమస్యలను రూపుమాపడానికి గురజాడ చేపట్టిన వజ్రాయుధం కన్యాశుల్క నాటకం. ఇది 20వ శతాబ్దంలో సంచలనాన్ని సృష్టించిన నాటకం. 100 సంవత్సరాలైనా నేటికీ కన్యాశుల్కానికి సమానమైన నాటకం రాలేదంటే అతిశయోక్తి కాదేమో!

## ఇతివృత్తం:


కృష్ణరాయపురం అనే అగ్రహారంలో అగ్నిహోత్రావధాన్లు అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. అతని భార్య పేరు వెంకమ్మ. ఆయన పెద్ద కూతురు బుచ్చమ్మ. చిన్న వయసులోనే ఒక ముసలివాడికిచ్చి పెళ్ళి చేయడానికి నిశ్చయించాడు. కానీ పెళ్ళికి ముందే వరుడు మరణించాడు. అయినా అగ్నిహోత్రావధాన్లు ఆస్తి కోసం కోర్టులో దావా వేసి బుచ్చమ్మను వితంతువును చేశాడు.

అయినప్పటికీ అగ్నిహోత్రావధాన్లు చిన్న వయసులో వితంతువైన బుచ్చమ్మను గూర్చి బాధపడక, తన రెండవ కూతురు సుబ్బమ్మను కూడా డబ్బుకు ఆశపడి రామచంద్రపురం అగ్రహారానికి చెందిన లుబ్ధావధాన్లు అనే ముసలి బ్రాహ్మణుడికి 1800 రూపాయలకు నిశ్చయం చేస్తాడు. ఆడపిల్ల జీవితాన్ని తన భర్త నాశనం



8th Std _Telugu_Reader-Full Book.indd 127 03-06-2019 13:50:34






చేస్తున్నాడని భావించి సుబ్బమ్మకు ఆ పెళ్ళి చేస్తే నేను చస్తాను. అంటుంది వెంకమ్మ. అయినా అగ్నిహోత్రావధాన్లు ససేమిరా ఒప్పుకోడు.

అగ్నిహోత్రావధాన్ల కుమారుడికి ట్యూషన్ చెప్తానంటూ అప్పులు చేస్తూ, గొప్పలు చెప్పుకుంటూన్న గిరీశం అనే మోసగాడు ఆ ఇంట్లో ప్రవేశిస్తాడు. విధవగా ఇంట్లో ఉన్న బుచ్చెమ్మ అందానికి ముగ్ధుడైన గిరీశం ఆమెను మోసగించి వివాహమాడదామని ప్రయత్నిస్తాడు. మరోవైపు గతంలో గిరీశం పోషణలో ఉండే మానవత్వం కలిగిన మనిషి మధురవాణి. మధురవాణి మరియు వెంకమ్మ అన్నయైన కరటకశాస్త్రి కలిసి లుబ్ధావధాన్లను మోసం చేసి పెళ్ళికి ఒప్పించి డబ్బు తీసుకుందామని ప్రయత్నిస్తున్న రామప్పంతులు వద్దకు చేరారు. కుమార్తెకు ఆ పెళ్ళి చేస్తే చనిపోతానని అగ్నిహోత్రావధాన్ల భార్య బెదిరించగా, ఆమె అన్నగారు కరటకశాస్త్రి ఆ పెళ్ళి తప్పించేందుకు ప్రయత్నిస్తాడు. తన శిష్యుడికి ఆడవేషం వేసి రామప్పంతులుకు గుంటూరుశాస్త్రులుగా పరిచయం చేసుకొని అగ్నిహోత్రావధాన్ల కుమార్తెతో లుబ్ధావధాన్లకు పెళ్ళి తప్పించి ఆడవేషం వేసిన తన శిష్యుని ఇచ్చి పెళ్ళి చేసి కన్యాశుల్కం తీసుకొని వెళ్ళి పోతాడు. ఈలోగా పెళ్ళికి తరలివచ్చిన అగ్నిహోత్రావధాన్ల బంధుకోటిలోంచి బుచ్చెమ్మను తీసుకొని గిరీశం లేచిపోతాడు. అగ్నిహోత్రావధాన్లు ఈ పరిణామాలకు ఆగ్రహం చెంది రామప్పంతులుతో కలిసి లుబ్ధావధాన్లుపై దావా తెస్తాడు. ఈ కేసులో లుబ్ధావధాన్ల పక్షాన్ని ధర్మాత్ముడుగా, సంఘసంస్కర్తగా పేరొందిన లాయరు సౌజన్యారావు పంతులు వకాల్తాపుచ్చుకుంటాడు. చివరికి నిజం తేలడంతో పాటుగా, మధురవాణి సౌజన్యరావు పంతులుకి గిరీశం నిజ స్వరూపం తెలియడంతో బుచ్చెమ్మను శరణాలయానికి పంపడంతో నాటకం ముగుస్తుంది.

**ముగింపు:**

గురజాడ వారు కథ నడిపిన తీరు, సన్నివేశాల కూర్పు అనన్య సామాన్యమైనది. కన్యాశుల్కం సమస్య విశ్వరూపాన్ని రచయిత చిత్రించిన తీరు అపూర్వమైనది. సమస్య తీవ్రత ప్రేక్షకుడి గుండెను పట్టుకొంటుంది. లుబ్ధావధాన్ల వంటి ముసలి పెళ్ళి కొడుకులకే కాదు వెంకటేశం వంటి కుర్రవాళ్ళుకూడా డబ్బు పడేస్తే గాని



8th Std _Telugu_Reader-Full Book.indd 128 03-06-2019 13:50:34

పెళ్ళి జరగని పరిస్థితి ఉండేది. కన్యాశుల్కం నాటకం కేవలం కన్యాశుల్కానికి మాత్రమే సంబంధించింది కాదు. అనేక సాంఘిక రుగ్మతలను వస్తువులుగా చేసుకొని దాన్ని కొనసాగించాడు. గిరీశంలాంటి మోసగాళ్ళ సమస్య, అగ్నిహోత్రావదాన్లు వంటి ఛాందసుల సమస్య, ఇంగ్లీషు భాషా సమస్య మొదలైన అనేక సాంఘికాంశాలను ఈ నాటకంలో చర్చించాడు.

"సామాజిక వాస్తవికతను కన్యాశుల్కం ప్రతిబింబించినంత సంపూర్ణంగా మన దేశంలోని మరే ఇతర నాటకం ప్రతిబింబించలేదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు" అన్న శ్రీశ్రీ మాటలు అక్షర సత్యం.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. గురజాడ పేరు చెప్పగానే మనకు గుర్తుకు వచ్చేది ఏది?

2. కన్యాశుల్కం అనగానేమి?

3. గిరీశం ఎటువంటివాడు?

4. కన్యాశుల్కం నాటకంలోని కథను మీ సొంతమాటల్లో రాయండి.



8th Std _Telugu_Reader-Full Book.indd 129 03-06-2019 13:50:34

వ్యాకరణం

విభాగం 8

# 8.4. సంస్కృత సంధులు – 2

## 3. వృద్ధి సంధి:

సూ॥ : అకారమునకు ఏ,ఐలు పరమగునపుడు 'ఐ' కారం, ఓ,ఔలు పరమగునపుడు 'ఔ' కారం ఆదేశమగును.

వివరణ : 'అ'కారానికి ఏ,ఐలు పరమైతే 'ఐ'కారం, ఓ,ఔలు పరమైతే 'ఔ'కారం, ఆదేశంగా వస్తాయి. ఐ,ఔ లకు వృద్ధులని పేరు. వృద్ధులు ఆదేశంగా రావడం వలన దీనిని "వృద్ధిసంధి" అంటారు.

అ,ఆ+ఏ=ఐ అ,ఆ+ఓ=ఔ

అ,ఆ+ఐ=ఐ అ,ఆ+ఔ=ఔ

ఉదా॥

1. భువన+ఏక

= భువన+(అ+ఏ → ఐ)క

= భువన్+(అ+ఐ)క

= భువనైక

2. పరమ+ఔషధం

= పరమ్+(అ+ఔ → ఔ)షధం

= పరమ్+(అ+ఔ)షధం

= పరమౌషధం

## 4. యణాదేశసంధి:

సూ॥ : ఇ,ఉ,ఋ లకు అసవర్ణంబులైన అచ్చులు పరంబగునపుడు య,వ,ర లు ఆదేశమగును..

వివరణ: ఇ,ఈ + అసవర్ణాచ్చులు = య ( ్య )

ఉ,ఊ + అసవర్ణాచ్చులు = వ ( ్వ )

ఋ,ౠ + అసవర్ణాచ్చులు = ర ( ్ర )



8th Std _Telugu_Reader-Full Book.indd 130 03-06-2019 13:50:34

ఇ,ఈ లకు అసవర్ణాలైన అచ్చులు పరమైతే 'య'కారం, ఉ,ఊ లకు అసవర్ణాలైన అచ్చులు పరమైతే 'వ'కారం, ఋ,ౠ లకు అసవర్ణాలైన అచ్చులు పరమైతే 'ర'కారం ఆదేశంగా వస్తాయి. "య,వ,ర"లను "యణ్ణులని" అంటారు. యణ్ణులు ఆదేశంగా రావడం వలన దీనిని యణాదేశసంధి అని అంటారు.

1. ప్రతి+అక్షం

= ప్రత్+(ఇ+అ → య)క్షం

= ప్రత్యక్షం

2. అణు+అస్త్రం

= అణ్+(ఉ+అ → వ)స్త్రం

= అణ్వాస్త్రం

3. పితృ+అంశ

= పిత్+(ఋ+అ → ర)ంశ

= పిత్రంశ



8th Std _Telugu_Reader-Full Book.indd 131 03-06-2019 13:50:34

పద్యభాగం

# విభాగం 9

# 9.1. బుద్ధ దేవుని పునరాహ్వానం

కరుణశ్రీ

## అభ్యసన లక్ష్యాలు

1. బుద్ధుని శాంతి, అహింసా సందేశాలను తెలుసుకోవడం.
2. ఆదర్శ సమాజం ఆవశ్యకతను తెలుసుకోవడం.

### కవి పరిచయం:

**కవి :** జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ)

**కాలం :** 20వ శతాబ్దం

**బిరుదు :** కవితా కళానిధి, కవికులాలంకార, అభినవ పోతన

**ఇతర రచనలు :** పద్య, గద్య ఖండకావ్యాలు, కరుణశ్రీ, విజయశ్రీ, కుంతీకుమారి, శతకాలు, పుష్పవిలాపం మొదలగునవి.

**శైలి :** ప్రాచీన కవితా రీతుల్లో ఆధునిక కవిత్వాన్ని సరళంగా రాయడంలో ప్రసిద్ధులు.




## పాఠ్యభాగ నేపథ్యం

ప్రస్తుత పాఠ్యభాగం “ఉదయశ్రీ” అను ఖండ కావ్యం నుండి గ్రహించబడింది. అలజడులు, ఆందోళనలతో తల్లడిల్లుతున్న ప్రస్తుత దేశ పరిస్థితిని తెలియజేస్తూ ఈ దుస్థితిని తొలగించి దేశాన్ని రక్షించడానికి శాంతికాముకుడైన బుద్ధుని ఆహ్వానించడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశ్యం.



8th Std _Telugu_Reader-Full Book.indd 132 03-06-2019 13:50:34



1.* దయసేయంగదవయ్య శాక్యముని చంద్రా! నీ పదస్పర్శచే
ఉ॥ గయి సేయంగ దవయ్య భారత మహీ ఖండంబు, దీవ్యత్కృపా
మయ మందారమరంద బిందులహరీ మందస్మితా లోకముల్
దయ సేయంగదవయ్య మానవమనస్తాపంబు చల్లారగన్.

2. స్వార్థ జ్వాలల దేశ భద్రతలు స్వాహాయయ్యెబీ విద్రోహముల్
మ॥ వర్ధిల్లెన్; కుటిల ప్రచారములు దుర్వారంబు లయ్యెన్; మన
స్పర్ధాసంకులమైన యీా జగతికిన్ శాంతిం బ్రసాదింప సి
ద్ధార్థస్వామి ! మరొక్కమారు దిగి రావయ్యా పురోగామివై!

3. హింసా శక్తులు రక్తదాహమున దండెత్తెన్ దరిద్రప్రజా
మ॥ సంసారమ్ములపై, పురోగమనముల్ స్తంభించె, స్వాతంత్ర్యమే
ధ్వంసంబయ్యె, కిరాత శాత శరవిద్ధంబైన యిద్ధారుణీ
హంసన్ గాయము మాన్పి కావవలెనయ్యా! రమ్మువేగమ్మునన్!

4.* ఆటంబాంబుల బీటవారినది బ్రహ్మాండంబు; సద్భావమే
మ॥ మోటైపోయెను; పంచశీలపథకమ్ముల్ దుమ్మువట్టెన్, దురా
శాటోపంబులు హద్దు మీరినవి, పోరాటమ్మె ఆరాటమై
లూటీచేసిరి మానవత్వమును ఆలోకింపు లోక ప్రభూ!



8th Std _Telugu_Reader-Full Book.indd 133 03-06-2019 13:50:34

5. హాలోన్మత్తులు దేవదత్తులు, జిఘాంసాలోలులౌ అంగుళీ
మ॥ మాలులీ రేగిరి; లోభమోహ మదకామ క్రోధ మాత్సర్యదు
ర్వ్యాళక్ష్వేళ కరాళ హాలహల కీలా భీలమై అల్లక
ల్లోలమ్మయ్యె జగమ్ము సర్వము; దయాళూ! రమ్ము రక్షింపగన్.

6. ఘీంకారం బొనరించుచుం బయికి దూకెన్ చీని చీనాంబరా
మ॥ లంకారమ్ముల కొమ్ముటేన్గు; తడవేలా శాక్యసింహా! యికన్
జంకుం గొంకును లేని నీ మధుర హస్తస్పర్శతో తన్మనో
హంకారం బెడలించి పాదముల సాష్టాంగం పడంజేయవే!

7. యుద్ధజ్వాలలు మూగె; భీతిలి జగమ్ముయ్యాల లూగెన్; రుషా
మ॥ క్రుద్ధ వ్యాఘ్రము "గాం(డ్రు గాం(డ్రు" మనుచున్ గ్రొన్నెత్తురుల్ త్రాగె; జా
త్యౌద్ధత్యములు రేగె, దుండగుల యత్యాచారముల్ సాగె, నో
సిద్ధార్థా! ప్రళయాగ్నులార్పవె! ప్రజాశ్రేయమ్ము చేకూర్పవే?

### ఆలోచించండి- చెప్పండి?

1. శాంతిని బోధించే "బౌద్ధమతాన్ని" ఎన్ని దేశాల్లో అవలంభిస్తున్నారో చెప్పండి?

భావాలు

1. ఓ శాక్యముని చంద్రా! రమ్ము! నీ పాదస్పర్శచే భరత ఖండాన్ని పావనం చేయి. దయామయమైన, మందార మకరంద బిందు తరంగాలనే చిరునవ్వులతో కూడిన నీ చూపులను మానవుల మనస్తాపాలను తొలగించడానికి ప్రసరించవయ్యా!

2. ఓ సిద్ధార్థస్వామీ! స్వార్థ జ్వాలల్లో దేశక్షేమాలు మంట కలిశాయి. సంఘంలో విద్రోహ శక్తులు పెచ్చు పెరిగాయి. కుటిల ప్రచారాలు అనివార్యమయ్యాయి. మనస్పర్థలతో నాశనమవుతున్న ఈ ప్రపంచానికి శాంతిని ప్రసాదించడానికి, దిశానిర్దేశం చేయడానికి మార్గదర్శివై మరొకసారి తిరిగి ఈ భూమిపైకి దిగిరావయ్యా!

3. ఓ బుద్ధదేవా! సంఘ విద్రోహశక్తులు రక్తదాహంతో పేద ప్రజలపై దండయాత్రలు చేస్తున్నాయి. దేశాభివృద్ధి కుంటుపడింది. మనకు లభించిన స్వాతంత్ర్యం ధ్వంసమైంది. కిరాతకుల పదునైన బాణాలచే బాధింపబడిన ఈ భూమి అనే హంస గాయాన్ని పోగొట్టి కాపాడడానికి త్వరగా రమ్ము.

4. ఓ లోకపాలకుడా! అణుబాంబుల దాడులతో భూమండలం బీటలు వారింది. (మంచి భావాలు అంతరించి మూర్ఖత్వం ప్రబలింది.) పంచశీల సిద్ధాంతాలు దుమ్ముపడుతున్నాయి. దురాశ, గర్వం హద్దులు మీరాయి. నిత్య పోరాటాలతో మానవత్వాన్ని కొల్లగొడుతున్నారు చూడవయ్యా!

5. ఓ దయాళుడా! మద్యానికి బానిసలైనవారు, పొగత్రాగేవారు, హంతకులు ఎక్కువయ్యారు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలచే దుర్వ్యసనాలతో ఈ ప్రపంచం భయంకరమైన సింహగర్జనలా, విషమనే అగ్నిజ్వాలల్లా అల్లకల్లోలంగా ఉంది. కాబట్టి వచ్చి మమ్మల్ని రక్షించు.



8th Std _Telugu_Reader-Full Book.indd 134 03-06-2019 13:50:34

6. శాక్యవంశానికి సింహం వంటివాడా! పట్టుబట్టలు, నగలతో అలంకరించబడిన మద మెక్కిన ఏనుగు ఒకటి ఘీంకారం చేస్తూ పైకి దూకింది. ఇక ఆలస్యం చేయక, జంకు, గొంకు లేని సున్నితమైన నీ చేతి స్పర్శతో దాని అహంకారాన్ని తొలగించి నీ పాదాలపై సాష్టాంగంగా పడేటట్లు చేసుకో!

7. ఓ సిద్ధార్థా! యుద్ధ జ్వాలలు అలుముకుంటున్నాయి. భయంతో ఈ లోకం వణికిపోతుంది. కోపించిన పులి గాండ్రిస్తూ కొత్త రక్తాన్ని తాగింది. జాతి కలహాలు చెలరేగుతున్నాయి. దుర్మార్గుల కృత్యాలు ఎక్కువయ్యాయి. భయంకరమైన ప్రళయ జ్వాలలను ఆర్పి ప్రజలకు శుభాన్ని కలిగించు.



## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. జగతి = ప్రపంచం
2. ధరణి = భూమి
3. మాత్సర్యం = పగ
4. వ్యాఘ్రం = పులి
5. స్పర్థ = పోటీ
6. కీల = అగ్నిజ్వాల
7. క్రుధ = కోపం
8. కరాళ = భయంకరం
9. కిరాతుడు = బోయవాడు
10. శాత = పదునైన
11. శరం = బాణం
12. ఈ ధారుణీహంసన్ = ఈ భూమండలమనే హంస
13. జిఘాంస = చంపనిచ్ఛ
14. క్ష్వేళ = సింహగర్జన
15. ఘీంకారం = ఏనుగు అరుపు

### II. పర్యాయపదాలు:-

1. ఏనుగు - దన్తి, ఇభం, హస్తి
2. హంస - మరాళం, చక్రాంగం, తెల్లగుఙ్ఱం
3. హింస - ద్రోహం, క్షితం
4. ప్రళయాగ్ని - కాలాగ్ని, లయశిఖి, సంవర్తకం
5. మదం - అంగజం, ఉక్కు, క్రొవ్వు



8th Std _Telugu_Reader-Full Book.indd 135 03-06-2019 13:50:34

## III. ప్రకృతి – వికృతి

1. చంద్రుడు – చందురుడు
2. ఖండం – కండం
3. శక్తి – సత్తు
4. హంస – అంచ
5. అగ్ని – అగ్గి
6. స్వామి – సామి
7. ప్రజ – పజ

## IV విడదీసి రాయండి

1. దుర్వారంబులయ్యెన్ =
2. ఇద్ధారుణి =
3. ప్రళయాగ్నులు =
4. హాలోన్మత్తులు =

## V సొంత వాక్యాలు రాయండి

1. స్వార్థం
2. మానవత్వం
3. స్వాతంత్ర్యం

## VI. ప్రశ్నలు

1. బుద్ధదేవున్ని ఈ లోకానికి తిరిగి రమ్మని కవి ఎందుకు ఆహ్వానించాడు?
2. మనకు లభించిన స్వాతంత్ర్యం ఏమైందని కవి చింతించాడు?
3. "పంచశీల సిద్ధాంతాలు" గురించి కవి ఏమి చెప్పాడు?
4. ప్రస్తుత ప్రపంచం ఎలా ఉందని కవి బుద్ధునికి వివరించాడు?

## VII. విద్యార్థులకు సూచన


1. మనిషి వివేకంతో ప్రవర్తించి, కుటుంబాన్ని ఏ విధంగా పోషించాలో విద్యార్థులు తెలుసుకోవాలి.

## VIII. ఉపాధ్యాయులకు సూచన

1. బుద్ధుని హితబోధనలు మరికొన్నింటిని విద్యార్థులకు తెలియజేయాలి.

## ప్రణాళికా పని

## IX. కింది ఖాళీ గడులలో బుద్ధుని వివరాలను పూరించండి






8th Std _Telugu_Reader-Full Book.indd 137
03-06-2019 13:50:34

గద్యభాగం

# విభాగం 9

# 9.2. శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మ

## అభ్యసన లక్ష్యాలు

1. మహిళా సంఘసంస్కర్తలను గురించి తెలుసుకోవడం.
2. స్త్రీల అభివృద్ధికి పాటుపడిన మహిళల గురించి తెలుసుకోవడం.



స్వాతంత్ర్యం కోసం పోరాటం అంటే కేవలం బ్రిటీషు వారితో యుద్ధం చేయడం కాదు. ప్రజలలో విద్య, ధర్మం, నీతి, సంఘం పట్ల చైతన్యం కలిగించటం. ఇదే ఆలోచనలతో ఆంధ్రరాష్ట్రంలో స్వాతంత్రోద్యమం, సంఘసంస్కరణ, స్త్రీ విద్యావ్యాప్తి అనేవి కూడా సమాంతరంగా సాగాయి. దీనివల్ల మన రాష్ట్రంలో ఎందరో స్త్రీలువిద్య, రాజకీయ, సామాజిక రంగాల్లో తమ ప్రతిభను చాటారు. స్త్రీలలో స్వేచ్ఛాకాంక్ష, తమ స్థితిని బాగుచేసుకోవాలనే తపనలు పెరిగాయి. ఈ భావాల వైపుగా స్త్రీలను చైతన్య పరిచిన మహిళారత్నం శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మ.

ఉన్నవ లక్ష్మీబాయమ్మ గుంటూరు జిల్లా కొండవీటి కొండల దగ్గర అమీనాబాద్ అనే చిన్న గ్రామంలో 1882 వ సంవత్సరంలో జన్మించింది. గుంటూరులోని పల్నాటి సీమ కొండవీటి రాజులేలిన భూమి. ఆమె తల్లిదండ్రులు రామలక్ష్మమ్మ, నడింపల్లి సీతారామయ్యలు. ఆమె విద్యాభ్యాసం గుంటూరు జిల్లాలో సాగింది. ఉన్నత భావాలు విశిష్ట వ్యక్తిత్వం కలిగిన శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారితో చిన్నతనంలోనే వివాహం జరిగింది. వీరిరువురు ఉన్నవ దంపతులుగా ప్రసిద్ధి చెందారు. క్రమంగా వీరు జాతీయోద్యమం వైపు ఆకర్షితులయ్యారు.

గుంటూరులో ఉన్నవ సతీమణి ఆధ్వర్యంలో వందలకొలది స్త్రీలు స్పందించిన తీరు చూస్తే వారి కోమల హస్తాలతో స్వరాజ్య రథం నడిపించగలరని, ప్రజాశక్తి అనర్గళంగా ప్రవహించగలదనే భావం కలిగింది. ఈ సంఘటనతో లక్ష్మీబాయమ్మలోని నాయకత్వ లక్షణాలు మరింతగా స్పష్టమయ్యాయి. విదేశీ వస్త్ర బహిష్కరణ, ఖాదీ ఉద్యమం మొదలైన సహాయనిరాకరణ ఉద్యమాలు అన్నింటిలోను లక్ష్మీబాయమ్మ ముందుండేది. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా హరిజనులను ఆదరించి వారికి ఎంతో సేవ చేసింది. మద్యపాన నిషేధానికి ఆమె ఆనాడే నడుం కట్టింది. అంటరానితనాన్ని తొలగించడానికి కృషి చేసింది. మానవులంతా ఒక్కటే! అందరిదీ ఒకే మతం, అదే మానవతామతం అంటూ ఎంతో ఉద్వేగంగా ప్రబోధించింది. ఇలా ఆమె సంస్కరణల కోసం శ్రమిస్తూ స్వాతంత్రోద్యమం కోసం కృషి చేసింది.



8th Std _Telugu_Reader-Full Book.indd 138 03-06-2019 13:50:34




1923లో కాకినాడలో కాంగ్రెస్ మహాసభలు జరిగాయి. ఆ సభకు విశేషంగా స్త్రీలు వచ్చారు. ఆ అశేష ప్రజానీకాన్ని ఆకర్షించేలా లక్ష్మీబాయమ్మ ఉపన్యసించింది. ఆమె స్ఫూర్తితో ఎందరో జాతీయోద్యమం వైపు వచ్చారు. కోనేటి గట్టు వద్ద వందలమందితో సత్యాగ్రహాలను చేయాలని ఉన్నవ లక్ష్మీబాయమ్మ, కొండా వెంకటప్పయ్య కంకణాలు కట్టారు. ఈ ఉప్పు సత్యాగ్రహంలో లక్ష్మీబాయమ్మ నాయకురాలిగా ఉండి, దేవరంపాడు శిబిరానికి ప్రాతినిధ్యం వహించింది. వందల మంది సత్యాగ్రహాలు ఈ శిబిరానికి వచ్చేవారు. వారిని పోలీసులు అరెస్టు చేసేవారు. అయినా స్త్రీలు భయపడకుండా, ధైర్యంగా వారినెదుర్కొన్నారు. లక్ష్మీబాయమ్మ నాయకత్వంలోని స్త్రీలు జంకలేదు. సత్యాగ్రహం మానలేదు. లక్ష్మీబాయమ్మ సహాయ నిరాకరణోద్యమ బాధ్యతను తన భుజాలపై తీసుకొని ఇల్లు వాకిలి వదిలి పల్లెపల్లెకు తిరిగింది. మహిళా వాలంటీర్లను తయారుచేసింది.

ఉన్నవ లక్ష్మీబాయమ్మ గారు జైలు నుండి విడుదలయ్యాక స్త్రీ విద్యావ్యాప్తికి, వితంతు సంరక్షణకు ఒక పాఠశాల స్థాపించాలని ఆలోచించారు. వీరి ఆలోచనల నుండి రూపుదిద్దుకొన్నదే గుంటూరులోని బ్రాడీపేటలో 1922 సం॥లో స్థాపించబడిన "శారదా నికేతన్" గురుకుల పాఠశాల. ఈ శారదానికేతన్ ఎందరో బాల వితంతువులకు ఆశ్రయం ఇచ్చింది. వారందరికీ తెలుగు, హిందీ, ఇంగ్లీషు, సంస్కృతం నేర్పేవారు. వీటితో పాటు సంగీతం, చిత్రలేఖనం, కుట్లు, అల్లికలు, జరీనగిషీ పనులు,నూలువడకడం, నేతపని, నవారువేయడం, బుట్టల అల్లిక మొదలైన పనులు నేటికి నేర్పుతున్నారు. ప్రభుత్వ సహాయం లేకున్నా ప్రజల ఆదరణ వల్ల శారదానికేతన్ వేగంగా అభివృద్ధి చెందింది. ఇక్కడ స్త్రీల ప్రవర్తన, పనితనం అన్నింటినీ లక్ష్మీబాయమ్మ స్వయంగా చూసుకొనేది.

బాలికలకు శిక్షణ పూర్తికాగానే ప్రభుత్వ పరీక్షలకు పంపేవారు. స్త్రీలు ఎవరిమీద ఆధారపడకుండా స్వతంత్రంగా బ్రతికేలా చేయాలనేది లక్ష్మీబాయమ్మ ఆశయం. లక్ష్మీబాయమ్మ గొప్ప ఉపన్యాసకురాలు. ఏ విషయాన్నైనా ఆకట్టుకొనేలా చెప్పడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య. ఆమె నైపుణ్యానికి విశాఖపట్నం మెడికల్



8th Std _Telugu_Reader-Full Book.indd 139 03-06-2019 13:50:35

కాలేజీలో చేసిన ఉపన్యాసమొక ఉదాహరణ. అక్కడ ఆమె మాటలు ఏమంత్రం వేశాయోగాని, మర్నాడు ఆ మెడికల్ కాలేజీ విద్యార్థులందరూ గాంధీ టోపీలు ధరించి కాలేజీకి వచ్చారట.



సమాజంలోని దురాచారాల నిర్మూలనకు ఉన్నవ లక్ష్మీబాయమ్మ ఎంతో కృషి చేశారు. బాల్యవివాహాలు, వరకట్నం, మద్యపానం, జంతుబలి మొదలైన వాటిని తొలగించడానికి ప్రయత్నించారు. మూగ జీవులంటే ఆమెకెంతో ప్రేమ, జాలి. జంతుబలులు వద్దని ఆమె ఉద్యమించింది. గాంధీగారి స్ఫూర్తితో ఖద్దరు వస్త్రాలే ధరించేవారు. విదేశీ వస్తువులను బహిష్కరించారు. జాతీయోద్యమంలో పాల్గొనే సమయంలో బంగారు నగలు ధరించనని ప్రమాణం చేశారు.

విజయవాడలో సభ జరుగుతున్న సందర్భంలో ఒక ప్రసిద్ధ కవి మాట్లాడుతూ కవులను, పండితులను, శిల్పులను కొనియాడారు. దాన్ని విన్న లక్ష్మీబాయమ్మ ఆ సభలో కోపంతో ఊగిపోయింది. "ఏమి అన్యాయమయ్యా ఏది! ఒక్క స్త్రీ పేరైనా చెప్పలేదేం? తెలుగులో స్త్రీలలో పండితులు, కవులు, చిత్రకారిణులు లేరా? ఆంధ్రనారీలోకం అంత గొడ్డుపోలేదు. స్త్రీలలో ఒక్కరి పేరైనా చెప్పేవు కాదేం! ఆంధ్రజనాభాలో చెరిసగంగా ఉన్న స్త్రీలను గురించి ఒక్క ముక్కైనా చెప్పని ఈ సభ సమగ్రం కాదు" అని అధ్యక్షున్ని మందలించింది. స్త్రీలను చిన్నచూపు చూసిన ఈ సభలో ఉండడం మర్యాద కాదని ఆమె సభ నుండి బయటకు వచ్చేసింది. ఇదీ లక్ష్మీబాయమ్మ ధైర్యం, ఆత్మాభిమానం, వ్యక్తిత్వం. "గుంటూరు ఝాన్సీ"గా కీర్తి పొందిన లక్ష్మీబాయమ్మ జీవితంలో ఇలాంటి ఎన్నో స్ఫూర్తిదాయక సంఘటనలున్నాయి. కొన్ని రోజులు అనారోగ్యంతో బాధపడుతూ లక్ష్మీబాయమ్మ 1952 ఫిబ్రవరి 28న మరణించారు. ఆదర్శ మహిళయైన ఆమె మార్గంలో నడిచిన ఉన్నతులైన మహిళలెందరో ఉన్నారు. అందుకే ఆమె మహిళల్లో మణిపూస వంటిది.



## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. గ్రామం = పల్లె
2. జన్మించుట = పుట్టుట
3. వివాహం = పెండ్లి
4. సతీమణి = భార్య
5. స్ఫూర్తి = చైతన్యం
6. బహిష్కరణ = తిరస్కరణ



8th Std _Telugu_Reader-Full Book.indd 140 03-06-2019 13:50:35

7. నిషేధం = ఎత్తివేయడం
8. ఉద్వేగం = ఆవేశం
9. నైపుణ్యం = పనితనం
10. నేతపని = చేతితో అల్లుట
11. దురాచారం = చెడు ఆచారం
12. మందలించు = దండించు

## II. ప్రకృతి – వికృతి

1. రాజు – ఱేడు
2. స్త్రీ – ఇంతి
3. లక్ష్మి – లచ్చి
4. సత్యం – సత్తెం

## III. కలిపి రాయండి

1. విద్య + అభ్యాసం =
2. జాతీయ + ఉద్యమం =
3. స్వాతంత్ర్య + ఉద్యమం =

## IV. ఖాళీలు రాయండి

1. స్త్రీలను చైతన్యపరచిన మహిళారత్నం ----------
2. మెడికల్ కాలేజి విద్యార్థులందరు -----------
3. సమాజంలో -------- నిర్మూలనకు లక్ష్మీబాయమ్మ ఎంతో కృషి చేశారు.
4. గుంటూరు --------- గా ఉన్నవ లక్ష్మీబాయమ్మ కీర్తి పొందారు.

## V. ప్రశ్నలు

1. లక్ష్మీబాయమ్మ బాల్యం, విద్యాభ్యాసం గురించి రాయండి.
2. లక్ష్మీబాయమ్మ ఆశయం ఏమిటి?
3. శారదానికేతన్ గురుకుల పాఠశాలలో ఏఏ భాషలు ఉండేవి?
4. లక్ష్మీబాయమ్మ నడిపిన ఉద్యమాలు ఏవి?
5. లక్ష్మీబాయమ్మ విశిష్ట వ్యక్తిత్వం ఏమిటి?

## VI. విద్యార్థులకు సూచన

1. ఆదర్శ మహిళలు మరికొందరిని గురించి తెలుసుకోండి.


## VII. ఉపాధ్యాయులకు సూచన

1. ఉన్నవ లక్ష్మీబాయమ్మ జీవితంలోని మరి కొన్ని సంఘటనల్ని పరిచయం చేయండి.

## ప్రణాళికా పని

### పదాల గోపురం

1. నీకు తెలిసిన ఏకాక్షర పదం
2. శబ్దం అనే అర్థం ఇచ్చే పదం
3. గోడకు తెల్లగా పూసేది
4. తరగతి గోడలపై వ్రేలాడదీయబడేది
5. వారాల్లో మొదటిది
6. మూడు నదుల కలయిక
7. నీవు చదువుతున్న తరగతి



(దేశ పటం, సున్నం, స్త్రీ, ధ్వని, ఆదివారం, ఆరవ తరగతి, త్రివేణి సంగమం)




8th Std _Telugu_Reader-Full Book.indd 142 03-06-2019 13:50:35

ఉపవాచకం

విభాగం 9

# 9.3. నాయనమ్మ



కాలాలు మారినా ఏళ్ళు గడిచినా భారతదేశంలో ఇప్పటికీ కుటుంబ వ్యవస్థ నిలిచి ఉన్నది. "అందరి సుఖమే నా సుఖం. వారి కోసమే నా జీవితం" అనే భావన భారతీయ కుటుంబానికి ప్రాతిపదిక. అమ్మానాన్నలు, అక్కాచెల్లెళ్ళు, అన్నాతమ్ముళ్ళు, తాతయ్యానాయనమ్మలు, అత్తమామలు .... మొదలైన వారందరూ కలిస్తేనే కుటుంబం. కుటుంబం సంతోషాల వాకిలి, ఆనందాల లోగిలి.

వృద్ధుల పట్ల సానుకూల వైఖరి పెంపొందించుకోవాలి. వారికి ఆత్మీయంగా సేవలు చేసి దీవెనలు పొందాలి. పిల్లలు పరస్పరం అభిమానాన్ని ఆప్యాయతను పంచుకుంటూ పెద్దల పట్ల సేవాభావంతో ఉండాలి. పిల్లలు పెద్దలకు ఎటువంటి అపకారం, శారీరక, మానసిక క్షోభ కలిగించకుండా వారి పట్ల గౌరవభావంతో మెలగాలని తెలియజెప్పడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.



8th Std _Telugu_Reader-Full Book.indd 143 03-06-2019 13:50:35



రవి వాళ్ళ ఇంట్లో అమ్మ, నాన్న, తమ్ముడు, చెల్లి మరియు ఒక ముసలి అవ్వ ఉంటారు. రవి నాయనమ్మ ముసలి అవ్వ. ఆమెకు కండ్లు సరిగ్గా కనిపించవు. మోకాళ్ళు కూడా అరిగిపోవడంతో నడవడం కూడా కష్టమైంది.

నాయనమ్మను చూడటానికి వచ్చిన వాళ్ళందరూ ఏం అవ్వా! బాగున్నావా? అని అడిగితే "ఏం బాగుండడం నాయనా! ఎవరికీ పనికిరాని బతుకు" అని అనేది. "ఏం కాదులే అవ్వా!" అన్నింటికీ ఆ దేవుడున్నాడు" అని వచ్చినవాళ్ళు అంటుంటే అవ్వ ముఖం వెలిగిపోయేది. వాళ్లంతా తలవంచి దండం పెడుతుంటే "చల్లగా ఉండు నాయనా! అని దీవించేది.

అవ్వ పడుకునే మంచం మీద పరుపు, మెత్త, దుప్పటి ఇంకా కొన్ని బట్టలు ఉంటాయి. పక్కన బల్ల మీద లక్ష్మీనరసింహస్వామి పటం, దాని ముందర జపమాల ఉంటుంది. రోజూ మాలను చేతితో పట్టుకుని జపం చేయడం అలవాటు.

అవ్వకు మంచానికి రెండు వైపులా ఏమేం వస్తువులు ఉంటాయో తెలుసు. ఎంత రాత్రి నిద్ర లేచినా చీకట్లోనే ఆ వస్తువులను చేత్తోటి అందుకుంటుంది.

అవ్వ మంచానికి ఒక వైపు నీళ్ళబిందె, చెంబు ఉంటాయి. దప్పిక అయితే చెంబుతో నీళ్ళు ముంచుకుని తాగుతుంది. మంచానికి ఇంకోవైపు చెప్పులు ఉంటాయి. మంచం దిగితే చూడకుండానే కాళ్ళను చెప్పుల్లో పెట్టి తొడుక్కుంటుంది.

అవ్వ అంటే ఇంట్లో అందరికీ ఇష్టం. ఆమెను బంగారంలా చూసుకుంటారు. రవి వాళ్ళ అమ్మ, నాన్న పొద్దున్నే నాయనమ్మకు స్నానం చేయించడానికి పట్టుకొని తీసుకువెళతారు. స్నానం చేయించాక మళ్ళీ మంచం మీద కూర్చో బెట్టినప్పుడు నాయనమ్మ ముఖం మీద నీళ్ళ చుక్కలు మెరుస్తూ ఎంతో అందంగా కనబడతాయి.

రవి వాళ్ళ అమ్మ నాయనమ్మ తలను దువ్వెనతో దువ్వుతూ నాయనమ్మ నొసటి మీద ముద్దు పెట్టుకుంటుంది. మంచం పక్కన బీరువాలో నాయనమ్మ మందులుంటాయి. ఏ మందులు ఎప్పుడు వేసుకోవాలో నాయనమ్మకు తెలుసు. రవి వాళ్ళ అమ్మగానీ, నాన్నగానీ మందులు వేయబోతే "నాకు తెలుసమ్మా నేనే వేసుకుంటాను" అంటుంది.

రవికి నాయనమ్మ అంటే ఎంతో ఇష్టం. నాయనమ్మకు ఏదైనా పని చేసి పెట్టడమన్నా, నాయనమ్మ చెప్పే కథలు వినడమన్నా, నాయనమ్మ దగ్గర హాయిగా నిద్రించడమన్నా ఇష్టం. రవికే కాదు అతని తమ్ముడికి, చెల్లెలికి కూడా నాయనమ్మ అంటే ఇష్టం. నాయనమ్మ కూడా పిల్లలు బడి నుంచి ఇంటికి ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తుంది.



8th Std _Telugu_Reader-Full Book.indd 144 03-06-2019 13:50:35

ఒక రోజు రవి వాళ్ళింటికి చెన్నై నుండి చుట్టాలు వచ్చారు. వాళ్ళ కొడుకు రాజు ఒకే ఈడు వాళ్ళు ఒకరితో ఒకరు కలిసి ఆడుకోవడమంటే వాళ్ళకు చాలా ఇష్టం. కలిసి ఎగురుతారు, దూకుతారు, ఆడుతారు, ప్రపంచం మొత్తం మర్చిపోతారు. రాజు వస్తున్నాడని రవి ఎగిరి గంతులు వేశాడు. రాజు అయితే ఎప్పుడు రవి దగ్గరకు వెళదామా, ఎప్పుడు రవితో కలసి ఆడుకుందామా అని ఆతృతతో ఉన్నాడు.

రాజు వాళ్ళ అమ్మానాన్న తమ్మునితో కలిసి ఇంటికి రాగానే రవికి ఎంతో సంబరమైంది. ఇద్దరూ కలిసి కొంచెంసేపు ఆడుకున్నారు. కాని కొంతసేపటికి రవి ఆటను ఆపేసి నాయనమ్మ దగ్గరకు వెళ్ళాడు. రవి తనతో ఆడుతున్న ఆటను ఆపి వాళ్ళ నాయనమ్మ కోసమని వెళ్ళడం రాజుకు నచ్చలేదు. రవి వస్తాడేమోనని రాజు చూశాడు. కాని రవి నాయనమ్మకు అవసరమైన సహాయం చేసుకుంటూ అక్కడే ఉన్నాడు.

ప్రతిరోజూ రవి నాయనమ్మ దగ్గరే ఎక్కువ సేపు ఉండడం, తనతో ఆడుకోవడానికి రాకపోవడం రాజుకు నచ్చలేదు. చాలా కోపం వచ్చింది. " రవీ! నీతో ఎన్నో ఆటలు ఆడుకోవాలని ఎంతో ఆశతో వచ్చాను. నాతో పాటే ఎందుకు ఉండవు?" అని అడిగాడు రాజు " నాయనమ్మకు పనులు చేసుకోవడం చేతకాదు అందుకని అక్కడే ఉండాలి. రేపు మొత్తం నీ తోటే ఉంటాలే" అన్నాడు రవి.

తెల్లవారి లేవగానే తయారయి, రాజును తన స్నేహితుల ఇంటికి తీసుకుని వెళ్ళాడు రవి. అందరూ కలసి బడిలో ఆట స్థలానికి వెళ్ళి దాగుడుమూతలు, కబడ్డి వంటి ఎన్నో ఆటలు ఆడుకున్నారు.ఆ రోజు ఎంతో సంతోషంగా ఉన్నాడు. కానీ రాత్రి ఇంటికి రాగానే నాయనమ్మ తోటే ఉన్నాడు రవి. రాజుకు ఇంకా బాధగా అనిపించిది.

తెల్లారేసరికి నాయనమ్మకు బాగా జ్వరం వచ్చింది. రవి బాధపడ్డాడు. జ్వరంతో నాయనమ్మ మూలుగుతుంటే రవికి ఏడుపు వచ్చింది. రాజు దగ్గరకు వచ్చి ఏడ్చాడు. ఇంకా రెండు రోజులు రవి నాయనమ్మ దగ్గరే ఉండి ఆమెకు సేవ చేశాడు. రవి మాత్రమే కాదు. వాళ్ళ ఇంట్లో అందరూ నాయనమ్మ తోటే ఉన్నారు. రెండు రోజుల్లో నాయనమ్మకు జ్వరం తగ్గింది. కానీ చాతగాకుండా ఉండడంతో నాయనమ్మ పనులకు సహాయం చేసుకుంటూ రవి ఆమె దగ్గరనే ఉండిపోయాడు.



ఎప్పుడు చూసినా రవి నాయనమ్మ దగ్గరే ఉండటంతో రాజుకు నాయనమ్మ మీద కోపం వచ్చింది. తనతో పాటు రవిని ఆడుకోనీయకుండా చేస్తున్నది నాయనమ్మనే అని ఆమె మీద ద్వేషం పెంచుకున్నాడు. రవి నాయనమ్మకు మందులిస్తూ సేవలు చేస్తూ ఉండేవాడు. రవి సేవలు చూస్తున్నకొద్దీ రాజుకు కోపం పెరిగి పోయింది. నాయనమ్మకు ఏదో ఒకటి చేయాలనుకున్నాడు.

ఒక రోజు పగటిపూట నాయనమ్మ నిద్రపోయింది. చుట్టు పక్కల ఎవరూ లేకుండా చూసి నాయనమ్మ మంచానికి రెండువైపులా



8th Std _Telugu_Reader-Full Book.indd 145 03-06-2019 13:50:36

ఉన్న వస్తువులను మార్చాడు. బిందె, చెంబు ఉన్న చోట చెప్పులను, చెప్పులు ఉన్న చోట బిందెను ఉంచాడు. తర్వాత ఏమి తెలియనట్లు దూరంగా కూర్చుని నాయనమ్మనే చూడసాగాడు.

ఈ విషయం తెలియని నాయనమ్మ నిద్రలేవగానే చెప్పులు ఉండే వైపు నుంచి కిందికి దిగింది. కాని అక్కడ చెప్పులకు బదులు బిందె ఉండడంతో దానిలో కాలు ఇరుక్కుని కింద పడింది. ఆమె బాధతో అరిచింది. ఆమె అరుపులు విని ఇంట్లో అందరూ పరిగెత్తుతూ వచ్చారు. అందరూ ఎంతో ఆందోళన పడుతూ నాయనమ్మను పైకి లేపి మంచం మీద పడుకోబెట్టారు.

వైద్యుడు వచ్చి పరీక్షలు చేసి కాలు విరిగిందని చెప్పాడు. ఎక్స్-రే తీయించాడు. నాయనమ్మ తొడ ఎముక విరిగిందని డాక్టరు చెప్పాడు. ఆపరేషన్ చెయ్యాలి కానీ ఇంత పెద్ద వయస్సులో ఆపరేషన్ చేస్తే ప్రాణానికి ప్రమాదం అని డాక్టరు చెప్పడంతో అందరూ బాధపడ్డారు.

అసలు చెప్పులు ఉండేచోట బిందెను ఎవరు పెట్టారో అర్థం కాలేదు. పని మనిషి మతిమరుపుతో అలా చేసిందేమోనని అనుకున్నారు.

నాయనమ్మ నెలరోజులు ఆసుపత్రిలోనే ఉన్నది. రవితో సహా అందరూ ప్రతి రోజూ ఆసుపత్రికి వెళ్ళేవారు. నాయనమ్మకు తొందరగా నయం కావాలని దేవునికి మొక్కారు. తన అమ్మా, నాన్నలతో సహా ఇంట్లో అందరూ నాయనమ్మ ఆరోగ్యం గురించి బాధపడుతుంటే రాజూ కూడా దిగులుపడ్డాడు.

'అయ్యో! నాయనమ్మకు ఈ కష్టం కలగడానికి కారణం నేనే కదా! ఏదైనా అనుకోనిది జరిగి నాయనమ్మ ప్రాణాలకు ప్రమాదం జరిగి ఉంటే అని ఆలోచించగానే అతనికి చాలా బాధగా అనిపించింది. ఇంకోసారి ఇలా మా అమ్మకు కూడా జరిగి మా అమ్మ కాలు విరిగి ఉంటే అనుకోగానే అతనికి చాలా ఏడుపు వచ్చేసింది. అందరితో కలిసి మునుపటిలాగా మాట్లలేకపోయాడు. ముభావంగా ఉండిపోయాడు. రాజు ఇలా ఎందుకు ఉంటున్నాడో ఎవరికీ అర్థం కాలేదు. రాజును మాములు మనిషిని చేయడానికి రవి ఎంతగానో ప్రయత్నించాడు. రవి ఎంత పిలిచినా అతనితో ఆడుకోవడానికి రాజు పోలేదు.

కొద్ది రోజులకు నాయనమ్మను ఇంటికి తీసుకువచ్చారు. నాయనమ్మ కాలికట్టుతో మంచం మీదనే ఉండిపోయింది. రాజుకు నాయనమ్మను చూస్తే దుఃఖం వచ్చేది. ఆమె దగ్గరకు పోయి ఆమెనే చూసుకుంటూ కూచునేవాడు. విచారంతో కూర్చోన్న రాజును నాయనమ్మ పిలిచి తన దగ్గరున్న పళ్ళు, దానిమ్మ గింజలను ఇచ్చి తినమని చెప్పేది. అలా చేస్తున్న ప్రతిసారీ రాజుకు ఏడుపువచ్చేది.

ఆ రోజు రాజు కూడా రవి లాగానే నాయనమ్మకు ప్రతిపనిలో సహాయం చేయసాగాడు. నాయనమ్మ అతడిని రవిని చూసినట్లుగానే ప్రేమగా చూడసాగింది. నాయనమ్మ తనను ప్రేమగా చూస్తున్న కొద్దీ రాజుకు తాను చేసిన తప్పు గుర్తుకొచ్చి ఏడుపువచ్చేది.ఆ ఏడుపు నుండి ఎలా తప్పించుకోవాలో అతనికి తెలియలేదు.

ఒకరోజు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నాయనమ్మ ఒడిలో తలవాచ్చి ఏడ్చాడు రాజు. "ఏమయింది?" అని అడిగింది నాయనమ్మ. "నాయనమ్మా! నీ మీద కోపంతో చెప్పుల స్థానంలో బిందెను పెట్టింది నేనే" అని భోరున ఏడ్చాడు. నాయనమ్మ ఏమనలేదు.

నాయనమ్మా! నాకు రవితో ఆడుకోవడమంటే చాలా బాగా ఇష్టం. కాని రవి ఎప్పుడూ నన్ను విడిచి పెట్టి నీ తోనే ఉండడం వల్ల నాకు కోపం వచ్చింది. అందుకే అలా చేశాను. ఇంక నువ్వు కొట్టినా, తిట్టినా నాకేం బాధ లేదు" అని ఏడుస్తూ అన్నాడు.



8th Std _Telugu_Reader-Full Book.indd 146 03-06-2019 13:50:36

నాయనమ్మ రాజును దగ్గరకు తీసుకున్నది. అతని కన్నీళ్ళు తుడిచి నవ్వింది. నాయనమ్మ నవ్వగానే రాజు ఏడుపు ఆపాడు. "

"అంతా మంచే జరిగిందిరా ..... నేను కష్టపడడం చూసి నీలో మార్పు వచ్చింది. రవి నా తోనే ఉండడంతో నీకు నామీద ఈర్ష్య కలిగింది. ఈర్ష్య అనేది విషం వంటిది. నువ్వింక అందరితో కలిసి ఆడుకో.... సంతోషంగా ఉండు" అంటూ రాజు వీపు మీద తన అరచేత్తో రాస్తూ ఓదార్చింది.



## అభ్యాసవేదిక

1. రవి నాయనమ్మకు ఎలా సహాయం చేసేవాడు?
2. రాజు నాయనమ్మను ఎందుకు ద్వేషించాడు?
3. నాయనమ్మ తన పనులు తానే ఎలా చేసుకునేది?
4. నాయనమ్మ కాలు ఎలా విరిగింది?
5. రాజు ఎందుకు పశ్చాత్తాపం చెందాడు?



8th Std _Telugu_Reader-Full Book.indd 147 03-06-2019 13:50:36

వ్యాకరణం

# విభాగం 9

## 9.4. పారిభాషికపదాలు

**1. అత్తు** – హ్రస్వమైన 'అ'ను అత్తు అంటారు.

**2. అకారం** – అ,ఆ లను 'అకారమని' అంటారు.

**3. ఇత్తు** – హ్రస్వమైన 'ఇ'ని ఇత్తు అంటారు.

**4. ఇకారం** – ఇ,ఈ లను 'ఇకారమని' అంటారు.

**5. ఉత్తు** – హ్రస్వమైన 'ఉ'ను ఉత్తు అంటారు.

**6. ఉకారం** – ఉ,ఊ లను 'ఉకారమని' అంటారు.

**7. ఆదేశం :** సంధికార్యం జరిగేటప్పుడు ఉన్న అక్షరాన్ని తొలగించి, వేరొక అక్షరం శత్రువు వలె వచ్చి చేరడాన్ని 'ఆదేశం' అని అంటారు.

ఉదా॥ మదము+ఏనుగు= మదపుటేనుగు

**8. ఆగమం :** సంధికార్యం జరిగేటప్పుడు ఉన్న అక్షరం పక్కన మిత్రుడు వలె మరొక అక్షరం వచ్చి చేరడాన్ని 'ఆగమం' అని అంటారు.

ఉదా॥ పేద+ఆలు= పేదరాలు

**9. ఏకాదేశం :** సంధికార్యం పూర్వ, పర స్వరాలను తొలగించి కొత్త వర్ణం వచ్చి చేరడాన్ని ఏకాదేశమంటారు.

ఉదా॥పరమ+ఈశ్వరుడు= పరమేశ్వరుడు.

**10. ఆమ్రేడితం :** ద్విరుక్తం యొక్క పర రూపం ఆమ్రేడితం. ( ఒక పదం రెండు సార్లు పలుకబడినపుడు రెండవసారి పలుకబడే పదాన్ని ఆమ్రేడితమని అంటారు).

ఉదా॥ ఔర+ఔర= ఔరౌర

రెండవ పదం ఆమ్రేడితం

ఒక పదం రెండుసార్లు వస్తే అది ఆమ్రేడితం.

విభాగం 9

# 9.5. సుమతీశతకం

బద్దెన

**కవి పరిచయం**

| | | |
|---|---|---|
| కవి | : | బద్దెన |
| కాలం | : | 13వ శతాబ్దం |
| రచనలు | : | "నీతిశాస్త్ర ముక్తావళి", "సుమతీశతకం" |

1. సిరిదా వచ్చిన వచ్చును
సలలితముగ నారికేళ సలిలము భంగిన్
సిరిదా బోయినఁ బోవునఁ
కరిమ్రింగిన వెలగపండు కరణిని సుమతీ!

2. మాటకు బ్రాణము సత్యము
కోటకుఁ బ్రాణంబు సుభటకోటి ధరిత్రిన్
బోటికి బ్రాణము మానము
చీటికిఁ బ్రాణంబు వ్రాలు సిద్ధము సుమతీ!

3. కమలములు నీటఁబాసినఁ
గమలాప్తుని రశ్మిసోఁకి కమలిన భంగిన్
తమ తమ నెలవులు దప్పిన
దమ మిత్రులు శత్రు లౌట తథ్యము సుమతీ!

4. ఇచ్చునదె విద్య రణమున
జొచ్చునదె మగతనంబు, సుకవీశ్వరులన్
మెచ్చునదె నేర్పు, వాదుకు
వచ్చునదే కీడు సుమ్ము! వసుధను సుమతీ!

5. తలనుండు విషము ఫణికిని
వెలయంగా తోక నుండు వృశ్చికమునకున్
తల తోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

భావాలు

1. ఓ సుమతీ! కొబ్బరికాయలోని నీళ్ళు ఎలా వస్తాయో! తెలియదు. అలాగే సంపద కూడా మనకి తెలియకుండానే వస్తుంది. అదే సంపద ఏనుగు తిన్న వెలగపండు లాగా మనకు తెలియకనే మాయమవుతుంది. సంపద శాశ్వతమైనది కాదు.

2. ఓ సుమతీ! మాటకు సత్యం, కోటకు సైన్యం, స్త్రీకి శీలం ఉత్తరానికి సంతకం ప్రాణం వంటివి.

3. ఓ సుమతీ! తామర పుష్పాలు నీటిలో ఉన్నప్పుడు సూర్యకాంతికి వికసిస్తాయి. అదే తామర పుష్పాలు నీటి నుండి బయటకి వస్తే సూర్యకిరణాలు వాటిని వాడిపోయేటట్లు చేస్తాయి. ఆ విధంగా తమ తమ స్థానాన్ని తప్పితే మిత్రులు కూడా శత్రువులవుతారు.

4. ఓ సుమతీ! విద్యాదానమే విద్యకు ఫలం. యుద్ధంలో చేరుటయే పౌరుషం. మంచి కవిని మెచ్చుకొనుటయే నేర్పరితనం. తగవునకు పోవుటయే కీడు.

5. ఓ సుమతీ! పాముకు విషం తలలో ఉంటుంది. తేలుకు తోకలో విషం ఉంటుంది. కాని చెడ్డవానికి తల, తోక అనే భేదం లేకుండా శరీరమంతా విషం ఉంటుంది.

గమనిక: ఈ సమతీశతక పద్యాలను విద్యార్థులచే కంఠస్థం చేయించి పోటీలను నిర్వహించండి



8th Std _Telugu_Reader-Full Book.indd 150 03-06-2019 13:50:36

# వార్తాపత్రికలు

'వార్త' అనగా సమాచారం. ప్రపంచం నలుమూలల్లో జరిగే వింతలు, విశేషాలను సేకరించి ప్రకటించడం వలన వీటిని వార్తాపత్రికలు అని పిలుస్తారు. వార్తలను ఆంగ్లంలో NEWS అంటారు. అనగా N-North, E-East, W-West and S-South అను నాలుగు దిక్కుల నుండి సేకరించి ప్రకటించేవి అని అర్థం.

ప్రాచీనకాలంలో వార్తలను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వార్తాహరుల ద్వారా, పావురాల ద్వారా, గుర్రపు రౌతుల ద్వారా చేరవేసేవారు. ముద్రణాయంత్రం కనుగొన్న తర్వాత వార్తలను ముద్రించడం, చేరవేయడం సులభమయ్యింది. వార్తాపత్రికలు మొదట రోము,ఇటలీ, చైనా దేశాలలో ప్రారంభమయ్యాయి. భారతదేశంలో 'బెంగాల్ గెజెట్' తో వార్తాపత్రికలు ప్రారంభమయ్యాయి. వార్తాపత్రికలు అవి వెలువడు విధానాన్ని బట్టి కొన్ని రకాలుగా విభజించవచ్చు.

1. దినపత్రికలు: ప్రతిరోజు వెలువడు పత్రికలను దినపత్రికలు అంటారు. ఇవి ఒక రోజులో జరిగే వింతలు విశేషాలను గూర్చి తెలియజేస్తాయి. ఉదా॥ ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి మొదలగునవి.

2. వారపత్రికలు: ఒక వారం అనగా ఏడు రోజులు. ఏడు రోజుల్లో జరిగే విషయాలను తెలియజేసేది వారపత్రిక. ఉదా॥ ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ఇండియాటుడే

3. పక్షపత్రికలు: 'పక్షం' అనగా పదిహేను (15) రోజులు. పదిహేను రోజులకు ఒకసారి వెలువడు పత్రికను పక్షపత్రికలు అంటారు. ముట్నూరి కృష్ణారావు గారి 'కృష్ణపత్రిక' ప్రసిద్ధి చెందిన పక్షపత్రిక. వనిత, వాణి కూడా పక్షపత్రికలే.

4. మాసపత్రికలు: 'మాసం' అనగా ఒక నెల. ముప్పై రోజులకొకసారి వెలువడే పత్రికలను మాస పత్రికలని అంటారు.

ఇవేకాకుండా త్రైమాస పత్రికలు, అర్ధవార్షిక పత్రికలు, వార్షిక పత్రికలు కూడా వెలువడుతున్నాయి.

## వార్తాపత్రికలు చదవడం వలన లాభాలు:

వార్తాపత్రికలు చదవడం వలన దేశవిదేశాల్లో జరిగే వింతలు విశేషాలు తెలుసుకోవచ్చు. రాజకీయ, మత, సాంఘిక, వైజ్ఞానిక విషయాలు తెలుసుకోవచ్చు. రైతులు వాతావరణ పరిస్థితులను, ధరలు మొదలగు వాటిని తెలుసుకోవచ్చు. క్రీడలు, చలనచిత్ర విషయాలు, పరీక్షా ఫలితాలు, ఉద్యోగ ప్రకటనలు తెలుసుకోవచ్చు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలను, తఫాను హెచ్చరికలను, ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను మరియు కళాశాలలు, విశ్వవిద్యాలయాల ప్రవేశప్రకటనలను తెలుసుకోవచ్చు. ఇన్ని ఉపయోగాలున్న వార్తాపత్రికలను ప్రతి ఒక్కరు తమ విరామ సమయంలో చదువుకొని సద్వినియోగం చేసుకోవచ్చు. ప్రతిరోజు వార్తాపత్రికలు చదవడం ఒక మంచి అలవాటు.



8th Std _Telugu_Reader-Full Book.indd 151 03-06-2019 13:50:36

# మా ఊరు

"జననీ జన్మభూమిశ్చ,

స్వర్గాదపి గరియసి" – అంటే కన్న తల్లి, పుట్టిన ఊరు స్వర్గం కన్నా ఎక్కువ. కన్నతల్లితో సమానంగా మనల్ని ఎవరూ చూడరు. అలాగే మనం పుట్టిన ఊరితో సమానమైన ఊరు ఉండదు. జీవితంలో ఎంత ఎదిగినా, మన జ్ఞాపకాల వేదిక మాత్రం మన ఊరు. ఆత్మీయానురాగాలు, బంధాలు అల్లుకున్న పూలతోట ఊరు. పాడిపంటలకు, పక్షుల గుంపులకు నిలయం ఊరు.

మా ఊరు తమిళనాడులో తిరువళ్ళూరు జిల్లా, పల్లిపట్టు తాలూకా, వడకుప్పం పంచాయితిలోని ఒక చిన్నగ్రామమైన 'గొల్లపల్లి'. ఒక గొప్ప చిత్రకారుడు గీసిన అందమైన చిత్రంలా ఉంటుంది మా ఊరు. ఏపుగా పెరిగిన కొబ్బరి చెట్లు మా ఊరికి కాపలాకాసే సైనికుల్లాగా ఊరిచుట్టూ నిలబడి ఉంటాయి. కొండల మధ్య భూదేవి నొసటి పాపటి బిళ్ళలా, పచ్చని పలకరింపులా ఉంటుంది మా ఊరు. మా ఊరికి వెళ్ళగానే మొదట దర్శనమిచ్చేది 'గంగమ్మ గుడి'. మా ఊరికి అందాన్నిచ్చేది ఊరి ముందున్న గుడి, ఊరి చివర నిత్యం సందడిగా ఉండే మా బడి.

మామిడి తోటలకు, చెరకు తోటలకు పెట్టింది పేరు మా ఊరు. ఎంతదూరం చూసినా చెరకు తోటలే. ఒకప్పుడు అన్నిరకాల పంటలు పండేవి. కాని ఇప్పుడు ఎక్కడ చూసినా చెరకు తోటలే.

కోడికూతతోనే మేలుకొనే మా ఊరి ప్రజలు వ్యవసాయ పనుల్లో రోజంతా తీరిక లేకుండా పనులు చేస్తూనే ఉంటారు. పువ్వులు, కూరగాయలు పండించి చుట్టుప్రక్కల గ్రామాలలో జరుగు సంతలకు తీసుకెళ్ళి అమ్ముతారు. ప్రతి ఇంటిలోను తప్పనిసరిగా పశువులుంటాయి. మా ఊరి ప్రజల ప్రధానమైన వృత్తి వ్యవసాయమే. చెరకుతోపాటు వరి, వేరుశెనగ ఇతర పంటలను కూడా అప్పుడప్పుడు పండిస్తారు. నీళ్ళు పుష్కలంగా లభించుట వలన మా ఊరు పాడిపంటలకు నిలయమనే చెప్పాలి.

మా ఊరిలో చెప్పుకోవలసిన ముఖ్యమైన విషయం మరొకటున్నది. అదేమంటే సంవత్సరానికి ఒకసారి జరిగే తిరునాళ్ళు. ధర్మరాజుల గుడిలో 10 రోజులపాటు ఇది జరుగుతుంది. పగటిపూట హరికథ, రాత్రి వీధి నాటకం జరుగుతుంది. ఈ కార్యక్రమాలను చూడటానికి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోప తండాలుగా వస్తారు.ఆ రోజుల్లో మా ఊరు చాలా అందంగా ఉంటుంది.

ప్రతిసంవత్సరం జాతర కూడా విశేషమనే చెప్పాలి. మా గ్రామ ప్రజలంతా ఐక్యమత్యంతో ఈ పండుగలను జరుపుకుంటారు. శ్రీకృష్ణజయంతి రోజు ఉట్లు కొట్టడం, వినాయక చవితి, శ్రీరామనవమి మొ॥గు పండుగలను క్రమం తప్పకుండా జరుపుకుంటారు. సాయంకాలం పూట మా ఊరి గుడిలో జరిగే 'భజన' కార్యక్రమం అద్భుతంగా ఉంటుంది. భజన చేస్తుంటే మనసుకు హాయిగా ఉంటుంది. భజన ముగిసిన తరువాత పంచామృతం, గుగ్గిళ్ళు పంచుతారు.



8th Std _Telugu_Reader-Full Book.indd 152 03-06-2019 13:50:36

మా ఊరిలో చింతచెట్లు, రావిచెట్లు వాటి పక్కనే పెద్ద చెరువు ఉంది. మేం చెట్లకింద ఎప్పుడూ ఆడుకుంటూ ఉంటాం. చెట్లకు ఉయ్యాలలు కట్టి ఊగే దృశ్యం ఎప్పటికీ మరువలేం. మా ఊళ్లో అరుగు మీద కూర్చొని ఉండే ముసలివాళ్ళు దారిలో వచ్చే ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి బాగోగులు విచారిస్తూ ఉంటారు. వీరికి కొత్తా, పాత అనే తేడాలేదు. మా ఊరికి ఎవరొచ్చినా మనవారే అన్నంత ఆప్యాయంగా మాట్లాడుతారు.

ఎండాకాలం వచ్చిందంటే గుడి ముందున్న పెద్ద రావిచెట్టు కింద ఊరి జనమంతా చేరుతారు. ఒక వైపు పాచికలు ఆడుకునేవారు, మరోవైపు కథలు చెప్పుకునేవారు, దారాలు అల్లుకునేవాళ్ళు ఎవరి పనుల్లో వారు చల్లటి చెట్టుకింద కూర్చుని ఆనందిస్తారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఊరందరూ సాయపడేవాళ్ళు. ఒకరికొకరు ఆదరవుగా ఉంటారు. కులాలు వేరైనా, మతాలు వేరైనా ఒకరినొకరు అత్తా, మామ, అన్నా, వదినా అని వరసలు కలుపుకొని సొంత వ్యక్తుల్లాగా పిలుచుకుంటారు. మాకు కులమత భేదం లేదు. అందుకే ప్రేమానురాగాలకు నిలయమైన మా ఊరంటే నాకెంతో ఇష్టం.

# సంగణకం (కంప్యూటర్)

మానవుడు వైజ్ఞానిక పరిశోధనల ద్వారా కంటికి కనిపించని విషయాలను గూర్చి తెలుసుకొనడానికి, దూరంగా ఉన్నవాటిని దగ్గరకు తెచ్చుకోవడానికి అనేకరకాల పరికరాలను కనిపెట్టాడు. మానవుని జ్ఞానాన్వేషణలో నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉంటాయి. అసాధ్యాలను సైతం సుసాధ్యం చేస్తూ కొత్త కొత్త వాటిని సృష్టించి మనందరిని ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉన్నారు. అంతే గాక తన మేధాశక్తితో చేయలేని పనులను, అనేక విషయాలను తక్కువ కాలంలో సాధించగల అనేక యంత్రాలను కనుగొన్నాడు. అటువంటి వానిలో 'సంగణకం' అనబడే గణనయంత్రం ముఖ్యమైనది. తక్కువ కాలంలో ఎక్కువపని చేయడానికి ఉపయోగపడే ఈ కంప్యూటర్‌ని నేడు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో ఇంకా అనేక రంగాలలో ఉపయోగిస్తున్నారు. క్రీ.శ. 1802వ సంవత్సరంలో "ఛార్లెస్ బాబేజ్" అనే అమెరికా శాస్త్రజ్ఞుడు దీనిని కనుగొన్నాడు.

### కంప్యూటర్ పనిచేసే విధానం:

సమాచారాన్ని ప్రత్యేకంగా తయారుచేసిన పద్ధతిలో అనగా 'కంప్యూటర్ కోడ్'లో ఇన్‌పుట్ విభాగానికి అందిస్తారు. అది దానిని విద్యుత్ స్పందనలుగా మార్చి కంప్యూటర్ స్టోరేజి విభాగానికి పంపిస్తుంది. ఈ సమాచారం

1. డేటా, 2. ఆదేశాలు అని రెండు విభాగాలుగా ఉంటుంది. కొన్ని రకాల ఆదేశాలు కలిసి ఒక "ప్రోగ్రామ్" అవుతుంది. విజువల్ డిస్‌ప్లే (వి.డి.యు) కంప్యూటర్లలో ప్రధాన 'ఇన్‌పుట్' విభాగంగా పనిచేస్తుంది. టైప్‌రైటర్ కీబోర్డు వలెనే వీటికి కీబోర్డు ఉంటుంది. మనం కంప్యూటర్‌కి ఇస్తున్న సమాచారం అంతా తెరపై ( Screen ) మనకు కనిపిస్తుంది. కంప్యూటర్‌లోని ఔట్‌పుట్ విభాగం ద్వారా మనం కోరిన ఫలితాన్ని ముద్రణలో చూడవచ్చు. టేప్‌లపై, డిస్క్‌లపై తీసుకొనవచ్చు.

### ఉపయోగాలు

నేటి ఆధునిక కాలంలో కంప్యూటర్‌లేని రంగమంటూ లేదు, చిన్న దుకాణాల దగ్గర నుండి పెద్ద పెద్ద సంస్థల వరకు ఈ కంప్యూటర్ల ద్వారానే నడుస్తున్నాయి, కంప్యూటర్లు పనిచేయకుంటే ప్రపంచమే స్థంభించిపోతుందా అన్నంతగా కంప్యూటర్లు కీలకమైన పాత్ర నిర్వహిస్తున్నాయి. అకౌంట్ల నిర్వహణ, జీతాల మదింపు, శాస్త్రవిజ్ఞాన మరియు సాంకేతిత రంగంలోను కంపూట్యర్లను ఉపయోగిస్తున్నారు. ఇది కర్మాగారంలో యంత్రాల పనిని సమన్వయపరుస్తుంది. వీటి వాడకం వలన శ్రామికశక్తి వినియోగం తగ్గిపోతుంది. తప్పులు, ఆలస్యాలకు అవకాశం ఉండదు. నేడు విద్యాసంస్థలు కంప్యూటర్ ద్వారా విద్యాబోధన చేస్తున్నారు. వైద్యరంగంలో కంప్యూటర్ పాత్ర ఎనలేనిదిగా చెప్పొచ్చు. ఆపరేషన్, స్కానింగ్ మొదలైన వాటిలో కంప్యూటర్ లేకుంటే దైనందిన జీవితం సాఫీగా జరగదు అనడం అతిశయోక్తికాదేమో.



8th Std _Telugu_Reader-Full Book.indd 154 03-06-2019 13:50:36

## జాగ్రత్తలు

ఆధునిక జీవనానికి కంప్యూటర్ కీలకమైనప్పటికీ గంటలు తరబడి కంప్యూటర్‌కి అతుక్కునిపోతే కళ్ళు దెబ్బతింటాయి. వెన్నునొప్పి వస్తుంది. మానసిక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉంది. అవసరమైన మేరకు ఉపయోగించడం శ్రేయస్కరం. విద్యార్థులు అనవసరమైన విషయాలతో కాలయాపన చేయకుండా సరైన మార్గంలో కంప్యూటర్‌ని ఉపయోగించాలి.

## ముగింపు

వేగంగా మార్పుచెందుతున్న కాలంతోపాటు మనం కూడా పరిగెత్తాలంటే ప్రతి ఒక్కరికి కంప్యూటర్ పరిచయం తప్పనిసరి. మానవ నిత్యజీవితంలో కూడు, గూడు, బట్టలులాగా కంప్యూటర్ కూడా నిత్యావసర జాబితాలో చేరిపోయింది. ఎప్పటికప్పుడు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకున్నప్పుడే కాలంతోపాటు ప్రయాణించగలం.



8th Std _Telugu_Reader-Full Book.indd 155 03-06-2019 13:50:36

## మీరు చేసిన విహారయాత్ర గురించి మీ మిత్రునకు/మిత్రురాలికి లేఖ రాయండి

తేది:

చెన్నై:

విలాసం

×××××××

నెం. 9 నారాయణ మొదటి వీధి

కె.టి.సి.టి బాలికల మహోన్నత పాఠశాల

షావుకారుపేట

చెన్నై - 1

ప్రియమైన మిత్రురాలికి/మిత్రునకు........

నేను క్షేమం. నువ్వు క్షేమంగా ఉన్నావని అనుకుంటున్నాను. గతవారం మా పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులందరినీ మహాబలిపురానికి విహారయాత్రకు తీసుకువెళ్ళారు. మహాబలిపురం ఒక చారిత్రక ప్రదేశం. దీనికి మామల్లపురమనే పేరు కూడా ఉంది. మామల్లపురాన్ని కేంద్రంగా చేసుకుని పూర్వం పల్లవరాజులు పరిపాలించారు. ఇది చెన్నైకి సమారు 60 కిలో మీటర్ల దూరంలో ఉంది.

మహాబలిపురం సముద్ర తీరంలో ఉంది. పల్లవరాజులు ఇక్కడ శిలలను చెక్కించి అద్భుతమైన శిల్పాలను, దేవాలయాలను నిర్మించారు. భీముని వెన్నముద్ద గండశిల, ఒకేరాతిలో చెక్కబడిన ఏనుగు శిల్పం, పంచ పాండవుల రథాలు, సముద్ర తీరంలో ఏడు దేవాలయాలు చాలా ప్రసిద్ధమైనవి. ఆరు దేవాలయాలు సముద్రంలో కలిసిపోగా ప్రస్తుతం ఒక దేవాలయం మాత్రం ఉన్నది. ఇక్కడి శిల్పకళను చూసి నాకు చాలా ఆశ్చర్యం, ఆనందం కలిగింది.

ప్రతిరోజు దేశ విదేశాల నుండి వచ్చే యాత్రికులతో మహాబలిపురం కళకళలాడుతూ ఉంటుంది. నువ్వు కూడా మీ పాఠశాల విద్యార్థులతో తప్పకుండా ఒకసారి మహాబలిపురానికి వెళతావని ఆశిస్తాను. ఇంట్లో అందరినీ అడిగినట్లు చెప్పు.

ఇంతే సంగతులు

ఇట్లు

నీ మిత్రుడు/మిత్రురాలు

×××××

చిరునామా:

...............

నెం.21, సుభాష్ చంద్రబోస్ వీధి

సంతోష్ నగర్ కాలని

హైదరాబాద్ - 500 059

తెలంగాణ



8th Std _Telugu_Reader-Full Book.indd 156 03-06-2019 13:50:36

## మీ పాఠశాలలో జరిగిన క్రీడోత్సవం గురించి మీ తండ్రికి లేఖ రాయండి

కీచలం:
తేది:

విలాసం
×××××
8వ తరగతి 'ఎ' కక్ష్య
ప్రభుత్వ పాఠశాల
కీచలం
పళ్ళిపట్టు తాలుకా
తిరువళ్ళూరు జిల్లా
తమిళనాడు - 631208

గౌరవనీయులైన తండ్రిగారికి,

నమస్కారాలు. నేను క్షేమంగా ఉన్నాను. మీరందరూ క్షేమమని అనుకుంటాను. నేను బాగా చదువుకుంటున్నాను. మీకు తెలుసు కదా! నాకు ఆటలంటే చాలా ఇష్టమని. అందుకే మా పాఠశాలలో నిర్వహించే అన్ని ఆటల పోటీలలో పాల్గొంటాను. మా వ్యాయామ ఉపాధ్యాయురాలు/ ఉపాధ్యాయుడు మా విద్యార్థులందరినీ కొన్ని జట్టులుగా విభజించి వాలీబాల్, కబాడి, లాంగ్‌జంప్, హైజంప్, పరుగుపందాలు, టేబుల్ టెన్నీస్, క్యారమ్స్ మొదలగు అన్ని ఆటల్లో శిక్షణ ఇచ్చారు. గతవారం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో నేనూ పాల్గొన్నాను. నేను పరుగుపందెం, క్యారెమ్స్, వాలీబాల్, హైజంప్ మొదలైన వాటిలో విజయం సాధించాను. నిన్న మా పాఠశాలలో క్రీడోత్సవ దినాన్ని జరుపుకున్నాం. ఆటల పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థినులందరికి/విద్యార్థులందరికీ మా ప్రధానోపాధ్యాయులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. నాకు చాలా బహుమతులు వచ్చాయి. ఈ విషయాన్ని ఇంట్లో అందరికీ చెప్పవలసినది.

ఇంతే సంగతులు

ఇట్లు
మీ కుమార్తె
×××××

చిరునామా:
...........
నెం. 72, రామచంద్రయ్య వీధి
కెలమంగళం, డెంకణి కోట తాలూకా
కృష్ణగిరి జిల్లా
తమిళనాడు.



8th Std _Telugu_Reader-Full Book.indd 157 03-06-2019 13:50:36

# VIII Standard
## Telugu Reader


### Academic Advisor
**Dr. P. Kumar,**
Joint Director (Syllabus)
SCERT, Chennai-6

### Reviewer
**Dr. T. Rajeswari,**
H.O.D. of Telugu,
Bharathi Women's College
Chennai -600108

### Authors
**V.Revathibala,** B.T.Asst. Telugu,
K.T.C.T. Girls' Higher Secondary School, Chennai.

**Dr. A.Venkatesulu,** B.T.Asst.Telugu,
Govt. High School, Keechalam, Pallipat Taluk,
Thiruvallur Dist. 631208

**P.Babu,** B.T.Asst.Telugu,
S.K.D.T Higher Secondary School,
Villivakkam Chennai - 600 049

**G.Poornima,** B.T.Asst. Telugu,
K.T.C.T. Girls' Higher Secondary School,
Chennai.

**C.Sivappa** B.T.Asst (Telugu)
Rajaji Memorial Government High School
Perandapalli Hosur
Krishnagiri (DT)-635109

### Art and Design Team

**Layout**
John smith, Santhiyavu Stephen, Gopinath, Porsellvan

**Artists**
R. Shalini, K. Nalan Nancy Rajan, K. Dhanas Deepak Rajan,
V.M. Frank Duff, Madhan Gangadharan, R. Velmurugan,
V. Pramoth

**QC**
Rajesh Thangappan

**Wrapper Design**
Kathir Arumugam

**Co-ordination**
Ramesh Munisamy



This book has been printed on 80GSM Elegant Maplitho Paper by offset at :

## NOTES



8th Std _Telugu_Reader-Full Book.indd 159 03-06-2019 13:50:36

**NOTES**



8th Std _Telugu_Reader-Full Book.indd 160 03-06-2019 13:50:36